

అభ్యర్థిని తనిఖీ చేస్తున్న పోలీసు



ఎల్బీనగర్‌లో గేట్లు మూసేయడంతో ఆలస్యంగా వచ్చిన అదిలాబాద్‌కు చెందిన వినిత్ కంటతడిపెడుతూ వెనుతిరిగాడు



పోలీసులతో మాట్లాడుతున్న యువకుడు

గోడ దూకి వెళ్లేందుకు యత్నం

రసూల్‌పుర, న్యూస్‌టుడే: ఓల్డ్ బోయిన్‌పల్లికి చెందిన మాథ్యూస్ సికింద్రాబాద్ పీజీ కళాశాలలోని పరీక్షా కేంద్రానికి రెండు నిమిషాలు ఆలస్యంగా వచ్చాడు. దీంతో పోలీసులు అతన్ని లోనికి అనుమతించలేదు. వారిని బతిమిలాడినా.. ఫలితం లేకపోవడంతో పరీక్షా కేంద్రం గోడ దూకి లోనికి వెళ్లేందుకు ప్రయత్నించాడు. వెంటనే పోలీసులు అతడిని అదుపులోకి తీసుకొని బేగంపేట ఠాణాకు తరలించారు.



కోఠి ఉమెన్స్ కళాశాలలో పరీక్షకు హాజరైన అభ్యర్థులు, తల్లిదండ్రులు



షేక్‌పేట నారాయణమ్మ ఇంజినీరింగ్ కళాశాల వద్ద పరుగు పెడుతున్న అభ్యర్థి

కట్టుదిట్టం.. పరీక్ష ప్రశాంతం

గ్రూప్‌-1 ప్రధాన పరీక్షలు మొదటిరోజైన సోమవారం ప్రశాంతంగా జరిగాయి. జీవో నంబరు 29 రద్దు చేయాలనే డిమాండ్‌తో జరుగుతున్న ఆందోళనల నేపథ్యంలో అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రభుత్వం ముందస్తుగా పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. నిమిషం ఆలస్యమైనా అభ్యర్థులను కేంద్రంలోకి అనుమతించలేదు. -న్యూస్‌టుడే బృందం





కంటతడి పెట్టి.. స్పృహ తప్పి

బేగంపేట: జోగులాంబ గద్వాల్ జిల్లా ధరూర్‌కు చెందిన లతమ్మ బేగంపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలోని సెంటర్‌లో పరీక్ష రాసేందుకు భర్త బుచ్చన్నతో కలిసి వచ్చారు. ఏడు నిమిషాలు ఆలస్యంగా చేరుకోవడంతో పోలీసులు అనుమతించలేదు. దీంతో ఆ దంపతులు బోరున విలపించారు. చివరికి లతమ్మ స్పృహ తప్పి పడిపోవడంతో అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు.



కుమారుడికి చదివి వినిపిస్తున్న తండ్రి

దివ్యాంగులకు ధైర్యంగా

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: కూకట్‌పల్లి పరిధిలో గ్రూప్‌-1 మెయిన్స్ పరీక్ష కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దివ్యాంగులకు ప్రత్యేకంగా కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు దివ్యాంగులు వారి కుటుంబీకులు, సహాయకులతో కేంద్రానికి చేరుకున్నారు. వారికి ధైర్యం చెప్పి కేంద్రంలోకి పంపించారు.



పరీక్ష ఎలా రాయాలని సూచనలు చేస్తున్న తల్లి

నిషేధిత జాబితాలో వందలాది లేఅవుట్లు

- హెచ్‌ఎండీఏ వెబ్‌సైట్‌లో వివరాలు
- ఎల్ఆర్ఎస్‌కు సైతం అడ్డంకిగా మారిన వైనం
- లెక్క తేల్చాలని కమిషనర్ ఆదేశం

ఈనాడు, హైదరాబాద్: హెచ్‌ఎండీఏ పరిధిలో వందలాది పంచాయతీ లేఅవుట్లు నిషేధిత జాబితాలో చేర్చడంపై తీవ్ర చర్చనీయాంశమవుతోంది. కొన్ని రోజులుగా సామాజిక మాధ్యమాల్లో ఈ జాబితా చక్కర్లు కొడుతోంది. దీనిపై రకరకాలుగా వదంతులు షికార్లు చేస్తుండటంతో ఆయా లేఅవుట్ల యజమానులు బెంబేలెత్తుతున్నారు. హెచ్‌ఎండీఏ కార్యాలయానికి పరుగులు పెడుతున్నారు. ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లినట్లు తెలుస్తోంది. ఈ జాబితాపై పూర్తిస్థాయిలో చర్చించేందుకు కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ మంగళవారం డైరెక్టర్లతో ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. హెచ్‌ఎండీఏ ఏర్పడకముందు గతంలో వందలాది పంచాయతీ లేఅవుట్లు వెలశాయి. ముఖ్యంగా రంగారెడ్డి, మేడ్చల్ పరిధిలోని గుర్రంగూడ, నాదర్‌గుల్, బాలాపూర్, రాగన్నగూడ, తుర్కయాంజిల్, కమ్మగూడ, మన్నెగూడ, అబ్దుల్లాపూర్‌మెట్, పెద్దఅంబర్‌పేట్, ఆదిభట్ల, మంగల్‌పల్లి తదితర ప్రాంతాల్లో వందలాది పంచాయతీ లేఅవుట్లు వేసి విక్రయించారు. హెచ్‌ఎండీఏ వచ్చిన తర్వాత ఈ లేఅవుట్లలో కొన్ని క్రమబద్ధీకరించారు. ఇందులో పెద్దపెద్ద బహుళ అంతస్తుల భవనాలు వెలశాయి. ఇవన్నీ ప్రస్తుతం నగరానికి సమీపంలో ఉన్నాయి. ఇక్కడ భూముల ధరలు సైతం భారీగా ఉన్నాయి. అయితే ఇంకా కొన్ని లేఅవుట్లను క్రమబద్ధీకరించలేదు. దీంతో గతంలో చాలామంది రూ.1000 చెల్లించి అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరణ(ఎల్ఆర్ఎస్) కోసం దరఖాస్తు చేశారు. ఇంతలోనే అకస్మాత్తుగా ఈ నిషేధిత జాబితా తెరపైకి రావడంతో దరఖాస్తుదారులు అవాక్కవుతున్నారు.



ఆందోళనలో యజమానులు..: ఈ పంచాయతీ లేఅవుట్లని ఏపీ రిజిస్ట్రేషన్ చట్టం 2007 నంబరు 19, సెక్షన్ 22ఎ(1)(ఈ) కింద నిషేధిత జాబితాలో పెట్టడంతో దరఖాస్తుదారులంతా హెచ్‌ఎండీఏ అధికారులను సంప్రదిస్తున్నారు. భూముల క్రయవిక్రయాల సమయంలో ఈ భూములను రిజిస్ట్రేషన్ చేయరు. ప్రభుత్వ, ఇతర వివాదాలున్న వాటిని ఈ జాబితాలో సర్వే నంబర్లతో సహా చేర్చుతున్నారు. ఆయా సర్వే నంబర్లలోని ఆస్తిని ఎవరైనా రిజిస్ట్రేషన్‌కు ముందుకు వస్తే వెంటనే అధికారులు అడ్డుకోవడానికి వెసులుబాటు కల్పించారు. తాజాగా పంచాయతీ లేఅవుట్లు ఈ జాబితాలో కనిపించడంతో ఆయా భూముల యజమానులంతా బెంబేలెత్తున్నారు. ఎల్ఆర్ఎస్ కింద క్రమబద్ధీకరణ చేసుకోవడానికి తిరస్కరించే అవకాశముంది.

ప్రజావాణికి హెచ్‌వోడీలు తప్పనిసరిగా రావాలి

జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇలంబర్తి

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: నగరంలో అక్రమ నిర్మాణాలను నియంత్రించడంపై సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇలంబర్తి ఆదేశించారు. జీహెచ్‌ఎంసీలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజావాణి కార్యక్రమానికి హెచ్‌వోడీలు తప్పనిసరిగా హాజరుకావాలని స్పష్టం చేశారు. ప్రజావాణిలో ఎక్కువగా టౌన్‌ప్లానింగ్ విభాగానికి చెందిన ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. అక్రమ నిర్మాణాలను పూర్తిగా నియంత్రించేలా తగిన చర్యలు చేపట్టాలన్నారు. కోర్టు కేసులన్నింటినీ సమీక్షించాలని లీగల్ అధికారికి సూచించారు. ఆరోగ్య విభాగానికి సంబంధించిన జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీ, ఇతర అన్ని అంశాలను రెగ్యులర్‌గా సమీక్షించాలని సీఎంహెచ్‌వోను ఆదేశించారు.



అర్జీలను స్వీకరిస్తున్న కమిషనర్ ఇలంబర్తి

వినతులు 202: జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయానికి సంబంధించి 51 అర్జీలు రాగా, ఆరు జోన్లకు సంబంధించి 151 అర్జీలు వచ్చాయి. అందులో టౌన్ ప్లానింగ్ 22, పన్నుల విభాగానికి 9 చొప్పున ఫిర్యాదులు అందాయి. శేరిలింగంపల్లి జోన్‌కు 21, ఎల్బీనగర్ 35, చార్మినార్ 13, కూకట్‌పల్లి 55, సికింద్రాబాద్ జోన్‌వి 23, ఫోన్‌ఇన్ ద్వారా 6 ఫిర్యాదులు అందాయి.

అపవాదు తొలగించుకుందాం.. నగర సమస్యలు పరిష్కరిద్దాం..

- నాలాలు-ట్రాఫిక్‌పై హైడ్రా ప్రధాన దృష్టి
- చెరువుల సుందరీకరణ-పార్కుల ఆక్రమణలపై కార్యాచరణ

ఈనాడు-సిటీ బ్యూరో ప్రధాన ప్రతినిధి: నగరంలోని సమస్యల పరిష్కారంపై దృష్టిసారించాలని హైడ్రా నిర్ణయించింది. నెల రోజులుగా కమిషనర్ ఏవీ రంగనాథ్ వివిధ రంగాల నిపుణులతో సమావేశాలు నిర్వహిస్తూ ప్రణాళికలు రూపొందిస్తున్నారు. కూల్చివేతల కోసమే హైడ్రా ఏర్పడిందన్న ముద్రను చెరిపివేసుకోవాలన్న భావనతో అధికారులున్నారు. దీంతో కూల్చివేతలు తాత్కాలికంగా ఆపేయాలని నిర్ణయించారు. ఈలోగా నగర సమస్యలపై దృష్టిసారించనున్నారు.



ట్రాఫిక్‌పై విద్యార్థులతో సర్వే

రాజధానిలో నిత్యం 50 లక్షల పైగా వాహనాలు రోడ్లెక్కుతున్నాయి. చిన్నపాటి వర్షం కురిసినా గంటల తరబడి రోడ్లపైనే ఉండాల్సిన దుస్థితి. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ పోలీసు, బల్దియా అధికారులతో కలిసి దీనికో పరిష్కారించాలని భావిస్తున్నారు. ఇందుకోసం రెండు విద్యా సంస్థలకు సర్వే బాధ్యతలు అప్పగించారు. పరిష్కారాలపై సీఎం రేవంత్‌రెడ్డికి ఓ నివేదిక సమర్పించి.. చర్యలు తీసుకోవాలనుకుంటున్నారు.

ఉన్న చెరువు రక్షించి..

నేషనల్ రిమోట్ సెన్సింగ్ విభాగం తీసిన ఫొటోలు, మ్యాపులతో చెరువు వాస్తవ విస్తీర్ణం, మొత్తం చరిత్రను తీసి నిక్షిప్తం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. చెరువులపై ఉన్న ఆక్రమణల్లో దాదాపు 85 శాతం నిర్మాణాలకు అనుమతులున్నాయి. వీటిని కూల్చడం సాధ్యం కాదని, ఉన్న చెరువును పరిరక్షించాలని హైడ్రా నిర్ణయించింది. కొన్ని చెరువుల సుందరీకరణను నవంబరులో మొదలు పెట్టాలని చూస్తున్నారు.

నాలాల విస్తరణ.. ముంపునకు అడ్డుకట్ట

నగరంలో సుమారు 1200 కి.మీ.ల మేర నాలాలు ఉన్నాయి. వీటిపై సుమారు 15 వేల నిర్మాణాలున్నాయని గతంలో అధికారులు లెక్కతేల్చారు. వీటిని కూల్చడం సర్కార్‌కు అసాధ్యం. వాటాదారులకు బల్దియా అనుమతులున్నాయి. బాధితులకు పరిహారం ఇవ్వాలంటే రూ. వేల కోట్లు కావాలి. పెద్ద నాలాల పరిధిలో సుమారు 1400 చోట్ల మూడొంతులు ఆక్రమణకు గురై వర్షం నీరు కిందికి వెళ్లడం లేదు. వీటిని తొలగించి నాలాలను విస్తరిస్తే ముంపు సమస్య ఉండదు. బల్దియాతో కలిసి దశలవారీగా ఈ పనులు చేపట్టడానికి హైడ్రా సిద్ధమైంది.

విపత్తుల నిర్వహణపై శిక్షణ

గత ప్రభుత్వ హయాంలో నగరంలో భారీ వర్షాలు కురిసినా, ఇతర ఉపద్రవాలు వచ్చినా తక్షణ చర్యలకు కార్యాచరణ రూపొందించారు. సుమారు వెయ్యి మంది ఉద్యోగులను తీసుకున్నారు. ఈ విభాగం నగర అవసరాలకు పెద్దగా ఉపయోగపడకపోవడంతో ప్రస్తుతం హైడ్రాలో విలీనం చేశారు. వీరి విపత్తుల సమయంలో పోలీసులతో కలిసి పని చేసేలా శిక్షణ కార్యక్రమాన్ని రూపొందించారు. వర్షాల రోజుల్లో వేరే నీటిని నాలాల్లోకి తరలించడం, ట్రాఫిక్ నియంత్రణలో వీరి సేవలు వినియోగించుకుంటారు.

కాలనీ సంఘాలకే బాధ్యత

నగరంలో వందలాది పార్కులు ఆక్రమణలకు గురయ్యాయి. వీటి తొలగింపునకు కార్యాచరణను రూపొందిస్తున్నారు. పార్కుల నిర్వహణ బాధ్యతను స్థానిక కాలనీ సంఘాలకే అప్పగించాలని అనుకుంటున్నారు.

డొక్కు వాహనాలకు చెల్లు

✷ సాకారం కానున్న ఆటోమేటెడ్ ఫిట్‌నెస్ కేంద్రాలు ✷ గ్రేటర్‌లో 4 ప్రాంతాల్లో ఏర్పాటుకు సన్నాహాలు

ఈనాడు, హైదరాబాద్: వాహనాల ఫిట్‌నెస్‌లో జరుగుతున్న అక్రమాలకు అడ్డుకట్ట పడనుంది. ప్రయాణికుల ప్రాణాలకు భరోసా దక్కనుంది. గ్రేటర్‌లో ప్రజా, సరకు రవాణా వాహనాల తనిఖీలకు ఆటోమేటెడ్ వాహన ఫిట్‌నెస్ కేంద్రాలు అందుబాటులో రానున్నాయి. తాజాగా రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించిన నేపథ్యంలో ఈ కేంద్రాల ఏర్పాటుకు మార్గం సుగమం కానుంది. గతంలో ప్రతిపాదనల వద్ద ఆగిన వీటికి కార్యాచరణ సిద్ధం కానుంది.



నగరం నలువైపులా..

- గ్రేటర్ పరిధిలో నలువైపులా నాలుగు కేంద్రాలను ఏర్పాటుచేయనున్నారు. ఒక్కో కేంద్రానికి రూ.8 కోట్ల వరకు వెచ్చించనున్నారు.
- గ్రేటర్‌వ్యాప్తంగా 80 లక్షల వాహనాలున్నాయి. ఇందులో ఆటోలు, బస్సులు, మినీ బస్సులు, ట్రావెల్ బస్సులు, ఇతర రవాణా వాహనాలు ఏటా ఫిట్‌నెస్ ధ్రువీకరణ తీసుకోవాలి. అప్పుడే రోడ్లపైకి అనుమతించనున్నారు.
- ప్రస్తుతం ఈ తనిఖీలు మాన్యువల్‌గా మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్లు చేస్తుండగా.. సక్రమంగా సాగడం లేదనే ఆరోపణలున్నాయి. కొన్నిసార్లు వాహనాలకు ఫిట్‌నెస్ లేకున్నా సరే. . చూసీచూడనట్లు ఉంటున్నారు.
- తూతూ మంత్రంగా తనిఖీలు చేసి ధ్రువీకరణ జారీ చేస్తుండటంతో తరచూ ప్రమాదాలు జరిగి అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారు.
- పాఠశాలల బస్సులకు సైతం సక్రమంగా ఫిట్‌నెస్ ధ్రువీకరణ జరగడం లేదు. డొక్కు బస్సులు, వ్యాన్ల వల్ల విద్యార్థుల ప్రాణాలు గాల్లో దీపంలా మారుతున్నాయి.
- టైర్ల నుంచి బ్రేకుల వరకు ఆటోమేటెడ్ కేంద్రాల్లో పరిశీలించనున్నారు.
- సికింద్రాబాద్, నాగోలు, ఉప్పల్, కొండాపూర్ ప్రాంతాల్లో ఈ కేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా నలువైపులా అందరికి అందుబాటులో ఉంటాయని భావిస్తున్నారు. ఆటోమొబైల్ రీసెర్చ్ అసోషియేషన్ ఆఫ్ ఇండియా(ఏఆర్ఏఐ) నిబంధనలకు అనుగుణంగా ఈ కేంద్రాలను తీర్చిదిద్దనున్నారు.

ఇక నుంచి తనిఖీలిలా..

- కంప్యూటర్లే వాహనాలను పూర్తిగా విశ్లేషిస్తాయి. ఇంజిన్ సామర్థ్యం, బ్రేకులు, టైర్లు కీలకమైన భాగాలతోపాటు వైపర్లు, సైడ్ మిర్రర్‌లు, షాక్ అబ్జర్వర్లు, డైనమో, బ్యాటరీ తదితర 40 అంశాలను అన్ని కోణాల్లో పరిశీలిస్తాయి. ఎలక్ట్రికల్, మెకానికల్ లోపాలు ఇట్టే తెలిసిపోతాయి.
- వాహనాల నుంచి వెలువడిన పొగలో కాలుష్య కారకాలను గుర్తించి పొల్యూషన్ అండ్ కంట్రోల్(పీయూసీ) ధ్రువీకరణ అర్హత ఉన్నది లేనిదీ ఆటోమేషన్‌లోనే గుర్తించి నివేదిక ఇస్తాయి.
- గంటలో ఒక్కో కేంద్రంలో 25-30 వాహనాల వరకు తనిఖీలు నిర్వహించేలా తీర్చిదిద్దుతున్నారు. పూర్తి స్థాయిలో కంప్యూటరీకరించిన ఆటోమేటెడ్ వెహికల్ ఫిట్‌నెస్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నారు.
- తనిఖీలు తర్వాత వాహన ఫిట్‌నెస్‌పై కంప్యూటర్లే ఆటోమేటిక్‌గా స్కోరు అందిస్తాయి. ఇంజిన్, టైర్లు ఇతర లోపాలుంటే కొత్త విడి భాగాలను బిగించి మళ్లీ ఫిట్‌నెస్ నిర్వహించనున్నారు.
- ప్రస్తుతం మోటారు వాహన ఇన్‌స్పెక్టర్లు నిర్వహించే ఫిట్‌నెస్ తనిఖీల్లో శాస్త్రీయత ఉండటం లేదు. కాలం చెల్లిన డొక్కు వాహనాలకూ ఫిట్‌నెస్ ఉన్నట్లు ఇస్తున్నారనే ఆరోపణలున్నాయి. తర్వాత ఇవే ప్రమాదాలకు కారణమవుతున్నాయి.
- ఆటోమేటెడ్ వాహన ఫిట్‌నెస్ కేంద్రాల ధ్రువీకరణతో డొక్కు వాహనాలకు ఇక కాలం చెల్లినట్లే.



ముందస్తు దీపావళి.. చిన్నారుల ఆనంద కేళి

మాదాపూర్‌లోని ఓ హోటల్‌లో టీచ్ ఫర్ ఛేంజ్ నిర్వాహకులు, నటి మంచు లక్ష్మి ముందస్తు దీపావళి సంబరాలు చేసుకున్నారు. ఇందులో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.





వెలుగుల వేడుకకు వేళాయె

దీపాల పండగకు నగరం సిద్ధమవుతోంది. బొమ్మల కొలువుకు అవసరమైన సామగ్రితో మార్కెట్లు కళకళలాడుతున్నాయి. వివిధ డిజైన్లలో ప్రమిదల కొనుగోళ్లు పెరిగాయి.

పక్కాగా నీటి లెక్క



రిజర్వాయర్ల వద్ద ఫ్లో మీటర్లకు యోచన

ఈనాడు, హైదరాబాద్: గ్రేటర్ వ్యాప్తంగా భారీ ఎత్తున జరుగుతున్న నీటి పంపిణీ నష్టాలకు అడ్డుకట్ట వేసేందుకు జలమండలి ప్రణాళిక సిద్ధం చేస్తోంది. లీకేజీలతోపాటు నీటి బిల్లులు చెల్లించకపోవడంతో జలమండలి పెద్దఎత్తున రెవెన్యూ నష్టాలను మూటగట్టుకుంటోంది. బిల్లుల ఎగవేత నష్టాలకు తోడు 10-15 శాతం లీకేజీలు సైతం తోడవుతున్నాయి. వీటిని అరికట్టేందుకు జలమండలి తాగునీటి ఆడిట్ చేపట్టేందుకు సిద్ధమవుతోంది. త్వరలో అందుబాటులోకి రానున్న ఓఆర్ఆర్ ఫేజ్‌-2 ప్రాజెక్టులో భాగంగా ఈ ఆడిట్‌ను చేపట్టనున్నారు. తొలుత ప్యాకేజీ-2లోని ఉస్మాన్‌నగర్‌లో నిర్మిస్తున్న 4 మిలియన్ లీటర్లు, రెండు మిలియన్ లీటర్లు సామర్థ్యం ఉన్న జంట రిజర్వాయర్ల పరిధిలో అమలు చేయనున్నారు.

ఎలా చేస్తారంటే...

- ప్రస్తుతం అవుటర్ రింగ్ రోడ్డు వరకు జలమండలి తాగునీటిని సరఫరా చేస్తోంది. దాదాపు 13 లక్షల నల్లాలకు రోజు విడిచి రోజు నీటిని అందిస్తోంది. దీనికోసం దాదాపు 9 వేల కిలోమీటర్ల తాగునీటి సరఫరా వ్యవస్థ ఉంది. నగరం చుట్టూ 225 వరకు సర్వీసు రిజర్వాయర్లు అందుబాటులో ఉన్నాయి.
- పాత పైపులైన్ల వ్యవస్థ, అక్రమ నల్లాలు ఇతరత్రా కారణాలతో చాలా ప్రాంతాల్లో లీకేజీలు అవుతున్నాయి. కొన్నిసార్లు చాలామంది బిల్లులు చెల్లించడం లేదు. వీటిని రెవెన్యూ నష్టాలుగా జలమండలి పరిగణిస్తోంది.
- ఇప్పటివరకు ఆడిట్ లేకపోవడంతో నీటి వృథా ఎంతవుతుందో లెక్క తేలడం లేదు. దీన్ని కనిపెట్టేందుకు ప్రతి రిజర్వాయర్‌తోపాటు వినియోదారులకు సరఫరా చేసే డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థలో చివరి పాయింట్ వద్ద ఫ్లో మీటర్లు ఏర్పాటు చేయనున్నారు.
- రిజర్వాయర్ నుంచి ఎంత నీళ్లు బయటకు వస్తున్నాయి. ఇంటి వరకు ఎంత నీళ్ల సరఫరా అవుతున్నాయో ఇవి లెక్కకడతాయి. ఫలితంగా లీకేజీలను ఇట్టే గుర్తించే వెసులుబాటు కలగనుంది.
- లీకేజీల రూపంలో ఎక్కువ నీళ్లు వృథా అవుతున్నట్లు గురిస్తే... ఆయా ప్రాంతాల్లో లీకేజీలు అరికట్టడం లేదంటే పాత పైపులు స్థానంలో కొత్త పైపులు ఏర్పాటు చేస్తారు.

24, 25 తేదీల్లో నీటి సరఫరా బంద్

ఈనాడు, హైదరాబాద్: నగరానికి తాగునీటిని అందించే కృష్ణా ఫేజ్‌-3లో 2375 ఎంఎం వ్యాసం ఉన్న పంపింగ్ మెయిన్‌కు భారీ చిల్లులు ఏర్పడినట్లు తెలుస్తోంది. మరమ్మతులు చేసేందుకు ఈ నెల 24, 25 తేదీల్లో ఫేజ్‌-3 వ్యవస్థను షట్‌డౌన్ చేయనున్నారు. ఫలితంగా నగరంలోని పలు ప్రాంతాల్లో రెండు రోజులు నీటి సరఫరా బంద్ చేస్తున్నట్లు జలమండలి సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఫలితంగా శాస్త్రిపురం, బండ్లగూడ, భోజగుట్ట, ఫిలింనగర్, ప్రశాసన్‌నగర్, తట్టిఖానా, లాలాపేట్, సాహెబ్‌నగర్, ఆటోనగర్, సరూర్‌నగర్, వాసవి రిజర్వాయర్ల ప్రాంతం, సైనిక్‌పురి, మౌలాలి, గచ్చిబౌలి, మాదాపూర్, అయ్యప్పసొసైటి, కావూరిహిల్స్, స్నేహపురి, కైలాసగిరి, దేవేంద్రనగర్, మధుబన్, దుర్గానగర్, బుద్వేల్, సులేమాన్‌నగర్, గోల్డెన్‌హైట్స్, 9 నంబర్, కిస్మత్‌పూర్, గంధంగూడ, బోడుప్పల్, మల్లికార్జునగర్, మాణిక్‌చంద్, చెంగిచర్ల, భరత్‌నగర్, షిర్డాదిగూడ, పెద్దఅంబర్‌పేట్, ధర్మసాయి(శంషాబాద్)ల్లో సరఫరా నిలుపుదల చేయనున్నట్లు పేర్కొంది.

రూ.30వేలు చెల్లించండి

పార్కింగ్ నిర్వాహకులు, హెచ్‌ఎండీఏను ఆదేశించిన కమిషన్

ఈనాడు, హైదరాబాద్: కూకట్‌పల్లి గాయత్రినగర్‌కు చెందిన హరిక్రిష్ణ 2022 అక్టోబర్ 8న తన రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌ను రూ.20లు చెల్లించి పార్కింగ్‌లో ఉంచి కుటుంబంతో ఎన్టీఆర్ గార్డెన్‌కి వెళ్లి వచ్చేలోగా బండి కనిపించలేదు. సైఫాబాద్ ఠాణాలో ఫిర్యాదు చేశారు. రెండు నెలల తర్వాత వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని అప్పగించగా అప్పటికే అది పూర్తిగా పాడైపోయింది. మరమ్మతులకు ఫిర్యాదీకి రూ.28వేలు ఖర్చయ్యాయి. పార్కింగ్ నిర్వహణదారు, లైసెన్స్ ఇచ్చిన హెచ్‌ఎండీఏ నిర్లక్ష్యం కారణంగానే తన వాహనం పోయిందని, పైగా మరమ్మతులతో నష్టపోయానంటూ రంగారెడ్డి జిల్లా వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించారు. ఇరువర్గాల వాదనలు, సాక్ష్యాధారాలు పరిశీలించిన కమిషన్.. ఫిర్యాదీ మానసిక వేదనకు పరిహారం రూ.25వేలు, కేసు ఖర్చులు రూ.5వేలు చెల్లించాలని ఆదేశించింది.

రూ.3 కోట్ల విలువైన గంజాయి.. డ్రగ్స్ దహనం

ఎక్సైజ్ శాఖ అధికారుల సమక్షంలో నిప్పు

అబిడ్స్, నందిగామ, న్యూస్‌టుడే: ఎక్సైజ్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హైదరాబాద్‌లోని ఏడు ఎక్సైజ్ స్టేషన్లలో నమోదైన 219 కేసుల్లో పట్టుబడిన రూ.3 కోట్ల విలువ చేసే గంజాయి, డ్రగ్స్‌ను సోమవారం దహనం చేశారు. హైదరాబాద్ డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఛైర్మన్ కేఏబీ శాస్త్రి ఆదేశాల మేరకు ఏఈఎస్ శ్రీనివాస్‌రావు పర్యవేక్షణలో ధూల్‌పేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నమోదైన 104 కేసులు, జూబ్లీహిల్స్‌లో నమోదైన 24, కాచిగూడ 6, మలక్‌పేట 5, సికింద్రాబాద్ 35, నారాయణగూడ 23, ముషీరాబాద్ 22 కేసుల్లో పట్టుబడిన గంజాయి, డ్రగ్స్‌ను రంగారెడ్డి జిల్లా నందిగామ ఈదులపల్లిలో జీకే మల్టికేవ్ ఇండియా ప్రైవేట్ కంపెనీలో కాల్చివేశారు. 756.356 కిలోల గంజాయి, 1.315కిలోల ఎండు గంజాయి, 8 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్, 1235.06 కేజీల పాపిస్ట్ర, 6 గంజాయి మొక్కలను, ఇతర రకాలుగా పట్టుబడిన 10 కిలోల హ్యాష్ ఆయిల్, కొకైన్, గంజాయి చాక్లెట్లను ధ్వంసం చేసినట్లు అధికారులు వెల్లడించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఎన్‌డీపీఎస్ కింద పట్టుబడిన ఈ గంజాయి డ్రగ్స్‌ను ఎక్సైజ్ శాఖ కమిషనరు ఇ.శ్రీధర్, డైరెక్టరు కమలాసన్‌రెడ్డి, డిప్యూటీ కమిషనర్ కేఏబీ శాస్త్రి, సహాయ కమిషనర్ అనీల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.



నందిగామ పరిశ్రమలో దహనం చేయడానికి తీసుకొచ్చిన గంజాయి, డ్రగ్స్‌తో అబ్కారీ అధికారులు

ఈనాడు
దినపత్రికలో అన్నిరకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు 99635 22257
అమీర్‌పేట్ డివిజన్ 80085 97633
ఎల్.బి.నగర్ డివిజన్ 90000 15736
కూకట్‌పల్లి డివిజన్ 80085 15142
క్లాసిఫైడ్స్ యాడ్స్ కొరకు : 9908016959
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 8008012478, 8008611167

(c) eenadu

న్యాయవాదుల నిరసన



రంగారెడ్డి జిల్లా కోర్టులు, న్యూస్‌టుడే: సికింద్రాబాద్ పరిధిలోని ఓ ఆలయంలో విగ్రహం ధ్వంసం వెనక ఉన్న శక్తులను ప్రభుత్వం కనిపెట్టి కఠినంగా శిక్షించాలని తెలంగాణ న్యాయవాదుల పరస్పర సహాయక సహకార సంఘం అధ్యక్షుడు పి.శ్రీకాంత్ డిమాండ్ చేశారు. విగ్రహంపై దాడికి నిరసనగా హిందూ న్యాయవాదుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో సోమవారం రంగారెడ్డి జిల్లా కోర్టుల భవన సముదాయం ఎదుట ధర్నా నిర్వహించారు. శ్రీకాంత్‌తో పాటు ఐక్య వేదిక నేతలు మాట్లాడుతూ.. ఆలయాలపై దాడులను ఖండిస్తూ శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న వారిపై లాఠీఛార్జ్ చేసిన పోలీసులను సస్పెండ్ చేయాలని డిమాండ్‌చేశారు. పీరం ప్రదీప్‌కుమార్, నరేశ్‌కుమార్ నల్లిగొండ, చంద్రశేఖర్, మర్రి ప్రతాప్‌రెడ్డి, గురువయ్య, రూప, బాల్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎల్.బి.నగర్

• ఎల్.బి.నగర్ • మలక్‌పేట

ప్రజల ఫిర్యాదులను పరిష్కరించాలి: ఎమ్మెల్యే

అక్బర్‌బాగ్, న్యూస్‌టుడే: ప్రజల ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించాలని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల సూచించారు. సోమవారం ఆయన జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి ఓల్డ్ మలక్‌పేటలో పర్యటించారు. స్థానికులతో మాట్లాడి, సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం బలాల మాట్లాడుతూ.. ప్రజలు స్థానిక సమస్యలను తెలియజేయగానే, అధికారులు స్పందించాలన్నారు. సాధ్యమైనంత త్వరగా ఆయా సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఎంఐఎం నాయకులు, జీహెచ్‌ఎంసీ అధికారులు పాల్గొన్నారు.



స్థానికులతో మాట్లాడుతున్న బలాల

సంక్షిప్త సమాచారం

విద్యుత్తు డీఈకి సత్కారం



సైదాబాద్: అస్మాన్‌గఢ్ విద్యుత్తు విభాగం నూతన డీఈగా బాధ్యతలు స్వీకరించిన టి. విష్ణువర్ధన్‌రెడ్డిని టీజీయూఈఈయూ -సీఐటీయూ యూనియన్ అస్మాన్‌గఢ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సత్కరించారు. సైదాబాద్ అస్మాన్‌గఢ్‌లోని డివిజన్ కార్యాలయంలో డీఈని కలిసి శాలువాతో సన్మానించారు. రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎం. రాము, సర్కిల్ అధ్యక్షుడు తహ్సీన్ షరీఫ్, డివిజన్ కమిటీ గౌరవ అధ్యక్షుడు సులేమాన్, డివిజన్ అధ్యక్షుడు శ్రీధర్, ప్రధాన కార్యదర్శి ఎస్.సురేశ్‌గౌడ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణి

ఎల్బీనగర్, న్యూస్‌టుడే: ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని హయత్‌నగర్ సర్కిల్ డీసీ తిప్పర్తి యాదయ్య అన్నారు. సర్కిల్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10.30 నుంచి 1 గంట వరకు ప్రజావాణి నిర్వహించారు. మొత్తం ఎనిమిది ఫిర్యాదులు వచ్చాయి. ఫిర్యాదులను సంబంధిత శాఖలకు పంపి, త్వరితగతిన పరిష్కారమయ్యేలా చూస్తామని తెలిపారు.

క్రీడలకు పెద్దపీట: కార్పొరేటర్

కర్మన్‌ఘాట్: కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాతా నాయక్ అన్నారు. సాగర్ రింగ్ రోడ్డు నుంచి టీకేఆర్ కమాన్, బీఎన్‌రెడ్డి నగర్ చౌరస్తా వరకూ నిర్మించిన డివైడర్లపై పలు క్రీడా చిత్రాలను గీయిస్తున్నారు. ఏఈ మల్లికార్జున్‌తో కలసి కార్పొరేటర్ సోమవారం వాటిని పరిశీలించారు. కాంగ్రెస్ నేత గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆసుపత్రుల వద్ద అన్నదానం

మూసారాంబాగ్: దిల్‌సుఖ్‌నగర్ పరిధిలోని 'రెడీ టూ సర్వ్' సంస్థ ఆధ్వర్యంలో సోమవారం నిలోఫర్, ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రుల వద్ద రోగుల బంధువులు, కుటుంబసభ్యులకు అన్నదానం చేశారు. పిట్ట శ్రీనివాస్ రెడ్డి, బలం వెంకటేశ్, ఆర్యన్ శ్రీనివాస్, నిర్వాహకులు పెద్ది శంకర్ గౌడ్ పాల్గొన్నారు.

ఇబ్బందులు లేకుండా చర్యలు

కర్మన్‌ఘాట్: ప్రణాళికతో చదివి విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రంగారెడ్డి జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి జయచంద్రారెడ్డి అన్నారు. చంపాపేట ప్రభుత్వ పాఠశాలలో సోమవారం ప్రారంభమైన ఎస్ఏ-1 పరీక్షలను ప్రధానోపాధ్యాయులు అనంతరెడ్డితో కలసి పరిశీలించారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

కార్పొరేటర్‌కు వినతి

హయత్‌నగర్: కాలనీ సమస్యలు పరిష్కరించాలని హయత్‌నగర్ డివిజన్ రామకృష్ణనగర్ కాలనీవాసులు సోమవారం కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్పొరేటర్ సోమవారం కాలనీలో పర్యటించగా, స్థానికులు తమ సమస్యలను వివరించారు. స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ త్వరలోనే అధికారులతో సమావేశమై, పరిష్కార చర్యలు చేపతామన్నారు. జీవన్‌రెడ్డి, వెంకటేశ్ గౌడ్, వెంకటేశ్, శ్రీనివాస్, యాదగిరి, కాశీపతి పాల్గొన్నారు.

పెద్దలకు ఆటల పోటీలు

వనస్థలిపురం: విద్యార్థులు పెద్దలను, గురువులను గౌరవించాలని పలువురు సూచించారు. వనస్థలిపురం బచ్‌పన్ అకాడమిక్ హైట్స్‌లో సోమవారం గ్రాండ్ పేరెంట్స్ డే నిర్వహించారు. విద్యార్థుల అమ్మమ్మ, నాన్నమ్మలు, తాతయ్యలకు క్రీడాపోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. రూపారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డు పనుల పరిశీలన

వనస్థలిపురం: రోడ్డు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కార్పొరేటర్లు లచ్చిరెడ్డి, నవజీవన్‌రెడ్డిలు సూచించారు. బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధి సామనగర్‌లో చేపట్టిన రోడ్డు పనులను సోమవారం కార్పొరేటర్లు, ఏఈ నరేందర్ తేజ కలిసి పరిశీలించారు. సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని సూచించారు. కాలనీ అధ్యక్షుడు సామ బలవంతరెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో ఉన్నతస్థానం

మూసారాంబాగ్: జీవితంలో గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలని ఏపీ మాజీ మంత్రి, అవంతి విద్యాసంస్థల ఛైర్మన్ శ్రీనివాసరావు విద్యార్థులకు సూచించారు. దిల్‌సుఖ్‌నగర్‌లోని అవంతి పీజీ కళాశాలలో సోమవారం ఎంబీఏ, ఎంసీఏ విద్యార్థులకు 'విద్యారంభం' పేరిట ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలనతో ఉన్నతస్థానాలకు ఎదగాలని సూచించారు. జీవీఎస్ సుబ్రహ్మణ్యం, శ్రీనాథ్‌రెడ్డి, రామకృష్ణ మఠం ప్రతినిధి బ్రహ్మచారి శ్యాం మహరాజ్, శ్రవణ్, జయప్రద, అప్పారావు పాల్గొన్నారు.

భూగర్భ శాస్త్రవేత్తల కార్ఖానా.. జీఎస్ఐ

● బండ్లగూడలో తొమ్మిది నెలల పాటు అత్యుత్తమ శిక్షణ

బండ్లగూడ, న్యూస్‌టుడే: అపారమైన భూగర్భ ఖనిజ సంపద భారతదేశ సొంతం. భూగర్భంలోనే కాకుండా పర్వతాలు, సముద్రాలు, నదుల్లో సైతం ఖనిజ నిక్షేపాలు కొదవ లేదు. వీటి అన్వేషణకు అవసరమైన పరిశోధనలు చేసేదే.. బండ్లగూడ పరిధిలోని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ఐ). నూతన ఖనిజ నిక్షేపాలను అన్వేషిస్తూ.. దేశాన్ని ఉన్నతస్థానంలో నిలిపేందుకు ఈ సంస్థ శాస్త్రవేత్తలు నిత్యం కృషి చేస్తుంటారు. ఇక్కడ శాస్త్రవేత్తలుగా ఎంపిక కావడం ఆషామాషీ విషయం కాదు. జియాలజీలో డిగ్రీలు, పీజీలు పూర్తి చేశాక.. యూపీఎస్సీ నిర్వహించే పరీక్షల్లో ఉత్తీర్ణులు కావాలి. జాతీయ స్థాయిలో ఏటా నిర్వహించే ఈ పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారికి జీఎస్ఐలో 9 నెలల పాటు శిక్షణ ఇస్తారు. అనంతరం దేశవ్యాప్తంగా సంస్థ ఆధ్వర్యంలో పని కల్పిస్తారు. ఇలా ఎంపికైన 171 మంది ప్రస్తుతం బండ్లగూడలోని జీఎస్ఐ ప్రధాన శిక్షణ సంస్థలో శిక్షణ పొందుతున్నారు. తెలంగాణ నుంచి ఇద్దరు, ఆంధ్రప్రదేశ్ నుంచి ఒకరు.. మొత్తం ముగ్గురు తెలుగు యువకులు శిక్షణలో ఉన్నారు.



బండ్లగూడలోని శిక్షణ సంస్థ

మూడు విడతలుగా..

సంస్థ డిప్యూటి డైరెక్టర్ జనరల్‌తో పాటు 18 నిష్ణాతులైన అధ్యాపక బృందం ఉంది. ఎంపికైన యువతీయువకులకు అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన శిక్షణ అందిస్తున్నారు. మొత్తం తొమ్మిది నెలల శిక్షణ మూడు విడతలుగా సాగుతుంది. శిక్షణ సంస్థలో 60 రోజుల పాటు తరగతులు ఉంటాయి. అనంతరం 130 రోజులు క్షేత్రస్థాయి పర్యటన ఉంటుంది. ఈ పర్యటనలో గనులు, ఖనిజ నిక్షేపాల వద్ద శిక్షణ ఇస్తారు. సొంతంగా అధ్యయనం చేసి, పరిశీలించిన అంశాలను నివేదిక రూపంలో సమర్పించాల్సి ఉంటుంది. ఇది పూర్తయ్యాక.. 105 రోజులు పాటు ప్రయోగాలతో నమూనా పరీక్షలో శిక్షణ ఇచ్చి, వారికి పూర్తిస్థాయి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దుతారు. అనంతరం దేశవ్యాప్తంగా ఉన్న జీఎస్ఐ సంస్థలకు కేటాయిస్తారు. శిక్షణ పొందేవారికి వసతి, భోజన సౌకర్యం కల్పిస్తున్నట్లు సంస్థ ప్రజా సంబంధాల అధికారి డా.గంజి మల్లేశ్ తెలిపారు.

రెండో ప్రయత్నంలో ఉద్యోగం..

– ఎం.హనుమంతు, యువ జియాలజిస్టు, నాగర్‌కర్నూల్ జిల్లా



మాది నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం వట్టెం గ్రామం. డిగ్రీ వరకు ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే చదివా. ఇంటర్ అధ్యాపకుడి ప్రేరణతో జియాలజీపై ఆసక్తి పెరిగింది. బనారస్ విశ్వవిద్యాలయంలో పీజీ పూర్తి చేసి, యూపీఎస్సీ పరీక్షకు సన్నద్ధమయ్యా. రెండో ప్రయత్నంలో ఎంపికై.. ప్రస్తుతం శిక్షణ పొందుతున్నా. ఆహ్లాదకర వాతావరణం, అత్యుత్తమ బోధకుల కారణంగా నిత్యం నూతన విషయాలు నేర్చుకుంటున్నా.

పీహెచ్‌డీ పూర్తయ్యాక..

– డా.దీపాన్విత సేన్ గుప్తా, పశ్చిమబెంగాల్



మా నాన్న జీఎస్ఐలో శాస్త్రవేత్త కావడంతో చిన్నతనం నుంచే ఈ రంగంపై ఆసక్తి పెరిగింది. ఆయన స్ఫూర్తితోనే జియాలజీలో డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీ పూర్తి చేశాను. జీఎస్ఐలో చేరాలన్న ఆశయంతో యూపీఎస్సీ పరీక్షలకు సన్నద్ధమయ్యా. నాలుగో ప్రయత్నంలో విజయం సాధించి, ప్రస్తుతం ఇక్కడ శిక్షణ పొందుతున్నాను. వృత్తిలో అత్యుత్తమంగా రాణించి, దేశాభివృద్ధికి పాటుపడాలని భావిస్తున్నా.

మేమున్నాం.. మీకు తోడుగా..

ఉ.10 నుంచి మ.1 గంట మధ్య

ఎల్బీనగర్: 76759 19030

మలక్‌పేట: 80085 73284

హయత్‌నగర్: 98336 64897

కర్మన్‌ఘాట్: 94400 32872

బండ్లగూడ: 96034 78579

మూసారాంబాగ్: 79933 00559

న్యూస్‌టుడే, సైదాబాద్, వనస్థలిపురం

? సైదాబాద్-సరూర్‌నగర్ మార్గంలో ఉన్న బల్దియా రోడ్లను ఆక్రమించి, అక్రమంగా వ్యాపారాలు చేస్తున్నారు. వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది.- పరమేశ్వర్, సైదాబాద్

✓ వాహన రాకపోకలకు ఇబ్బందులు లేకుండా తక్షణమే పరిష్కార చర్యలు చేపడతాం.

- నరసింహ నాయక్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్, సంతోశ్‌నగర్

? ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలో సాగర్ కాంప్లెక్స్ శ్రీపురం కాలనీల్లో వీధికుక్కల బెడద అధికమైంది. చిన్నారులు, మహిళలు బయటకెళ్లాలంటే ఇబ్బంది పడుతున్నారు. **- జగన్, సాగర్ కాంప్లెక్స్**

✓ క్షేత్రస్థాయిలో పరిశీలించి, సిబ్బందిని పంపి కుక్కలను పట్టి తరలిస్తాం.

- యాదగిరి, వెటర్నరీ అధికారి

సాంఘికశాస్త్రం పాఠాలు చెప్పేదెవరు?


● నిబంధనలకు విరుద్ధంగా ఉపాధ్యాయురాలి డిప్యూటేషన్

● విద్యాశాఖ వింతపోకడ.. నష్టపోతున్న విద్యార్థులు

కడ్తాల్ (ఆమనగల్లు), న్యూస్‌టుడే: ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన చేయాలనే లక్ష్యంతో ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసింది. కొందరు ఉపాధ్యాయులు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహించడం ఇష్టం లేక, డిప్యూటేషన్‌పై పట్టణ ప్రాంతాల్లోని పాఠశాలలకు వెళ్తున్నారు. దీంతో గ్రామీణ పాఠశాలల్లో సబ్జెక్టుల వారీగా విద్యాబోధన లేకపోవడంతో విద్యార్థులు నష్టపోతున్నారు. ఇలాంటి పరిస్థితే కడ్తాల్ మండలం రావిచేడ్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో నెలకొంది. రావిచేడ్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు 135 మంది విద్యార్థులు ఉన్నారు. ఐదు తరగతుల్లోని 135 మంది విద్యార్థులకు ఎం.శ్రీదేవి అనే ఉపాధ్యాయురాలు సాంఘికశాస్త్రం బోధించేవారు. ఈ ఉపాధ్యాయురాలు డిప్యూటేషన్‌పై గత నెల 30న ఇక్కడి నుంచి సరూర్‌నగర్ మండలం కర్మాన్‌ఘాట్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు వెళ్లారు. ఉన్న ఒక్క ఉపాధ్యాయురాలు డిప్యూటేషన్‌పై వెళ్లడంతో విద్యార్థులకు సాంఘిక శాస్త్రం పాఠాలు చెప్పటానికి ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. సబ్జెక్టుకు ఒక్క ఉపాధ్యాయ పోస్టు ఉన్న పాఠశాలకు మరో ఉపాధ్యాయుడిని నియమించిన తర్వాతే.. అక్కడ ఉన్నవారిని బదిలీ చేయాలనే నిబంధన ఉన్నా.. అందుకు విరుద్ధంగా డిప్యూటేషన్ ఎలా ఇచ్చారని ఉపాధ్యాయ వర్గాల్లో చర్చించుకుంటున్నారు. ఈ విషయంపై 'న్యూస్‌టుడే' ఇన్‌ఛార్జి ఎంఈవో సత్యనారాయణను వివరణ కోరగా.. ఉన్నతాధికారులు డిప్యూటేషన్ ఇవ్వడంతోనే రిలీవ్ చేశామని చెప్పారు.

పట్టపగలే వెలుగులు

వీధి దీపాలు పగటి పూట సైతం వెలుగుతున్నాయి. బీఎన్ రెడ్డినగర్ డివిజన్ సచివాలయ నగర్ హోమియో ఆసుపత్రి సమీపంలో, రాఘవేంద్ర స్వామి ఆలయం ఎదుట సోమవారం పగలు సైతం వెలుగులు పంచుతూ కనిపించాయి. అధికారులు స్పందించి విద్యుత్తు వృథాను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు. **– న్యూస్‌టుడే, వనస్థలిపురం**



సచివాలయ నగర్‌లో..



రాఘవేంద్ర స్వామి ఆలయం ఎదురుగా..

పాఠశాల నిర్మాణాల కూల్చివేత

బండ్లగూడ, న్యూస్‌టుడే: వివాదంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని పరిరక్షించాలని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రజావాణిలో వినతి సమర్పించేందుకు కలెక్టర్ కార్యాలయానికి వెళ్లారు. సరిగ్గా అదే సమయంలో బడి చుట్టూ కట్టిన ప్రహరీ, సగంలో నిలిచిన గోడలను కూల్చివేసిన ఘటన నాగోల్ డివిజన్ బండ్లగూడలో చోటుచేసుకుంది. ఈ నెల 18న బండ్లగూడ ప్రభుత్వ పాఠశాల స్థలం ఆక్రమణపై 'స్థలం ఉంది.. చిత్తశుద్ధి కరవైంది' శీర్షికన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. ఇందుకు స్పందించిన విద్యాశాఖ అధికారి, బండ్లగూడ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శనివారం తల్లిదండ్రులు, స్థానికులతో సమావేశం ఏర్పాటు చేశారు. సమస్యను ప్రజా వాణిలో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు. సోమవారం తల్లిదండ్రులు, స్థానికులు, ఉపాధ్యాయులు కలిసి కలెక్టరేట్‌కు వెళ్లారు. రెండు జేసీబీలు, టిప్పర్లతో వచ్చిన కొందరు ప్రహరీ, పాత భవనం గోడలను కూల్చివేశారు. సమాచారం అందుకున్న ఉప్పల్ మండల తహసీల్దార్ వాణిరెడ్డి, సిబ్బందిని పంపించి కూల్చివేతలు నిలిపివేయించారు. తమకు కోర్టు నుంచి ఎలాంటి ఆదేశాలు అందలేదని ఎంఈవో రామారావు అన్నారు. కూల్చివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని నాగోల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తామన్నారు. తహసీల్దార్ ఆదేశాల మేరకు ఉప్పల్ మండల ఆర్ఐ అశ్విని కూల్చివేతలు పరిశీలించారు. మంగళవారం సర్వే చేపట్టి, పూర్తిస్థాయి నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు.



కూల్చివేత అనంతరం..

సదర్ విజయవంతం చేయండి



గోడ పత్రిక ఆవిష్కరణలో యాదవ సంఘం ప్రతినిధులు

చంచల్‌గూడ, న్యూస్‌టుడే: సదర్ మేళా వేడుకల్లో యాదవులు అంతా పాల్గొని విజయవంతం చేయాలని ఉప్పరిగూడ యాదవ సంఘం ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. దీపావళి మరుసటి రోజు నవంబరు 1న చావుని చంచల్‌గూడ చౌరస్తాలో నిర్వహిస్తున్నట్లు సంఘం ప్రతినిధి నిరంజన్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా వేడుకల వివరాలతో కూడిన గోడ పత్రికను సోమవారం ఉప్పరిగూడ రామాలయంలో ఆవిష్కరించారు. సంపత్‌యాదవ్, రాంపాల్‌యాదవ్, నిరంజన్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, రాజు యాదవ్ పాల్గొన్నారు.

31న మన్సూరాబాద్ క్రాస్‌రోడ్డులో..

ఎల్బీనగర్, న్యూస్‌టుడే: అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో మన్సూరాబాద్ క్రాస్ రోడ్డులో సదర్ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పోచబోయిన గణేశ్ యాదవ్, మాజీ కౌన్సిలర్ ఈశ్వరమ్మ యాదవ్ తెలిపారు. మన్సూరాబాద్‌లో సోమవారం నిర్వహించిన సమావేశంలోమాట్లాడారు. అక్టోబరు 31వ తేదీన రాత్రి 8 గంటల సదర్ ప్రారంభం అవుతుందన్నారు. జగదీశ్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, కృష్ణయాదవ్, రవి యాదవ్, చిట్టి యాదవ్ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

It is informed to the General Public that my client Sri. Kammari Chandrasekhar S/o. K. Monaiah, R/o. H.No. 4-91/1, Ghanapur Village, Patancheru Mandal, Sangareddy District is intending to purchase the Open Plot No. 132 in Sy.No. 160, Admg. 350 Sq Yds situated at Nandigama Village, Patancheru Mandal, Sangareddy District from Sri Thota Narender Reddy S/o. Sri. Thota Raghava Reddy, R/o. H.No. 1-10-161/3, Bharathi Nagar Colony, Alwal, Secunderabad who is the absolute owner and possessor of said Plot and my client entered into an Agreement of sale to purchase the same by paying valued sale considerable amount as advance. If any body having right, title or interest in any manner over the said plot may approach his counsel within seven (7) days on publication of this notice along with substantial proof of documentary evidence, thereafter no claim or objection will be entertained and my client will proceed in the said transaction.

Sd/- **M. NARSIMLU,** Advocate
H.No. 12-193/A, Srinagar Colony,
PATANCHERU. **Cell: 9440477482**

బొమ్మలగుడి రోడ్డు విస్తరించండి

హయత్‌నగర్, న్యూస్‌టుడే: హయత్‌నగర్ పరిధి బొమ్మలగుడి ఎదురు ప్రధాన రోడ్డును విస్తరించాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. ఎల్బీనగర్ జడ్సీ హేమంత్ పాటిల్‌తో కలిసి సోమవారం స్థానికంగా పర్యటించారు. లక్ష్మీభవానీ కాలనీ, సిరి హిల్స్, వినాయక్ నగర్, పవనగిరి కాలనీ, రాజరాజేశ్వరి కాలనీ, వీరన్న గుట్ట పరిసరాల్లో పర్యటించారు. స్థానికులతో మాట్లాడి డ్రైనేజీ, రోడ్ల సమస్యలు తెలుసుకున్నారు. ఒకవైపు విద్యుత్ నియంత్రికలు, మరోవైపు ఆక్రమణలతో బొమ్మలగుడి ఎదురుగా ఉన్న ప్రధాన రోడ్డు ఇరుకుగా మారిందని, తక్షణమే వాటిని తొలగించి విస్తరించాలని సూచించారు. వీరన్నగుట్ట మీదకు రోడ్డు వేయాలని జడ్సీని కోరారు. హయత్‌నగర్ డీసీ తిప్పర్తి యాదయ్య, భారాస నేతలు కొప్పుల విఠల్‌రెడ్డి, జక్కిడి మల్లారెడ్డి, నేతలు వెంకట్‌రెడ్డి, జగదీశ్ యాదవ్, అనిల్ కుమార్, చంద్రారెడ్డి పాల్గొన్నారు.



జడ్సీకి సమస్య వివరిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

రాష్ట్రస్థాయి ఉత్తమ అధ్యాపకుడికి సన్మానం

హయత్‌నగర్, న్యూస్‌టుడే: సాహిత్య, సామాజిక సేవా రంగాల్లో తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.రాకేశ్ భవాని చేస్తున్న సేవలు, కృషి అభినందనీయమని హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జ్యోత్స్నప్రభ కొనియాడారు. రాష్ట్రస్థాయి ఉత్తమ అధ్యాపకుడిగా పురస్కారం అందుకున్న ఆయనను సోమవారం హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని కాళోజీ ప్రాంగణంలో అధ్యాపకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కడెం సోమన్న, సుబ్రహ్మణ్యం, విద్యార్థులు పాల్గొన్నారు.



డా.రాకేశ్ భవానిని సత్కరించిన అధ్యాపకులు

పొంచి ఉన్న ప్రమాదం



మలక్‌పేట పరిధిలో పలు ప్రాంతాల్లో విద్యుత్తు స్తంభాలకు ఇష్టానుసారంగా ప్రమాదకరంగా కేబుల్ తీగలు ఏర్పాటు చేస్తున్నారు. నివాసాల మధ్యలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. అగ్ని ప్రమాదాలకు సైతం ఆస్కారం ఉంది. అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని స్థానికుల కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, సైదాబాద్

ఆటోపై కెమెరా.. వీధుల్లో సంచారం



మలక్‌పేట పరిధిలోని పలు ప్రధాన, అంతర్గత మార్గాలను చిత్రీకరించేందుకు ఓ ప్రైవేటు సంస్థ సర్వే చేస్తోంది. భారీ కెమెరాను ఆటోపై బిగించి మలక్‌పేట పరిధిలోని కాలనీల్లో తిప్పుతున్నారు. స్థానికులు వాహనాన్ని ఆసక్తిగా తిలకిస్తున్నారు. – న్యూస్‌టుడే, సైదాబాద్

పరిశుభ్రతే లక్ష్యం

23 నుంచి 29 వరకు ప్రత్యేక డ్రైవ్

చంచల్‌గూడ, న్యూస్‌టుడే: జీహెచ్ఎంసీ అధికారులు ఎన్ని ప్రయోగాలు చేసినా.. పారిశుద్ధ్యం మెరుగుపడటం లేదు. రహదారుల పక్కన, కూడళ్లు, గల్లీల్లో చెత్తాచెదారం, నిర్మాణ వ్యర్థాలే దర్శనమిస్తున్నాయి. ఆయా ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం, ఇతర వ్యర్థాలను తరలించేందుకు రెండు, మూడేళ్లుగా అధికారులు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నా.. ఫలితం కనిపించడం లేదు. ఈ నేపథ్యంలోనే రహదారుల పక్కన పారబోసిన నిర్మాణ వ్యర్థాలు, చెట్ల కొమ్మలను తరలించేందుకు అక్టోబరు 23 నుంచి 29 వరకు ప్రత్యేక డ్రైవ్ అమలు చేయాలని మలక్‌పేట సర్కిల్ అధికారులు నిర్ణయించారు.

గుట్టలను గుర్తించి..

మలక్‌పేట సర్కిల్ పరిధిలో సైదాబాద్, ఆజంపుర, చావుని, మూసారాంబాగ్, ఓల్డ్ మలక్‌పేట, అక్బర్‌బాగ్, డబీర్‌పుర డివిజన్లు ఉన్నాయి. ఆయా డివిజన్ల పరిధిలో నిర్మాణ వ్యర్థాలు, చెత్త పేరుకుపోయిన ప్రాంతాలను ముందుగా పారిశుద్ధ్య అధికారులు గుర్తిస్తున్నారు. ఏడు డివిజన్లలో 100 నుంచి 150 వరకు భవన నిర్మాణ వ్యర్థాల గుట్టలు, 60 నుంచి 70 ప్రాంతాల్లో చెత్త, 30 నుంచి 40 ప్రాంతాల్లో చెట్ల కొమ్మలు పేరుకుపోయినట్లు అధికారుల పరిశీలనలో తేలింది. ఈ ప్రాంతాల్లోని చెత్త, ఇతర వ్యర్థాలను ప్రత్యేక డ్రైవ్ ద్వారా తొలగించనున్నారు.



చంచల్‌గూడ జైలు వసతి గృహాల వద్ద పేరుకుపోయిన నిర్మాణ వ్యర్థాలు

ఒక్కో డివిజన్‌కు రెండు వాహనాలు..:

- జయంత్, ఉప కమిషనర్, మలక్‌పేట

ప్రత్యేక డ్రైవ్ కోసం ఒక్కో డివిజన్‌కు రెండు ప్రత్యేక వాహనాలు, ఇద్దరు రాంకీ సిబ్బంది, జీహెచ్ఎంసీకి చెందిన జవాన్‌ను బృందంగా నియమించాం. వ్యర్థాల తొలగింపు, చెట్ల కొమ్మల తరలింపునకు కావాల్సిన అన్నిరకాల పనిముట్లు కేటాయిస్తున్నాం. పర్యవేక్షణ బాధ్యతలను ఓ ఇంజినీరింగ్ అధికారికి అప్పగించనున్నాం. ఈ బృందాలు ముందుగా గుర్తించిన ప్రాంతాల్లో చెత్త, వ్యర్థాలు, చెట్ల కొమ్మలను తరలించి, ఆయా ప్రాంతాలను శుభ్రం చేస్తాయి. ప్రతి రోజు ఏయే డివిజన్లలో ఎన్ని టన్నుల వ్యర్థాలు తరలించారో నివేదిక రూపంలో సర్కిల్ కార్యాలయాలకు నివేదించాల్సి ఉంటుంది.

వసతిగృహం నుంచి పారిపోయిన విద్యార్థులు

● కుటుంబసభ్యులకు అప్పగించిన పోలీసులు

వనస్థలిపురం, న్యూస్‌టుడే: ప్రైవేటు పాఠశాల వసతి గృహం నుంచి రాత్రి వేళ ఇద్దరు విద్యార్థులు తప్పించుకొని పోయిన ఘటన వనస్థలిపురం ఠాణా పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలోని వేర్వేరు గ్రామాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు.. వనస్థలిపురం వెంకటరమణ కాలనీలోని రవీంద్రభారతి పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నారు. ఆదివారం రాత్రి 12.30 గంటల సమయంలో ఇద్దరు విద్యార్థులు.. మూడో అంతస్తు నుంచి కిందకు వచ్చి, గేట్ పక్కనున్న పాత గ్రిల్స్‌ను తొలగించి బయటకొచ్చారు. పాఠశాల సమీపంలోని హస్తినాపురం చౌరస్తా నుంచి ఆటోలో సంతోశ్‌నగర్ చౌరస్తాకు చేరుకున్నారు. రాత్రి సమయంలో గ్రామానికి వెళ్లేందుకు బస్సులు లేకపోవడంతో అక్కడే నిద్రించారు. స్వగ్రామానికి వెళ్లేందుకు ఓ విద్యార్థి ఉదయమే బస్సు ఎక్కగా, బస్సులు లేకపోవడంతో మరో విద్యార్థికి కుటుంబ సభ్యులకు ఫోన్ చేశాడు. అప్పటికే పాఠశాల యాజమాన్యం చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు వారిద్దరిని గుర్తించి.. కుటుంబసభ్యులకు అప్పగించారు.

Summons for Settlement of Issues
IN THE COURT OF SENIOR CIVIL JUDGE,
RANGA REDDY, DISTRICT: AT: KUKATPALLY
O.S.No. 1219 of 2022

Between:
Sathvik Rachha ...Plaintiff
AND
Sri Lakshmi Builders & 12 Others.
...Defendants

To
M/s. Sri Lakshmi Builders, Represented by its Managing Partner: **[Defendant No.1]** Sri.P.Sandeep Kumar, S/o Late P.Sadasiva Kumar, Aged 28 years, Occ: Business, R/o H No. 17-65, Flat No.201, 2nd Floor, Shaila Enclave, Annapurna Kalyana Mandapam Road, Dilsukhnagar, Hyderabad-Telangana [Registered Firm No.821 of 2009 and Re-Constitution Memorandum Acknowledging receipt on dated: 10-07-2018, from RO, Medchal-Malkajgiri Dist.].

Whereas the Plaintiff has instituted a suit against you for **Specific Performance** and you are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit on the **22nd day of November 2024 at 10-30 'O' clock** in the forenoon to answer the claim, and further you are hereby directed to file within 30 days of service of this summons by way of this publication, a written statement of your defense and produce on the said day all documents in your possession or power upon which you base your defense.

Take notice that in default of your appearance on above said date and thereafter to file your written statement within 30 days the suit will be heard and determined in your absence.

By Order of the Court
SRIDHAR LENDALAY, P. LAKSHMAN, T.V.ARAVIND, ASHOK KUMAR SHETTY, ADVOCATES
H.No.6-3-74, Balanagar, Hyderabad – 500 042. **Mobile: 9848082044**

(c) eenadu

బల్దియా కమిషనర్‌తో మజ్లిస్ ఎమ్మెల్యేల భేటీ


కమిషనర్‌తో మాట్లాడుతున్న కౌసర్ మొహియుద్దీన్

గోల్కొండ, న్యూస్‌టుడే: తమ నియోజకవర్గాల్లోని పలు అభివృద్ధి పనుల విషయమై కార్వాన్, బహదూర్‌పుర ఎమ్మెల్యేలు కౌసర్ మొహియుద్దీన్, మొబిన్ వేర్వేరుగా సోమవారం జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇలంబర్తిని కలిశారు. రెండు నియోజకవర్గాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల విషయమై చర్చించారు. అధ్వానంగా మారిన రోడ్లకు మరమ్మతులు నిర్వహించడంతో పాటు అవసరమైన చోట కొత్తరోడ్లు వేయాలని కోరారు. పారిశుద్ధ్య నిర్వహణ సరిగా ఉండేలా అధికారులను ఆదేశించాలని కోరారు. అవసరమైన చోట బస్‌షెల్టర్లు, డ్రైనేజీలను ఏర్పాటు చేయాలన్నారు. కమిషనర్‌ను తమ నియోజకవర్గాల్లో పర్యటించాలని కోరారు.

చార్మినార్

• చార్మినార్ • కార్వాన్ • నాంపల్లి • గోషామహల్
• చాంద్రాయణగుట్ట • యాకుత్‌పుర • బహదూర్‌పుర

ఎరుకల కార్పొరేషన్‌కు నిధులు కేటాయించండి

బషీర్‌బాగ్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఏకలవ్య ఎరుకల కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు పాలక వర్గాన్ని తక్షణమే ఏర్పాటు చేయాలని ఆలిండియా ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరాయ సాయిలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సోమవారం బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎరుకల కార్పొరేషన్‌కు రూ.5 వేల కోట్ల నిధులను కేటాయించాలని తెలిపారు. బలరాం, మానుపాటి కృష్ణ, రుద్రాక్ష భాస్కర్, రవి తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సాయిలు

కోదండరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన దానం


కోదండరెడ్డిని సన్మానించిన దానం నాగేందర్ తదితరులు

గోషామహల్, న్యూస్‌టుడే: తెలంగాణ రైతు కమిషన్ ఛైర్మన్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన మాజీ మంత్రి ఎం.కోదండరెడ్డిని బూర్గుల రామకృష్ణారావు భవన్‌లో సోమవారం ఎమ్మెల్యే దానం నాగేందర్ నేతృత్వంలో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేతలు నాగభూషణం, ఏనుగల వినోద్‌కుమార్, పి.సంతోష్‌గుప్తా పాల్గొన్నారు.

బాక్సింగ్‌లో విద్యార్థి సత్తా

నారాయణగూడ, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీల్లో సెయింట్ జోసెఫ్ (కింగ్‌కోఠి) విద్యార్థి కొంగల్ల యశ్వంత్ సత్తా చాటాడు. తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సోమవారం షేక్‌పేట్‌లోని మున్సిపల్ కాంప్లెక్స్‌లో ఈ పోటీలు జరిగాయి. ఈ పోటీలో యశ్వంత్ బంగారు పతకం సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడితో పాటు ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

కులవృత్తులకు చిరునామా కుమ్మరిబస్తీ..





కార్వాన్, విజయనగర్‌కాలనీ, న్యూస్‌టుడే: దీపావళి వస్తుందంటే చాలు నెల రోజుల ముందు నుంచే కార్వాన్ కుమ్మరివాడలోని కులవృత్తులు చేసే ఇళ్లు సందడిగా కళకళలాడుతుంటాయి. పూజలకు వాడే ప్రమిదలు, దొంతులు, బొమ్మల తయారీకి కుమ్మరివాడ ప్రసిద్ధి.

నగరంలోని అనేక ప్రాంతాల నుంచి..

కార్వాన్‌తోపాటు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి ప్రమిదల్ని కొంటారు. నేటి హైటెక్ యుగంలో కులవృత్తులకు పట్టంగడుతూ పలువురు కుమ్మర బస్తీలో నాణ్యమైన మట్టిపాత్రలు, బొమ్మలు, ప్రమిదల్ని తయారు చేస్తూ ఆకట్టుకుంటున్నారు. బీటెక్, ఎంబీఏ తదితర ఉన్నత చదువులు చదివిన పిల్లలు సైతం చురుగ్గా పాల్గొంటూ శ్రమైక జీవన సౌందర్యానికి ఊపిరులూదుతున్నారు. తాతల కాలం నుంచి ఇక్కడ కులవృత్తులు నిర్వహిస్తున్నామని తయారీదారులు పేర్కొంటున్నారు. కులవృత్తుల్ని దైవంగా భావిస్తూ తక్కువ ధరకు నాణ్యమైన పూజా సామగ్రిని ప్రజలకు అందిస్తుండటంతో నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి జనం తరలివచ్చి గిరాకీ చేస్తున్నారని పేర్కొంటున్నారు.


బొమ్మల తయారీలో కార్వాన్ కుమ్మరివాడి వాసులు

వివిధ ఆకృతుల్లో...

ఇళ్ల ముందు మట్టి ముద్దలు గిర్రున తిరుగుతున్న కుమ్మరిసారె(ప్రమిదలు, మట్టిపాత్రలు, కుండల్ని తయారు చేసే చక్రం) మీద క్షణాల్లో వివిధ ఆకృతులు సంతరించుకుంటున్నాయి. భగవంతుడైన విష్ణుమూర్తి తన విష్ణు చక్రంలోంచి తమకు జీవనోపాధి కల్పిస్తున్న కుమ్మరిసారెను సృష్టించాడని వారు భావిస్తున్నారు. విశ్వకర్మ యోజన పథకాన్ని మరింత విస్తృత పరచి, పథకంపై అవగాహన పెంచి కులవృత్తులు చేసుకునే వారిని ప్రోత్సహించాలని కార్మికులు కోరుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇదిలా ఉంటే తాము నాణ్యమైన, మెత్తని, బంకమట్టిని సేకరించి తెచ్చే రంగారెడ్డి, మేడ్చల్, మహబూబ్‌నగర్ ప్రాంతాల్లోని మట్టి చెరువులు కబ్జాలకు గురవుతున్నాయని దీన్ని ప్రభుత్వం అరికట్టాలని కోరుతున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

చాంద్రాయణగుట్ట-8008573324, కార్వాన్-8008573341, నాంపల్లి-8008573338, గోషామహల్-8008573334, యాకుత్‌పుర-8008573307, చార్మినార్-9100581018

– న్యూస్‌టుడే, బేగంబజార్, సుల్తాన్‌బజార్, ఉస్మానియా ఆసుపత్రి

? గౌలిగూడ సీబీఎస్ సిటీ బస్టాపు వద్ద ఆటోవాలాలు తిష్ఠ వేస్తున్నారు. అఫ్జల్‌గంజ్, చార్మినార్, చాంద్రాయణగుట్ట వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులను దూరంలో ఆపుతున్నారు. ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.
– **సుహాసిని, గృహిణి**

✓ బస్టాపులో ఆటోవాలాలు తిష్ఠవేయకుండా ట్రాఫిక్ పోలీసులు, ఆర్టీసీ విజిలెన్స్ సిబ్బంది సహకారంతో నియంత్రిస్తాం. బస్సులు నిర్ణీత స్టాపులోనే ఆపాలని డ్రైవర్లకు ఆదేశాలు జారీ చేస్తాం.
– **రఘు, మేనేజర్, కాచిగూడ డిపో**

? సుల్తాన్‌బజార్, కందస్వామిలేన్, హనుమాన్‌టేక్డీ, బొగ్గులకుంట పరిసర ప్రాంతాల్లో రోడ్లు గోతులమయంగా మారాయి. నిత్యం ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాలు జరుగుతున్నాయి.
– **రాజేందర్‌కుమార్, వ్యాపారి, హనుమాన్‌టేక్డీ**

? బడీచౌడి, కుత్బిగూడ, పుత్లిబౌలి, గ్రీన్‌హోటల్ లేన్, వీపీజీ లేన్ ప్రాంతాల్లో రోడ్లు అధ్వానంగా మారాయి.
– **సునీల్‌యాదవ్, ప్రైవేటు ఉద్యోగి, రాంకోఠి**

✓ ఆయా ప్రాంతాల్లో పర్యటించి రోడ్లను పరిశీలిస్తాం. అవసరమైన చర్యలు తీసుకుంటాం. – **వెంకోబా, ఏఈ**

? ఉస్మానియా ప్రభుత్వ దంత వైద్యశాలలో ఎంప్లాయిస్ హెల్త్‌స్కీం విభాగం ఎక్కడ ఉందని ప్రవేశ మార్గం వద్ద సూచికబోర్డు ఏర్పాటు చేయాలి. – **అనిల్‌కుమార్, ఉద్యోగి**

✓ ప్రవేశ మార్గం వద్ద సూచిక బోర్డును ఏర్పాటు చేస్తాం.
– **డా.ఎస్ఎస్.యాదవ్, దంత వైద్యశాల ప్రిన్సిపల్**

అక్రమ కేసుల్లో జైలుకు పంపేందుకు కుట్ర: రాజాసింగ్



ధూల్‌పేట, న్యూస్‌టుడే: ప్రార్థనా మందిరంలో అమ్మవారి విగ్రహం ధ్వంసం చేసిన వారిని వదిలి పెట్టి నిరసన తెలిపిన కార్యకర్తలపై అక్రమంగా కేసులు పెట్టి జైలుకు పంపేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతోందని భాజపా ఎమ్మెల్యే రాజాసింగ్ ఆరోపించారు. సోమవారం ధూల్‌పేట ఆరామ్‌ఘర్‌కాలనీలోని ఆయన నివాసం నుంచి బయటకు రాకుండా గోషామహల్ ఏసీపీ కోట్ల వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళ్‌హాట్ సీఐ మహేశ్‌గౌడ్, ఎస్సై రాజు ఆయన్ను గృహ నిర్బంధం చేశారు. ఈ సందర్భంగా రాజాసింగ్ సోమవారం రాత్రి ఒక వీడియో విడుదల చేశారు. ఆలయంపై జరిగిన దాడిని నిరసిస్తూ హిందూ సంఘాలు, కార్యకర్తలు నిరసన తెలిపితే వారిపై లాఠీ చార్జీచేసి చేతులు, కాళ్లు విరగ్గొట్టారని పోలీసులపై ధ్వజమెత్తారు. ఆ హోటల్‌పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు, అక్కడ శిక్షణ కోసం వచ్చిన నూటా యాభై మంది ఎవరు అని ప్రశ్నించారు. కార్యకర్తలను కాపాడాల్సిన బాధ్యత తమపై ఉందని కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లను కోరారు.

యువత సామాజిక బాధ్యతతో ముందుకెళ్లాలి: జస్టిస్ చంద్రకుమార్


సమావేశంలో మాట్లాడుతున్న జస్టిస్ చంద్రకుమార్

బషీర్‌బాగ్, న్యూస్‌టుడే: యువత సామాజిక బాధ్యతతో ముందుకెళ్లాలని ఉమ్మడి రాష్ట్ర హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ కోరారు. అవినీతి, డ్రగ్స్ మాఫియా, దురాలవాట్లపై పోరాటం చేయాలని తెలిపారు. ఈ మేరకు ఆలిండియా జైహింద్ పార్టీ, సమాజ్‌వాది పార్టీల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో ఆజాద్ హింద్ ప్రభుత్వ 82వ వ్యవస్థాపక వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ.. దేశం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన సుభాష్ చంద్రబోస్‌ను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. పార్లమెంటులో నేతాజీ విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని ఆలిండియా జైహింద్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, న్యాయవాది ప్రొఫెసర్ ఎన్.దశరథ రామిరెడ్డి కోరారు. నేతాజీ అదృశ్యంపై నియమించిన షానావాజ్ ఖాన్, ముఖర్జీ కమిషన్‌ల నివేదికను బహిర్గతపర్చాలని డిమాండ్ చేశారు. పాఠ్యాంశాల్లో నేతాజీ జీవిత చరిత్రను చేర్చాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జగద్గురు శ్రీకాంత్ చారి, ఐఏఎస్ శిక్షకుడు రాఘవేంద్ర, బెంగాల్ సమితి అధ్యక్షుడు ముఖర్జీ, రాజకీయ విశ్లేషకుడు రాజశేఖర్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విద్యావిధానాన్ని పటిష్ఠం చేసేందుకు కమిషన్ ఏర్పాటు: ప్రొ.కోదండరాం


ప్రొ.విశ్వేశ్వరరావును సత్కరించిన ఎమ్మెల్సీ ప్రొ.కోదండరాం తదితరులు

అబిడ్స్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో అస్తవ్యస్తంగా మారిన విద్యా విధానాన్ని పటిష్ఠపరచడానికి తెలంగాణ విద్యా కమిషన్ ఏర్పాటైందని తెజస అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ప్రొ.కోదండరాం అన్నారు. విద్యా కమిషన్ సభ్యులుగా తెజస ఉపాధ్యక్షుడు ప్రొ.పీఎల్ విశ్వేశ్వరరావు నియమితులైన సందర్భంగా ఆబిడ్స్ ఎంజే మార్కెట్‌లోని పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన్ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రొ.కోదండరాం మాట్లాడుతూ.. విశ్వేశ్వరరావు నియామకంతో గౌరవం వచ్చిందన్నారు. ప్రాథమికం నుంచి ఉన్నత విద్య వరకు సమూల మార్పులు చేపట్టి పేద, బడుగు, బలహీనవర్గాలకు సముచిత న్యాయం కల్పించే లక్ష్యంతో విద్యా కమిషన్ పని చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెజస గ్రేటర్ అధ్యక్షులు నర్సయ్య, భైరి రమేశ్, శంకర్‌రావు, పల్లె వినయ్‌గౌడ్, రమేశ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలను అరికట్టాలని వినతి


జీహెచ్‌ఎంసీ కమిషనరుకు ఫిర్యాదు చేస్తున్న ఆనంద్‌కుమార్‌గౌడ్

గోషామహల్, న్యూస్‌టుడే: ప్రజల అవసరాలకు నిర్మించిన సామాజిక భవనాల్లో జరుగుతున్న అక్రమ కార్యకలాపాలను అరికట్టాలని కాంగ్రెస్ నేత సతీష్‌గౌడ్ అన్నారు. సోమవారం ప్రజావాణిలో జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇలంబర్తిని కలిసి ఫిర్యాదు చేశారు. రెండు రోజుల క్రితం గన్‌ఫౌండ్రీలోని సామాజిక భవనంలో అక్రమంగా నిల్వ చేసి ఉంచిన బాణసంచాలను పోలీసులు దాడి చేసి స్వాధీనం చేసుకున్న విషయాన్ని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా గోషామహల్ సెగ్మెంట్ భారాస నేత ఆనంద్‌కుమార్‌గౌడ్ నియోజకవర్గంలోని జీహెచ్‌ఎంసీ దుకాణాల కేటాయింపులో జరిగిన అవినీతి అక్రమాలను కమిషనర్‌కు వివరించారు. ఎస్టేట్ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించి తమకు కావల్సిన వారికి అతి తక్కువ ధరలకు దుకాణాలు కేటాయించి ఎక్కువ మొత్తంలో ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్న వారికి మొండిచేయి చేపించారని ఆరోపించారు. వీటిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఉన్నత విద్యారంగంలో సమస్యలు పరిష్కరించండి

ఆసిఫ్‌నగర్, న్యూస్‌టుడే: ఉన్నత విద్యారంగంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి నేతలు ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకృష్ణారెడ్డి, వైస్ ఛైర్మన్ ఇటిక్యాల పురుషోత్తంలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం మాసబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌లను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలన్నారు. ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలల ఫీజుల దోపిడీని ఆరికట్టాలని, డొనేషన్ల పేరుతో రూ.లక్షల వసూలు చేస్తున్న కళాశాలల గుర్తింపు రద్దు చేయాలని కోరారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్, రాష్ట్ర సభ్యులు గ్యార నరేష్, గ్యార క్రాంతి కుమార్, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల నిరసన..

ఆసిఫ్‌నగర్: మెహిదీపట్నం ఆర్టీసీ డిపో అధికారుల వేధింపులతో కార్మికులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని టీజేఎంయూ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగుల పట్ల అమర్యాదపూర్వకంగా వ్యవహరిస్తున్నారని సోమవారం డిపో ఎదుట కార్మికులు నిరసనకు దిగారు. సదరు అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. టీజేఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

భాజపా సభ్యత్వ నమోదు

ఆసిఫ్‌నగర్: ఎవరెన్ని కుట్రలు చేసినా ప్రజలు ప్రధాని మోదీ వైపే ఉన్నారని భాజపా సికింద్రాబాద్ పార్లమెంట్ ప్రభారి చంద్రశేఖర్ అన్నారు. సోమవారం ఆసిఫ్‌నగర్‌లో నిర్వహించిన పార్టీ సభ్యత్వ నమోదు సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ప్రతి ఒక్కరికి సభ్యత్వం కల్పించాలని ఆయన సూచించారు. భాజపా సెంట్రల్ జిల్లా నేతలు రమేశ్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

రెండు పడక గదుల ఇళ్లు కేటాయించాలని విజ్ఞప్తి

చాంద్రాయణగుట్ట న్యూస్‌టుడే: బండ్లగూడ మండలం జంగమ్మెట్‌లో రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణంలో ఇళ్లు కోల్పోయిన 72 కుటుంబాలకు పట్టాలు జారీ చేయాలని సీపీఎం నాయకులు కలెక్టర్‌ను కోరారు. సీపీఎం జంగమ్మెట్ డివిజన్ కార్యదర్శి ఎ.కృష్ణానాయక్, నాయకులు రాంకుమార్, కిషన్, శేఖర్ తదితరులు బాధిత కుటుంబాలతో కలిసి సోమవారం ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. తొమ్మిదేళ్ల గడిచినా కోల్పోయిన వారికి ఇళ్లు ఇవ్వడం లేదన్నారు. వెంటనే అధికారులు స్పందించాలని విజ్ఞప్తి చేశారు.

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం


రక్తదానం చేస్తున్న పోలీసులు

ఆసిఫ్‌నగర్, గోల్కొండ, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో అసువులుబాసిన పోలీసులను స్మరించుకోవాలని సౌత్‌వెస్ట్ డీసీపీ చంద్రమోహన్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం గోల్కొండ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో డీసీపీ రక్తదానం చేశారు. గోల్కొండ ఏసీపీ సయ్యద్ ఫయాజ్, ఇన్‌స్పెక్టర్ సైదులు, ఎస్ఐ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ● లంగర్‌హౌస్ ఠాణా ఆధ్వర్యంలో సోమవారం రక్తదాన శిబిరం జరిగింది. 23 మంది పోలీసులో పాటు 140 మంది యువకులు రక్తదానం చేశారు.

కనులపండువగా సుబ్రహ్మణ్యస్వామి విగ్రహ ప్రతిష్ఠ



ఆసిఫ్‌నగర్, న్యూస్‌టుడే: గుడిమల్కాపూర్ మందులగూడలోని ఆంజనేయస్వామి దేవాలయంలో సుబ్రహ్మణ్య స్వామి విగ్రహ ప్రతిష్ఠ పూజా కార్యక్రమం కనులపండువగా జరిగింది. సోమవారం ఉదయం హోమం అనంతరం వేద మంత్రాల చేశారు. మధ్యాహ్నం జరిగిన అన్న ప్రసాద వితరణలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సజావుగా గ్రూప్-I మెయిన్స్ తొలి పరీక్ష


హాల్‌టికెట్లు చూసి లోపలికి అనుమతిస్తున్న పోలీసులు

సుల్తాన్‌బజార్, రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: పకడ్బందీ ఏర్పాట్లు, పటిష్ఠమైన పోలీసు బందోబస్తు మధ్య కోఠిలోని తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం (టీఎంవీ), జాంబాగ్‌లోని వివేకవర్ధిని (వీవీ) కళాశాల కేంద్రాల్లో సోమవారం తొలి గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఆయా కేంద్రాల వద్ద ఉదయం నుంచే అభ్యర్థులు, వారి తలిదండ్రుల సందడి నెలకొంది. ఈనెల 21 నుంచి 27 వరకు జరగనున్న గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సజావుగా జరిగేందుకు ఏర్పాట్లు చేసినట్లు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్, తూర్పుమండలం డీసీపీ డా.బాలస్వామి కోఠిలోని టీఎంవీ పరీక్ష కేంద్రాన్ని సందర్శించి ఆర్డీఓ మహిపాల్‌రెడ్డి, టీఎంవీ ప్రత్యేక అధికారి సరస్వతమ్మ, తహసీల్దార్ సంధ్యారాణి, సుల్తాన్‌బజార్ ఏసీపీ కె.శంకర్ తదితరులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించి జగ్రత్తలపై అధికారులకు సూచించారు. జిల్లా పరిధిలో 8 పరీక్షా కేంద్రాల్లో సుమారు 5613 మంది అభ్యర్థులు పరీక్షలు రాశారని వెల్లడించారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. ● నాంపల్లి ఇందిరాప్రియదర్శిని మహిళా కళాశాలలో కళాశాలలో 696 అభ్యర్థులకు 76 మంది గైర్హాజరవ్వడంతో 620 మంది పరీక్ష రాశారు. బేగంబజార్ ఇన్‌స్పెక్టర్ విజయకుమార్ ఆధ్వర్యంలో బందోబస్తును ఏర్పాటు చేశారు.

సమస్యల పరిష్కారానికి ప్రజావాణి దోహదం


దరఖాస్తును స్వీకరిస్తున్న కదిరివన్

గన్‌ఫౌండ్రి, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి దోహదపడుతుందని హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలని తెలిపారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన 237 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులు జి ఆశన్న, పెరిక యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

రూ.10 నాణేల పంపిణీ, స్వీకరణలపై అవగాహన శిబిరం





అబిడ్స్, న్యూస్‌టుడే: ఆర్‌బీఐ సూచనల మేరకు రూ.10 నాణేలపై ప్రజల్లో విస్తృత ప్రచారం, అవగాహన కల్పించేందుకు బ్యాంక్ ఆఫ్ బరోడా ఆధ్వర్యంలో హైదరాబాద్ మెట్రో రీజియన్‌లోని 43 శాఖల్లో నాణేల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు బ్యాంక్ ఆఫ్ బరోడా డిప్యూటీ జనరల్ మేనేజరు కె.కన్నౌజియా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆబిడ్స్‌లోని బ్యాంకు హైదరాబాద్ (ప్రధాన) బ్రాంచ్‌లో అవగాహన శిబిరాన్ని సోమవారం ప్రారంభించారు. రెండు రోజుల పాటు జరిగే ఈ శిబిరంలో ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పది నాణేల స్వీకరణ, పంపిణీ కొనసాగుతుందని వెల్లడించారు.

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ఆధ్వర్యంలో

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఆ బ్యాంకు ప్రధాన కార్యాలయంలో రూ.10 నాణేల స్వీకరణపై రెండు రోజుల అవగాహన శిబిరాన్ని సోమవారం ప్రారంభించారు. ఆర్‌బీఐ సూచనల మేరకు రెండు రోజుల పాటు ఈ అవగాహన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ బ్యాంకు అధికారులు వెల్లడించారు.

డీఆర్డీవో సెంట్రల్ జోన్ క్రికెట్ టోర్నీ ప్రారంభం


టోర్నీ ప్రారంభ కార్యక్రమంలో డీఆర్‌డీఎల్ డైరెక్టర్ శ్రీనివాసమూర్తి తదితరులు

కంచన్‌బాగ్, న్యూస్‌టుడే: డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ (డీఆర్డీవో) సెంట్రల్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ సోమవారం ప్రారంభమైంది. కంచన్‌బాగ్ డీఆర్డీవో టౌన్‌షిప్‌లో మైదానంలో శాస్త్రవేత్త, డీఆర్‌డీఎల్ డైరెక్టర్ జీఏ శ్రీనివాసమూర్తి హాజరై టోర్నీ ప్రారంభించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వ, రక్షణ మంత్రిత్వ శాఖ ఆధీనంలో డీఆర్‌డీఎల్, ఆర్సీఐ, ఏఎస్ఎల్, డీఎంఆర్ఎల్, డీఎల్ఆర్ఎల్, ఆర్సీఎంఏఅండ్‌డీఎస్సీ, సీహెచ్ఈఎస్ఎస్, పీఎక్స్ఈ, ఐటీఆర్, ఎన్ఎస్‌టీఎల్ పరిశోధన సంస్థల క్రీడా జట్లు తరలివచ్చాయి. ఈనెల 23 వరకు లీగ్ మ్యాచ్‌లు, 24న సెమీ ఫైనల్, 25న ఫైనల్ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఎల్ డీవోఎస్, వర్క్స్ కమిటీ ఛైర్మన్, స్పోర్ట్స్ ఛైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

సూట్ పంపిస్తామని రూ.1.21 లక్షల మోసం

నారాయణగూడ, న్యూస్‌టుడే: ఒక సూట్ (దుస్తులు) కోసం రూ.1.21 లక్షలు పోగొట్టుకున్నాడో విద్యార్థి. బాధితుడి ఫిర్యాదు మేరకు హైదరాబాద్ సైబర్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. ఇన్‌స్టాగ్రామ్‌లో ఇమ్రాన్ టెక్స్‌టైల్స్ పేరుతో ప్రకటన వచ్చింది. ఆకర్షితుడైన ఓ విద్యార్థి ఆ ప్రకటనలోని నంబర్‌లో సంప్రదించాడు. బాధితుడు ఎంపిక చేసుకున్న సూట్ కోసం రూ.1799తో పాటు డెలివరీ ఛార్జీల కింద అదనంగా మరో రూ.100 పంపించాలంటూ అవతలి వ్యక్తి ఒక లింక్ షేర్ చేశాడు. బాధితుడు ఆ లింక్‌పై క్లిక్ చేసి నగదు పంపించాడు. సాంకేతిక కారణాలతో డబ్బులు జమ కాలేదని క్రెడిట్, డెబిట్ కార్డుల చివరి నాలుగు అంకెలు మోసగాళ్లు అడగడంతో బాధితుడు సమాచారాన్ని ఇచ్చాడు. కొద్ది క్షణాల్లోనే అతని కార్డుల ద్వారా రూ.1.21 లక్షలు మరో ఖాతాకు బదిలీ అయినట్లు ఎస్ఎంఎస్‌లు వచ్చాయి. మోసపోయానని గ్రహించిన విద్యార్థి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

బుర్రా వెంకటేశంను కలిసిన ఆచార్య నిత్యానంద రావు



నారాయణగూడ, న్యూస్‌టుడే: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడిగా (వీసీ) బాధ్యతలు చేపట్టిన ఆచార్య వెలుదండ నిత్యానందరావు సోమవారం రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశంను మర్యాదపూర్వకంగా కలిసిశారు. ఈ సందర్భంగా కొన్ని పుస్తకాలు అందజేశారు.

మాజీ మంత్రి హరీశ్‌రావుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు


ఫిర్యాదు చేస్తున్న మెట్టు సాయికుమార్ తదితరులు

బేగంబజార్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి హరీశ్‌రావుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఫిషరీస్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ ఛైర్మన్ మెట్టు సాయికుమార్ పోలీసులను కోరారు. సోమవారం బేగంబజార్ పోలీసుస్టేషన్‌లో ఆయన ఫిర్యాదు చేశారు. హరీశ్‌రావు నోరు అదుపులో పెట్టుకోవాలని, లేని పక్షంలో రాష్ట్రంలో ఎక్కడా తిరగనివ్వమని హెచ్చరించారు. శాసనసభలో సీనియర్ నేత అని చెప్పుకునే ఆయన సీఎంపై అలా మాట్లాడటం సమంజసం కాదని వివరించారు.

ఉపకార వేతనాలు విడుదల చేయాలని డిమాండ్

గన్‌ఫౌండ్రి, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల ఉపకార వేతనాలను తక్షణమే విడుదల చేయాలని భారాస విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా భారాస విద్యార్థి విభాగం నాయకుడు ఖుర్రం అలీ మాట్లాడుతూ.. డిగ్రీ కళాశాల విద్యార్థుల ఉపకార వేతనాలను విడుదల చేయకపోవడం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా సెమిస్టర్ -6 పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లను ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. నేతలు మన్సూర్, మతీన్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగం పేరిట రూ.1.44 లక్షల స్వాహా

నారాయణగూడ, న్యూస్‌టుడే: పార్ట్‌టైమ్ ఉద్యోగమని నమ్మించి రూ.1.44 లక్షలు దోచేశారంటూ విద్యార్థిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసు ఠాణాలో ఫిర్యాదు చేసింది. నగరానికి చెందిన ఆమెకు 'హ్యాష్ బైట్ స్టూడియో' హెచ్ఆర్ కార్యాలయం నుంచి ఉద్యోగమని వాట్సాప్ సందేశం వచ్చింది. గేమ్‌కు సంబంధించి కొన్ని టాస్కులు ఇస్తామని, ఒక టాస్కు పూర్తి చేస్తే రూ.160 చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఆతర్వాత ఆమెను రోజుకు కనీసం వెయ్యి నుంచి రూ.5 వేలు సంపాదించగలిగే వర్కింగ్ గ్రూప్‌లో సభ్యత్వం ఇప్పించారు. ఆతర్వాత కొంత పెట్టుబడి కింద డబ్బు పంపించాలని ఓ లింక్ పంపించారు. బాధితురాలు ఆ లింక్‌పై క్లిక్ చేయడంతోనే ఆమె ఖాతా వివరాలన్నీ మోసగాళ్లకు చేరువయ్యాయి. వెంటనే విద్యార్థిని ఖాతాలోంచి రూ.1.44 లక్షలు బదిలీ చేసుకున్నారు. మోసపోయానని గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేసింది.

చికిత్స పొందుతూ మృతి

ఆసిఫ్‌నగర్, న్యూస్‌టుడే: చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. ఈ నెల 19న గుడిమల్కాపూర్ సాయిబాబా దేవాలయం సమీపంలో ఓ గుర్తుతెలియని వ్యక్తి(50) అపస్మారక స్థితిలో పడి ఉన్నాడని పోలీసులకు సమాచారం అందింది. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు 108 వాహనంలో చికిత్స కోసం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి వ్యక్తి చనిపోయాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఉద్రిక్తతలు సృష్టించే పోస్టు.. నిందితుడి అరెస్టు

చార్మినార్, న్యూస్‌టుడే: ఉద్రిక్తతలు సృష్టించేలా సామాజిక మాధ్యమంలో ఫొటోలు పోస్టు చేసిన నిందితుడిని సోమవారం రెయిన్‌బజార్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ రమేశ్‌నాయక్ వివరాల ప్రకారం.. బ్రహ్మణవాడికి చెందిన కిషన్‌కుమార్ ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ వర్గానికి చెందినవారి మనోభావాలకు విఘాతం కల్పించేలా ఫొటోలు పోస్టు చేశాడు. విషయం తెలుసుకున్న స్థానిక ఓ పార్టీ నేతలు పెద్దఎత్తును పోలీసుస్టేషన్ చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. నిందితుడిపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నట్లు డీసీపీ స్నేహామెహ్రా తెలిపారు.

విద్యార్థినులకు భద్రత, స్పైకెమెరాలపై అవగాహన

గోల్కొండ: మహిళలు, యువతులు తమ భద్రత విషయంలో ఏమరపాటు లేకుండా జాగ్రత్తగా ఉండాలని షీటీమ్స్ అదనపు పోలీసు కమిషనర్ ప్రసన్నలక్ష్మీ అన్నారు. సోమవారం వాసవీ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగంతో కలిసి షీటీమ్స్ పోలీసులు మహిళల భద్రత, స్పై కెమెరాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. రాష్ట్రంలో ఎన్ఎస్ఎస్ నాలుగు క్లిష్టమైన డొమైన్లపై దృష్టి సారిస్తోందన్నారు. రుద్రమ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ ఫౌండర్ కరాటే లక్ష్మీ, షీటీమ్స్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీ, ఎన్ఎస్ఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ అన్నపూర్ణ, కళాశాల ప్రిన్సిపల్ ఎస్వీ రమణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరించకుంటే ఆందోళనలు

సుల్తాన్‌బజార్, న్యూస్‌టుడే: జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం)లో పనిచేస్తున్న ఒప్పంద, పొరుగు సేవల ఉద్యోగుల డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని సంఘం (ఏఐటీయూసీ- అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్‌ఖన్నా డిమాండ్ చేశారు. ఉద్యోగులు సోమవారం కోఠి డీఎంహెచ్ఎస్ ఆధ్వర్యంలోని ఎన్‌హెచ్‌ఎం సంచాలకుల కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. ఉద్యోగుల కేడర్ ఫిక్స్ చేసి కనీస వేతనం అమలు చేయాలని, సుప్రీంకోర్టు మార్గదర్శకాలు మేరకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు. నవంబరు 15 నాటికి ఆయా డిమాండ్లను పరిష్కరించకుంటే సమ్మెకు వెనుకాడబోమని హెచ్చరించారు. అనంతరం కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.

(c) eenadu

రాజేంద్రనగర్

• రాజేంద్రనగర్ • షాద్‌నగర్ • చేవెళ్ల

బస్తీల్లో సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి



ఉపకమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

రాజేంద్రనగర్, న్యూస్‌టుడే: అత్తాపూర్ డివిజన్‌లోని పలు బస్తీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వివిధ సంఘాల నాయకులు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఉపకమిషనర్ రవికుమార్‌కు వినతి పత్రం ఇచ్చారు. డివిజన్‌లోని అత్తాపూర్, హుడాకాలనీ, పాండురంగానగర్, మారుతీనగర్ తదితర బస్తీల్లో కనీస వసతులు కరవై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రహదారులు నిర్మించాలని, వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదని పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో వనం శ్రీరామ్‌రెడ్డి, జైహింద్‌రెడ్డి, శివకుమార్, చెన్నయ్య, శంకర్, నాగ్‌నాథ్ తదితరులున్నారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 7 ఫిర్యాదులు అందినట్లు ఉపకమిషనర్ తెలిపారు.

మత సామరస్యం మన సంస్కృతి



షాద్‌నగర్‌పట్టణం, న్యూస్‌టుడే: మత సామరస్యమే తెలంగాణ నిజమైన సంస్కృతి అని ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి అన్నారు. ఫరూక్‌నగర్ మండలం ఎలికట్ట గ్రామ సమీపంలోని దర్గాలో సోమవారం ఆయన ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ సభ్యులు ఎమ్మెల్సీని సత్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచి యాదయ్య, మల్లేష్, అశోక్‌గౌడ్ పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

కేశంపేట, న్యూస్‌టుడే: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. సమస్యలను దూరం చేయాలన్నదే ముఖ్య ఉద్దేశమన్నారు. సోమవారం లేమామిడి, బోదునంపల్లి, అల్వాల, సంగెం గ్రామాల్లో దాదాపు రూ.2 కోట్లతో చేపడుతున్న సీసీ రోడ్లు, పాఠశాల ప్రహరీ నిర్మాణం, రహదారి రీ బీటీ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎంపీడీవో రవిచంద్రకుమార్‌రెడ్డి, పీఆర్ ఏఈ నర్సింగ్‌రావు, వీరేశ్, విశాల, సురేశ్‌రెడ్డి, లక్ష్మయ్య, జగదీశ్వర్, ఇబ్రహీం, శ్రీధర్‌రెడ్డి, భాస్కర్‌గౌడ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

టీపీఎస్‌ఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సురేందర్



కొత్తూరు, న్యూస్‌టుడే: తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సంఘం (టీపీఎస్‌ఏ) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కొత్తూరు మండలం పెంజర్ల పంచాయతీ కార్యదర్శి హెచ్.సురేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘం పునర్నిర్మాణంలో భాగంగా సోమవారం రంగారెడ్డి జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన నూతన కార్యవర్గంలో సురేందర్‌ను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ గుర్తింపు పొందిన ఏకైక సంఘం టీపీఎస్‌ఏ అన్నారు. పంచాయతీ కార్యదర్శులు గ్రేడ్ 1, 2, 3, 4ల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర నేతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

రూ.లక్షలు వెచ్చించారు.. లక్ష్యం మరిచారు

చేవెళ్ల, న్యూస్‌టుడే: చేవెళ్ల ప్రభుత్వాసుపత్రి ప్రాంగణంలో రెండేళ్ల క్రితం ఏర్పాటు చేసిన ఆక్సిజన్ ప్లాంటు అలంకారప్రాయంగా మారింది. నెలలు గడుస్తున్నా వినియోగంలోకి తీసుకురాకపోవడంతో పరికరాలు నిరుపయోగంగా మారి తుప్పుపడుతున్నాయి. ఆక్సిజన్ ఉత్పత్తి ప్లాంటుకు ప్రత్యేకంగా విద్యుత్ నియంత్రిక అవసరం ఉండగా ఏర్పాటు చేయకపోవడంతో అది వృథాగా మారింది.

చేవెళ్ల ఆసుపత్రిలో అలంకారప్రాయంగా ఆక్సిజన్ ప్లాంటు

రూ.25 లక్షల వ్యయంతో..

కరోనా సమయంలో ఆక్సిజన్ అందుబాటులో లేక ఎంతో మంది విలవిల్లాడారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో ఆక్సిజన్ నిల్వలు కొరత కారణంగా చాలా మంది ప్రాణాలు వదిలారు. భవిష్యత్తులో ఇలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఏరియా ఆసుపత్రులు, రోగుల తాకిడి ఎక్కువగా ఉన్న ఆసుపత్రుల్లో ఆక్సిజన్ ఉత్పత్తి చేసే ప్లాంట్‌లను ఏర్పాటు చేసేందుకు రూ.25 లక్షల చొప్పున మంజూరు చేసింది. ఈ క్రమంలోనే చేవెళ్ల ప్రభుత్వాసుపత్రి ప్రాంగణంలో ఆక్సిజన్ ప్లాంటు కోసం ప్రత్యేకంగా షెడ్ నిర్మించి అందులో పరికరాలు ఏర్పాటు చేశారు. ఆసుపత్రిలోని ప్రతి బెడ్‌కు నేరుగా ప్రాణవాయువు అందించేలా ప్రత్యేకంగా పైపులైన్లను సైతం ఏర్పాటు చేశారు. ప్లాంటులో ప్రాణవాయువు ఉత్పత్తికి కరెంటు వినియోగం ఎక్కువ అవసరం ఉండటంతో ప్రత్యేకంగా నియంత్రిక ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అయితే ఇప్పటి వరకు దాన్ని ఏర్పాటు చేయకపోవడంతో ప్లాంటు నిరుపయోగంగా ఉంది. రోజులు గడిచిన కొద్దీ ఇక్కడ ఆక్సిజన్ ఉత్పత్తి ప్లాంటు ఏర్పాటు చేసిన విషయాన్ని అందరూ మర్చిపోయారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు దృష్టి సారించి ప్రత్యేకంగా విద్యుత్ కనెక్షన్, నియంత్రిక ఏర్పాటు చేయిస్తే ఆక్సిజన్ ప్లాంటును ఉపయోగించుకునేందుకు అవకాశం ఉంటుంది.



ప్రాణవాయువు ఉత్పత్తి యంత్రాలు



ప్రభుత్వాసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్లాంటు

ప్రతిపాదనలు పంపించాం..

– డా.రాజేంద్రప్రసాద్, చేవెళ్ల ఆసుపత్రి సూపరింటెండెంట్

ఆక్సిజన్ ఉత్పత్తి ప్లాంటుకు ప్రత్యేకంగా విద్యుత్ కనెక్షన్, నియంత్రిక అవసరం ఉంది. ఇందుకోసం ఉన్నతాధికారులకు ఇటీవలే ప్రతిపాదనలు పంపించాం. త్వరలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయించి ప్లాంటును వినియోగంలోకి తీసుకురావడానికి కృషి చేస్తాం.

ముఖ్యమంత్రికి గండిపేట నాయకుల సత్కారం



రేవంత్‌రెడ్డితో కాంగ్రెస్ నాయకులు

నార్సింగి, న్యూస్‌టుడే: గండిపేట మండలం మంచిరేవుల గ్రేహౌండ్స్ క్యాంపస్‌లో యంగ్ ఇండియా పోలీసు స్కూలు శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికి శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. రాష్ట్ర ముదిరాజ్ కోఆపరేటివ్ సొసైటీ ఛైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ నాగపూర్ణ శ్రీనివాస్, వైస్‌ఛైర్మన్ విజయబాబు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్‌యాదవ్, ముంగి జైపాల్‌రెడ్డి, పాపిరెడ్డి, వేణుగౌడ్, కిరణ్ తదితరులు సీఎంను కలిసిన వారిలో ఉన్నారు. మండలానికి సంబంధించిన సమస్యలను చర్చించేందుకు సమయం కేటాయించాలని కోరగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని జైపాల్‌రెడ్డి తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

రాజేంద్రనగర్:	8008573330
శంకర్‌పల్లి :	8008573266
షాద్‌నగర్:	8008573907
శంషాబాద్:	9963096353

రాజేంద్రనగర్, కేశంపేట, న్యూస్‌టుడే:

? బుద్వేల్ గ్రీన్‌సిటీకాలనీలో వీధి దీపాలు వెలగడంలేదు. ఈ సమస్యపై అధికారులకు రెండు నెలలుగా ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. –రాజేష్, కృష్ణమోహన్, నర్సింహ్మ, గ్రీన్‌సిటీ, బుద్వేల్

✓ వీధి దీపాలకు సంబంధించి ఫిర్యాదులను ప్రాధాన్య క్రమంలో పరిష్కరిస్తున్నాం. గ్రీన్‌సిటీ, బుద్వేల్ నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటా.

–రామారావు, డీఈ, ఎలక్ట్రిక్ విభాగం, జీహెచ్‌ఎంసీ

? కాటేదాన్ టీఎన్జీవోస్ కాలనీ నుంచి అప్కో కాలనీకి వెళ్లే దారిలో జీహెచ్‌ఎంసీ పార్కు ముందు రోడ్డు మధ్యలో పెద్ద గుంత ఏర్పడింది. ఇది చాలాకాలంగా వాహనాదారులను ఇబ్బందులకు గురిచేస్తోంది.

–రాజు, అప్కోకాలనీ

✓ రోడ్డు మధ్యలో గుంత ఎలా పడిందో పరిశీలించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశిస్తా. మ్యాన్‌హోళ్ అయితే జలమండలి అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది.

–రవికుమార్, ఉపకమిషనర్, రాజేంద్రనగర్ సర్కిల్

? రబీ సీజన్ ప్రారంభమైంది. సింగిల్‌విండో ద్వారా రాయితీపై ధాన్యం, మొక్కజొన్న వంటి విత్తనాలు అందించాలి. అలాగే పంటలకు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచాలి. –కేశంపేట రైతులు

✓ రబీకి అవసరమైన యూరియా, డీఏపీ ఎరువులు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి. రాయితీ విత్తనాలు సింగిల్‌విండో ద్వారా విక్రయించడం లేదు. –అనిల్, సీఈవో, సింగిల్‌విండో, కొత్తపేట

కళాశాల పునర్నిర్మాణానికి పూనుకోవడం అభినందనీయం



కళాశాల నూతన భవన నమూనా చిత్రాన్ని ప్రదర్శిస్తున్న ఎమ్మెల్సీ కోదండరాం, ఎమ్మెల్యే శంకర్ తదితరులు

షాద్‌నగర్, షాద్‌నగర్‌న్యూటౌన్, న్యూస్‌టుడే: ఇంటర్ కళాశాల విద్యార్థి భవిష్యత్తును నిర్దేశిస్తుందని, అలాంటి కళాశాలను అత్యాధునికంగా నిర్మించేందుకు పూర్వ విద్యార్థి పూనుకోవడం, దానికి పూర్వ విద్యార్థులందరూ చేదోడుగా నిలవడం అభినందనీయమని ఎమ్మెల్సీ ఆచార్య కోదండరాం అన్నారు. విద్యార్థుల కలలను సాకారం చేసేలా అత్యాధునిక రీతిలో నిర్మించతలపెట్టిన షాద్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనానికి సోమవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ భూమిపూజ నిర్వహించారు. దీనికి ఎమ్మెల్సీ కోదండరాంతో పాటు మాజీ ఎమ్మెల్యేలు భీష్వ కిష్టయ్య, బక్కని నర్సింహులు, చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి తదితర ప్రముఖులు హాజరయ్యారు. భూమి పూజ అనంతరం కోదండరాం మాట్లాడుతూ.. మనిషికి గౌరవం తెచ్చేది అక్షరమేనని, ప్రతి విద్యార్థి చక్కగా చదివి చేసిన పనికి సార్థకత చేకూర్చాలని కోరారు. వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. కళాశాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, వచ్చే విద్యాసంవత్సరం నాటికి అందుబాటులోకి తెస్తామని అన్నారు. ఇందుకు సహకరిస్తున్న పూర్వ విద్యార్థులు, దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యేలుగా తాము చేయలేకపోయిన పనిని మొదలు పెట్టి వీర్లపల్లి ఘనత సాధించారని మాజీ ఎమ్మెల్యేలు బక్కని నర్సింహులు, భీష్వ కిష్టయ్య, ప్రతాప్‌రెడ్డిలు అన్నారు.

భారీగా విరాళాలు.. కళాశాల నిర్మాణం కోసం విరాళాలు అందించేందుకు ఈ సందర్భంగా దాతలు ముందుకొచ్చారు. కొత్తూరు మండలం పెంజర్ల వాసి యుగంధర్‌రెడ్డి రూ.25 లక్షలు ప్రకటించారు. స్వచ్ఛంద సేవకుడు సోమిరెడ్డి నరేందర్‌రెడ్డి రూ.6 లక్షలు, వ్యాపారులైన దండు శరత్‌బాబు, దండు వాసు సోదరులు సంయుక్తంగా రూ.5 లక్షలు, ఖాదర్‌ఘోరి సోదరులు రూ.లక్ష 8 వేలు అందించగా పలబట్ల పాండురంగం కళాశాలలో తాగునీటి కోసం ఆర్వో ప్లాంటు ఏర్పాటుకు హామీ ఇచ్చారు. ఇంకా చాలామంది పూర్వ విద్యార్థులు వేలల్లో విరాళాలు అందించారు. కార్యక్రమంలో నేతలు నాగిళ్ల గోపాల్‌గుప్త, బండారి రమేష్, అందె బాబయ్య, ప్రిన్సిపల్ సర్వేశ్వర్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, కాశీనాథ్‌రెడ్డి, గంగిరెడ్డి, విశ్వం, తిరుపతిరెడ్డి, చెన్నయ్య, కృష్ణవేణి, విశాల తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చూపిద్దాం

కేశంపేట, న్యూస్‌టుడే: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చూపిద్దామని భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా సమష్టిగా కృషి చేద్దామన్నారు. సోమవారం పాపిరెడ్డిగూడ, ఇప్పలపల్లి, దత్తాయపల్లి, వేములనర్వ, చింతకుంటపల్లి గ్రామాల్లో చేపట్టిన పార్టీ సభ్యత్వ నమోదులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. నియోజకవర్గంలో 50వేల సభ్యత్వాలు చేయించడం లక్ష్యంగా ఉందని, ప్రతి కార్యకర్త ఇందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో రఘురాంగౌడ్, నరేందర్‌రెడ్డి, మహేష్, మధుసూదన్‌గౌడ్, పర్వతాలు, వినయ్‌కుమార్, విగ్నేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేయూత

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామ మండలం చేగూరు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన మల్లేష్ ఉచితంగా బూట్లు, టై, బెల్టులు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన్ను ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామపెద్దలు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం మల్లేష్ మాట్లాడుతూ.. పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి సహకరిస్తానని చెప్పారు. కార్యక్రమంలో ఐశ్వర్య, రాజారెడ్డి, చంద్రకళ, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల అభ్యున్నతికి సహకారం: ఎమ్మెల్యే



గందె సురేష్‌ను సన్మానిస్తున్న వీర్లపల్లి

షాద్‌నగర్ న్యూటౌన్, న్యూస్‌టుడే: ఆర్యవైశ్యుల అభ్యున్నతికి పూర్తి సహాయసహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆర్యవైశ్య మహాసభ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన గందె సురేష్‌ను సోమవారం షాద్‌నగర్‌లోని స్వగృహంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సన్మానించారు. ఈ సందర్భంగా వీర్లపల్లి మాట్లాడుతూ.. ప్రజాసమస్యల పరిష్కారం, అభివృద్ధి కోసం కలిసికట్టుగా ముందుకు నడుద్దామని పిలుపునిచ్చారు. ఆర్థికంగా వెనుకబడిన ఆర్యవైశ్యులకు పూర్తి సహాయ సహకారాలు అందించడానికి సంఘం కృషి చేయాలని కోరారు. ఆర్యవైశ్యులు రాజకీయంతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని, దీనికి తన వంతు సహాయసహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జగన్మోహన్‌రావు, వెంకటేష్, రమేష్, లష్కర్‌కుమార్, శ్రీనివాస్, రామ్మోహన్, రాము, రాఘవేందర్, నవీన్, శ్రీనివాస్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రామాంజపూర్‌లో ఉన్నత్ భారత్ అభియాన్ స్కీం సర్వే



ర్యాలీ నిర్వహిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

శంషాబాద్, న్యూస్‌టుడే: ఉన్నత్ భారత్ అభియాన్ పథకంలో భాగంగా సరోజిని నాయుడు వనితా ఫార్మసీ మహా విద్యాలయ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు సోమవారం శంషాబాద్ మండలం రామాంజపూర్‌లో సర్వే చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఫ్లెక్సీల రూపంలో ప్రదర్శిస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఇంటింటికి తిరిగి కుటుంబ సభ్యుల వివరాలను పక్కాగా నమోదు చేశారు. గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక వైద్య కేంద్రం, పశువుల ఆసుపత్రి లేక ఇబ్బందులు పడుతున్నామని పుంజాల మహేశ్, అనిల్, శ్రీశైలం వారికి తెలిపారు.

రోడ్డుపై గుంత.. చూడకుంటే చింత



అత్తాపూర్ భరత్‌నగర్‌కాలనీలోని బస్తీలో రోడ్డుపై భారీ గుంత ఏర్పడింది. ఇప్పటికే పలుచోట్ల ఈ రహదారిపై గుంతలు కనిపిస్తున్నాయి. ఈ రహదారి కింద డ్రైనేజీ ఉండడంతో పూర్తిగా కూలిపోయే ప్రమాదం ఉందని స్థానికులు వాపోతున్నారు. జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం జరగక ముందే మేల్కొని మరమ్మతులు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

-న్యూస్‌టుడే, అత్తాపూర్

మొయినాబాద్‌లో గ్రూప్-1 పరీక్షకు 63 శాతం హాజరు



మొయినాబాద్‌లో పరీక్ష కేంద్రంలో అధికారులతో చర్చిస్తున్న అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్



జేబీఆర్ ఈసీ ఇంజినీరింగ్ కళాశాల వద్ద వరసలో అభ్యర్థులు



పరీక్ష కేంద్రం వద్ద భద్రత పర్యవేక్షిస్తున్న పోలీసు అధికారులు

రాజేంద్రనగర్, మొయినాబాద్, న్యూస్‌టుడే: మొయినాబాద్ మండలం పరిధిలో సోమవారం నిర్వహించిన గ్రూప్-1 పరీక్షలకు 63 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. మండలం పరిధిలో వీజేఐటీ, జేబీఆర్‌ఈసీ, కేజీ రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలల్లో నాలుగు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటిని జిల్లా కలెక్టర్ శశాంక పరిశీలించారు. పరీక్ష ప్రారంభానికి ముందు ఆయా కేంద్రాల్లో పర్యటించిన కలెక్టర్ అక్కడ చేసిన ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. పరీక్ష నిర్వహించొద్దని కొందరు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో పరీక్ష కేంద్రాల దగ్గర కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కేజీ రెడ్డి కళాశాలలో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ పరిశీలించారు. కేజీ రెడ్డి కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో 600 అభ్యర్థులకు 374 మంది, జేబీఆర్ కళాశాలలో 816 మంది అభ్యర్థులకు 500 మంది, వీజేఐటీ కేంద్రంలో 984 మందికి 627 మంది అభ్యర్థులు హాజరైనట్లు అధికారులు తెలిపారు.

ఓపెన్ స్కూల్ కేంద్రంగా కొత్తూరు

కొత్తూరు, న్యూస్‌టుడే: తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ కింద కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల అక్రెడిటెట్ ఇన్‌స్టిట్యూట్(ఏఐ)గా ఎంపికైంది. విద్యార్హతతో సంబంధం లేకుండా 15 సంవత్సరాల వయస్సు నిండి రాయడం, చదవడం వస్తే నేరుగా పదోతరగతిలో ప్రవేశం పొందవచ్చు. పదోతరగతి ఉత్తీర్ణులై సంవత్సరం ఖాళీగా ఉన్న వారు నేరుగా ఇంటర్‌లో చేరవచ్చు. అక్టోబర్ 31 వరకు ప్రవేశాలకు అవకాశం ఉందని మండల విద్యాధికారి అంగూర్ నాయక్, పాఠశాల అసిస్టెంట్ కోఆర్డినేటర్ జే.రాజు సోమవారం తెలిపారు. ఇతర వివరాలకు పాఠశాలలో సంప్రదించాలని సూచించారు.

ఉపాధ్యాయులకు ఇబ్బందుల్లేకుండా చూడాలి



ఎస్టీవోకు వినతిపత్రం ఇస్తున్న టీఎస్‌యూటీఎఫ్ నాయకులు

షాద్‌నగర్ న్యూటౌన్, న్యూస్‌టుడే: సాధారణ బదిలీల్లో భాగంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన ఉపాధ్యాయులకు నెల వేతనం ఒకే చోట వచ్చేలా చూడాలని టీఎస్‌యూటీఎఫ్ నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం సంఘం జిల్లా కార్యదర్శి వెంకటయ్య, నర్సింహులుగౌడ్‌లు షాద్‌నగర్ ఎస్టీవో మహేష్, ఏటీవో బాల్‌రాజ్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ విషయం ఇప్పటికే జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లామని అధికారులకు నాయకులు వివరించారు. జులైలో జరిగిన సాధారణ బదిలీల్లో పలు సమస్యలు తలెత్తాయని దీంతో ఉపాధ్యాయులు ఇబ్బందులకు గురైన విషయాన్ని వారికి తెలిపారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ నాయకులు బాలయ్య, కృష్ణ, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

బీసీల కులగణనపై గవర్నర్‌కు వినతి

బాగ్‌లింగంపల్లి: రాష్ట్రంలో బీసీల కులగణన సత్వరమే పూర్తి చేయాలని, నిరుద్యోగులకు న్యాయం చేసేందుకు జీవో29ను రద్దు చేయాలని కోరుతూ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను పలు బీసీ సంఘాల ముఖ్య నేతలు సోమవారం రాజ్‌భవన్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం బీసీ సంఘం రాష్ట్ర ప్రతినిధి, కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ ఛైర్మన్ బాలగౌని బాలరాజుగౌడ్ మాట్లాడుతూ.. తమ సమస్యలు విన్న గవర్నర్ సానుకూలంగా స్పందించారన్నారు.

పోలీసు అమరవీరులకు నివాళులు



కొత్తూరు, న్యూస్‌టుడే: పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా కొత్తూరులో వివిధ పార్టీల నేతలతో కలిసి పోలీసులు సోమవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. స్థానిక పులే విగ్రహం వద్ద అమరవీరులను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు. విధి నిర్వహణలో మరణించిన పోలీసుల త్యాగాలను సమాజం ఎప్పటికీ మరవదన్నారు.

వర్షాలకు రహదారులు, నీటి వనరుల ధ్వంసం



నిర్థవెల్లి సమీపంలో దెబ్బతిన్న రహదారి



అల్వాల వాగుపై చెక్‌డ్యాంకు పడిన గండి

కేశంపేట, న్యూస్‌టుడే: ఈ సీజన్‌లో అధిక వర్షాలు నష్టాన్ని తెచ్చి పెట్టాయి. వరద తాకిడికి రహదారులు దెబ్బతిన్నాయి. భారీ వర్షం నీటి వనరులపైనా ప్రభావం చూపింది. ఇప్పటికే పాడైన రహదారులు వర్షం కారణంగా మరింత దెబ్బతినడంతో ఆ దారుల్లో రాకపోకలకు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇక భూగర్భజలాలు పెరగడానికి నిర్మించిన కట్టడాలు కూడా ధ్వంసమై నిరుపయోగంగా మారుతున్నాయి. భారీ వర్షాలకు కేశంపేట మండలంలో కొన్ని చోట్ల బీటీ కొట్టుకుపోయి రహదారులపై గుంతలు ఏర్పడ్డాయి. నిర్థవెల్లి సమీపంలో ప్రధాన రహదారికి కోత పడి ప్రమాదకరంగా మారింది. ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి ఏర్పడింది. మండల కేంద్రం నుంచి చౌలపల్లికి వెళ్లే దారి తీరు మారలే. ఆమనగల్లు ప్రధాన రహదారిలో వేములనర్వలోని ముఖ్య కూడలిలో ఏర్పడిన గుంతలు ప్రయాణికులకు దడ పుట్టిస్తున్నాయి. అల్వాల వాగుపై ఉన్న చెక్‌డ్యాంకు గండి పడి నీరు వృథాగా పోయింది. పోమాల్‌పల్లి మెండికుంట అలుగు పాక్షికంగా దెబ్బతింది. కొత్తపేట శివారులోని కోనాయచెరువు వద్ద ర్యాంపు కొంత భాగం కూలింది.

ప్రతిపాదనలు పంపాం

వర్షాలకు దెబ్బతిన్న రహదారులకు సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. నిర్థవెల్లి సమీపంలో రోడ్డు మరమ్మతుకు రూ. 10 లక్షలతో ప్రతిపాదనలు వెళ్లాయి. నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తాం.

-నర్సింగ్‌రావు, పీఆర్ ఏఈ, కేశంపేట

కాశన్నకుంటను సందర్శించిన అధికారులు



చెరువును పరిశీలిస్తున్న ఇరిగేషన్, పీసీబీ అధికారులు

కొత్తూరు, న్యూస్‌టుడే: కొత్తూరులోని కాశన్న కుంట చెరువును సోమవారం నీటిపారుదలశాఖ డీఈ ప్రతిమ, ఏఈ మనీషా, పీసీబీ పర్యావరణ శాస్త్రవేత్త విద్యుల్లత సందర్శించారు. చెరువులో విష రసాయనాలతో ఇటీవల చేపలు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నీటిపారుదల శాఖ అధికారులు పీసీబీకి లేఖ రాశారు. దీంతో స్పందించిన అధికారులు కాశన్నకుంటతో పాటు సమీపంలోని పాలిమర్ పరిశ్రమను సందర్శించారు. పరిశ్రమలో నిల్వ ఉంచిన వ్యర్థ జలాలతో పాటు చెరువు నీటి నమూనాలను సేకరించారు. వీటిని ప్రయోగశాలకు పంపనున్నట్లు తెలిపారు. పరీక్ష ఫలితాల నివేదికను ఉన్నతాధికారులకు అందించి తదుపరి చర్యలు తీసుకుంటామని వారు వివరించారు. అంతకుముందు స్థానిక మత్స్యకారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

కాడ మల్లె సోయగం..!



నిజాం పాలకులు గోల్కొండ నుంచి అనంతగిరి అడవికి వెళ్లే సమయంలో మార్గమధ్యలో విడిడి చేసేందుకు చేవెళ్లలో ఎత్తయిన గుట్టపై డాక్‌బంగ్లా నిర్మించారు. తర్వాతి కాలంలో ఆ బంగ్లాను ఆర్ అండ్‌బీ గెస్ట్‌హౌస్‌గా ఉపయోగిస్తున్నారు. డాక్‌బంగ్లాకు ఇరువైపులా ఆహ్లాదాన్ని ఇచ్చేలా అప్పట్లో కాడ మల్లె చెట్లను పెంచారు. ఓ వైపున్న చెట్టు రెండేళ్ల క్రితం ఈదురుగాలులకు పడిపోగా ఒకటి మిగిలి ఉంది. ప్రస్తుతం మల్లె చెట్టంతా పూలు విచ్చుకుని అటువైపు వెళ్లిన వారికి పరిమళాన్ని వెదజల్లుతోంది. అప్పట్లో విడిది కోసం వచ్చే వారికి సహజసిద్ధంగా పూల పరిమళం రావాలనే ఉద్దేశంతో కాడ మల్లె చెట్లను పెంచగా అవి ఇప్పటికీ ఆహ్లాదాన్ని పంచుతుండటం విశేషం. – న్యూస్‌టుడే, చేవెళ్ల

ఘనంగా ఉర్సు ఉత్సవాలు



ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులు

శంషాబాద్, న్యూస్‌టుడే: శంషాబాద్ మండల పరిధి హమీదుల్లానగర్‌లోని హజ్రత్ సయ్యద్ అమానుల్లాషా ఖాద్రీ దర్గాలో సోమవారం నిర్వహించిన ఉర్సు ఉత్సవాలు వైభవంగా జరిగాయి. హైదరాబాద్ శివారు ప్రాంతాలకు చెందిన వేలాది మంది భక్తులు ఈ ఉత్సవాలకు తరలివచ్చారు. దర్గా ముతావలీ మహమ్మద్ మహబూబ్ ఖాద్రీ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. డా.మహమ్మద్ జిషాన్ అహ్మద్, ఎండీ ఫసీవుద్దీన్, సల్మాన్, రిజ్వాన్ పాల్గొన్నారు.

కనులపండువగా మైసమ్మ బోనాలు



బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్తూ..

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామ ఉమ్మడి గ్రామాల్లో గ్రామస్థుల సహకారంతో నూతనంగా నిర్మించిన గ్రామదేవతల ఆలయాల్లో విగ్రహాల పునఃప్రతిష్ఠ మహోత్సవం వారం రోజుల పాటు కనులపండువగా సాగింది. సోమవారం ముగింపు సందర్భంగా మైసమ్మ బోనాలను డప్పు దరువుల మధ్య మహిళలు ఊరేగింపుగా తీసుకువెళ్లి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా నాయకులు, గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పట్టణాలతో సమానంగా గ్రామాల అభివృద్ధి

చేవెళ్ల, న్యూస్‌టుడే: పట్టణాలతో సమానంగా గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని పీసీసీ ప్రధాన కార్యదర్శి జనార్దన్‌రెడ్డి అన్నారు. సోమవారం పల్గుట్ట గ్రామంలో ప్రధాన రహదారి సీసీ రోడ్డు పనులను సోమవారం ఏఈ ప్రభాకర్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ.. కందవాడ గేటు నుంచి పల్గుట్ట, కందవాడ మీదుగా నారాయణదాసు గూడ వరకు రోడ్డు పనులకు రూ.1.95 కోట్లు నిధులు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో పీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, రామ్‌రెడ్డి, నరసింహారెడ్డి, శేఖర్‌రెడ్డి, వీరారెడ్డి, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారంపై సదస్సు 29న

షాద్‌నగర్ న్యూటౌన్, న్యూస్‌టుడే: ప్రజాసమస్యల పరిష్కారం కోసం వ్యవసాయ కార్మిక సంఘం షాద్‌నగర్ ఆధ్వర్యంలో ఈ నెల 29న డివిజన్ స్థాయి సదస్సును నిర్వహిస్తున్నామని సంఘం ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య, టంగుటూరి నర్సింహారెడ్డి తెలిపారు. సదస్సుకు సంబంధించిన కరపత్రాలను సోమవారం షాద్‌నగర్ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. యూనివర్సల్ ఫంక్షన్‌హాలులో నిర్వహించే ఈ సదస్సుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, సంఘం రాష్ట్ర కార్యదర్శులు కాంతయ్య, బాలమల్లేష్, పాలమాకుల జంగయ్య తదితరులు హాజరవుతారని వివరించారు. కార్యక్రమంలో వెంకటయ్య, నర్సింహ, రమేష్, రాజు, కృష్ణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

మహేశ్వరం

•మహేశ్వరం • ఇబ్రహీంపట్నం • కల్వకుర్తి



కుంట్లూరులో రోడ్డు పనులు ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ పండుగల జయశ్రీ

రూ.18లక్షలతో రోడ్డు నిర్మాణం

పెద్దఅంబర్‌పేట్, న్యూస్‌టుడే: పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీలో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు చైర్‌పర్సన్ పండుగల జయశ్రీ తెలిపారు. కుంట్లూరు 24వ వార్డులో రూ.18 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక కౌన్సిలర్ కందాడ అనుపమ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గ్యారాల శ్రీనివాస్‌గౌడ్, కమిషనర్ రవీందర్‌రెడ్డి, నాయకులు చామ విజయశేఖర్‌రెడ్డి, పండుగల రాజు, కందాడ సుప్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా గ్రూపు 1 పరీక్షలు

ఇబ్రహీంపట్నం, ఆదిభట్ల, న్యూస్‌టుడే: సోమవారం జరిగిన గ్రూపు 1 పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఇబ్రహీంపట్నం పరిధిలోని సీవీఆర్, శ్రీఇందు, శ్రీదత్త, గురునానక్ ఇంజనీరింగ్ కళాశాలల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం ఇక్కడ 4024 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 3162 మంది రాశారు. 862 మంది గైర్హాజరయ్యారు. జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, మహేశ్వరం అదనపు డీసీపీ సత్యనారాయణ, ఇబ్రహీంపట్నం ఏసీపీ రాజు పరీక్ష కేంద్రాలను పరిశీలించారు.



గాయంతో వచ్చిన మహిళను కుర్చీలో తీసుకెళుతున్న పోలీసులు

సాంఘికశాస్త్రం పాఠాలు చెప్పేదెవరు?

◆ నిబంధనలకు విరుద్ధంగా ఉపాధ్యాయురాలి డిప్యుటేషన్
◆ విద్యాశాఖ వింతపోకడ.. నష్టపోతున్న విద్యార్థులు

కడ్తాల్ (ఆమనగల్లు), న్యూస్‌టుడే: ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన చేయాలనే లక్ష్యంతో ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసింది. కొందరు ఉపాధ్యాయులు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహించడం ఇష్టం లేక డిప్యుటేషన్‌పై పట్టణ ప్రాంతాల్లోని పాఠశాలలకు వెళ్తున్నారు. దీంతో గ్రామీణ పాఠశాలల్లో సబ్జెక్టుల వారీగా విద్యాబోధన లేకపోవడంతో విద్యార్థులు నష్టపోతున్నారు. ఇలాంటి పరిస్థితే కడ్తాల్ మండలం రావిచెడ్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో నెలకొంది. రావిచెడ్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు 135 మంది విద్యార్థులు ఉన్నారు. ఐదు తరగతుల్లోని 135 మంది విద్యార్థులకు ఎం.శ్రీదేవి అనే ఉపాధ్యాయురాలు సాంఘిక శాస్త్రం బోధించేవారు. ఈ ఉపాధ్యాయురాలు డిప్యుటేషన్‌పై గత నెల 30న ఇక్కడి నుంచి సరూర్‌నగర్ మండలం కర్మాన్‌ఘాట్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు వెళ్లారు. ఉన్న ఒక్క ఉపాధ్యాయురాలు డిప్యుటేషన్‌పై వెళ్లడంతో విద్యార్థులకు సాంఘిక శాస్త్రం పాఠాలు చెప్పటానికి ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. సబ్జెక్టుకు ఒక్క ఉపాధ్యాయ పోస్టు ఉన్న పాఠశాలకు మరో ఉపాధ్యాయుడిని నియమించిన తర్వాతే అక్కడ ఉన్నవారిని బదిలీ చేయాలనే నిబంధన ఉన్నా.. అందుకు విరుద్ధంగా డిప్యుటేషన్ ఎలా ఇచ్చారని ఉపాధ్యాయ వర్గాల్లో చర్చించుకుంటున్నారు.

23న విద్యుత్తు సమస్యలపై ఫిర్యాదు చేయండి

మంచాల, న్యూస్‌టుడే: ఈనెల 23న నగరంలోని ఎర్రగడ్డ కల్యాణ్‌నగర్‌లో జరిగే ఈఆర్‌సీ సమావేశంలో రైతులు విద్యుత్తు సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చని భారతీయ కిసాన్‌సంఘ్ అధ్యక్షుడు ఎదువ రాంరెడ్డి తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పచ్చదనానికి ఉపాధి ఊతం

◆ కవాడిపల్లిలో అటవీ, ప్రభుత్వ భూముల్లో మొక్కలు



కవాడిపల్లిలో మొక్కలు నాటుతున్న ఉపాధి హామీ కూలీలు

అబ్దుల్లాపూర్‌మెట్, న్యూస్‌టుడే: పేదలకు ఉపాధి కల్పించే లక్ష్యంతో అమలు చేస్తున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎందరికో ఊతమిస్తోంది. ఈ పథకం లబ్ధిదారులతో చేపడుతున్న పనులు సైతం ఫలితాలనిస్తున్నాయి. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కవాడిపల్లి గ్రామంలో ఉపాధి హామీ లబ్ధిదారులు గ్రామంలోని అటవీ భూముల వెంట, ప్రభుత్వ భూముల్లో వేలాది మొక్కలు నాటి సంరక్షిస్తున్నారు. దీంతో ఊరి జనానికి ఉపాధి.. ఊరంతా పచ్చదనం వెల్లువిరిస్తోంది.

గతేడాది నాటినవి.. ఉపాధి హామీ పథకంలో భాగంగా గతేడాది గ్రామ సమీపంలోని ప్రభుత్వ భూముల్లో నాటిన వేలాది మొక్కలు పెరిగి పచ్చదనం సంతరించుకున్నాయి. ఈ ప్రాంతం వనాన్ని తలపిస్తోంది. పూల మొక్కలు అందంగా దర్శనమిస్తున్నాయి. ఇక్కడ నడక మార్గం ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. నిత్యం ఉదయం, సాయంత్రం వేళ ఆహ్లాదకర వాతావరణంలో వ్యాయామం కోసం నడక బాట పట్టే వారికి ఉపయోగకరంగా ఉంటుందని వారు పేర్కొంటున్నారు.



కవాడిపల్లిలో ఏపుగా మొక్కలు

లక్ష్యం దిశగా.. అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలో ఈ ఏడాది 60,385 మొక్కలు నాటారు. కవాడిపల్లి గ్రామంలో ఇప్పటికే 7,240 మొక్కలను వివిధ ప్రాంతాల్లో నాటారు. గతేడాది కవాడిపల్లిలోని అటవీ, ప్రభుత్వ భూముల్లో 20 వేలు నాటి సంరక్షణకు చర్యలు తీసుకున్నారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా మండలంలో 3,411 మంది జాబ్‌కార్డు దారులు ఈ పనుల్లో పాల్గొంటుండగా.. కవాడిపల్లిలో 175 మందికి ఉపాధి లభిస్తోంది. ఏపీఓ సుధాకర్ పర్యవేక్షణలో ఎఫ్ఏ చిలుకయ్య ఆధ్వర్యంలో కవాడిపల్లిలో మొక్కలు నాటే కార్యక్రమం విజయవంతంగా సాగుతోంది. పచ్చదనం పెంపునకు జరుగుతున్న కృషి అభినందనీయమని స్థానికులు పేర్కొంటున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

మహేశ్వరం 80085 73290
ఇబ్రహీంపట్నం 80085 73295
ఆమన్‌గల్, కడ్తాల్ 98481 98888
ఉ.10 నుంచి మధ్యాహ్నం 1 గంట మధ్య మాత్రమే

బాలాపూర్, ఆదిభట్ల, ఆర్కేపురం, న్యూస్‌టుడే:

? గుర్రంగూడ గుర్రం బాబిరెడ్డినగర్ కాలనీలో వీధి దీపం వెలగట్లేదు. – ఎన్.మనోజ్‌కుమార్, గుర్రంగూడ
✓ సిబ్బందిని పంపించి మరమ్మతు చేయిస్తాం. – వినీల్‌కుమార్‌గౌడ్, ఏఈ, బడంగ్‌పేట
? ఆదిభట్ల బొంగుళూరులో ఔటర్ రింగ్‌రోడ్డు పక్కన చెత్త వేస్తున్నారు. సమస్య పరిష్కరించండి. – గుంతపల్లి రవీందర్, బొంగుళూరు
✓ సమస్య పరిశీలించి చర్యలు తీసుకుంటాం.–బాలకృష్ణ, కమిషనర్, ఆదిభట్ల
? అల్కాపురి కాలనీలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది.– స్నేహ, ఆర్కేపురం
✓ పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం – సుజాత, సరూర్‌నగర్ డీసీ

శ్రీకంఠమహేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

అబ్దుల్లాపూర్‌మెట్, న్యూస్‌టుడే: అబ్దుల్లాపూర్‌మెట్ మండలం అనాజ్‌పూర్ గ్రామంలో శ్రీకంఠమహేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ నిర్మాణాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో అనాజ్‌పూర్ గ్రామానికి చెందిన గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి, గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు వర్కాల బాల్‌రాజ్‌గౌడ్, గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా గణపతి విగ్రహ ప్రతిష్ఠ

తుర్కయంజాల్ పురపాలిక, న్యూస్‌టుడే: తుర్కయంజాల్ మున్సిపాలిటీ మన్నెగూడలో నూతనంగా నిర్మించిన లక్ష్మీగణపతి దేవాలయంలో స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు ఘనంగా జరిగాయి. సోమవారం గణపతి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక పూజల్లో స్థానిక కౌన్సిలర్ మేతరి అనురాధ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

వైభవంగా బీరప్ప కల్యాణం

బాలాపూర్, న్యూస్‌టుడే: బడంగ్‌పేటలో బీరప్ప స్వామి, కామరాతిదేవి కల్యాణ మహోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. కురమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో చల్లా నర్సింహారెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్, కేఎల్ఆర్, దేప భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాత పుస్తకాల పంపిణీ

పెద్దఅంబర్‌పేట్: పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ పసుమాముల గ్రామంలోని చంద్ర యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు మోడేపు సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఇంఛార్జ్ ఎం.వాణి, ఉపాధ్యాయులు కె.సురేష్, సాయికుమార్, చంద్ర యూత్ సలహాదారు శ్యాంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

29న చలో తుక్కుగూడ

మహేశ్వరం: ఎస్సీ వర్గీకరణను అమలు చేయకుండా సీఎం రేవంత్‌రెడ్డి.. కమిటీ పేరుతో కాలయాపన చేస్తూ మాదిగలను మోసం చేస్తున్నారని ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు రావుగల్ల బాబు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు నరసింహ తెలిపారు. మాదిగల ధర్మ యుద్ధ జిల్లా సదస్సును ఈనెల 29న తుక్కుగూడలో నిర్వహించనున్నట్లు తెలిపారు. తుక్కుగూడలో సోమవారం వారు స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్, బక్కని రవి, నవీన్‌కుమార్, పాండు, బాలు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీలను వీడని మురుగు సమస్య

మీర్‌పేట, న్యూస్‌టుడే: బడంగ్‌పేట కాలనీ నుంచి వస్తున్న మురుగునీరు మీర్‌పేట కార్పొరేషన్ పరిధి కాలనీల ప్రజలకు శాపంగా మారిందని స్థానిక 28వ డివిజన్ కార్పొరేటర్ జిల్లెల అరుణ ఆరోపించారు. కాలనీల్లో మురుగు పారుతోందని కార్పొరేటర్ తెలిపారు. ప్రతి రోజు డ్రైనేజీలు పొంగుతున్నందున ఇక నుంచి కొత్త నిర్మాణాలకు అనుమతులు నిలిపివేసి.. డ్రైనేజీ కాలువల సామర్థ్యం పెంచిన తర్వాతే అనుమతులు ఇవ్వాలని బడంగ్‌పేట కార్పొరేషన్ అధికారులు, ప్రజాప్రతినిధులకు కార్పొరేటర్ అరుణ విజ్ఞప్తి చేశారు.

భాజపా సభ్యత్వ నమోదు

తలకొండపల్లి: వీరన్నపల్లిలో భాజపా జిల్లా కార్యదర్శి పాండుప్రసాద్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి హరికాంత్‌చారి, శ్రీనివాస్, శివారెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్తు సమస్యపై వినతి

చీదేడ్(మంచాల): చీదేడ్, దాత్‌పల్లి, వెంకటేశ్వర తండాలో విద్యుత్తు సమస్యలు తీర్చాలని కోరుతూ ఏడీ సురేందర్‌రెడ్డికి రైతులు వినతిపత్రం అందజేశారు.

మెట్రోస్టేషన్‌కు అష్టలక్ష్మి పేరు పెడతాం: కేఎల్ఆర్



పాలకవర్గంతో కేఎల్ఆర్, దయానంద్‌గుప్తా, భాస్కర్‌రెడ్డి

ఆర్కేపురం, న్యూస్‌టుడే: ఖిల్లా మైసమ్మ ఆలయాభివృద్ధికి అన్నివిధాలుగా సహకరిస్తామని మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ తెలిపారు. సోమవారం ఎన్టీఆర్ నగర్‌లోని ఖిల్లా మైసమ్మ ఆలయ నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారానికి ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా, టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్‌రెడ్డితో కలిసి కేఎల్ఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఛైర్మన్‌గా నియమితులైన సురేంద్ర కుమార్, డైరక్టర్లు వెంకటాచార్యులు, రాజు, శ్రీశైలం, లక్ష్మి, అమృత, సందీప్‌లను అభినందించారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ విక్టోరియా మెమోరియల్ మెట్రోస్టేషన్‌కి అష్టలక్ష్మి ఆలయం పేరు పెడతామన్నారు. దయానంద్ గుప్తా మాట్లాడుతూ ఎమ్మెల్సీ నిధుల నుంచి రూ.5లక్షలు ఆలయానికి విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ నేత చిలుక ఉపేందర్‌రెడ్డి, ఆర్కేపురం అధ్యక్షుడు పున్న గణేశ్ నేత, గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ డైరక్టర్లు మధుసూదన్ రావు, గోవర్ధన్‌రెడ్డి, సీనియర్ నేతలు ధనరాజ్ గౌడ్, గట్ల రవీంద్ర, డాక్యియార్ నాయక్, రమేశ్ నేత, ముప్పిడి లింగస్వామి గౌడ్, భూపాల్‌రెడ్డి, జ్ఞానేశ్వర్ యాదవ్, సైదులు పాల్గొన్నారు.

'కల్వకుర్తి అభివృద్ధికే రాజకీయాల్లోకి వచ్చా'



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

ఆమనగల్లు, కడ్తాల్, న్యూస్‌టుడే: సాగునీరు, విద్య, వైద్యం తదితర అన్ని రంగాల్లో వెనకబడిన కల్వకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికే తాను రాజకీయాల్లోకి వచ్చానని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. ఆమనగల్లు, కడ్తాల్ మండలాల్లో సోమవారం లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తాను చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకనే కొందరు వ్యక్తిగత విమర్శలకు పాల్పడుతున్నారని వెల్లడించారు. తాను ఏ పార్టీలో ఉన్నా పార్టీ పెద్దలతో గౌరవంగానే ఉన్నానని.. కేసీఆర్, కేటీఆర్‌ను ఎప్పుడూ అగౌరవ పరచలేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయా మండలాల తహసీల్దారులు లలిత, ముంతాజ్, పురపాలక సంఘం ఛైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్‌ఛైర్మన్ దుర్గయ్య, కమిషనర్ వసంత, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాట నర్సింహ, పార్టీ మండల పట్టణ అధ్యక్షులు జగన్, మానయ్య, నాయకులు పాల్గొన్నారు.



ఆమనగల్లు ఠాణాలో నివాళి అర్పిస్తున్న పోలీసులు



ఆమనగల్లులో లయన్స్ క్లబ్ రక్తదాన శిబిరం



కడ్తాల్లో నివాళి అర్పిస్తున్న పోలీసులు

కడ్తాల్లో అమరవీరుల దినోత్సవం

ఆమనగల్లు, కడ్తాల్, న్యూస్‌టుడే: కడ్తాల్లో సోమవారం తెలంగాణ ఐక్యవేదిక, వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. వృద్ధులు, మహిళలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్సై వరప్రసాద్, మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు. ◆ పోలీసు అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలని లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి అన్నారు. ఆమనగల్లు పోలీస్ ఠాణాలో సోమవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. దివంగత ఎస్సై హన్మంతరెడ్డి విగ్రహానికి నివాళి అర్పించారు. ఆమనగల్లు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. 25 మంది రక్తదానం చేశారు. ఎస్సై వెంకటేశ్, ఏఎస్సై బాల్‌రెడ్డి, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

రూ.10 నాణేలు అన్నిచోట్లా చెల్లుతాయ్



బాటసింగారంలోని బ్యాంక్ ఆఫ్ బరోడాలో ఖాతాదారులకు రూ.10 నాణేలను అందజేస్తున్న డిప్యూటీ జోనల్ హెడ్ సూర్యప్రసాద్, రీజినల్ మేనేజర్ టీవీవీఎస్ శర్మ, బ్రాంచ్ మేనేజర్ లూనావత్ రమేశ్ తదితరులు

అబ్దుల్లాపూర్‌మెట్, న్యూస్‌టుడే: రూ.పది నాణేలు అన్నిచోట్ల చెల్లుతాయని.. నిరభ్యంతరంగా వినియోగించవచ్చని బ్యాంక్ ఆఫ్ బరోడా డిప్యూటీ జోనల్ హెడ్ సూర్యప్రసాద్ పేర్కొన్నారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బాటసింగారం బ్యాంక్ ఆఫ్ బరోడా శాఖలో రూ.పది నాణేల వినియోగంపై సోమవారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్యాంకు రీజినల్ మేనేజర్ టీవీవీఎస్ శర్మ, బ్రాంచ్ మేనేజర్ లూనావత్ రమేశ్, అధికారులతో కలిసి స్థానిక మార్కెట్ యార్డుల్లో తిరిగి వర్తకులు, కొనుగోలు దారులకు రూ.10 నాణేలను విస్తృతంగా వినియోగించాలని, వాటిని ఎవరూ నిరాకరించరాదని తెలిపారు. కొనుగోలుదారుల నుంచి రూ.పది నాణేలను క్రయవిక్రయాల్లో అనుమతించాలని, వర్తకులు వాటిని బ్యాంకులో జమ చేయవచ్చన్నారు. అవసరమైన వారికి రూ.10 నాణేలను అందజేశారు. అనంతరం బ్యాంకు శాఖ వద్ద ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో సూర్యప్రసాద్ మాట్లాడుతూ.. ఆర్బీఐ ఆదేశాలతో రూ.10 నాణేల చలామణిపై రెండు రోజుల విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. రీజినల్ మేనేజర్ టీవీవీఎస్ శర్మ మాట్లాడుతూ.. రోజువారీ ఆర్థిక లావాదేవీల్లో రూ.పది నాణేలను ఎప్పుడైనా తమ బ్యాంకులలో జమ చేయడానికి, తీసుకోవడానికి ఖాతాదారులకు అవకాశం కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ లూనావత్ రమేశ్, సిబ్బంది, వర్తకులు, ఖాతాదారులు పాల్గొన్నారు.



పరిమితికి మించి.. ప్రమాదం పొంచి..

అబ్దుల్లాపూర్‌మెట్ వద్ద ఎన్‌హెచ్ 65పై ఓ వాహనం.. ప్లాస్టిక్ డ్రమ్ములను పరిమితికి మించి తీసుకెళుతోంది. గాలికి లోడు ఒకవైపు ఊగుతోంది. ప్రయాణికులు దీనిని గమనించి దూరంగా ప్రయాణించారు.
– న్యూస్‌టుడే, అబ్దుల్లాపూర్‌మెట్

న్యాయవాదుల నిరసన

రంగారెడ్డి జిల్లా కోర్టులు, న్యూస్‌టుడే: సికింద్రాబాద్ పరిధిలోని ఓ ఆలయంలో విగ్రహం ధ్వంసం వెనక ఉన్న శక్తులను ప్రభుత్వం కనిపెట్టి కఠినంగా శిక్షించాలని తెలంగాణ న్యాయవాదుల పరస్పర సహాయక సహకార సంఘం అధ్యక్షుడు పి.శ్రీనాథ్ డిమాండ్ చేశారు. విగ్రహంపై దాడికి నిరసనగా హిందూ న్యాయవాదుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో సోమవారం రంగారెడ్డి జిల్లా కోర్టుల భవన సముదాయం ఎదుట ధర్నా నిర్వహించారు. శ్రీనాథ్‌తో పాటు ఐక్య వేదిక నేతలు మాట్లాడారు.

తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి కృషి

అబ్దుల్లాపూర్‌మెట్: ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి కృషి చేస్తానని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కందాల బలదేవరెడ్డి పేర్కొన్నారు. అబ్దుల్లాపూర్‌మెట్‌లో సోమవారం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అవకాశం కల్పించిన ఛైర్మన్ డా. చీమ శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఇబ్రహీంపట్నం ఎంఈవోకు సన్మానం

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: ఇబ్రహీంపట్నం మండల ఎంఈవోగా హీర్యానాయక్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్టీయూ నేతలు. ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంఈఓ వెంకట్‌రెడ్డి, ఎస్టీయూ జిల్లా నాయకులు పాండు, రవికుమార్, యాదగిరి పాల్గొన్నారు.

ప్రజావాణిలో వినతుల స్వీకరణ

ఆదిభట్ల: ప్రజావాణిలో అధికారుల దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ అన్నారు. సోమవారం కొంగరకలాన్‌లోని రంగారెడ్డి కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి 84 అర్జీలు అందాయి. కార్యక్రమంలో జిల్లా, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలతో భవిష్యత్తు నాశనం

కందుకూరు, న్యూస్‌టుడే: యువత, పిల్లలు చెడు వ్యసనాలకు బానిసలు కావొద్దని కందుకూరు సీఐ సీతారాం అన్నారు. గ్రామంలో జరిగిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్సై సైదులు, పోలీసులు పాల్గొన్నారు.

ఆరుట్ల(మంచాల): మత్తు పదార్థాలతో యువకులు తమ భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని మంచాల సీఐ మధు కోరారు. ఆరుట్ల, లోయపల్లి గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఎస్సై లాలయ్య, ఏఎస్సై సతీష్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

'భారాస పాలనలో సర్వం దోపిడీ'

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: భారాస పాలనలో ఆ పార్టీ నాయకులు.. రాష్ట్రంలో సర్వ సంపదలు దోచుకున్నారని, అప్పులు మిగిల్చారని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. సోమవారం ఇబ్రహీంపట్నంలో మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ గురునాథ్‌రెడ్డి, పార్టీ మండల, మున్సిపాలిటీ అధ్యక్షుడు జడల రవీందర్‌రెడ్డి, ఆకుల ఆనంద్‌కుమార్, సీనియర్ నాయకులు బర్ల జగదీశ్వర్ యాదవ్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు కప్పరి చందు, కరుణాకర్, రవికుమార్ పాల్గొన్నారు.

మేధో సంపత్తితో ఉద్యోగాల సృష్టి



శేరిగూడలోని శ్రీదత్త ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులు

ఇబ్రహీంపట్నం: ట్రేడ్ మార్క్‌లు, డిజైన్లు, సృజనాత్మకత ద్వారా ఉద్యోగాలు సృష్టించవచ్చని ముంబయికి చెందిన ఇండియన్ పేటెంట్ కార్యాలయం అసిస్టెంట్ కంట్రోలర్ సూర్యవంశీ తెలిపారు. సోమవారం శేరిగూడలోని శ్రీదత్త ఇంజినీరింగ్ కళాశాలలో ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ అంశంపై జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ పాండు రంగారెడ్డి, వైస్ ఛైర్మన్ విభవ్ రెడ్డి, ప్రిన్సిపల్ సెంథిల్‌కుమార్ పాల్గొన్నారు.

ఉద్యోగావకాశాలు
Mansanpalli గ్రామం, మహేశ్వరం మండలం చిల్డ్రన్ లెర్నింగ్ సెంటర్‌లో పని చేయుటకు Degree చేసి, సేవా భావం కలిగి, తెలుగు బాగా రాయడం, చదవడం, మాట్లాడటంతో పాటు, Basic English వచ్చి 35 సంవత్సరాలలోపు వయసు కలిగి, ఆ ఊరిలో నివసించే మహిళలు కావలెను. జీతం 9వేలు. అమ్మ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ - శ్రీనివాస్ - 9948885111

IN THE COURT OF THE HON'BLE PRL. DISTRICT JUDGE: RANGA REDDY DISTRICT : AT L.B. NAGAR
G.W.O.P. NO. 89 OF 2024
Between:
1. Shaik Yousuf Ali S/o. Shaik Mahboob Ali, Aged about 57 years, Occ: Nil.
2. Khizra Mateen D/o. Shaik Yousuf Ali, Aged about 13 years, Oct: Student, Petitioner No. 2 is Minor, Represented by his father i.e., Petitioner No. 1 Shaik Yousuf Ali. Both are R/o. 2-3-560, Patel Bada, Amberpert, Hyderabad. ...Petitioners
and
All Concerned ...Respondent
To,
All Concerned
NOTICE
Whereas the above named petitioners have filed above Petiton U/S. Section 8(2) of Hindu Minority & Guardianship Act, R/W Sec. 29 of Guardians and Wards Act, 1890 to appoint petitioner No. 1 as legal guardian of the minor child and permit the petitioner No. 1 to alienate the Minor's Property in the below schedule by way of registering a sale deed in favour of prospective purchasers on behalf of his minor child i.e. petitioner No. 2 by name Khizra Mateen D/o. Shaik Yousuf Ali in respect of the schedule property i.e., All that the piece and parcel of open plot No. 193, admeasuring 250 square yards its Equivalent 209 Sq. Mtrs., in Survey Nos. 12/1, 12/5, 12/11, 12/13 and 12/14 situated at Piglipur Village, Abdullapurmet Mandal (ertswhile Hayathnagar Mandal), Ranga Reddy District.
SCHEDULE OF PROPERTY
That the piece and parcel of open plot No. 193, admeasuring 250 square yards its Equivalent 209 Sq.Mtrs., in Survey Nos. 12/1,12/5,12/11,12/13 and 12/14 situated at Piglipur Village, Abdullapurmet Mandal (ertswhile Hayathnagar Mandal), Ranga Reddy District Bounded by: North: Plot No. 198, South: 50 Wide Road, East: Plot No. 192, West: Plot No. 194.
The above said matter is posted for any claims or objections from any concerned. Hence, if any persons is/are having any claims or objections they may be appear before this Hon'ble Court on 29.10.2024 at 10.30 A.M., either in person or through an advocate duly instructed by you, with all relevant documents, failing which the matter will be decided on merits in ex-parte.
(By Order of the Court)
Bandi Naresh,
Advocate
Office At: 4-2-86, Old Road, Hayathnagar, R.R. District. Cell: 9985771982

నీటిలో గల్లంతా? .. అదృశ్యమా?



పహాడీషరీఫ్, న్యూస్‌టుడే: జల్‌పల్లిలో నివాసం ఉంటున్న **షేక్ మోసిన్**(25)కు స్థానికంగా ఉండే సనా అనే యువతితో 4నెలల క్రితం వివాహం జరిగింది. ఈనెల 20న ఇంటి నుంచి బయటకు వెళ్లిన మోసిన్ తిరిగి రాలేదు. ఫోన్ చేస్తే తాను స్థానిక పెద్దచెరువు వద్దే ఉన్నానన్నాడు. అక్కడకు బంధువేలు వెళ్లి చూడగా మోసిన్ అక్కడ లేడు. సెల్ స్విచ్‌ఆఫ్ వస్తోంది. చెరువులో గల్లంతయ్యాడా? లేక ఎక్కడకైనా వెళ్లిపోయాడా అనేది తెలియట్లేదని.. పోలీసులకు అతని బంధువులు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ గురువారెడ్డి తెలిపారు.

చోరీ కేసులో ఇద్దరి అరెస్టు

అబ్దుల్లాపూర్‌మెట్, న్యూస్‌టుడే: మేకలు, గొర్రెల దొంగతనం కేసులో ఇద్దరిని అరెస్టు చేసిన సంఘటన అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ అంజిరెడ్డి కథనం ప్రకారం.. అనాజ్‌పూర్‌కు చెందిన నాగరాజు.. తన ఇంటి ముందు కట్టిన 5 మేకలు ఈనెల 15న చోరీకి గురయ్యాయి. బాధితుడి ఫిర్యాదుతో పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. నిందితులు సంపంగి వెంకటేశ్(26), సంపంగి కోటేశ్ (25)లను అరెస్టు చేశారు. వీరు పలుప్రాంతాల్లో మేకలు, గొర్రెలు చోరీ చేసినట్లు గుర్తించారు. వీరి నుంచి 5 మేకలను, రూ.1,40,000 నగదు స్వాధీనం చేసుకున్నారు.

రైతులకు సంపూర్ణ రుణమాఫీ చేయాలి



మీర్‌పేటలో మాట్లాడుతున్న రవీంద్రాచారి

మీర్‌పేట న్యూస్‌టుడే: తెలంగాణ రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సంపూర్ణ రుణమాఫీ చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్రాచారి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొంత మాధవరెడ్డి డిమాండ్ చేశారు. మీర్‌పేట లెనిన్‌నగర్‌లో సీపీఐ మండల కార్యదర్శి ఎం.చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతు సంఘం మండల నిర్మాణ కౌన్సిల్ సమావేశం పిచ్చిరాజు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న కామ్రేడ్ రవీంద్రాచారి, మాధవరెడ్డి మాట్లాడారు. రైతు సమస్యలపై సంఘం నిరంతరం ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తోందని గుర్తుచేశారు. ◆ రైతు సంఘం బాలాపూర్ మండల కౌన్సిల్ ఎన్నిక జరిగింది. రైతు సంఘం మండల అధ్యక్షుడిగా పిచ్చిరాజు, కార్యదర్శిగా జాజాల అంజయ్య, ఉపాధ్యక్షులుగా రామస్వామి, సహాయ కార్యదర్శిగా బాబయ్య, పలువురు కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.

డ్రోన్ల సరఫరా వెంటనే నిలిపివేయాలి

మహేశ్వరం, న్యూస్‌టుడే: పాలస్తీనాపై జరుపుతున్న దాడిలో 42 వేల మంది ప్రజలు మరణించారని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీరయ్య, జాన్‌వెస్లీ తెలిపారు. సోమవారం హార్డ్‌వేర్ పార్క్‌లో అదానీ పరిశ్రమ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రోన్ల సరఫరా నిలిపివేయాలని భారత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

KVK COLLEGE OF PHARMACY
(Approved by PCI, New Delhi & Affiliated to JNTUH)
Surmaiguda (V), Lashkarguda (P), Near Ramoji Film City, Abdullapurmet (M), R.R.(Dist.), Telangana -501 512.
Website: www.kvkpharma.ac.in & Email : kvkcp1@gmail.com
Contact No: 6302454123 & 6302456633
SPOT ADMISSIONS FOR M.PHARM & PHARM.D (PB.) COURSES -2024-25
Applications are invited for eligible candidates for the Spot Admissions along with all original certificates. Admissions will be made as per the guidelines of the Convenor, TG PGEC / PGECET-2024. Sd./-
Secretary / Correspondent

బాటసింగారం రైతు సేవా సహకార సంఘం లి.
రి. నెం: 4580 అబ్దుల్లాపూర్‌మెట్, మం॥ అబ్దుల్లాపూర్‌మెట్, జిల్లా రంగారెడ్డి.
టెండర్ ప్రకటన
బాటసింగారం రైతు సేవా సహకార సంఘం యొక్క నూతన బ్రాంచ్‌ని బాటసింగారం గ్రామంలో విజయవాడ రహదారి ప్రక్కన నిర్మించిన సంఘం యొక్క (4) మడిగెలు అద్దెకు ఇచ్చుటకు టెండర్ పిలువబడ్డాయి. ఈ టెండర్‌లో పాల్గొనే సభ్యులు తేదీ: 22/10/2024 నుండి 04/11/2024 సాయంత్రం 3 గం॥ ల వరకు సంఘంలో రూ॥ 3,000/– జమపరిచి టెండర్ ఫారంను పొంది ఈ టెండర్ ప్రక్రియలో పాల్గొనగలరు అని కోర్నైనది. ఇట్టి మడిగెలకు కనీస అద్దె రూ॥ 5000/– గా నిర్ణయించనైనది.
Note:- టెండర్ వేలంను తేదీ: 04/11/2024 రోజున సాయంత్రం 5 గం॥ లకు తెరువబడును.
✆ 9949583900, 9032590355 సం/- మేనేజర్



నకిలీ ఖాతాలతో సైబర్ మోసం

సోషల్ మీడియాలో జాగ్రత్తలు అవసరం

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: సోషల్ మీడియాకు తీవ్ర డిమాండ్ ఉంది. చాలామంది దాదాపు అన్ని విషయాలను అప్‌లోడ్ చేస్తున్నారు. రీల్స్ రూపంలో ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేస్తున్నారు. ఈ తరుణంలో నకిలీ ఖాతాలు కూడా ఎక్కువగా నమోదవుతున్నాయి. బాధితులకు తెలియకుండానే వారి డీపీ, పేరుతో కొత్త ఖాతాను సృష్టించి వారికి తెలిసిన వారిని సైబర్ కేటుగాళ్లు డబ్బులు డిమాండ్ చేస్తున్నారు.

ఇదీ లెక్క.. • సోషల్ మీడియా ప్లాట్‌ఫాంలో అత్యధికంగా 2.3 బిలియన్ మంది ఎక్కువగా యాక్టివ్‌గా ఉంటున్నారని ఇటీవల ఇన్‌స్టా సంస్థ వెల్లడించింది. • 71 శాతం మంది 18 నుంచి 29 మధ్య వయసున్న వారే ఎక్కువగా వాడుతున్నారని తెలిపింది.

గుర్తించడం ఇలా..

◆ ఇన్‌స్టాలో వచ్చే ప్రతి ఫ్రెండ్ రిక్వెస్టును ఫాలో చేయకుండా ఉంటే మంచిది. ఒకవేళ అలా వచ్చినా అది నిజమైదేనా ..? కాదా..? అని తెలుసుకుంటే సరి.

◆ ఖాతా డీపీ భాగంలో ఫొటోతో పాటు న్యూనీలి రంగులో ఉంటుంది. కొత్తగా కనిపించగానే అది నకిలీ ఖాతా అని గుర్తించాలి.

◆ అలాగే సెట్టింగ్‌లో ఉన్న హెల్ప్ సెంటర్‌లో రిపోర్ట్ చేసి ఆ అకౌంట్‌ను బ్లాక్ చేయాలి.

◆ అనేక మంది తమ వ్యక్తిగత వివరాలు, విజయాలను సోషల్ మీడియాలో పంచుకోవడానికి చాలా ఆసక్తి చూపుతున్నారు. ఇదే అదనుగా సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారు.

ఖాతాలో రూ.20 లక్షలు ఖాళీ

హైదరాబాద్‌కు చెందిన ఓ ప్రయివేటు ఉద్యోగి అదనంగా డబ్బు సంపాదించేందుకుక ఇన్‌స్టాలో వర్క్ ఫ్రం హోం జాబ్ అంటూ ఇన్‌స్టాలో వచ్చిన వీడియోలకు లైక్‌లు, షేర్‌లు చేసి తీవ్రంగా నష్టపోయారు. నెలకు రూ.5 వేలు సంపాదించవచ్చని సైబర్ మోసగాళ్లు పంపిన ఓ లింక్‌ను ఓపెన్ చేయగానే అతని ఖాతాలో రూ.20 లక్షలు ఖాళీ అయ్యాయి.

కాల్పుల ఘటనలో పోలీసులకు కీలక సమాచారం

★ అదుపులో షికారీపాలెం ముఠా సభ్యుడు

ధర్మవరం, న్యూస్‌టుడే: ఏపీలోని శ్రీసత్యసాయి జిల్లా బత్తలపల్లి మండలం రామాపురం బస్టాప్ వద్ద జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన తుపాకీ కాల్పుల ఘటనపై బత్తలపల్లి పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. కాల్పుల ఘటనలో పాల్గొన్న, పరారైన వారిని పట్టుకునేందుకు రెండు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేశారు. ఓ యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా కీలక సమాచారం తెలిసింది. అతను అన్నమయ్య జిల్లా షికారీపాలెం చెందిన బంగారీగా గుర్తించారు. షికారీపాలెం చెందిన ఐదుగురు యువకులు ఓ ముఠాగా ఏర్పడి గుప్తనిధులు దొరికాయని, తమ వద్ద బంగారు నాణేలు ఉన్నాయని, వాటిని తక్కువ ధరకే ఇస్తామని ఎరవేసి, నకిలీ నాణేలు ఇచ్చి నగదు తీసుకుని మోసం చేస్తున్నట్లు విచారణలో తెలిసింది.

బంగారం ముక్క ఎరవేసి.. ఆ ముఠా సభ్యులకు హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి పరిచయమయ్యాడు. తక్కువ ధరకే తమ వద్ద ఉన్న బంగారు నాణేలు ఇస్తామని చెప్పారు. కదిరికి రప్పించి బంగారు నాణేల కోసం రూ.10 లక్షలు ఇవ్వాలని బేరం పెట్టారు. కొంత ముక్క ఇచ్చి పరీక్షించుకోవాలన్నారు. దాన్ని తీసుకెళ్లిన హైదరాబాద్ వ్యక్తి మళ్లీ రాకపోవడంతో వారు అతనికి ఫోన్ చేసి రూ.4 లక్షలకే నాణేలిస్తామని చెప్పారు. అతను ఆసక్తి చూపకపోవడంతో రూ.2 లక్షలకే ఇస్తామని మరోసారి ఫోన్ చేశారు. దీంతో హైదరాబాద్ వాసి నాణెం ముక్క పరీక్ష చేయించగా అసలు బంగారమని తేలింది.

కాల్పులు హైదరాబాద్ ప్రాంతం వారి పనే..?

దీంతో అతను తనకు తెలిసిన కొందరు హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసుల దృష్టికి తీసుకెళ్లాడు. నకిలీ బంగారు నాణేలు కట్టబెట్టి డబ్బు తీసుకెళ్లేందుకు షికారీపాలెం ముఠా పథకం వేసిందనే విషయాన్ని అతనికి వారు అవగాహన కల్పించారు. హైదరాబాద్, తెలంగాణ ప్రాంతాల్లో పలువురు ఆ ముఠా సభ్యుల చేతుల్లో మోసపోయినట్లు తెలిసింది. దీంతో సైబర్ క్రైం పోలీసులు ముఠా సభ్యులను పట్టుకోవాలని పథకం రచించారు. ఒప్పందం కుదుర్చుకున్న మేరకు హైదరాబాద్ వ్యక్తికి బంగారు నాణేలు ఇచ్చేందుకు ఆదివారం ముఠా సభ్యులు బత్తలపల్లి మండలం రామాపురం వద్దకు వచ్చారు. కారులో వచ్చిన హైదరాబాద్ వ్యక్తితో ముఠా సభ్యులు మాట్లాడుతుండగా మరో వాహనంలో వచ్చిన ముగ్గురు తుపాకులతో గాల్లో కాల్పులు జరిపారు. దీంతో పోలీసులు పట్టుకునేందుకు వచ్చారని భావించి ముఠా సభ్యులు తమ వద్ద ఉన్న నకిలీ బంగారు నాణేల సంచి అక్కడే పడేసి బైకులపై పారిపోయారు. ముఠా సభ్యుడు బంగారీని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్‌కు చెందిన పోలీసులు షికారీపాలెం ముఠాను పట్టుకునేందుకు వచ్చినట్లు తెలిసింది. బంగారీ నుంచి వివరాలు రాబడుతున్నామని ధర్మవరం డీఎస్పీ టి.శ్రీనివాసులు పేర్కొన్నారు.



'క్లీన్ అప్ హైదరాబాద్' వాహనంతో సిబ్బంది

వాహనాల కొరత.. ఎక్కడి చెత్త అక్కడే

◆ నగరంలో 'క్లీనప్ హైదరాబాద్'

ఈనాడు, హైదరాబాద్: రహదారులు, ఖాళీ స్థలాల్లో ఏళ్లగా పేరుకుపోయిన వ్యర్థాలను శుభ్రం చేస్తామంటూ చేపట్టిన 'క్లీనప్ హైదరాబాద్' మొక్కుబడిగా మారింది. క్షేత్రస్థాయిలో అలాంటి కార్యక్రమాలు నామమాత్రంగా కనిపించాయి. వాహనాలు లేక వ్యర్థాలను ఎలా ఊడ్చుతారని కార్పొరేటర్లు సైతం ఆగ్రహం వ్యక్తం చేశారు.

వాహనాల్లేకుండా తరలిస్తున్నారా..?

డివిజన్ల వారీగా చెత్తను తొలగించేందుకు ఓ వాహనం, నిర్మాణ వ్యర్థాలకు మరో వాహనాన్ని కేటాయించాలని కేంద్ర కార్యాలయం జడ్సీలను ఆదేశించింది. కేంద్ర కార్యాలయం మొదటిదశ ప్రత్యేక కార్యక్రమాన్ని 16న ప్రారంభించింది. తర్వాతి మూడు రోజుల్లో కూకట్‌పల్లి జోన్‌లోని మూసాపేట, కూకట్‌పల్లి, అల్వాల్ సర్కిళ్లలో, శేరిలింగంపల్లిలోని యూసఫ్‌గూడ, శేరిలింగంపల్లి, చందానగర్, ఆర్‌సీపురం సర్కిళ్లలో, ఎల్బీనగర్ జోన్‌లోని కాప్రా సర్కిల్‌లో, సికింద్రాబాద్ జోన్‌లోని మల్కాజిగిరి, సికింద్రాబాద్, బేగంపేట సర్కిళ్లలో పనులు మొదలైనట్లు అధికారులు ప్రకటించారు. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం ప్రత్యేక డ్రైవ్‌కు సంబంధించిన వాహనాలు పూర్తిస్థాయిలో కనిపించలేదు.

ఆపేసిన కార్పొరేటర్లు..

మియాపూర్ డివిజన్‌లో క్లీనప్ హైదరాబాద్ కార్యక్రమానికి ఒకే వాహనాన్ని కేటాయించారని, అది కూడా బ్రేక్ డౌన్‌తో సరిగా పనిచేయలేదని, అధికారులు మాత్రం పనులు చేపట్టినట్లుగా రికార్డులు నమోదు చేస్తున్నారని ఓ కార్పొరేటర్ ఆందోళన వ్యక్తం చేశారు. అవకతవకలు జరుగుతుండటంతో పనులను అడ్డుకున్నామని ఆయన 'ఈనాడు'తో తెలిపారు. ఎల్బీనగర్, శేరిలింగంపల్లి జోన్లలోనూ అరకొర వాహనాలతో ఫొటోలకు పరిమితమవుతోన్న పారిశుద్ధ్య కార్యక్రమాలను నేతలు అడ్డుకున్నారు. ఇళ్లలో వ్యర్థాలను ఇవ్వాల్సిందిగా పౌరులకు సమాచారం ఇవ్వాలని కార్పొరేటర్లు సూచించారు. మొక్కుబడి కార్యక్రమంతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయొద్దన్నారు.

పైవంతెనలున్నా పాదచారులకు తిప్పలు

● ఎఫ్‌వోబీల వద్ద అపరిశుభ్రత
● లిఫ్టులు, ఎస్కలేటర్లు పనిచేయని వైనం

ఈనాడు, హైదరాబాద్: నగరంలోని ఎఫ్‌వోబీలు(ఫుట్ ఓవర్ బ్రిడ్జి) నిరుపయోగంగా మారుతున్నాయి. లిఫ్టులు పనిచేయడం లేదు. కొన్ని మాత్రమే సవ్యంగా పనిచేస్తున్నాయి. ఎస్కలేటర్లు ఆగిపోయాయి. శుభ్రం చేసే వారు లేక చెత్త కుప్పలు పేరుకుపోతున్నాయి. మెట్ల మార్గం ద్వారా వృద్ధులు, దివ్యాంగులు, చిన్న పిల్లలు ఎఫ్‌వోబీలను ఎక్కలేకపోతున్నారు. రోడ్డు దాటుతూ ప్రమాదాలకు గురవుతున్నారు. రూ.కోట్లు వెచ్చించి నిర్మించిన ఎఫ్‌ఓబీలను జీహెచ్‌ఎంసీ నిర్లక్ష్యం చేస్తోంది. కనీస నిర్వహణ విస్మరించింది. నిధులను ఖర్చు చేశాం.. నిర్మాణాన్ని పూర్తి చేశాం.. అన్నట్లుగా అధికారులు చేతులెత్తేశారు.



పంజాగుట్ట ఎఫ్ఓబీ దుస్థితి

లిఫ్టులు పనిచేయక వెతలు

ఈఎస్ఐ ఆసుపత్రి, కేపీహెచ్‌బీ, మదీనగూడ దీప్తి శ్రీనగర్, సికింద్రాబాద్ సెయింట్ ఆన్స్ పాఠశాల, చాంద్రాయణగుట్ట ఓమర్ హోటల్, రాయదుర్గం పోలీస్‌స్టేషన్ వద్ద ఉన్న ఎఫ్‌వోబీల్లోనూ లిఫ్టులు పని చేయడం లేదు. పంజాగుట్ట ఠాణా వద్ద ఎఫ్‌వోబీదీ అదే పరిస్థితి. ఆధునిక హంగులతో రోడ్డుకు ఇరువైపులా 2 లిఫ్టులు, 2 ఎస్కలేటర్లను ఏర్పాటు చేసింది. ప్రస్తుతం మెట్ల మార్గం, లిఫ్టు వద్ద నిరాశ్రయులు ఆశ్రయం పొందుతున్నారు.

నత్తనడకన పనులు..

బంజారాహిల్స్ జీవీకే మాల్ ఎదురుగా, అమీర్‌పేట, హయత్‌నగర్, రాజేంద్రనగర్ నుంచి నేషనల్ పోలీస్ అకాడమీ వైపు వెళ్లే రోడ్డు, తదితర ప్రాంతాల్లో చేపట్టిన ఎఫ్‌వోబీల నిర్మాణం ఏళ్లు గడుస్తున్నా పూర్తి కావడం లేదు.◆ ఎఫ్‌వోబీలను ఎక్కి రోడ్డును దాటాలంటే నగరవాసులు ఆసక్తి చూపడం లేదు. నేటి తరానికి తగినట్లుగా నిర్మాణాలను చేపట్టాలని జీహెచ్ఎంసీ 2016లో 52 ఎఫ్‌వోబీల నిర్మాణానికి ప్రతిపాదనలు చేసింది.◆ పనులు మాత్రం 22 చోట్ల మాత్రమే మొదలయ్యాయి. అందులోని కొన్ని ప్రతిపాదనలు తదనంతరం రద్దయ్యాయి.◆ 14 నిర్మాణాలను చేపట్టగా దాదాపు 90 శాతం అందుబాటులోకి వచ్చినట్లు యంత్రాంగం చెబుతోంది. వాటిని సవ్యంగా నిర్వహించక పోవడంతో పాదచారులు వాటిని ఉపయోగించేందుకు ఆసక్తి చూపడం లేదు.



లాజిస్టిక్ పార్కు ఆవరణలో కొనసాగుతున్న పండ్ల మార్కెట్

పండ్ల మార్కెట్ నిర్మిస్తే తలమానికమే

గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీకి సవాళ్లు

అబ్దుల్లాపూర్‌మెట్, న్యూస్‌టుడే: గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలోని పండ్ల మార్కెట్ ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటోంది. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కోహెడలో ఏర్పాటై తాజాగా బాటసింగారంలోని లాజిస్టిక్ పార్కు ఆవరణలోకి చేరింది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే నూతన పాలకవర్గాన్ని నియమించింది. ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన అబ్దుల్లాపూర్‌మెట్ మండలానికి చెందిన చిలుక మధుసూదన్‌రెడ్డి మార్కెట్‌ను తలమానికంగా తీర్చిదిద్దేందుకు సంకల్పించారు.

ఊతమిస్తే అత్యుత్తమంగా..

ఏటా రూ.1500 టర్నోవర్‌తో మార్కెట్ కమిటీకి రూ.15 కోట్ల ఆదాయం వస్తోంది. నూతన మార్కెట్ నిర్మాణం జరిగితే టర్నోవర్ రూ.5 వేల కోట్లకు చేరుతుంది. 199 ఎకరాల్లో రూ.399 కోట్లతో ఆసియాలోనే అత్యుత్తమ మార్కెట్ నిర్మాణానికి ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధమై ప్రభుత్వ ఆమోదం కోసం సీఎం రేవంత్‌రెడ్డి చెంతకు చేరినట్లు తెలుస్తోంది. కోహెడలో నిర్మాణానికి గతంలోనే 65 మార్కెట్‌ల నుంచి రూ.314 కోట్లు రుణం రూపంలో సమీకరించారు.

రైతుల సంక్షేమం, మార్కెట్ నిర్మాణమే లక్ష్యం

– చిలుక మధుసూదన్‌రెడ్డి, ఛైర్మన్, మార్కెట్ కమిటీ



సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యే సహకారంతో ఆధునిక పండ్ల మార్కెట్ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుతాం. మా హయాంలో మార్కెట్ నిర్మాణం చేపట్టి అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తాం. గత ప్రభుత్వ తప్పిదాలతో ప్రస్తుతం మార్కెట్‌కు సమకూరుతున్న ఆదాయంలో నెలకు సుమారు రూ.70 లక్షలు అద్దె రూపంలో చెల్లించాల్సి వస్తోంది. ఇప్పటివరకు రూ.20 కోట్లకుపైగా అద్దె రూపంలో చెల్లింపులు జరిగాయి. నూతన మార్కెట్ నిర్మాణమే లక్ష్యంగా మా పాలకవర్గం పనిచేస్తుంది.

మేమున్నాం.. ట్రాఫికర్ ఏల?



కోఠి మహిళా విశ్వవిద్యాలయం వద్ద ఓ ఆటో ట్రాలీ రోడ్డుపై నిలిచిపోవడంతో అక్కడే ఉన్న ట్రాఫిక్ పోలీసులు దాన్ని పక్కకు నెట్టి వాహనదారులకు ఇబ్బంది లేకుండా చేశారు

అమర వీరులకు జోహార్లు



సైబరాబాద్ పరేడ్ మైదానంలో స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న సీపీ అవినాశ్ మహంతి



అంబర్‌పేట సీపీఎల్‌లో రక్తదాన శిబిరంలో పాల్గొన్న రాచకొండ సీపీ సుధీర్‌బాబు

పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్ల పరిధుల్లో పలు సేవా కార్యక్రమాలు జరిగాయి. ఉన్నతాధికారులు.. పోలీసుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు.



అమీర్‌పేటలో ఉమేష్‌చంద్ర విగ్రహం వద్ద ఏసీపీ వెంకటరమణ, ఉమేష్ చంద్ర తండ్రి వేణుగోపాలరావు, ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి, తదితరులు

కూల్‌డ్రింక్ అనుకుని క్రిమిసంహారక మందు తాగిన చిన్నారులు

చికిత్స పొందుతూ ఒకరి మృతి

ఘట్‌కేసర్: దసరా పండగకు మేనమామ ఇంటికి వచ్చిన ఇద్దరు పిల్లలు శీతలపానీయం సీసాలోని పురుగు మందు తాగి అస్వస్థతకు గురయ్యారు. అందులో ఒకరు చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఘట్‌కేసర్ పోలీసుల వివరాల ప్రకారం..ఘనపూర్‌లోని బానోత్ శ్రీధర్ ఇంటికి అతని చెల్లెలు ఇద్దరు పిల్లలతో వచ్చింది. ఈనెల 15న ఇంట్లో చిన్నారులు కార్తీక్(6) కీర్తి(4) ఓ కూల్ డ్రింక్ సీసా చూసి అందులోని ద్రవాన్ని తాగారు. అందులో క్రిమిసంహారక మందు ఉండడంతో వెంటనే కుటుంబ సభ్యులు ఘట్‌కేసర్ ప్రభుత్వ ఆసుపత్రికి అక్కడి నుంచి గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి కీర్తి మృతి చెందినట్లు మేనమామ బానోత్ శ్రీధర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కార్తీక్ ఆరోగ్యం నిలకడగా ఉందన్నారు.

విగ్రహ విధ్వంసం కేసు దర్యాప్తు ముమ్మరం

రెజిమెంటల్‌బజార్: సికింద్రాబాద్ కుమ్మరిగూడలోని ఆలయంలో అమ్మవారి విగ్రహం ధ్వంసం కేసులో ఉత్తరమండలం పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. స్థానికుల దాడిలో గాయపడిన నిందితుడు (30) నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకుంటున్నాడు. పూర్తి స్పృహలోకి రాగానే అరెస్ట్ చేస్తామన్నారు. ముంబయికి చెందిన నిందితుడి గురించి పూర్తి వివరాలు సేకరించేందుకు, హైదరాబాద్ వచ్చేందుకు దారితీసిన పరిస్థితులపై దర్యాప్తు చేసేందుకు ప్రత్యేక బృందాలు ముంబయి చేరాయి. వ్యక్తిత్వ వికాస తరగతుల ముసుగులో యువతలో విద్వేషాన్ని నింపుతున్న మున్వర్‌జామా కోసం గాలిస్తున్నారు. కుమ్మరిగూడ ఆలయం వద్దకు నిత్యం రాజకీయ నాయకులు, హిందూ ధార్మిక సంఘాల నేతలు వచ్చిపోతుండటంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఉత్తర మండలం డీసీపీ సాధన రష్మిపెరుమాళ్ ఘటనాస్థలంలో పరిస్థితి సమీక్షిస్తున్నారు. సిటీ బస్సులపై రాళ్లదాడికి పాల్పడిన ఆందోళనకారుల వివరాలు సేకరిస్తున్నారు. ఇప్పటి వరకూ 15 మందిని అదుపులోకి తీసుకున్నారు.

మద్యం మత్తులో గొంతు కోసుకుని వ్యక్తి మృతి

గౌతంనగర్: మద్యం మత్తులో ఓ వ్యక్తి గొంతు కోసుకుని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మల్కాజిగిరి సీఐ సత్యనారాయణ సోమవారం తెలిపిన వివరాల మేరకు విష్ణుపురికాలనీలో ఉండే శ్రీను(55) మద్యానికి బానిసై పదేళ్లుగా కుటుంబాన్ని ఇబ్బంది పెడుతున్నాడు. అతనికి ఇద్దరు కుమారులు, భార్య ఉన్నారు. ఈనెల 20న ఇంట్లో ఎవరూ లేనపుడు కత్తితో గొంతు కోసుకున్నాడు. తీవ్ర రక్తస్రావం కావడంతో శ్రీనును గాంధీ ఆసుపత్రికి తరలించగా.. సోమవారం చికిత్స పొందుతూ మృతి చెందాడు.

వేతన బకాయిలు వెంటనే చెల్లించాలి



వెంగళరావునగర్‌లోని శిశు సంక్షేమశాఖ కమిషనరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న మినీ అంగన్వాడీలు

వెంగళ్‌రావునగర్, న్యూస్‌టుడే: మినీ అంగన్వాడీ టీచర్స్‌కి పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ డిమాండ్ చేశారు. పదోన్నతి పొందిన మినీ అంగన్వాడీ టీచర్స్ గౌరవ వేతనాలు 5 నెలలు నుంచి ఇవ్వకపోవడంతో వెంగరావునగర్‌లోని మహిళాభివృద్ధి శిశు సంక్షేమశాఖ కమిషనరేట్ ఎదుట అన్ని జిల్లాల నుంచి వచ్చిన అంగన్వాడీలు సోమవారం నిరసన తెలిపారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క మినీ అంగన్వాడీ కేంద్రాలను ఏక కాలంలో అప్ గ్రేడ్ చేసి, రూ.7800 ఉన్న వేతనాలను రూ.13,650కి పెంచుతూ.. తొలిసంతకం చేశారని తెలిపారు. పదోన్నతిచ్చి 5 నెలలు అవుతున్నా పెంచిన వేతనాలు ఇవ్వడం లేదన్నారు. శిశు సంక్షేమశాఖ డైరెక్టర్ కాంతి వెస్లీ వచ్చి వారితో మాట్లాడారు.

ఉపాధి నిమిత్తం వచ్చి.. పట్టాల మధ్య ప్రాణాలు విడిచి

రెజిమెంటల్‌బజార్: ఏడాది క్రితం వివాహం జరిగింది. భార్య 3 నెలల గర్భిణి. ఊళ్లో ఉపాధి లేక 15 రోజులు క్రితమే నగరానికి వచ్చాడు. ఆరోగ్యం సరిగాలేక మరుసటి రోజు సొంతూరుకు వెళ్లేందుకు టికెట్ బుక్ చేసుకున్నాడు. ప్రమాదవశాత్తు రైలు ఢీకొని మృత్యువాత పడ్డాడు. సికింద్రాబాద్ జీఆర్పీ పోలీసుల కథనం ప్రకారం.. యూపీ గోరఖ్‌పూర్‌కు చెందిన అలహాపాల్(28)కు మతిస్థిమితం సరిగా ఉండేది కాదు. వైద్యం చేయించగా కొంత మెరుగయ్యాడు. దీంతో ఏడాది క్రితం అతనికి వివాహం చేశారు. నగరంలో ఉంటున్న సోదరుడి వద్దకు వచ్చి కాప్రాలో ఉంటూ పెయింటింగ్‌కు వెళ్తున్నాడు. మందులు సరిగా వాడక ఆరోగ్యం దెబ్బతింది. అతన్ని సొంతూరు పంపించేందుకు సోదరుడు మంగళవారానికి టిక్కెట్ బుక్ చేశాడు. సోమవారం ఉదయం 6 గంటలకు బయటకు వెళ్లిన అలహపాల్ మౌలాలి- చర్లపల్లి మధ్య పట్టాల పక్కన నడుచుకుంటూ వెళ్తుండగా నాగవల్లి ఎక్స్‌ప్రెస్ అతడిని ఢీకొట్టింది.

పరస్పర సహకారంతో ప్రగతికి బాటలు

జపాన్ సైన్స్ టెక్నాలజీ ఏజెన్సీ అధ్యక్షుడు కజుహితో హాషిమోటో

సంగారెడ్డి టౌన్, న్యూస్‌టుడే: పరస్పర సహకారంతో ప్రగతికి బాటలు పడతాయని జపాన్ సైన్స్ టెక్నాలజీ(జేఎస్టీ) ఏజెన్సీ అధ్యక్షులు కజుహితో హాషిమోటో పేర్కొన్నారు. జపాన్ అకడమిక్ దినోత్సవాన్ని పురస్కరించుకొని 'జపాన్ నెల' పేరుతో రెండు రోజుల కార్యక్రమాన్ని ఆయన ఐఐటీ హైదరాబాద్‌లో సోమవారం ప్రారంభించి మాట్లాడారు. దీనికి తమ దేశానికి చెందిన 72 విద్యాసంస్థల ప్రతినిధులు హాజరైనట్లు వివరించారు. జేఎస్టీ ఆధ్వర్యంలో ఇండియాకు చెందిన యువ శాస్త్రవేత్తలకు జపాన్‌లో పర్యటించే అవకాశం కల్పిస్తున్నామన్నారు. జపాన్‌లో చదివేందుకు వస్తున్న భారతీయుల్లో 5 శాతం ఐఐటీహెచ్‌కు చెందిన వారేనన్నారు. ఐఐటీహెచ్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్.మూర్తి మాట్లాడుతూ జపాన్‌తో ఐఐటీహెచ్‌కు బలమైన సంబంధాలు ఉన్నాయని, ఇది రెండు దేశాలకు ప్రయోజనమని పేర్కొన్నారు.




జపాన్ ప్రతినిధులు, ఐఐటీహెచ్ డైరెక్టర్

రెండు పడక గదుల ఇల్లిప్పిస్తానని రూ.1.4 కోట్లు వసూలు



వెంగళ్‌రావునగర్, న్యూస్‌టుడే: రెండు పడక గదుల ఇళ్లు ఇప్పిస్తానని అక్రమంగా డబ్బులు వసూలు చేసిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. బోరబండ పోలీసుల కథనం ప్రకారం.. ఎస్పీఆర్‌హిల్స్‌కి చెందిన **జి.నర్సింహరాజు** వివిధ బస్తీలకు చెందిన ప్రజలు నుంచి రెండు పడక గదుల ఇళ్లు ఇప్పిస్తానని నమ్మించి సుమారు రూ.1.4 కోట్లు వసూలు చేశారు. ఈ విషయంపై కొంత కాలంగా తప్పించుకొని తిరుగుతున్న నరసింహరాజుపై బాధితుడు రవీందర్ రెడ్డి ఫిర్యాదు మేరకు బోరబండ పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

కుల గణన ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి



నిరంజన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న రాజేందర్, రాజ్‌కుమార్, భూపేష్‌సాగర్

జియాగూడ: రాష్ట్రంలో కులగణన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి బీసీలకు న్యాయం చేయాలని బీసీ సంఘాల నేతలు కోరారు. సోమవారం బీసీ యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ రాజ్‌కుమార్, బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ అధ్యక్షుడు భూపేష్‌సాగర్, బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజేందర్ బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. కులగణనతో రాష్ట్రంలో 54శాతం ఉన్న 120 బీసీ కులాలవారీగా జనాభా లెక్కలు తేలుతాయన్నారు. రిజర్వేషన్ల కేటాయింపు, సంక్షేమ పథకాల అమలు సాధ్యమవుతుందన్నారు.

'పేదలను ఇబ్బంది పెడుతున్న ప్రభుత్వం'



మాట్లాడుతున్న భాజపా జిల్లా అధ్యక్షుడు ఎన్.గౌతంరావు

బర్కత్‌పుర, న్యూస్‌డే: మూసీ ప్రక్షాళన పేరుతో ప్రభుత్వం పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తోందని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు ఎన్.గౌతంరావు విమర్శించారు. సోమవారం బర్కత్‌పురలోని పార్టీ నగర కార్యాలయంలో భాజపా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూసీ బాధితులకు భాజపా అండగా నిలుస్తుందన్నారు. ఈ నెల 22న గోల్నాక డివిజన్‌లోని తులసిరాంనగర్ లంక వద్ద నుంచి భాజపా నేతల పర్యటన ప్రారంభమౌతుందని, మూసీ బాధితులను కలుస్తామని వెల్లడించారు. ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్యే రామారావు పాటిల్ హాజరు కానున్నారని చెప్పారు. కార్పొరేటర్ అమృత పాల్గొన్నారు.



పరుపు పడకుండా..

ఆటోపైన 10 పరుపులను ఒకదానిపై ఒకటిగా పేర్చి అవి పడిపోకుండా తాడుతో కట్టాల్సింది పోయి ఇద్దరు వ్యక్తులు ఆటోకు అటు, ఇటు ప్రమాదకరంగా నిల్చుని పరుపులను పట్టుకున్నారు. పట్టు తప్పితే వారికే కాదు. ఇతర వాహనదారులకూ ప్రమాదమే. హిమాయత్‌నగర్‌లో కనిపించిందీ చిత్రం

కూల్చిన ఇళ్ల వ్యర్థాల తరలింపు షురూ

పూర్తవగానే చెరువులకు పునరుజ్జీవం అంటోన్న హైడ్రా



ఈనాడు, హైదరాబాద్: నేలమట్టం చేసిన అక్రమ నిర్మాణాల వ్యర్థాలను తొలగించడంపై హైడ్రా దృష్టి పెట్టింది. చెరువులకు ఆక్రమణల నుంచి విముక్తి కల్పించి, వాటికి పునరుజ్జీవం కల్పించేందుకు నడుం బిగించింది. అందులో భాగంగా కమిషనర్ ఎ.వి.రంగనాథ్ సోమవారం నిజాంపేటలోని ఎర్రకుంట చెరువులో వ్యర్థాల తరలింపు పనులను ప్రారంభించారు. ఈ చెరువులోని మూడు భవన సముదాయాలను ఆగస్టు 14న హైడ్రా నేలమట్టం చేసింది. కొన్ని రోజులకు శిథిలాల్లోని ఇనుము, ఇతరత్రా వస్తువులను నిర్మాణదారు తీసుకెళ్లారని హైడ్రా తెలిపింది. ఎందుకూ పనికిరాని ఇటుక, సిమెంటు వ్యర్థాలను అక్కడే వదిలేశారని వెల్లడించింది. మొదటి దశలో నాలుగు చెరువులకు పునరుజ్జీవం కల్పించాలని హైడ్రా నిర్ణయించగా, వాటిలో ఎర్రకుంట ఒకటి. మరోవైపు స్థానికులు కూడా వ్యర్థాలను తొలగించాలని హైడ్రాను కోరారు. ఈ నేపథ్యంలో నిర్మాణదారుకు నోటీసులిచ్చి.. వ్యర్థాల తరలింపునకు శ్రీకారం చుట్టామని హైడ్రా అధికారులు తెలిపారు. అందుకయ్యే ఖర్చును అక్రమ నిర్మాణాల యజమాని నుంచి వసూలు చేస్తామన్నారు. ఇదే మాదిరి.. మిగిలిన చెరువుల్లోని నిర్మాణ వ్యర్థాలను, పూడికను తొలగించి.. జలవనరులకు జీవం పోస్తామన్నారు. వ్యర్థాల తరలింపు పనులను చేపట్టడంపై ప్రగతినగర్ వాసులు సంతోషం వ్యక్తం చేశారు.

భద్రత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలి

ద.మ. రైల్వే జీఎం అరుణ్‌కుమార్‌జైన్

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: సురక్షితమైన రైల్వే కార్యకలాపాల నిర్వహణకు కచ్చితమైన భద్రతా విధానాలను పాటించాలని ద.మ. రైల్వే జీఎం అరుణ్‌కుమార్‌జైన్ పేర్కొన్నారు. సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో అదనపు జీఎం నీరజ్ అగర్వాల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు, నాందేడ్ మొత్తం 6 డివిజన్‌లకు చెందిన డివిజనల్ రైల్వే మేనేజర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. సంఘవిద్రోహ కార్యకలాపాలపై ఆర్‌పీఎఫ్ అప్రమత్తంగా ఉండాలన్నారు. జనం పట్టాల క్రాసింగ్ సమస్యను అధిగమించేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని సూచించారు. సరకు రవాణా లోడింగ్ మెరుగుకు వ్యూహాత్మక కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలన్నారు. ఈ సందర్భంగా ద.మ. రైల్వే, ఆర్‌పీఎఫ్ అభివృద్ధి చేసిన 'లూకర్' స్టూడియోను ప్రారంభించారు. భద్రత, సురక్షిత ప్రయాణంపై ప్రజలకు, రైల్వే సిబ్బందికి అవగాహన పెంపొందించడానికి ప్రయోజనకరంగా ఉంటుందన్నారు.

విద్యుదాఘాతంతో బాలుడి దుర్మరణం

కంటోన్మెంట్: పని చేస్తున్న చోటే విద్యుదాఘాతంతో ఓ బాలుడు కుప్పకూలిపోయాడు. మారేడుపల్లి ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తర్‌ప్రదేశ్ ఘోరఖ్‌పూర్ జిల్లా దుమారికాస్ గ్రామానికి చెందిన వినయ్ నిషాద్ (17) రెండేళ్ల క్రితం నగరానికి వచ్చాడు. హఫీజ్‌పేట్ ఆదిత్యనగర్‌లో ఉంటూ కాంట్రాక్టర్ దేనేశ్ లుంగానీ వద్ద హెల్పర్‌గా పనిచేస్తున్నాడు. రోజులాగే సోమవారం ఉదయం వినయ్ వెస్ట్ మారేడుపల్లిలోని చింజరిక స్కాలర్ అపార్ట్‌మెంటులో పనిచేయడానికి వచ్చాడు. ఈ క్రమంలోనే ఇనుప కుర్చీ మీద నిలబడి పనిచేస్తున్న అతను విద్యుదాఘాతంతో కిందపడిపోయాడు. ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందాడని వైద్యులు నిర్ధారించారు. బాలుడి మృతదేహాన్ని కాంట్రాక్టర్ దినేశ్ గుట్టుచప్పుడు కాకుండా తరలించేందుకు యత్నించాడని స్థానికులు ఆరోపించారు. పోలీసులు మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించి, దినేశ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చికెన్ ధరలు		
ఫాంరేటు 125–00	డ్రెస్డ్ 213–00	
రిటైల్ 147–00	స్కిన్‌లెస్ 243–00	

(c) eenadu

ఆలయాల పరిరక్షణ అందరి బాధ్యత



కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, గౌతంరావు, క్షీరసాగర్, ఉమారాణి తదితరులు

కాచిగూడ, న్యూస్‌టుడే: సనాతన హిందూ ధర్మం, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలైన దేవాలయాల పరిరక్షణ అందరి బాధ్యత అని కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. సోమవారం చప్పల్‌బజార్‌లో ఈదమ్మ ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా భాజపా జిల్లా అధ్యక్షుడు గౌతంరావు, కాచిగూడ కార్పొరేటర్ ఉమారాణితో కలిసి ఆయన మాట్లాడారు. ఆలయాలపై దాడుల నిరోధానికి ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. నేతలు కాసం వెంకటేశ్వర్లు, అజయ్‌కుమార్, రమేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయం సుసంపన్నం కావాలి

గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



గవర్నర్‌తో భేటీ అయిన వీసీ జానయ్య

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో వ్యవసాయం సుసంపన్నం కావాలని, దాని కోసం రాష్ట్ర వ్యవసాయ శాఖతో పాటు విశ్వవిద్యాలయ అధికారులు, శాస్త్రవేత్తలు కృషి చేయాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సూచించారు. రైతులకు అన్ని విధాలా సాయం అందించి, సమస్యలు పరిష్కరించాలన్నారు. సోమవారం వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి అల్దాస్ జానయ్య రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ ఆయనతో వ్యవసాయ విశ్వవిద్యాలయ స్థితిగతులు, రాష్ట్రంలో వ్యవసాయ తీరుతెన్నుల గురించి అడిగి తెలుసుకున్నారు.

విశ్వవిద్యాలయ ప్రక్షాళన.. భారీగా బదిలీలు.. వ్యవసాయ విశ్వవిద్యాలయ ప్రక్షాళనలో భాగంగా కొత్త వీసీ జానయ్య భారీ ఎత్తున బదిలీలు చేపట్టారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్‌గా సంయుక్త రిజిస్ట్రార్ డి.శివాజీని నియమించారు. పీజీ విభాగం డీన్ అనిత ను వ్యవసాయ కళాశాల ఎంటమాలజీ ప్రొఫెసర్‌గా బదిలీ చేశారు. పీ అండ్ ఎస్ఎల్ సంచాలకుడు ఎం.శ్రీధర్‌ను వ్యవసాయ కళాశాల జెనెటిక్స్ ప్రొఫెసర్‌గా బదిలీ చేశారు.



గ్రూప్-I పరీక్షలు నిర్వహిస్తున్న మొయినాబాద్ మండలంలోని కేంద్రాలను రంగారెడ్డి కలెక్టర్ శశాంక పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. –న్యూస్‌టుడే, రాజేంద్రనగర్, మొయినాబాద్



కోఠిలోని టీఎంవీ పరీక్షా కేంద్రంలో సూచనలు చేస్తున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి –న్యూస్‌టుడే, సుల్తాన్‌బజార్



అదనపు కలెక్టర్లు విజయేందర్‌రెడ్డి, రాధికాగుప్తాలు రామంతాపూర్‌లోని మేఘా మహిళా డిగ్రీ కళాశాల, చింతల్‌లోని రెయిన్ బో డిగ్రీ కళాశాలలో ఏర్పాట్లు పర్యవేక్షించారు. –న్యూస్‌టుడే, మేడ్చల్ కలెక్టరేట్

బ్రాహ్మణులకు ఐక్యత అవసరం



మోహన్‌రావును సత్కరిస్తున్న సుధాకర్‌శర్మ

బాలాపూర్, న్యూస్‌టుడే: బ్రాహ్మణులు ఐక్యంగా ముందుకు సాగడం ద్వారానే హక్కులు సాధించుకోవచ్చని బ్రాహ్మణ సంఘాల నేతలు తెలిపారు. బడంగ్‌పేటలో బ్రాహ్మణ సేవా సమితి సమావేశంతో నూతన కార్యవర్గానికి సత్కార కార్యక్రమం జరిగింది. బడంగ్‌పేట సేవా సమితి అధ్యక్షుడు మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి ఏఎన్ఎస్.మూర్తి, వేణుగోపాల్ శర్మ, శ్రీనాథ్ శర్మ, సాయి అనూష, సుగుణ, జ్యోతితో పాటు ఎన్నికైన ఇతర సభ్యులను సత్కరించారు. కార్యక్రమంలో భాజపా మీడియా కమిటీ రాష్ట్ర సమన్వయకర్త వి.సుధాకర్‌శర్మ, వైదిక బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజేశ్వర్ శర్మ, ప్రధాన కార్యదర్శి బాలసుబ్రమణ్యం, గాయత్రి సేవా ట్రస్ట్ ఛైర్మన్ రమకాంత్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల పోరాట స్ఫూర్తితో ముందుకుసాగాలి



ఉద్యమ చరిత్రను ఆవిష్కరిస్తున్న వక్తలు

లాలాపేట, న్యూస్‌టుడే: విద్యార్థి అమరవీరుల పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలని పలువురు వక్తలు అన్నారు. ఓయూ ఆర్ట్స్ కళాశాలలో సోమవారం పీడీఎస్‌యూ 50 వసంతాల మేఘ గర్జన సభ ఆ సంఘం జాతీయ కన్వీనర్ ఎం.రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. సభకు ప్రొఫెసర్ కాశీం, ప్రొఫెసర్ కొండా నాగేశ్వరరావు, పీడీఎస్‌యూ నాయకుడు, న్యాయవాది జితేందర్ బాబు, డాక్టర్ నలిగంటి శరత్, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యుడు అశోక్‌గా యల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ యూనివర్సిటీల్లో వేలాది పోస్టుల భర్తీని కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. అనంతరం పీడీఎస్‌యూ 50 సంవత్సరాల ఉద్యమ చరిత్రను ఆవిష్కరించారు. సభలో ఐఎఫ్‌టీయూ జాతీయ అధ్యక్షులు ఆరేళ్లి కృష్ణ, నున్న అప్పారావు, వెంకట్‌రెడ్డి, సాంబ, పీఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు సరళ, పీడీఎస్‌యూ ఏపీ ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమ్ శంకర్ పాల్గొన్నారు.

'ప్రజాస్వామ్య విలువలకు భాజపా కట్టుబడి పనిచేస్తోంది'



పార్టీ నేతలతో గీతామూర్తి తదితరులు

అంబర్‌పేట, న్యూస్‌టుడే: భాజపా ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి పనిచేస్తుందని పార్టీ తెలంగాణ సంస్థాగత ఎన్నికల రాష్ట్ర కోరిటర్నింగ్ అధికారిణి గీతామూర్తి తెలిపారు. 10 కోట్ల మంది క్రియాశీల సభ్యులతో భాజపా దేశంలోనే అతిపెద్ద పార్టీ అన్నారు. భాజపా సంస్థాగత ఎన్నికల రాష్ట్ర కోరిటర్నింగ్ అధికారిణిగా నియమితులైన ఆమె శిక్షణ నిమిత్తం దిల్లీకి బయలుదేరిన సందర్భంగా సోమవారం మాట్లాడారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా భాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని పేర్కొన్నారు.

మహా నగరంలో కల్తీ దందా

- మహారాష్ట్ర, రాజస్థాన్, కర్ణాటక నుంచి అక్రమ రవాణా
- ప్రముఖ బ్రాండ్ల లేబుళ్లతో దర్జాగా దందా



టాస్క్‌ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్న నకిలీ సామగ్రి

ఈనాడు, హైదరాబాద్–న్యూస్‌టుడే, బేగంబజార్: నగరం కేంద్రంగా భారీఎత్తున సాగుతున్న నకిలీ దందా ఆందోళనకు గురిచేస్తోంది. సబ్బుబిళ్ల.. కొబ్బరినూనె.. తేయాకు పొడి.. లిప్‌స్టిక్ బామ్.. కావేవీ కల్తీకి అనర్హం అన్నట్లుగా మారాయి. ఒడిశా నుంచి వచ్చిన ఓ వ్యాపారి నాసిరకం తేయాకు పొడిని తెప్పించి అందులో ప్రమాదకరమైన రసాయనాలు.. కొబ్బరి పీచుతో కొత్త బ్రాండ్ టీ పొడి తయారు చేస్తూ పట్టుబడ్డాడు. కర్ణాటక నుంచి నగరానికి చేరుతున్న కాలం చెల్లిన పాలపొడిని హోటళ్లకు సరఫరా చేస్తున్న నిందితుడిని అరెస్టు చేశారు. అతని వద్ద 5,280 కిలోల పాలపొడిని స్వాధీనం చేసుకున్నారు. జంతువుల కొవ్వుతో నూనెలు.. కుళ్లిపోయిన టమాటతో సాస్. అల్లం. వెల్లుల్లితో పేస్టు తయారు చేసి మార్కెట్‌కు చేరవేస్తున్న ముఠాలు వందల సంఖ్యలో ఉంటాయని అంచనా. 9 నెలల్లో టాస్క్‌ఫోర్స్ పోలీసులు 19 కేసుల్లో సుమారు 25 మంది నిందితులను అరెస్టు చేశారు.

పలు చోట్ల.. సికింద్రాబాద్, బేగంబజార్, షాహినాయత్‌గంజ్, సుల్తాన్‌బజార్, అఫ్జల్‌గంజ్, అంబర్‌పేట, ఉప్పల్ తదితర ప్రాంతాల్లో హోల్‌సేల్ మార్కెట్లు ఉన్నాయి. ఇంటిని శుభ్రపరిచే ద్రావకాలు, దోమల నివారణ కాయిల్స్, సబ్బులు, లిప్‌స్టిక్, లిప్‌బామ్, విద్యుత్తు తీగలు, బిస్కెట్లు, చాక్లెట్లు, వంటనూనెలు, తినుబండారాలను స్థానికంగా తయారు చేసి ప్రముఖ కంపెనీల లేబుల్స్‌ను అతికించి మార్కెట్‌లో పంపుతున్నారని టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఒకరు వివరించారు. కల్తీ సామగ్రిని నిర్ధారించేందుకు ఆయా కంపెనీల ప్రతినిధులు, నిపుణులతో పరీక్షించేందుకు సమయం పడుతోందని తెలిపారు.

ఉదంతాలు ఇవిగో..

- కాచిగూడకు చెందిన శ్యామ్‌భాటి, కమల్ భాటి ప్రముఖ బ్రాండ్ల స్టిక్కర్లతో మసాలా దినుసులు, సబ్బులు, టీపొడి, కొబ్బరినూనె వంటి 30 రకాల నిత్యావసర వస్తువులను హోల్‌సేల్, రిటైల్‌గా సరఫరా చేస్తున్నారు. పోలీసులు వీరి వద్ద రూ.2 కోట్ల విలువైన కల్తీ సరకు స్వాధీనం చేసుకున్నారు.
- ఫతేనగర్‌కు చెందిన జగన్నాథ్, ప్రదాన్, శివాస్విన్ పరిదా వ్యాపారులు. వీరు సాగిస్తున్న కల్తీ టీపొడి దందా గుట్టును టాస్క్‌ఫోర్స్ పోలీసులు రట్టు చేశారు. వీరు నిత్యం సుమారు 500 కిలోల టీపొడి సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు.
- అఫ్జల్‌గంజ్‌కు చెందిన దయారామ్ చౌదరి అనే వ్యాపారి దిల్లీ, గుజరాత్ నుంచి నాసిరకం సామగ్రిని సరఫరా చేసుకొని ప్రముఖ బ్రాండ్ల పేరిట నిర్మాణ రంగ సంస్థలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నాడు. ఇతనిని అరెస్టు చేసి రూ.77 లక్షల విలువైన సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

సామాజిక సేవకు ముందుకు రావాలి



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జస్మత్‌పటేల్, రితీష్ జాగిర్దార్, హితేన్ సంగోయ్

గోల్నాక, న్యూస్‌టుడే: యువత సామాజిక సేవకు ముందుకు రావాలని అఖిల భారత గుజరాతీ సమాజ్ జాతీయ అధ్యక్షుడు జస్మత్‌భాయ్ పటేల్ పిలుపునిచ్చారు. సమాజంలోని పేదలకు అన్ని రకాలుగా చేయూతను అందించాలన్నారు. సోమవారం కాచిగూడలో ఇంటింటికి వెళ్లి బట్టలు, ఆట వస్తువులు తదితర వాటిని సేకరించే కార్యక్రమాన్ని జైన్ మైనార్టీ కౌన్సిల్ రాష్ట్ర కన్వీనర్ రితీష్ జాగిర్దార్, హితేన్ సంగోయ్‌తో కలిసి ప్రారంభించారు. మహిళా వాలంటీర్లు హీనా, జ్యోతి, భావన, శ్రేయ తదితరులు పాల్గొన్నారు.

టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా సుధీర్‌కుమార్



సుధీర్‌కుమార్‌కు నియామకపత్రం అందజేస్తున్న పొన్నం అశోక్‌గౌడ్, టీపీసీసీ ప్రతినిధులు

సనత్‌నగర్, న్యూస్‌టుడే: టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా హైకోర్టు సీనియర్ న్యాయవాది, సనత్‌నగర్‌కు చెందిన సి.హెచ్.సుధీర్‌కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం జరిగిన కార్యక్రమంలో టీపీసీసీ లీగల్, హ్యూమన్‌రైట్స్, ఆర్‌టీఐ ఛైర్మన్ పొన్నం అశోక్‌గౌడ్ నియామక పత్రాన్ని సుధీర్‌కుమార్‌కు అందజేశారు. అనంతరం సనత్‌నగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సుధీర్‌కుమార్ మాట్లాడుతూ.. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు న్యాయ సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు.

జీవ వైవిధ్యం.. నగరానికి అందం



ఆయా ప్రాంతాల ఔన్నత్యాన్ని ప్రస్ఫుటించేలా నగరంలో కూడళ్లను సుందరీకరిస్తున్నారు జీహెచ్‌ఎంసీ అధికారులు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని బయోడైవర్సిటీ కూడలిలో వంతెన కింద పలు రకాల జంతువులు, పక్షుల బొమ్మలు ఏర్పాటు చేస్తున్నారు.

రైతుల వద్దకు పరిశోధన ఫలాలు: వీసీ



దండా రాజిరెడ్డి

ములుగు, న్యూస్‌టుడే: ఉద్యాన పంటలు, నూతన వంగడాలపై చేసిన పరిశోధనల ఫలితంగా వచ్చిన ఫలాలను రైతులకు అందేలా చేస్తామని సిద్దిపేట జిల్లా ములుగులోని కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉప కులపతి (వీసీ) దండా రాజిరెడ్డి అన్నారు. కొత్త వీసీగా సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 11 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలను రైతులు సాగు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ వీసీ నీరజ ప్రభాకర్, రిజిస్ట్రార్ భగవాన్, డీన్‌లు రాజశేఖర్, విజయ, నటరాజన్ శ్రీనివాసన్, లక్ష్మి నారాయణ, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

స్థిర వ్యూహాలతో పట్టణీకరణ సవాళ్లకు పరిష్కారం



మాట్లాడుతున్న డైరెక్టర్ డాక్టర్ సౌమ్యముఖర్జీ, పక్కన డాక్టర్ షా తదితరులు

శామీర్‌పేట, న్యూస్‌టుడే: వేగవంతమైన పట్టణీకరణతో ఎదురవుతున్న సవాళ్లను పరిష్కరించేందుకు నగర నీటి నిర్వహణపై వినూత్న స్థిరమైన వ్యూహాలకు సిద్ధం కావాలని భారత ప్రణాళిక సంఘం మాజీ సభ్యుడు డాక్టర్ షా అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సోమవారం బిర్లా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (బిట్స్ పిలానీ) హైదరాబాద్ క్యాంపస్‌లో అలిఘర్ ముస్లిం విశ్వ విద్యాలయం, కోయంబత్తూర్ అమృత విశ్వ విద్యా పీఠం సంయుక్త ఆధ్వర్యంలో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న పట్టణీకరణపై అంతర్జాతీయ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్ని వర్గాలకు నీటి వనరులను అందించే క్రమంలో సహకారం అవసరమని తెలిపారు. బిట్స్ పిలానీ హైదరాబాద్ క్యాంపస్ డైరెక్టర్ డాక్టర్ సౌమ్యముఖర్జీ మాట్లాడుతూ, గ్లోబల్ సౌత్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల ప్రకృతి దృశ్యాలపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బెర్లిన్ యూనివర్సిటీ ఆఫ్ సైన్సెస్ ప్రొఫెసర్ ఎలిసబెత్ గ్రోహ్మాన్, పారాస్కుర్ ఇంక్ సీఈవో డాక్టర మనీష్ శర్మ, యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా బర్కిలీ ప్రొఫెసర్ గోరాదత్తా, ఐఐటీ హైదరాబాద్ ప్రొఫెసర్ టి.శశిధర్, ఐఐటీ రూర్కి డాక్టర్ మిత్తల్ లాల్ కన్సల్ తదితరులు పాల్గొన్నారు.

భయం.. అత్యాశ..

ఫోన్ చేసి ఖాతాలు ఖాళీ చేస్తున్న వైనం

ఇదే సైబర్ మోసగాళ్ల పెట్టుబడి



నారాయణగూడ, న్యూస్‌టుడే: జనం అత్యాశ.. భయం.. ఈ రెండే సైబర్ మోసగాళ్లకు పెట్టుబడిగా మారుతున్నాయి. భయపడేవాళ్లలో ఎక్కువగా విద్యావంతులు, ఉన్నతవర్గాలవారు ఉంటున్నారు. ఇలాంటి నమ్మాల్సిన పనిలేదంటున్నారు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసు ఠాణా ఏసీపీ ఆర్.జి.శివమారుతి.

మానసికంగా దెబ్బతీసి.. ఆగంతుకులు ఫోన్ చేసి.. ఫలానా అమ్మాయి/ అబ్బాయి మీ పిల్లలేనా? వాళ్లు ఇప్పుడు ఎక్కడున్నారో చెప్పగలరా? అని ప్రశ్నిస్తున్నారు. పిల్లల పేర్లు, చెప్పి మానసికంగా ఆందోళనకు గురి చేస్తారు. వాళ్లని కిడ్నాప్ చేశాం. మా దగ్గరే ఉన్నారంటూ.. ఏడుస్తున్న శబ్దాన్ని వినిపిస్తారు. డబ్బు ఇవ్వాలని డిమాండ్ చేస్తారు.

పార్శిల్ మోసాలు... ఫెడెక్స్ కొరియర్ పేరిట ఫోన్ చేసి.. 'మీ ఆధార్, పాన్ నంబరుతో బుక్ అయిన పార్శిల్‌లో నిషేధిత వస్తువులున్నాయి. ముంబయి/దిల్లీ పోలీసులు, కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మనీలాండరింగ్ కేసులో మీరు దోషులుగా ఉన్నారు. అంటూ భయపెడతారు. ఆతర్వాత స్కైప్ వీడియో కాల్ చేసి పోలీసు యూనిఫారంలో ఉన్న ఉన్న వ్యక్తి వచ్చి కేసు దర్యాప్తు, విచారణ అంటూ హడావుడి చేస్తాడు. ఈ విషయం ఎవరికీ చెప్పొద్దని నిబంధన పెడతారు. చెబితే వారినీ అరెస్టు చేస్తాం అంటారు. గదిలోంచి బయటకు వచ్చినా, ఫోన్ కట్ చేసినా.. ఇంటి బయటే ఉన్న పోలీసులు వెంటనే మిమ్మల్ని, కుటుంబ సభ్యులనూ అరెస్టు చేస్తారంటూ హెచ్చరిస్తారు. ఎఫ్ఐఆర్‌తో పాటు సుప్రీంకోర్టు, హైకోర్టు వారెంట్లు అంటూ పత్రాలు చూపిస్తారు. ఆన్‌లైన్‌లోనే అరెస్టు చేస్తామంటారు. కేసు పోవాలంటే మూడో వంతు డబ్బు ఆర్‌బీఐ ఖాతాలో జమ చేయాలని హుకుం జారీ చేస్తారు. 24 గంటల్లో ఆ డబ్బు తిరిగి వస్తాయంటారు. ఈ బెదిరింపులకు లొంగిపోతే మన ఖాతాలు ఖాళీ అయినట్లే.

అంతా సెట్టింగే... స్కైప్ వీడియో కాల్‌లో కనిపించే పోలీసుల వెనుక మహారాష్ట్ర లేదా ఇతర రాష్ట్రాలకు సంబంధించి లోగోలు కనిపిస్తాయి. ఇందంతా సైబర్ నేరగాళ్ల ఏర్పాటు చేసుకున్న సెట్టింగ్. ఇలాంటి కాల్స్ వస్తే వెంటనే ఫోన్ కట్ చేసి నంబరు బ్లాక్ చేయాలి. 1930 నంబరుకు లేదా www.cyber-crime.gov.in లో మోసగాళ్ల ఫోన్ నంబరులతో ఫిర్యాదు చేస్తే వాటిని వెంటనే బ్లాక్ చేస్తారు

ఆశపెట్టి... ఆన్‌లైన్‌లో హోటళ్లకు రేటింగ్‌లు, సమీక్షలు రాయడం, పంపించిన వీడియోలకు లైక్‌లు, ట్రేడింగ్‌లో లాభాలు అంటూ ఆశ పెట్టి దోచేస్తుంటారు కొందరు. ట్రేడింగ్‌లో శిక్షణ ఇస్తామని చెప్పి వాట్సాప్, టెలిగ్రామ్ గ్రూప్‌లలో సభ్యత్వం చేర్చుకుంటారు. అక్కడ జరిగే చర్చను చూసి అధిక లాభాలు వస్తాయని చాలా మంది పెట్టుబడులు పెడతారు. తర్వాత మోసపోయామని గ్రహిస్తారు. * ప్రధానంగా టెలిగ్రామ్, ఇతర సామాజిక మాధ్యమ వేదికల్లో పార్ట్‌టైమ్ ఉద్యోగాలు, తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు, షేర్ మార్కెట్‌లో 200, 300 శాతం లాభాలంటే అంటే మోసమని గ్రహించాలి.

ఇవి గమనించాలి... వాస్తవానికి పోలీసులకు ఫలానా చోట నిందితుడు ఉన్నాడని సమాచారం అందితే ఒకటి రెండుసార్లు నిర్ధారించుకున్న తరువాత మాటు వేసి పట్టుకుంటారు. అంతేగానీ మిమ్మల్ని అరెస్టు చేస్తామని వీడియో కాల్ చేసి చెప్పరు. డిజిటల్ అరెస్టు అనేది ఏమీ ఉండదు.

బిల్లులు.. కేవైసీలు... కరెంట్ బిల్లు కట్టాలని, అలాగే క్రెడిట్, డెబిట్, బాంక్ ఖాతాలను కేవైసీ అప్‌డేట్ చేసుకోండి లేదంటే మీ సేవలు నిలిచిపోతాయంటూ మరికొందరు మోసాలకు పాల్పడుతుంటారు. వారు పంపించే ఏపీకే ఫైల్స్ (లింక్)పై క్లిక్ చేయవద్దు. ఇటీవల జాతీయ బ్యాంకుల లోగోలతో లింక్ పంపించి బురిడీ కొట్టిస్తున్నారు. దానిపై క్లిక్ చేయవద్దు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

Rideasy Cabs లో కేవలం 99,000/- పెట్టుబడితో 2023 Maruthi Spresso ను సొంతం చేసుకొని ఎయిర్‌పోర్ట్ నుండి సిటీకి & దూర ప్రాంతాలకు ప్రయాణికులను 24/7 తీసుకొని పోవుటకు Rides పొంది నెలకు 40,000/- సంపాదించుకోండి. 7670909922/11.

FINANCIAL SERVICES

CHITS

Reg. Chits: 5L, 10L, 15L, 25L, 50L, 1Cr and above Chits. For good service & Commitments. please Contact: 9493266649

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

I, Nagaraju Artham, My Minor Daughter Bhoomika Artham (New Name) Previously called Ramya Artham (old name) R/o 8-3-167/D/66/301, Kalyan Nagar Phase-I, Hyd-38.

I, Patnapu Bala Krishna, S/o. Late P.Subbaramaiah, R/o. 6-32/3/1, Gayathri Nagar, Dammaiguda, Nagaram, Medchal-Malkajgiri (D) TS. Changed my name as Pattapu Bala Krishna all my future purpose.

REAL ESTATE

FLAT FOR SALE

UPPAL

HMDA Uppal Bus depo Nr. Medypally D-Mart B/S 24 Flats & Plots 200, 300, 60 Sq.y Houses, 180 Sq.y House G+3 Pent, 16 yrs Old. 9985191111.

LAND FOR SALE

SHAMSHABAD

బెంగళూర్ హైవే షాబాద్ మండలం రంగారెడ్డి జిల్లా రుద్రారం గ్రామంలో 6 ఎకరాల భూమి అమ్మకానికి కలదు. Residential zone. Ph: 8121025389.

PLOT FOR SALE

GHATKESAR

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే బీబీ నగర్ టౌన్, AIMS అతి సమీపంలో, HMDA & RERA అప్రూవ్ ఓపెన్ ప్లాట్లు కలవు. గే|| క|| అల్ డె|| స్పాట్ రిజి||. బ్యాంక్ లోన్, ఫ్రీ సైట్ విజిట్. Ph: 9989032598.

HAYATHNAGAR

గజము 2500/- విజయవాడ హైవే, నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్ స్విమ్మింగ్‌పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలు 1210 గ. Ph: 9390261598.

SRISAILAM HIGHWAY

Open Plots & Villas Cottages for Sale, Kadthal, DTCP, RERA approved, Srisailam Highway. Ph: 9246245676, 7569695984

GENERAL

VJA, రాజధాని అమరావతి, మంగళగిరి, గన్నవరం, బందరు రోడ్డు, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. నున్న నూజి వీడు రోడ్డు, కంచికచర్లలో DTCP & APCRDA ప్లాట్స్ చ||గ|| 1,900/- నుండి 12,900/- సంప్ర: 73372 42575.

భద్రాచలం హైవేకు 100 అ|| మరియు నాగపూర్ గ్రీన్ ఫీల్డ్ హైవే కలిసేచోట VJAకు 24/12 KMలో గజం రూ.9999 మాత్రమే. 30th లోపు సంప్ర. ✆ 93982 13364.

LEASE/ RENT

Space Available on Lease/ Rent for Doctor Super Market/ Pharmacy/ Saloon & Spa in Gtd Commty @ Bachupally towards Nizampet Rd. Int. ✆ 9154829359.

PROPERTY FOR SALE

Urgent Sale of 605 Sq.yards plot located in prestigious T Homes Township located at Thangadpally, Chevella area- just 6 mins from RRR @ Rs. 12000/- per sq.yard (Negotiable) available. Call: 8125100008

AGRICULTURE LANDS

4 ఎకరాల భూమి అమ్మకానికి గలదు. మెదక్ నుండి 40 KM, NH 44 నుండి 5 KM దూరం గొల్లపల్లి, చేగుంట, మెదక్. ✆ 9912636621, 7893121714.

TO LET

Location: SBI Colony, Gandhinagar. Flat with 6 rooms for Rent (Off & Fam). Contact: 8142163225

JOBS

Kotak Life Need Rtd Govt./Pvt, HW, Doctors Tax Con. P/F Jobs 30K pm Sr. HR. for slot send CV or call: 9985822333.

Urgently Required Agri Input Company looking for Tele-Callers & Web Designer, Graduate with Fluency in English, Hindi, Telugu, knowledge in Computers (preferred B.Sc Agri) Additional Qual: State Regional Languages. Contact: 8247355477.

Mylabs is looking for X-Ray Technicians, Exp. Must, Salary: 12 to 15K, Collection Executives, Freshers/ Exp, Salary+ Petrol. Ph: 8106112401.

Urgently Required: Field Collection Executives for Banking, NBFC Collections. (Two Wheeler must), Locations- Across Hyderabad & Sangareddy, Fixed Salary & Attractive Incentives. Phone: 9100851459, 9177003387

Wanted Female & Male. Durga Associates Telecallers Experience, DRA Freshers & Collection Executive. Goutham Nagar, Malkajgiri. Hyd. Ph: 8142051234.

DTP Operators M/F (must know PageMaker, CorelDraw, Photoshop), Martg. Executive, Office Asst (F) B.Sc/ M.Sc with Computer knowledge. Office Boys having 2 Wheeler (Q: 10th). GSN Edutech, beside Ratnadeep Lane, Madhapur. Ph: 8074705102, Mail: gsnedutech@gmail.com

Need LMS Expert with Minimum 2 Years of Experience. Cell: 9666028008.

కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్లని చూసుకోవడానికి స్త్రీ/పు|| ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15-40 వేలు. ఫ్రీ రూమ్ + భో|| Hyd. ✆ 7995984445.

వైష్ణవి లాండ్రి సర్వీసెస్‌కు Steam ఐరన్ & పావని ఫుడ్స్ బూంది, మిక్చర్ కొరకు M/F వర్కర్స్ కావలెను. 20 సం|| - 30 లోపు సంప్ర|| 9100007188 బాలనగర్.

సికింద్రాబాద్‌లో హాస్పిటల్‌లో పనిచేయుటకు గాను స్టాఫ్ నర్సెస్ (F), మార్కెటింగ్ ఎక్జిక్యూటివ్స్ (M), ల్యాబ్ టెక్నీషియన్స్ (MLT & DMLT) కావలెను. సం: 81791 38555, 96766 77667.

ప్రముఖ కంపెనీలో యువతీ యువకులకు పార్ట్ టైం 20k ఫుల్ టైం 30k టీం లీడర్స్‌గా వర్క్ చేయుటకు టీచర్స్, రిటైర్డ్ నిరుద్యోగులు గృహిణీలు కావలెను. అర్హత: 10th, Degree. Ph: 93476 86106.

ప్యారడైజ్‌లోని ప్రముఖ కో-వర్కింగ్ స్పేస్ ఆఫీసులో అనుభవం కలిగిన ప్యాంట్రీ బాయ్స్ అర్జెంటుగా కావలెను 10గం|| డ్యూటీ. సండే వీక్ ఆఫ్, ESI, PF, మంచి జీతం. సంప్ర: 9032153413

డాక్టర్ గారి ఇంట్లో (హిమాయత్ నగర్) పనిచేయుటకు భార్యాభర్తలు (డ్రైవర్ & ఇంట్లో పనిమనిషిగా) కావలెను. శాలరీ: 20K+ 15K. వెంటనే సంప్ర. ✆ 95730 36888.

వాచ్‌మెన్ (భార్యా భర్తలు) నిజాంపేట్ ఇంట్లో పనిచేయుటకు కావలెను. ఉచిత వసతి. Ph: 8317661362, 9177295014.

WANTED

AMEERPET (Leelanagar) GENTS HOSTEL లో హౌస్‌కీపింగ్ & వాచ్‌మెన్ పనిచేయుటకు (40 సం|| లోపు) భార్యభర్తలు మరియు అనుభవం గల వంటమాస్టార్ భార్యభర్తలు (50 సం|| లోపు) వారు కావలెను. ✆ 9849000249

MARKETING/ SALES

Wanted Female product Trainer with very good communication skills in English Sal: 3-5 LPA. call: 9741111166

Urgently Required Female Telecallers & Marketing staff for Agro Farm Company, interested candidates call us: 7330807138.

రియల్ ఎస్టేట్ రంగంలో అభివృద్ధి పథంలో దూసుకు పోతున్న ప్రముఖ కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు ఉత్సాహవంతులైన యువతి / యువకులు కావలెను. శాలరీ + కమీషన్, ఫ్రీ ట్రైనింగ్ (freshers only) Ph: 9533319236

FACULTY/ TEACHERS

Wanted Exp and Trained Teachers to handle 9th, 10th Social, English; 6th English and Pre- Primary Teachers (Preferably Locals) at Kakatiya High School, Warasiguda, Sec'bad. Ph: 9246224773, 9347616102. Email: ktswarasiguda@gmail.com

Domnics Group of Schools requires (Malakpet/ Kothapet/ Karmanghat) teachers Eng, Maths, science & Social for primary & High School. Walk-in. Between 10am- 3.00 pm. Ph: 7730046333, 8096757906. Send Resume to: admn.domnics@gmail.com.

Wanted High School Hindi, Maths, Physics & Primary Science, Maths, Eminent H/School, Karmanghat. ✆ 9440750422, 8688636998.

DRIVERS

Wanted Experienced Car Driver near Seethafalmandi, Secunderabad. Interested Call: 9704698482.

పర్సనల్ డ్రైవర్స్ కావలెను: BMW & BENZ కార్స్ నడుపుటలో 5 సం||ల అనుభవం (సిటీ & హైవే) జీతం 25k. బంజారాహిల్స్ ఫో: 9848172914.

BPO/ CALL CENTER

మధురానగర్ శారదా శారీస్ నందు కస్టమర్లకు ఫోన్‌లు చేయడం కొరకు అనుభవం కలిగిన Tele Callers కావలెను. ✆ 9912641658, 7981582891.

SECURITY GUARDS

Wanted Exp Security Guards M/F for Engineering College near Secunderabad. Resume Send to: principalvieb@gmail.com.

Wanted Security incharge 2 nos. Retired from Police, Military CISF., CRPF and experience in managing security for our Rail Terminal at Shankerpally Please Contact us. Ph No: 9704333414 Email: svmpl.svmpl@gmail.com

TOURS AND TRAVELS

కార్తీకమాసం జ్యోతిర్లింగాలు భీమశంకర్, త్రయంబకేశ్వర్, ఘృష్ణేశ్వర్, ఔండా నాగనాథ్, పర్లి వైద్యనాథ్, షిరిడి, కొల్హాపూర్, పండరీపూర్, తుల్జాపూర్+ 20 క్షేత్రములు 8 రోజులు మహారాష్ట్ర ఏసీ బస్సు Nov. 4 & 26. లక్ష్మీ టూర్స్. ✆ 98662 46466.

గుజరాత్, నాగేశ్వరం, సోమనాథ్ ద్వారక, 8 రో|| 11 వేలు 21-11 * కర్నాటక, 22/11 శృంగేరి, గోకర్ణం మైసూర్, 7 రో|| 10,500/- * అన్ని టూర్స్ మా స్వంత వంట భోజనం & రూమ్స్ సత్యసాయి. 9618933189.

సాయి టూర్స్ Nov-2 అష్ట గణపతులు, భీమశంకర్, పరలి వైద్యనాథ్, త్రయంబకేశ్వర్, షిరిడి, Nov-10, కాశీ 9 నిద్రలు. అయోధ్య Nov-26. కర్ణాటక టూర్. Dec-9 గుజరాత్ టూర్. 9848664831.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

BOOK YOUR CLASSIFIED Ad ₹1450/- (5 Lines B/w)
3 Ads Package ₹ 3695/-
7 Ads Package ₹ 8580/-
★ GST 5% Extra
Ph: 040- 23440304, 23318181, Extn: 6422
Through Online
www.eenaduclassifieds.com

హెచ్‌ఎస్‌బీసీలో 'హెల్పింగ్ హ్యాండ్స్ మేళా'



గీతా భాస్కర్‌తో బ్యాంకు అధికారులు, ఉద్యోగులు

సోమాజిగూడ: సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా 'హెచ్‌ఎస్‌బీసీ ఏటా నిర్వహించే 'హెల్పింగ్ హ్యాండ్స్' మేళాను సోమాజిగూడలోని బ్యాంక్ కార్యాలయంలో సోమవారం ప్రముఖ నటి గీతా భాస్కర్ ప్రారంభించారు. దేశ వ్యాప్తంగా చేపట్టిన స్వచ్ఛంద సంస్థలకు సహకారం అందించేందుకు మేళా నిర్వహించడం అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. బ్యాంక్ మేనేజర్ సంతోష్, ఉపాధ్యక్షులు సౌమ్య, సేల్స్ హెడ్ ప్రవీణ్ తదితరులు మాట్లాడుతూ.. మేళాలో స్వచ్ఛంద సేవా సంస్థలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌లో తమ ఉత్పత్తులను విక్రయించారు. దేశ వ్యాప్తంగా అన్ని హెచ్‌ఎస్‌బీసీ బ్యాంకు శాఖల్లో మేళా జరుగుతోందని వివరించారు.

ఖైరతాబాద్

• ఖైరతాబాద్ • జూబ్లీహిల్స్

ఎంఎస్‌మక్తాకు దారి లేక ఇక్కట్లు



కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి వినతి పత్రం ఇస్తున్న బస్తీ అధ్యక్షుడు షరీఫ్

ఖైరతాబాద్, న్యూస్‌టుడే: ఖైరతాబాద్ ప్రాంతం మొత్తం రైల్వే చక్రబంధంలో ఉందని, రాకపోకల సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నామని ఎంఎస్‌మక్తా బస్తీ అధ్యక్షుడు ఎస్‌కే షరీఫ్ అన్నారు. ఎంఎస్‌మక్తా బస్తీ వాసులకు ఉన్న మార్గాలు మూడింటిలోనూ రైల్వే క్రాసింగ్‌లు ఉన్నాయని, కొన్నాళ్ల క్రితం ఆంజనేయ ఆలయం వద్ద పట్టాల మీదుగా దాటకుండా గోడ కట్టారని, తాజాగా నెక్లెస్ రోడ్డు ఎంఎంటీఎస్ రైల్వే స్టేషన్‌కు కేవలం నడిచి వెళ్లే దారిని మూసివేశారని తెలిపారు. ఈ గోడ తొలగించాలని, లదా బస్తీ నుంచి రాజ్‌భవన్ రోడ్డుకు ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటుచేయాలని కోరారు. ఈ మేరకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యే దానం నాగేందర్‌లకు వినతి పత్రాలు అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

ఉ. 10 నుంచి మ. 1 గంట వరకు

ఖైరతాబాద్ 80085 73345
జూబ్లీహిల్స్ 80085 73352
బంజారాహిల్స్ 80085 73348

ఖైరతాబాద్, న్యూస్‌టుడే:

? జూబ్లీహిల్స్ జర్నలిస్టు కాలనీ-బి పేజ్‌లో పార్కులను సుందరీకరించి రెండేళ్లు అవుతోంది. ఇప్పటి వరకు తెరవలేదు. స్థానిక రోడ్డు నంబరు 92లోని ఐలాండ్ కొంత కాలంగా పనిచేయడం లేదు. దాంతో అక్కడ మురుగు చేరుతోంది.

– డా.హరిప్రసాద్, జర్నలిస్టు కాలనీ

✓ త్వరలో పార్కు అందుబాటులోకి తెస్తాం. ఐలాండ్‌ను పరిశీలిస్తాం.

– బాగయ్య, యూబీడీ అధికారి

సర్కారు వైద్యం.. అంతంతమాత్రం

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది కొరత
- విధుల్లోకి ఉన్న వారికి పనిభారం

బంజారాహిల్స్, న్యూస్‌టుడే: ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాల్సిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పలు సమస్యలతో సతమతమవుతున్నాయి. ప్రధానంగా వైద్య సిబ్బంది కొరత వేధిస్తోంది. బంజారాహిల్స్ రోడ్డు నం.7లోని యూపీహెచ్‌సీలో ప్రస్తుతం వైద్యుడు, పీహెచ్‌ఎన్ (ప్రైమరీ హెల్త్‌నర్స్), ఇద్దరు ఏఎన్‌ఎంలు, ఒక ఎంపీహెచ్‌ఏ (మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ ఫిమేల్), డాటా ఎంట్రీ ఆపరేటర్, ఆయా, సహాయకుడు మాత్రమే ఉన్నారు. ఆస్పత్రికి కావాల్సిన ఇద్దరు స్టాఫ్‌నర్స్‌లు, అయిదుగురు ఏఎన్‌ఎంలు, ఫార్మసిస్టు, ల్యాబ్ టెక్నీషియన్ లేరు. ఇక్కడ ఓపీ సగటున 130- 150 ఉంటుంది. వీరందరికీ వైద్యం అందించడంతో పాటు ప్రజారోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, వీవీఐపీ జోన్ కావడంతో వీఐపీల నివాసాలకు వైద్యసిబ్బంది వెళ్లి సేవలు అందించడం వంటి వాటితో ఉన్న సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

షౌకత్‌నగర్ బస్తీలో..

బంజారాహిల్స్ రోడ్డు నం.3 షౌకత్‌నగర్ బస్తీలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం 108 పైగా బస్తీల ప్రజలకు సేవలు అందిస్తోంది. ఇక్కడ వైద్యులు, డయాగ్నొస్టిక్స్ సైతం ప్రజలకు అందుబాటులో ఉంది. ఓపీలో రోజుకు 100 వరకు ఉంటుంది. వైద్యుడు బదిలీపై వెళ్లిపోవడంతో డిప్యూటేషన్‌పై నియమించిన వైద్యుడు తన మాతృ విభాగం పనులు చూస్తూ అప్పుడప్పుడూ వస్తున్నారు. ఇలాంటప్పుడు ఉన్నతాధికారులు బస్తీ దవాఖానాలకు చెందిన వైద్యులను పంపిస్తున్నా పూర్తిస్థాయిలో సేవలు అందడం లేదు. ఆస్పత్రిలో పీహెచ్‌ఎన్, స్టాఫ్ నర్స్‌లు లేరు. నలుగురు ఏఎన్‌ఎంలు కావాల్సి ఉండగా ఇద్దరే ఉన్నారు. ల్యాబ్ టెక్నీషియన్ బస్తీ దవాఖానాల నుంచి వారంలో మూడురోజుల పాటు అందుబాటులో ఉంటున్నారు. దీంతో రోగులు అయోమయానికి గురవుతున్నారు.



బంజారాహిల్స్ రోడ్డు నం.7 ప్రభుత్వ పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యుడి ఫార్మసిస్టు

'పది' నాణేలపై అపోహలు వద్దు



నాణేలు అందజేస్తున్న బ్యాంక్ అధికారులు రాజేశ్వర్‌రెడ్డి, ఎస్.శ్రీనివాస్‌రావు, స్వర్ణ

హిమాయత్‌నగర్, న్యూస్‌టుడే: రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) తీసుకొచ్చిన పది రూపాయల నాణేలు చట్టబద్ధమైనవని, అపోహలు పక్కన పెట్టి రోజువారీ లావాదేవీల్లో ఉపయోగించుకోవాలని ఇండియన్ బ్యాంక్ ఎఫ్‌జీఎం రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం హిమాయత్‌నగర్‌లోని ఇండియన్ బ్యాంక్ జోనల్ కార్యాలయంలో ఆర్‌బీఐ ఉత్తర్వుల మేరకు తెలుగు రాష్ట్రాల్లోని 480 శాఖల్లో రెండు రోజుల పాటు పది నాణేలపై అవగాహన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రూ.10 నాణేలు చట్టబద్ధమైనవేనని తెలియజేస్తూ రిజర్వు బ్యాంక్ ముద్రించిన స్టిక్కర్లను ఆటోలు, బస్సులు, రైల్వే, మార్కెట్లలో అతికించి అవగాహన కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ జోనల్ మేనేజర్ ఎస్.శ్రీనివాస్‌రావు, ఏజీఎం స్వర్ణ తదితరులున్నారు.

25 నుంచి నారెడ్కో ప్రాపర్టీ షో

బంజారాహిల్స్, న్యూస్‌టుడే: నగరంలో స్థిరాస్తి రంగ అభివృద్ధిపై ఆందోళన వద్దని, భవిష్యత్తులో ఈ రంగానికి వచ్చే అడ్డంకులు ఏమీ లేవని నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (నారెడ్కో) తెలంగాణ అధ్యక్షుడు విజయసాయి అన్నారు. ఈనెల 25, 26, 27 తేదీల్లో హైటెక్స్‌లో 14వ నారెడ్కో తెలంగాణ ప్రాపర్టీ షో- 2024 జరగనుంది. ఈ సందర్భంగా సోమవారం బంజారాహిల్స్‌లోని తాజ్‌డెక్కన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. నారెడ్కో రాష్ట్ర సెక్రటరీ జనరల్ కె.శ్రీధర్‌రెడ్డి, ప్రతినిధులు ఆర్. వెంకటేశ్వరరావు, వై.కిరణ్ పాల్గొన్నారు.

తాగునీరు, సీవరేజీ సమస్యలు పరిష్కరించండి

బంజారాహిల్స్, న్యూస్‌టుడే: వెంకటేశ్వరకాలనీ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో ఏర్పడిన మంచినీటి, సీవరేజీ సమస్యలు పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని జలమండలి జీఎం హరిశంకర్‌కు స్థానిక కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి విన్నవించారు. సోమవారం ఎస్‌ఆర్‌నగర్‌లోని జీఎం కార్యాలయంలో వెళ్లిన ఆమె ఈ మేరకు వినతిపత్రం అందించారు.

పెండింగ్ పనులపై చర్చ

బోరబండ, న్యూస్‌టుడే: రహ్మత్‌నగర్ డివిజన్ పరిధిలో పెండింగ్ పనులను వెంటనే చేపట్టాలని కార్పొరేటర్ సి.ఎన్.రెడ్డి జీహెచ్‌ఎంసీ అధికారులను కోరారు. యూసుఫ్‌గూడలోని సర్కిల్-19 కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఏఎంసీ బాలరాజు, పట్టణ ప్రణాళిక విభాగం ఏసీపి కృష్ణవేణితో ఆయన చర్చించారు.

జూబ్లీహిల్స్‌లో మావూరీస్ స్టోర్ ప్రారంభం



జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: జూబ్లీహిల్స్ రోడ్ నం. 55లో 'మావూరీస్'-ఆర్టిసన్స్ వీవ్స్ పేరుతో ఏర్పాటు చేసిన ఫ్లాగ్‌షిప్ స్టోర్‌ను సోమవారం ప్రారంభించారు. కాంచీపురం, బనారసీ, మైసూర్, బెంగాల్, జామ్దానీ, పటాన్ పటోలా, కలంకారి, బగల్‌పూర్, పైథానీ, ఇకత్, ఖాదీ తదితర రకాల వస్త్రశ్రేణిని ఇక్కడ అందుబాటులో ఉంచారు. రూ. 5వేల నుంచి మొదలుకొని రూ.5లక్షల వరకు చీరలు స్టోర్‌లో ఉంటాయన్నారు. మావూరీస్ ఆర్టిసన్స్ వీవ్స్ నిర్వాహకురాలు హారిక మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రాడక్ట్(ఓడీఓపీ) సర్టిఫికేషన్ కింద ఇక్కడ చీరలను ఏర్పాటు చేశామన్నారు. ప్రారంభోత్సవంలో సినీనటుడు ప్రకాశ్‌రాజ్ సతీమణి పాల్గొన్నారు.

వైభవంగా శోభాయాత్ర



వెంగళరావునగర్: గురుద్వార్ గల్లీలోని గురుద్వార్ ఆధ్వర్యంలో గురు రామ్‌దాస్‌జీ మహరాజ్ 490వ జయంతి ఘనంగా నిర్వహించారు. యూసుఫ్‌గూడ చెక్‌పోస్టు నుంచి అమీర్‌పేట్ గురుద్వార్ వరకు శోభాయాత్ర నిర్వహించారు.

పేద విద్యార్థులకు ఆర్థిక సాయం

నారాయణగూడ, న్యూస్‌టుడే: ఇద్దరు పేద విద్యార్థులకు తెలంగాణ ఎస్సీ ఎస్టీ, ఎంప్లాయిస్ హెల్పింగ్ హ్యాండ్ సంఘం (టీఎస్సీఎస్టీఇహెచ్‌హెచ్‌ఏ) సోమవారం ఆర్థిక సాయం అందజేసింది. నల్గొండకు చెందిన సీహెచ్ పవన్ తేజ్‌కు వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు వచ్చినా, మహబూబాబాద్ జిల్లాకు చెందిన శ్రీకాంత్‌కు నిజాం కళాశాలలో పీజీ సీటు లభించినా కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా హాస్టల్ ఫీజు చెల్లించలేని స్థితిలో ఉన్నారు. దీంతో తమకు సహాయం చేయాలంటూ సచివాలయంలో టీఎస్సీఎస్టీఇహెచ్‌హెచ్‌ఏను ఆశ్రయించారు. సంఘం అధ్యక్షుడు గయక్వాడ్ తులసీదాస్ మాంగ్ వైద్య విద్యార్థికి రూ.25 వేలు, పీజీ విద్యార్థికి రూ.8 వేలు చెక్కు రూపంలో అందజేశారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి జె.దేవేందర్, కోశాధికారి బి.గుణవంత్, సంయుక్త కార్యదర్శి జి.ప్రశాంత్‌కుమార్, సభ్యులు బి.సోమన్న, కె.పరశురామ్, కె.స్వామి తదితరులున్నారు.

సమాజ సేవకు మించినది లేదు



సత్కార గ్రహీతలతో రమణాచారి, కొండలరావు, లక్ష్మీనారాయణ, అశోక్

రవీంద్రభారతి, న్యూస్‌టుడే: ప్రార్థించే పెదవుల కన్నా, సాయం చేసే చేతులు మిన్నా అని ప్రభుత్వ మాజీ సలహాదారు, విశ్రాంత ఐఏఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి అన్నారు. సోమవారం రాత్రి రవీంద్రభారతిలో సర్వకళాకారుల సంక్షేమ వేదిక తృతీయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అవసరార్థులకు సేవ చేయడమే నిజమైన మాధవ సేవ అన్నారు. సభకు డా.అక్కినేని నాగేశ్వరరావు నాటక కళాపరిషత్ అధ్యక్షుడు సారిపల్లి కొండలరావు అధ్యక్షత వహించారు. ఎల్‌ఐసీ అధికారి వి.సుబ్రమణ్యం, చర్లపల్లి జైలు సూపరింటెండెంట్ రామచంద్రరావు, న్యాయశాఖ అదనపు కార్యదర్శి, యువకళావాహిని అధ్యక్షుడు లంక లక్ష్మీనారాయణ, మాక్స్‌ఫోర్డ్ ల్యాబ్స్ డైరెక్టర్ జి.మల్లికార్జున్ మాట్లాడారు. కొండలరావు పేద కళాకారుల వేదికకు రూ. 50 వేలు విరాళంగా ప్రకటించారు. వేదిక అధ్యక్షుడు అశోక్ పవార్, కార్యదర్శి జి.కె.రవిచంద్ర, ప్రధాన కార్యదర్శి ఎ.జి.సతీష్‌బాబు సమన్వయకర్తలుగా వ్యవహరించారు. కథక్, జానపద నృత్యదర్శకుడు అభిమన్యు, సంగీత గురువు మంజుల శ్రీనివాస్‌లను సత్కరించారు.

లాఠీఛార్జి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోండి

సోమాజిగూడ, న్యూస్‌టుడే: సికింద్రాబాద్ ముత్యాలమ్మ దేవాలయం వద్ద లాఠీ చార్జి చేసిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని విశ్వ హిందూ పరిషత్ గవర్నర్‌ను కోరింది. ఈ మేరకు వీహెచ్‌పీ ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి నేతృత్వంలోని ప్రతినిధులు సోమవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిసి వినతిపత్రం వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ముత్యాలమ్మ ఆలయం వద్ద జరిగిన లాఠీచార్జి అక్రమమని, దానికి బాధ్యులైన పోలీసు అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గవర్నర్‌ను కలిసిన వారిలో వీహెచ్‌పీ మఠ మందిర్ అఖిల భారత ప్రముఖ్ రామరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.సునీతారెడ్డి, డా.రాంసింగ్, అర్చక పురోహిత్ ప్రముఖ్ మధుసూదన్, బజరంగ్‌దళ్ రాష్ట్ర కన్వీనర్ యు.శివరాములు, సికింద్రాబాద్ పార్లమెంట్ కన్వీనర్ కిషోర్ కుమార్, నాయకులు అనిల్ ఉన్నారు.

జీవీపీలను తొలగించి చెత్తరహిత సర్కిళ్లుగా మార్చండి



ఎస్‌టీపీ వద్ద పనులను పరిశీలిస్తున్న కమిషనర్ ఇలంబర్తి, ఇతర అధికారులు

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: గార్బేజ్ వాల్నరబుల్ పాయింట్స్(జీవీపీ)లను తొలగించి ఆయా ప్రాంతాలను చెత్తరహిత సర్కిళ్లుగా మార్చాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇలంబర్తి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతితో కలిసి సోమవారం బంజారాహిల్స్‌లోని కేబీఆర్ ఉద్యానవనం, శ్రీరాంనగర్‌బస్తీ, జూబ్లీహిల్స్ రోడ్ నం.35, యూసుఫ్‌గూడ, కమలాపురి కాలనీ ప్రాంతాల్లో శానిటేషన్ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. జీవీపీ రహిత సర్కిళ్లుగా తీర్చిదిద్దేందుకు స్వచ్ఛ ఆటోలు ఇంటింటికీ వెళ్లి వంద శాతం చెత్త సేకరణ చేయాలని ఏఎంఅండ్‌హెచ్‌ఓను ఆదేశించారు. యూసుఫ్‌గూడ ఎస్‌టీపీ పరిశీలించి 25 టన్నులకు వాహన సామర్థ్యాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శ్రీరాంనగర్ బస్తీలో రోజూ చెత్త సేకరణ సమయంలో నియమిత పని తీరు పాటించాలన్నారు. కేబీఆర్ ఉద్యానవనం వద్ద విద్యుత్తు దీపాల ఆన్‌ఆఫ్ స్విచ్‌లను పరిశీలించారు. సహాయ వైద్యాధికారి భార్గవ్ నారాయణ, ఈఈ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయండి: దానం



సూచనలిస్తున్న ఎమ్మెల్యే దానం నాగేందర్

ఫిల్మ్‌నగర్, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే దానం నాగేందర్ అధికారులను ఆదేశించారు. బంజారాహిల్స్‌లోని తన క్యాంపు కార్యాలయంలో బల్దియా, జలమండలి, విద్యుత్ శాఖల అధికారులతో సోమవారం సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే మంజూరైన నిధులు, చేపట్టాల్సిన అభివృద్ధి నిర్మాణ పనుల గురించి ఆరా తీశారు. ప్రతిపాదనలు పూర్తయినప్పటికి మంజూరు కాని పనుల గురించి తెలుసుకున్నారు. ఓపెన్ జిమ్‌ల ఏర్పాటుకు స్థలాలను గుర్తించాలని సూచించారు. హిమయత్‌నగర్ డివిజన్‌లో వీధి కుక్కల బెడద, వీధి దీపాల సమస్య తీవ్రంగా ఉందని, వెంటనే పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. గాంధీకుటీర్, విఠల్‌వాడీ, గౌరీశంకర్‌కాలనీ, సింగాడిబస్తీ ప్రాంతాల్లో రహదారులు అస్తవ్యస్తంగా ఉన్నట్లు స్థానికులు ఫిర్యాదు చేశారని వివరించారు. బంజారాహిల్స్ ఉదయ్‌నగర్, ఖైరతాబాద్ ఎంఎస్ మక్తాలో ఆర్‌ఓ ప్లాంట్ల ఏర్పాటుకు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కోరారు. నియోజకవర్గంలో మొత్తం 30 ఆర్‌ఓ ప్లాంట్లను ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో జలమండలి జీఎం హరిశంకర్, బల్దియా ఈఈ విజయ్‌కుమార్, డీపీవో రజిత, హిమాయత్‌నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మీ రామన్‌గౌడ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మాగంటి గృహ నిర్బంధం

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ను సోమవారం మాదాపూర్ పోలీసులు గృహ నిర్బంధం చేశారు. గ్రూప్-1 పరీక్షల నేపథ్యంలో మాగంటిని మాదాపూర్‌లో ఆయన ఇంటివద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



పోలీసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

సీఎం ఇంటి వద్ద ఆందోళనకు యత్నం

క్రైమ్ కార్నర్

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: ఎస్టీలకు మంత్రిపదవి ఇవ్వాలంటూ గిరిజన విద్యార్థి సంఘం(జీవీఎస్) ఆధ్వర్యంలో సోమవారం ముఖ్యమంత్రి నివాసం సమీపంలో ఆందోళన నిర్వహించారు. జీవీఎస్ నాయకులు సీఎం నివాసం సమీపంలోకి ఫ్లకార్డులు పట్టుకొని నినాదాలు చేస్తూ వచ్చారు. అక్కడే ఉన్న జూబ్లీహిల్స్ పోలీసులు వారిని అరెస్టు చేసి ఠాణాకు తరలించారు. అనంతరం వ్యక్తిగత పూచికత్తుపై వదిలివేశారు. రాజ్‌కుమార్‌నాయక్, ఇందాల్ రాథోడ్, వెంకట్ బంజారా, కోట్యానాయక్, సరోజినిభాయి తదితరులు ఆందోళనలో పాల్గొన్నారు. ః జీవో నం.81, 85 ప్రకారం 61 సంవత్సరాలకు పైబడి మిగిలిన 3797 వీఆర్‌ఏ వారసులకు ఉద్యోగాలివ్వాలని కోరుతూ పలువురు అభ్యర్థులు సైతం సీఎం ఇంటి వద్దకు తరలివచ్చారు. వీరిని సైతం పోలీసులు అక్కడి నుంచి తిప్పి పంపారు.

ఆర్థిక ఇబ్బందులతో ప్రైవేటు ఉద్యోగి ఆత్మహత్య

వెంగళ్‌రావునగర్, న్యూస్‌టుడే: అప్పుల కారణంగా ఆర్థిక ఇబ్బందులతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. బోరబండ పోలీసుల కథనం ప్రకారం.. హెచ్.ఎఫ్.నగర్‌కు చెందిన ఎం.డి.రైజ్(45) ప్రైవేటు ఉద్యోగి. కుటుంబ పోషణకు డబ్బులు సరిపోక అప్పులు చేశాడు. చేసిన అప్పులు భారంగా మారడంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

టాస్ పబ్ నిర్వాహకులు అరెస్ట్

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: పబ్‌ను డ్యాన్స్‌బార్‌లా మార్చిన టాస్(టేల్స్ ఓవర్ స్పిరిట్స్) పబ్ నిర్వాహకులను పోలీసులు అరెస్ట్ చేశారు. బంజారాహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. టాస్ పబ్‌పై నిర్వహించిన దాడుల్లో భాగంగా పోలీసులు మొత్తం 149 మందిని అదుపులోకి తీసుకొని అందులో 17 మందిపై కేసులు నమోదు చేసిన విషయం విదితమే. ఈ కేసులో నిందితులుగా ఉన్న పబ్ యజమానులైన ఉప్పల్‌కు చెందిన బింగి బలరాం గౌడ్, జగద్గిరిగుట్టకు చెందిన బింగి శ్రీనివాస్‌గౌడ్‌లు పరారీలో ఉండగా వారిని అదుపులోకి తీసుకొనేందుకు రెండు బృందాలను ఏర్పాటు చేశారు. నిందితులిద్దరిని ఆదివారం రాత్రి పోలీసులు ఉప్పల్ ప్రాంతంలో అరెస్ట్ చేశారు. అనంతరం న్యాయమూర్తి ఎదుట హాజరుపర్చగా న్యాయమూర్తి ఇద్దరికి బెయిలు మంజూరు చేసింది. అంతకముందు అరెస్టు అయిన 15 మందికి సైతం బెయిలు లభించింది.

క్రెడిట్ కార్డుతో రూ.94 వేలు డ్రా

వెంగళ్‌రావునగర్, న్యూస్‌టుడే: క్రెడిట్ కార్డుతో ఆగంతుకులు నగదు విత్‌డ్రా చేసిన ఘటన ఇది. బోరబండ పోలీసులు కథనం ప్రకారం బోరబండకు చెందిన అబ్దుల్ నదీమ్ క్రెడిట్ కార్డు నుంచి ఈ నెల 9న గుర్తు తెలియని వ్యక్తులు ఆన్‌లైన్ ద్వారా రూ.94 వేలు డ్రా చేశారు. చరవాణికి సందేశం రావడంతో బాధితుడు ఠాణాలో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

అసభ్య ప్రవర్తన.. ఒకరి రిమాండ్

ఫిల్మ్‌నగర్: మహిళల ముందు అసభ్యంగా ప్రవర్తిస్తున్న ప్రబుద్ధుడ్ని ఫిల్మ్‌నగర్ పోలీసులు సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్ జిల్లా రామడుగు మండలం, శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన భూత్కూరి రమేష్ కొన్నేళ్ల క్రితం జీవనోపాధి కోసం నగరానికి కుటుంబంతో వలస వచ్చాడు. షేక్‌పేట కోహినూర్‌కాలనీలో నివసిస్తూ ఓ చోట చెఫ్ పనిచేస్తున్నాడు. తరచూ భార్యతో గొడవ పడుతుండటంతో ఆరు నెలల క్రితం భార్య పుట్టింటికి వెళ్లిపోయింది. ఒంటరిగా ఉంటున్న రమేష్ తన ఫోన్‌లో అశ్లీల వీడియోలకు అలవాటుపడ్డారు. మహిళలు ఒంటరిగా ఉన్న ప్రదేశాలకు వెళ్లి వారితో అసభ్యంగా ప్రవర్తించేవాడు. ఈనెల 16న టోలిచౌకిలోని ఓ బస్టాప్ వద్దకు వచ్చిన రమేష్. అక్కడ రోడ్డు పక్కన నిలబడిన మహిళల ముందుకు వెళ్లి అసభ్యంగా ప్రవర్తించాడు. స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ ఎం.శ్రీనివాసులు దర్యాప్తు చేపట్టి సీసీ కెమెరాలను పరిశీలించి నిందితుడు రమేష్‌ను గుర్తించారు. సోమవారం అతడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఆరు నెలలుగా తాను ఇదే తరహాలో మహిళలున్న ప్రాంతాలకు వెళ్లి చేస్తున్నట్లు పోలీసుల ముందు అంగీకరించాడు.

మద్యం మత్తులో దూషణ.. కేసు

యూసుఫ్‌గూడ, న్యూస్‌టుడే: మద్యం మత్తులో అసభ్య పదజాలంతో దూషించిన వ్యక్తిపై కేసు నమోదైంది. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం... యాదగిరినగర్‌కు చెందిన మహేశ్వర్ ఈ నెల 19న రాత్రి తన ఇంట్లో బంధువులకు, సమీప మిత్రులకు విందు భోజనం ఏర్పాటు చేశాడు. ఇంట్లో భోజనాలు ముగిసిన అనంతరం మహేశ్వర్ బంధువులు తేజస్వినీ, అన్షుమాన్, మాధవ్, చక్రధర్, తదితరులు వీధిలో నడుచుకుంటూ వెళ్తుండగా, అదే వీధిలో నివాసముండే మోహన్‌కుమార్ అనే వ్యక్తి మద్యం మత్తులో వీరందరినీ అసభ్య పదజాలంతో దూషిస్తూ వెంబడించాడు. మహేశ్వర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

ప్రొ.కేశవరావు జాదవ్ స్మారక చిహ్నాలు ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న దిలీప్‌కుమార్, చిత్రంలో సోగ్రాబేగం, ప్రొ.లక్ష్మణ్‌రావు, హనుమాండ్లు

ఖైరతాబాద్, న్యూస్‌టుడే: తెలంగాణ తొలి, మలి ఉద్యమాలకు నాయకత్వం వహించిన ప్రొ. కేశవరాజు జాదవ్ స్మారక చిహ్నాలను ఏర్పాటు చేయాలని తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్ (టఫ్) ప్రభుత్వాన్ని కోరింది. సోమవారం సోమాజిగూడలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన టఫ్ ప్రతినిధుల సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్‌కుమార్, విమలక్క, తోట హనుమాండ్లు, ప్రొ. లక్ష్మణ్‌రావు తదితరులు మాట్లాడుతూ.. తెలంగాణ భావజాల వ్యాప్తికి ఆయన పుస్తకాలతో ప్రచారం చేశారని, 2001లో వరంగల్‌లో లక్ష మందితో ర్యాలీ నిర్వహించారని గుర్తు చేశారు. చరిత్రలో ఆయనకు స్థానం లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కోఠి మహిళా వర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టినట్టే జాదవ్ పనిచేసిన ఇంజినీరింగ్ కళాశాలకు ఆయన పేరు పెట్టాలని, ఆయన జన్మించిన హుస్సేనీ ఆలం, ట్యాంక్‌బండ్‌పై ఆయన స్మారక చిహ్నం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని కోరారు. కేబీఆర్ పార్కు వద్ద కేశవరావు జాదవ్ విగ్రహం ఏర్పాటుచేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తామన్నారు. జాదవ్ జయంతి (జనవరి 27న)లోపు నిర్ణయం తీసుకోవాలని కోరారు. సమావేశంలో పాశం యాదగిరి, చంద్రశేఖర్, సోగ్రాబేగం, స్నేహారెడ్డి, రాజు, భార్గవ, ఉదయానంద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



శ్రీనగర్‌కాలనీ ఏటీఎం కూడలి సమీపంలో



లక్ష్మీనరసింహనగర్‌లోని

స్తంభాలు తొలగించి... దిమ్మెలు మరిచి..

యూసుఫ్‌గూడ, న్యూస్‌టుడే: నిరుపయోగంగా మారిన వీధి దీపాల స్తంభాలను తొలగించిన అధికారులు వాటి దిమ్మెలను మాత్రం పూర్తిగా తొలగించకపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. శ్రీనగర్‌కాలనీ ఏటీఎం కూడలి సమీపంలో, లక్ష్మీనరసింహనగర్‌లో ఇలాంటి సమస్యలు నెలకొన్నాయి.

సంక్షిప్త సమాచారం

ఫ్యామిలీ మెడిసిన్‌ను ప్రత్యేక రంగంగా గుర్తించాలి

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: దేశంలో ఫ్యామిలీ మెడిసిన్‌ను అధికారికంగా ప్రత్యేక రంగంగా గుర్తించాలని, క్షేత్రస్థాయిలోనే వ్యాధుల నివారణ, అనారోగ్య సమస్యలకు సమగ్ర వైద్యసేవలన్నీ అందించాలని ఆపి(అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజీషియన్స్ ఆఫ్ ఇండియన్ ఆరిజన్) కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డాను కోరింది. జూబ్లీహిల్స్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆపి అధ్యక్షుడు డాక్టర్ సతీష్ కత్తుల మాట్లాడుతూ దిల్లీలో మూడు రోజుల పాటు ఎయిమ్స్‌లో జరిగిన 18వ గ్లోబల్ హెల్త్ సమ్మిట్ ద్వారా నిపుణులు అనేక విషయాలను వెల్లడించారన్నారు.

నల్లబ్యాడ్జీలతో నిరసన

జూబ్లీహిల్స్: డా. బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయానికి చెందిన పది ఎకరాల స్థలాన్ని జేఎన్‌ఏఎఫ్‌ఏయూకి కేటాయించాలనే ప్రభుత్వ ఆలోచనను నిరసిస్తూ వర్సిటీ ఐక్య కార్యాచరణ సమితి సభ్యులు, అధ్యాపక, అధ్యాపకేతర, ఉద్యోగ సంఘాల నేతలు సోమవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. వర్సిటీ ప్రాంగణంలో సోమవారం భోజన విరామ సమయంలో పరిపాలన భవనం ముందు నినాదాలు చేశారు.

అర్హులకే ఇళ్లు కేటాయించాలి

బోరబండ: ఎస్పీఆర్ హిల్స్ కమలానగర్‌లో నిర్మించిన ఇళ్లను అర్హులకే కేటాయించాలని పలువురు లబ్ధిదారులు కోరారు. కొంతమంది అనర్హులకు ఇళ్లు దక్కేలా ఉన్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఖైరతాబాద్ తహసీల్దార్ ఎండీ నయీముద్దీన్‌ను కార్యాలయంలో సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు.

రాజ్యాధికారంతోనే బీసీల అభివృద్ధి



సమావేశంలో మాట్లాడుతున్న నరహరి

ఖైరతాబాద్, న్యూస్‌టుడే: బీసీలకు రాజ్యాధికారంతోనే ఆ వర్గాలకు అభివృద్ధి, ఆత్మగౌరవం లభిస్తుందని బీసీ కులాల ఐక్య వేదిక గౌరవ అధ్యక్షుడు నరహరి అన్నారు. ఆర్థిక సమానత్వం, విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో బీసీలు సమున్నతంగా జీవించాలన్నారు. తెలంగాణ బీసీ కులాల ఐక్య వేదిక అధ్వర్యంలో సోమవారం లక్డీకాపూల్‌లోని ఓ హోటల్‌లో వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పాండు యాదవ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీ విద్యావంతులు, విద్యార్థులు, యువకులు, సాధారణ ప్రజలకు దక్కాల్సిన అవకాశాల విషయంలో పాలక వర్గాలు ఉద్దేశపూర్వకంగానే పట్టించుకోవడంలేదన్నారు. త్వరలో అన్ని జిల్లాల్లోనూ కమిటీలు ఏర్పాటుచేసి, అవగాహనా సదస్సులు నిర్వహిస్తామన్నారు. సమావేశంలో వేదిక సలహాదారు డా.పి.వినయ్‌కుమార్, బీసీ సంఘాల నాయకులు యర్ర సత్యనారాయణ, డి.శంకర్, బాబుగౌడ్, జగన్మోహన్, నిమ్మల వీరన్న, సంధ్యారాణి, దుర్గా ప్రసాద్, దేవేందర్, వేదిక ఉపాధ్యక్షులు విజయ్ మహేంద్ర, కాశీనాథ్, కోశాధికారి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ట్రేడింగ్ పేరుతో రూ.37 వేల మోసం

యూసుఫ్‌గూడ, న్యూస్‌టుడే: ట్రేడింగ్ పేరుతో ఓ విద్యార్థినిని సైబర్ మోసగాళ్లు బురిడీ కొట్టించి రూ.37 వేలను తస్కరించారు. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం... నిజామాబాద్‌కు చెందిన వేదిక విద్యార్థిని. మధురానగర్‌లోని విజయలక్ష్మీ లేడీస్ హాస్టల్‌లో ఉంటుంది. ఈ నెల 18న ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రంజల్ శర్మ ఐడీ పేరుతో సైబర్ మోసగాడు పరిచయమయ్యాడు. ట్రేడింగ్ వ్యాపారం చేస్తే అధిక ఆదాయం ఆర్జించవచ్చని నమ్మించాడు. అతడి సూచన మేరకు పలు దఫాలుగా రూ.37 వేలను ఆన్‌లైన్‌లో ఫోన్‌పే ద్వారా బదిలీచేసింది. మరో 26 వేల రూపాయలను చెల్లిస్తే మొత్తం డబ్బులు వస్తాయని చెప్పడంతో అనుమానం వచ్చి తాను కట్టిన మొత్తం రూ.37 వేలను తిరిగి పంపాలని అడగడంతో సైబర్ మోసగాడు సమాధానం ఇవ్వలేదు. ఆన్‌లైన్ పోర్టల్‌లో ఫిర్యాదు చేసిన అనంతరం సోమవారం మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

(c) eenadu

కూకట్‌పల్లి

ప్రజలారా..

● నన్ను శుభ్రంగా ఉంచే బాధ్యత ఇక మీదే

నేను మీ కేపీహెచ్‌బీని

కేపీహెచ్‌బీకాలనీ, న్యూస్‌టుడే:

● ఒక ఉన్నతాధికారి ‘రిటైర్‌మెంట్ దగ్గర్లోనే ఉంది.. చేతనైనంత చేస్తున్నా. దయచేసి ఫిర్యాదుపై ఫిర్యాదు చేసి ఒత్తిడి చేయకండి’ ఇలా పారిశుద్ధ్యం, అక్రమ నిర్మాణాలు.. తదితర ఫిర్యాదులందితే రిటైర్‌మెంట్ పదం వాడుతూ పరిపాలన చేస్తున్నారు.

● ఇంకో అధికారికి కేపీహెచ్‌బీలో రహదారులు ఊడ్చటం లేదని వాట్సప్‌లో ఫొటోలు పంపిస్తే పారిశుద్ధ్య సిబ్బందిని అప్రమత్తం చేశారు. సిబ్బంది సమస్య ఎక్కడుందో తెలుసుకొని వచ్చేందుకే తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది.



కేపీహెచ్‌బీ ఆరోఫేజ్ హెచ్ఐజీ నివాసాల్లో పేరుకున్న కొమ్మల వ్యర్థాలు

ప్రజలారా.. ఈ తరుణంలో నా బాధలు నేనే చెప్పుకొంటున్నాను. నా వయసు 45ఏళ్లు. మీకు మెరుగైన సేవలందించాల్సిన నేను చెత్తాచెదారంలో కొట్టుమిట్టాడుతున్నాను. అధికారులు, పాలకులు ఏదో చేస్తారని నమ్ముతూ వస్తున్నాను. కానీ, ఒరిగిందేమీ లేదు. నిత్యం ఏదో ఒక ఫేజ్‌లో చెత్త పేరుకుపోతుండటంతో కేపీహెచ్‌బీ ఎప్పుడు బాగుపడుతుందో అనే మాటలు విని వేదనకు గురవుతున్నాను. అధికారుల సమావేశాలు వృథాగా మిగిలిపోతున్నాయి.

గుండె తరుక్కుపోతోంది: ఒకేచోట చెత్తాచెదారం, పొంగుతోన్న మ్యాన్‌హోల్, పందులు, కుక్కల స్వైరవిహారం చేస్తుంటే నా గుండె తరుక్కుపోతోంది. విద్యుత్తు డివిజన్ కార్యాలయం రోడ్డే ఇందుకు నిదర్శనం. బహిరంగ చెత్త పారవేసే ప్రదేశాలను ఎప్పటికీ నివారించలేరు అనటానికి ఈ రోడ్డే ఉదాహరణ.

ప్రాణం విలవిల్లాడుతోంది: రైతుబజారు వెనక దారులు వ్యర్థాలమయంగా మారుతుండటంతో చుట్టుపక్కల వారి ఛీత్కారాలు ఎదుర్కొంటున్నా. కొన్ని రోజులుగా వృద్ధులు, పిల్లలు, మహిళలు విషజ్వరాలతో బాధపడుతున్న తీరు చూసి ప్రాణం విలవిల్లాడుతోంది. గోపాల్‌నగర్‌లో కూడా ఇదే పరిస్థితి.

వేధిస్తోన్న కొమ్మల వ్యర్థాలు: రెండేళ్లుగా కొమ్మల వ్యర్థాలు ఎక్కడంటే అక్కడ పడేస్తుంటే వాటిని చూసి దారిన పోయే వారు నాపై దుమ్మెత్తిపోస్తున్నారు. అభివృద్ధి చేసిన రహదారులను చెత్తగా ఉంచడంతో నాకు చెడ్డపేరు వస్తోంది. వ్యర్థాలు తడిసి కుళ్లిపోయి విష పురుగులకు కారణమవుతున్నాయి.

ఊడ్చటమే మానేశారు: పలు ఫేజ్‌ల్లో రహదారులను ఊడ్చటమే మానేశారు. రహదారుల్లోకి వదులుతున్న నీటికి రాలిన ఆకులు, కవర్లు తోడై రోడ్డుకు అతుక్కుపోతున్నాయి. నిర్మాణ వ్యర్థాలు వీధులను అపరిశుభ్రంగా మారుస్తున్నాయి. మూడు, ఏడో ఫేజుల్లో అంతర్గత రహదారులూ అధ్వానం. ఆరోఫేజ్‌లో కొమ్మల వ్యర్థాలు వేధిస్తున్నాయి.

మీదే బాధ్యత: బాధ్యతగల పౌరులుగా బహిరంగంగా చెత్త పారవేయకండి. చెత్త సేకరించే కార్మికులకే ఇవ్వండి. నన్ను శుభ్రంగా ఉంచే బాధ్యత తీసుకోండి. ఎవరో వస్తారని.. ఏదో చేస్తారని ఎదురుచూడకండి.

ఘనంగా ఉర్సు ఉత్సవాలు

ఫతేనగర్, న్యూస్‌టుడే: ఫతేనగర్ డివిజన్ గౌతంనగర్‌లోని అర్షద్ బాబా దర్గాలో సోమవారం ఉర్సు ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ పాల్గొని ప్రార్థనలు చేశారు. భారాస డివిజన్ అధ్యక్షుడు భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



ఫతేనగర్ గౌతంనగర్‌లో ఎమ్మెల్యే కృష్ణారావు

ప్రభుత్వ భవనం.. ప్రైవేట్ పెత్తనం

జీహెచ్ఎంసీ క్రీడా ప్రాంగణం నిర్వహణలో అక్రమాలు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: రూ.కోట్లు వెచ్చించి నిర్మించారు. ప్రజా ప్రయోజనానికి ఉపయోగకంగా మారాల్సిన ఆ క్రీడా ప్రాంగణాన్ని.. ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టారు. అతను ఇష్టానుసారం వ్యవహరిస్తూ దందాకు తెర లేపాడు. జీహెచ్ఎంసీ ధరల పట్టికను తొలగించి సొంత ధరల పట్టికను ఏర్పాటుచేసుకొని వ్యాపారం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు నోరెత్తకపోవడంపై సర్వత్రా విమర్శలకు తావిస్తోంది.

రూ.6కోట్లతో..

కేపీహెచ్‌బీకాలనీ ఆరోఫేజ్‌లో 15ఏళ్ల క్రితం ఇండోర్ స్టేడియం నిర్మాణం కోసం శంకుస్థాపన జరిగింది. అప్పట్లో నిధుల కొరతతో పనులు నిలిచిపోవడం.. తర్వాత మూడున్నరేళ్ల క్రితం రూ.6కోట్లు వెచ్చించి పూర్తిచేయడం జరిగింది. జీహెచ్ఎంసీ క్రీడా కాంప్లెక్స్‌గా రూపుదిద్దుకున్న ఈ ప్రాంగణంలో ఇండోర్ ఈత కొలను, షటిల్ కోర్టులు, జిమ్ ఏర్పాటుచేశారు. నామమాత్రపు రుసుముతో జీహెచ్ఎంసీ క్రీడా విభాగం వారు నిర్వహించాల్సి ఉంటుంది. కానీ, 2021 సెప్టెంబర్ నుంచి 2024 డిసెంబర్ 22వ తేదీ వరకు ఓ ప్రైవేటు సంస్థకు ఈ క్రీడా కాంప్లెక్స్‌ను టెండర్ ద్వారా అప్పగించారు. సదరు వ్యక్తి నెలకు మూసాపేట సర్కిల్‌కు రూ.1.12లక్షల అద్దె చెల్లిస్తూ వస్తున్నాడు.



షటిల్ కోర్టులో లీకేజీతో వర్షపు నీరు

అధిక ఫీజు.. అతిక్రమణలపై మోజు

● ఈ కాంప్లెక్స్‌లో ఈత కొలను, షటిల్ కోర్టులు, వ్యాయామశాలన్నాయి. నామమాత్రపు ఫీజు తీసుకునేలా జీహెచ్ఎంసీ ధరల పట్టికను అక్కడ ఏర్పాటుచేశారు. కానీ, దీన్ని పీకేసిన నిర్వాహకుడు సొంత ధరల పట్టికను పెట్టుకొని వసూలు చేస్తున్నాడు.

● ఒక్కోదానికి ఐదారు రెట్లు అధికంగా రుసుము వసూలు చేస్తూ దందాకు తెర లేపాడు.

పట్టికల్లో ధరలు(రోజుకు గంట చొప్పున నెలకు)

పేరు	జీహెచ్ఎంసీ రుసుము	ప్రైవేటు నిర్వాహకుడి సొంత రుసుము
వ్యాయామం	రూ.200	రూ.1300
ఈత	రూ.500	రూ.1700
షటిల్	రూ.500	రూ.6000



ఆరోఫేజ్‌లోని జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ కాంప్లెక్స్

● అధికారులు ఇచ్చిన భవనంలో ఎలాంటి మార్పులు చేయకుండా యథావిధిగా అప్పగించాలి. కానీ, వ్యాయామశాల, షటిల్ కోర్టుల మధ్య కొత్తగా పార్టీషన్ ఏర్పాటుచేశాడు. కింద భవనం ఆవరణలో వెనుక వైపు వెళ్లకుండా కంచె ఏర్పాటుచేశాడు.

● ఇటీవల ఇక్కడ మేకపోతులను కోయించి పార్టీలు చేస్తున్నాడు. షటిల్ కోర్టు వర్షాకాలంలో లీకవుతుండడంతో క్రీడాకారులు పడిపోతున్నారు. నిర్వాహకుడి తీరుపై ఇప్పటికే కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు జోనల్, సర్కిల్ కార్యాలయాల్లో ఫిర్యాదు చేశారు. జీహెచ్ఎంసీ క్రీడా విభాగం వారు స్వాధీనం చేసుకొని ప్రజలకు ఉపయోగకరంగా నిర్వహించాలని కోరుతున్నారు.

పరిశీలించి చర్యలు తీసుకుంటాం:

చిన్నారెడ్డి, ఎస్ఈ, కూకట్‌పల్లి జోన్

ఇప్పటికే ఫిర్యాదు వచ్చింది. జీహెచ్ఎంసీ రుసుముల పట్టిక ఏర్పాటుచేశాం. వెంటనే పరిశీలించి చర్యలు తీసుకుంటాం.





కుటుంబ సభ్యుల సహకారంతో పరీక్ష కేంద్రానికి వస్తున్న దివ్యాంగ అభ్యర్థులు



చరవాణిలో వింటూ సన్నద్ధమవుతున్న దివ్యాంగుడు



కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని పరీక్ష కేంద్రంలో స్క్రైబ్స్‌తో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాధికా గుప్తా



పరీక్ష కేంద్రం వద్ద ఎదురు చూస్తున్న అభ్యర్థులు



బందోబస్తును పరిశీలిస్తున్న డీసీపీ సురేశ్

రెండు కేంద్రాలు.. 396 మంది అభ్యర్థులు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: కూకట్‌పల్లి పరిధిలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష సోమవారం ప్రశాంతంగా జరిగింది. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దివ్యాంగులకు ప్రత్యేకంగా కేంద్రం ఏర్పాటుచేయగా.. ఉషాముళ్లపూడి ఆసుపత్రికి వెళ్లే రోడ్డులోని అవినాష్ కామర్స్ కళాశాలలో మరో కేంద్రం నెలకొల్పారు. దివ్యాంగులు మొత్తం 118మంది హాజరు కావాల్సి ఉండగా. 23మంది గైర్హాజరవ్వడంతో 95మంది పరీక్ష రాశారు. అవినాష్ కళాశాలలో 480మందికి 301మంది మాత్రమే హాజరయ్యారు. దీంతో రెండు కేంద్రాల్లో కలిపి 598మందికి 396మంది మాత్రమే పరీక్ష రాశారు. మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5వరకు పరీక్ష జరగ్గా. 12.30గంటల నుంచే అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించారు. దివ్యాంగుల కేంద్రంలో మాత్రం సాయంత్రం 6గంటల వరకు పరీక్ష కొనసాగింది. వీరికి నిర్వాహకులు గంట సమయం అదనంగా కేటాయించారు. ఈ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా పరీక్షకు ముందు స్క్రైబ్స్(దివ్యాంగుల పరీక్ష రాసేవారు)కు సూచనలు చేశారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: **సమయం:** ఉదయం 7నుంచి 9గంటల వరకు.

ప్రాంతాలు: ప్రశాంత్‌నగర్, సోనీ కాంప్లెక్స్, గణేష్‌కాంటా, కూకట్‌పల్లి పాత న్యాయస్థానం భవనం సముదాయం, పారిశ్రామిక ప్రాంతం.

రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి

అల్లాపూర్, న్యూస్‌టుడే: అల్లాపూర్ డివిజన్ సఫ్దర్‌నగర్‌లో రూ.40 లక్షలతో నిర్మించతలపెట్టిన సీసీరోడ్డు పనులు సోమవారం మొదలయ్యాయి. కార్పొరేటర్ సబిహాబేగం పనులు పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులు తొందరగా పూర్తి చేయాలని అధికారులు, గుత్తేదారునికి సూచించారు.

పరిశ్రమల అసోసియేషన్ నూతన కార్యవర్గం

బాలానగర్, న్యూస్‌టుడే: బాలానగర్ డివిజన్ గీతానగర్ సూక్ష్మతరహా పరిశ్రమల అసోసియేషన్ నూతన కార్యవర్గం సోమవారం ఎన్నికైంది. అధ్యక్షుడిగా ఉపేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసరావు, కోశాధికారిగా సంతోష్ ఎన్నికయ్యారు.

జూబ్లీహిల్స్‌లో మావూరీస్ స్టోర్ ప్రారంభం



జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: జూబ్లీహిల్స్ రోడ్ నం.55లో ‘మావూరీస్’-ఆర్టిసన్స్ వీవ్స్ పేరుతో ఏర్పాటు చేసిన ఫ్లాగ్‌షిప్ స్టోర్‌ను సోమవారం ప్రారంభించారు. కాంచీపురం, బనారసీ, మైసూర్, బెంగాల్, జామ్దానీ, పటాన్ పటోలా, కలంకారి, బగల్‌పూర్, పైథానీ, ఇకత్, ఖాదీ తదితర రకాల వస్త్రశ్రేణిని ఇక్కడ అందుబాటులో ఉంచారు. రూ.5వేల నుంచి మొదలుకొని రూ.5లక్షల వరకు చీరలు స్టోర్‌లో ఉంటాయన్నారు. మావూరీస్ ఆర్టిసన్స్ వీవ్స్ నిర్వాహకురాలు మావూరి హారిక మాట్లాడుతూ.. కొత్తదనాన్ని, సంప్రదాయ దుస్తులను కోరుకొనే వారికోసం ప్రత్యేక వస్త్రశ్రేణిని తీసుకొచ్చినట్లు తెలిపారు. నగరవాసుల అభిరుచికి అనుగుణంగా, వివాహ ఇతర వేడుకలకు సంబంధించి వధువుతోపాటు వారి కుటుంబ సభ్యులకు అవసరమైన అన్ని దుస్తులను ఇక్కడే కొనుగోలు చేసేలా అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రాడక్ట్(ఓడీఓపీ) సర్టిఫికేషన్ కింద ఇక్కడ చీరలను ఏర్పాటు చేశామన్నారు. ప్రారంభోత్సవంలో సినీనటుడు ప్రకాశ్‌రాజ్ సతీమణి పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీ ఠాణా మహిళా ఎస్సైకి పతకం

కేపీహెచ్‌బీకాలనీ, న్యూస్‌టుడే: తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ మీట్ పోటీల్లో సైబరాబాద్ కమిషనరేట్ పరిధి బాలానగర్ జోన్‌లోని కేపీహెచ్‌బీ ఠాణా ఎస్సై ఇ.రూప ప్రతిభ కనబరిచారు. సైంటిఫిక్ ఇన్వెస్టిగేషన్, ఫోరెన్సిక్ సైన్స్ విభాగంలో రాష్ట్రస్థాయిలో రజత పతకం కైవసం చేసుకున్నారు. విమెన్ సేఫ్టీ వింగ్, డీఐజీ రెమా రాజేశ్వరి చేతులమీదుగా పతకం, ధ్రువీకరణపత్రం అందుకున్నారు. బాలానగర్ డీసీపీ సురేశ్‌కుమార్, ఏసీపీ కూకట్‌పల్లి శ్రీనివాసరావు, ఎస్‌హెచ్‌వో వెంకటేశ్వరరావు ఎస్సై రూపను అభినందించారు.



రెమా రాజేశ్వరి నుంచి ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న రూప

రాష్ట్ర సేవికా సమితి విజయదశమి ఉత్సవం

కేపీహెచ్‌బీకాలనీ, న్యూస్‌టుడే: ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థ రాష్ట్ర సేవికా సమితి విజయదశమి ఉత్సవాల కార్యక్రమాన్ని కేపీహెచ్‌బీలోని హౌసింగ్‌బోర్డు ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన యువతుల కర్రసాము విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ముఖ్యవక్తగా అఖిల భారతీయ సహ బౌద్ధిక్ ప్రముఖ్ లీనా గహనే కార్యకర్తలకు మార్గదర్శనం చేశారు. శ్రేష్ఠ భారత్, వికసిత భారత్ కోసం పోరాటం చేయాలని మను యూనివర్సిటీ ఆచార్యులు వనజ మహాదాస్ పేర్కొన్నారు. భారత్ అభివృద్ధి చెందాలంటే స్వదేశీ వినియోగం జరగాలని జేఎన్‌టీయూ ఆచార్యులు డా.సత్యసావిత్రి తెలిపారు. ఉత్సవాల్లో రాష్ట్ర, నగర ప్రతినిధులు శ్రీపాదరాధ, గోవర్ధనం ప్రసన్న లక్ష్మి, విజయలక్ష్మి, సేవికలు పాల్గొన్నారు.



కర్రసాము ప్రదర్శిస్తున్న యువతులు

జేఎన్‌టీయూ ఆచార్యులకు అభినందనలు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: బాసర ట్రిపుల్ ఐటీ ఇన్‌ఛార్జి వీసీగా నియమితులైన జేఎన్‌టీయూహెచ్ ప్రొఫెసర్ గోవర్ధన్‌ను కళాశాల విద్యార్థులు పుష్పగుచ్ఛంతో అభినందించారు. పవన్‌కుమార్, ఉదయ్, తేజ, గోపీనాథ్, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.



పాలమూరి వర్సిటీ వీసీ శ్రీనివాస్‌కు..



బాసర ట్రిపుల్ ఐటీ ఇన్‌ఛార్జి వీసీ గోవర్ధన్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న విద్యార్థులు

కూకట్‌పల్లి: జేఎన్‌టీయూహెచ్ ప్రొఫెసర్ డాక్టర్ జి.ఎన్.శ్రీనివాస్ పాలమూరు యూనివర్సిటీ వీసీగా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా వర్సిటీ పరిశోధన విద్యార్థులు అభినందించారు. సోమవారం ఆయన్ని యూనివర్సిటీలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. జగదీష్‌కుమార్, రాజు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆరుబయట కౌంటర్.. విద్యార్థుల తిప్పలు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు 1,3,5 సెమిస్టర్ల పరీక్ష ఫీజు చెల్లింపునకు గడువు పొడిగించడంతో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటుచేశారు. అయితే, ఈ కౌంటర్‌ను మైదానంలో ఏర్పాటుచేయడంతో విద్యార్థులు చుట్టుముట్టి చెల్లించాల్సి వచ్చింది. ఒక పద్ధతి ప్రకారం ఫీజు కట్టించుకోవాల్సిన సిబ్బంది ఇలా ఏర్పాట్లు చేయడంతో విద్యార్థులు ఇబ్బంది పడ్డారు. గంటల కొద్ది వేచి ఉండాల్సిన పరిస్థితి కనిపించింది.



మేమున్నాం.. మీకు తోడుగా..

వివరాలు తెలపాల్సింది.. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకే

కూకట్‌పల్లి, బాలానగర్, ఓల్డ్‌బోయిన్‌పల్లి, బాలాజీనగర్: 8008573418

కేపీహెచ్‌బీకాలనీ:8008573195, మూసాపేట:8008573423, అల్లాపూర్:9491124918

వ్యర్థాల సంచుల తొలగింపు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: కూకట్‌పల్లి రంగధాముని చెరువు కోనేరులో వ్యర్థాలు పేరుకుపోవడంతో వాటిని తీసి సంచుల్లో వేసి గట్టుపై పెట్టారు. దీంతో అపరిశుభ్రంగా మారి దుర్వాసన వ్యాపిస్తుండడంతో ఇక్కడకొచ్చే వాకర్లకు ఇబ్బందికరంగా మారింది. ఈ విషయాన్ని మూసాపేట సర్కిల్ పారిశుద్ధ్య అధికారుల దృష్టికి ‘ఈనాడు’ తీసుకెళ్లగా వారు సత్వరమే స్పందించి సిబ్బందితో వదిలేసిన వ్యర్థాల సంచులను తొలగించి ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయించి సమస్యను పరిష్కరించారు.



కూకట్‌పల్లి ఠాణా ఎదుట విద్యార్థుల ఆందోళన



మూసాపేట, న్యూస్‌టుడే: తమకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలంటూ ఓ కళాశాల విద్యార్థులు కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ ఎదుట సోమవారం ఆందోళనకు దిగారు. కూకట్‌పల్లి భాగ్యనగర్‌కాలనీ సప్తగిరి కాంప్లెక్స్ మూడో అంతస్తులో అమృత ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ మెడికల్ సైన్సెస్(ఏఐఎంఎంఎస్) పారామెడికల్ కళాశాల కొనసాగుతుంది. విద్యార్థులు ఫీజులు కట్టి, కోర్సులు పూర్తిచేసినప్పటికీ ధ్రువపత్రాలు ఇవ్వడం లేదు. పైగా తాము చదివిన కళాశాల గుర్తింపుపై అనుమానాలున్న విద్యార్థులు నెల రోజులుగా ఇక్కడికి వచ్చి సర్టిఫికేట్లు ఇవ్వాలంటూ సిబ్బందితో వాదనకు దిగుతున్నారు. ఫలితం లేకపోవడంతో సోమవారం కళాశాలలో సిబ్బందిని నిర్బంధించారు. దీంతో ప్రిన్సిపల్ స్వప్న, మరో ప్రతినిధి యూన్సీ డయల్ 100ను సంప్రదించి పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు వచ్చి వారిని విడిపించారు. ఆవేశానికి గురైన విద్యార్థులంతా కూకట్‌పల్లి ఠాణాకు వచ్చి ఆందోళనకు దిగారు. ఠాణా ఎదుట బైఠాయించి నినదించారు. విద్యార్థుల ఫిర్యాదు ఆధారంగా కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కొత్తపల్లి ముత్తు తెలిపారు.

ముగిసిన విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు



నూతన ఆలయం

మూసాపేట, న్యూస్‌టుడే: కూకట్‌పల్లి స్వాన్ లేక్ అపార్ట్‌మెంట్ సముదాయంలో నూతనంగా నిర్మించిన సిద్ధి వినాయక ఆలయంలో మూడు రోజులుగా కొనసాగుతున్న విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు సోమవారం ముగిసాయి. సోమవారం ఉదయం సిద్ధి వినాయకుడితోపాటు పలు దేవతా విగ్రహాలను వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రతిష్ఠించారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు జరిగాయి. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు.



ప్రతిష్ఠించిన సిద్ధి వినాయక విగ్రహం

ఇనుము కోసం.. తిప్పలు అనేకం



కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: కూకట్‌పల్లి రంగధాముని చెరువులో ఇటీవల దసరా పండగ అనంతరం దుర్గామాత విగ్రహాలను నిమజ్జనం చేశారు. అయితే, వీటిని మూసాపేట సర్కిల్ అధికారులు తొలగించకపోవడంతో అలాగే ఉండిపోయాయి. సోమవారం స్థానికులు కొందరు విగ్రహాలకున్న ఇనుము కోసం నానాపాట్లు పడడం కనిపించింది. చెరువు లోపలికి కొందరు దిగి విగ్రహాలకున్న ఇనుముకు తాడు కట్టి వాటిని బయటికి లాగారు. ఇలా సాయంత్రం వరకు వచ్చినంత ఇనుమును సేకరించుకొని తీసుకెళ్లారు.

ప్రజావాణికి 41 ఫిర్యాదులు



జోనల్ కార్యాలయంలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న అధికారులు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: కూకట్‌పల్లి జోన్, మూసాపేట, కూకట్‌పల్లి సర్కిళ్ల కార్యాలయాల్లో సోమవారం జరిగిన ప్రజావాణికి 41 ఫిర్యాదులు అందాయి. జోనల్ కార్యాలయంలో 33 ఫిర్యాదులు రాగా.. మూసాపేట సర్కిల్‌లో 6, కూకట్‌పల్లి సర్కిల్ కార్యాలయంలో 2 ఫిర్యాదులు వచ్చాయి. జోన్ ఎస్ఈ చిన్నారెడ్డి, ఏఎంసీ శ్రీకాంత్‌రెడ్డి, సీపీ గణపతి, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ డీసీ ఉదయ్‌కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

కేపీహెచ్‌బీకాలనీ, న్యూస్‌టుడే: కేపీహెచ్‌బీ ఠాణా పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందాడు. పోలీసుల వివరాల ప్రకారం.. హైదర్‌నగర్ సమీపంలోని ఎస్ఎస్ కాలనీ పరిధి జాతీయ రహదారి ఆనుకుని బస్ షెల్టర్ వద్ద ఓ వ్యక్తి కదల్లేని స్థితిలో ఉన్నట్లు పోలీసులకు సోమవారం రాత్రి సమాచారం అందింది. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు ఆ వ్యక్తి మృతిచెందాడని నిర్ధారించుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. శవపరీక్ష నిమిత్తం గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. మృతుడి వయసు సుమారు 40ఏళ్లు ఉంటాయని, చుట్టుపక్కల భిక్షాటన చేసుండొచ్చని భావిస్తున్నారు.

ఇనుప చువ్వ పడి.. ఆరేళ్ల బాలుడి దుర్మరణం

మూసాపేట, న్యూస్‌టుడే: నిర్మాణంలో భవనం వద్ద ఆడుకుంటున్న ఆరేళ్ల బాలుడిని ఇనుపచువ్వ రూపంలో వచ్చిన మృత్యువు బలితీసుకుంది. బంధువుల ఇంట్లో జరుగుతున్న శుభకార్యానికి వచ్చిన తల్లిదండ్రులకు తీరని శోకం మిగిలింది. అల్లాపూర్ ఎస్సై షేక్ మోయినుద్దీన్ కథనం ప్రకారం.. కర్ణాటక, బీదర్‌లోని ముగ్ధాల్ గ్రామానికి చెందిన సాధిక్ ఆటో డ్రైవర్. ఇతనికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు సంతానం. అల్లాపూర్ పరిధి ఆర్.కె.సొసైటీలో ఉండే సాధిక్ మేనమామ మోయిన్ కుమారుడి వివాహం 19న జరిగింది. సాధిక్ కుటుంబంతో సహా వచ్చాడు. సోమవారం విందు ఉంది. సాధిక్ కుమారుడు ఇమ్రాన్(6) సమీపంలో నిర్మిస్తున్న ఇంటి ముందు ఆడుకుంటున్నాడు. ఆ సమయంలో భవనంపై అంతస్తు నుంచి ఓ ఇనుప చువ్వ పడి.. ఇమ్రాన్ తలలో రెండు అంగులాల లోతుతో దిగింది. గాంధీ ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలోనే చనిపోయాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

(c) eenadu

పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బందిపై బదిలీ వేటు

శేరిలింగంపల్లి, న్యూస్‌టుడే: అవినీతి ఆరోపణలున్న, ఏళ్లుగా పాతుకు పోయిన పట్టణ ప్రణాళిక విభాగం క్షేత్రస్థాయి సిబ్బందిపై జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి బదిలీ వేటు వేశారు. జోన్ పరిధి లోని చైన్‌మెన్‌లను ఇతర సర్కిళ్లకు బదిలీ చేశారు. దీంతో ఒకేసారి అధిక సంఖ్యలో సిబ్బందిని వారి స్థానాల నుంచి కదిలించినట్లు అయింది. శేరిలింగంపల్లి సర్కిల్‌లో పని చేస్తున్న లక్ష్మీనారాయణను యూసుఫ్‌గూడకు, జావీద్‌ను చందానగర్‌కు, చందానగర్ నుంచి ఐలయ్యను శేరిలింగంపల్లికి, ఇక్కడి కుమారస్వామిని పటాన్‌చెరుకు, మల్లేష్‌ను పటాన్‌చెరు నుంచి శేరిలింగంపల్లికి, రాజేందర్‌ను చందానగర్‌కు బదిలీ చేశారు. చందానగర్ సర్కిల్ కూకట్‌పల్లి ఆపరేటర్ ప్రవీణ్‌కుమార్‌ను పటాన్‌చెరు సర్కిల్‌కు పంపించారు. వీరంతా తక్షణమే రిలీవ్ కావాలని ఆదేశించారు. ఖాళీస్థలాల్లో అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో న్యాక్ ఇంజినీర్లను ఇతర సర్కిళ్లకు బదిలీచేశారు.

శేరిలింగంపల్లి

•శేరిలింగంపల్లి • పటాన్‌చెరు

ఈనెల 25, 26, 27 తేదీల్లో నారెడ్కో ప్రాపర్టీ షో

బంజారాహిల్స్, న్యూస్‌టుడే: నగరంలో స్థిరాస్తి రంగ అభివృద్ధికి ఆందోళన వద్దని, భవిష్యత్తులో ఈ రంగానికి వచ్చే ఇబ్బందులు ఏమీ లేవని నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (నారెడ్కో) తెలంగాణ అధ్యక్షుడు విజయసాయి అన్నారు. ఈనెల 25, 26, 27 తేదీల్లో హైటెక్స్‌లో 14వ నారెడ్కో తెలంగాణ ప్రాపర్టీ షో- 2024 జరగనుంది. ఈ సందర్భంగా సోమవారం బంజారాహిల్స్‌లోని తాజ్‌డెక్కన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 100కు పైగా డెవలపర్లు, 5 ఫైనాన్షియల్ సప్లయర్స్ పాల్గొంటున్నట్లు తెలిపారు. నారెడ్కో రాష్ట్ర సెక్రెటరీ జనరల్ కె.శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలతో నగరంలో ఐటీ, ఐటీఈఎస్, ఫార్మా, ఏవియేషన్, ఆటోమొబైల్స్, తదితర రంగాల్లో మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు.

పటాన్‌చెరు ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రికి పురస్కారం

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: పటాన్‌చెరు ప్రాంతీయ ప్రభుత్వాసుపత్రి వైద్యసేవలతో పాటు అన్ని విభాగాల్లో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచింది. మూడు నెలల క్రితం వచ్చిన కేంద్ర బృందం ఇక్కడి వైద్యసేవలు, నిర్వహణ, పరిశుభ్రత-పచ్చదనం వంటి అంశాలను పరిశీలించారు. 95 శాతానికిపైగా నాణ్యతా ప్రమాణాలను పాటిస్తున్నట్లు గుర్తించారు. వారిచ్చిన నివేదిక ఆధారంగా పురస్కారానికి ఎంపిక చేశారు. త్వరలో ప్రదానం చేయనున్నారు.

ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై చర్యలకు డిమాండ్

పటాన్‌చెరు అర్బన్: యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి రీల్స్ చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ, ఆయనపై చర్యలు తీసుకోవాలని వీహెచ్‌పీ రాష్ట్ర ధర్మప్రచారక్ సహప్రముఖ్ సుభాష్ సోమవారం పటాన్‌చెరు పోలీసు ఠాణాలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుటుంబ సభ్యులతో రీల్స్ చేసి సామాజిక మాధ్యమాల్లో ఉంచడం హిందువుల మనోభావాలను కించపరచడమేనని పేర్కొన్నారు.

కొల్లూరు పోలీస్ ఠాణాను సందర్శించిన విద్యార్థులు

రామచంద్రాపురం రూరల్: పోలీసుల అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సోమవారం కొల్లూరు పోలీస్ స్టేషన్‌ను తెల్లాపూర్ మంథని స్కూల్ విద్యార్థులు సందర్శించారు. పోలీసుల విధి నిర్వహణకు సంబంధించిన విషయాలను సీఐ రవీందర్ వారికి వివరించారు. భానూరు బీడీఎల్ పరిశ్రమ ప్రాంగణంలో సీఐఎస్‌ఎఫ్ జవాన్‌లు అమరవీరులకు నివాళులర్పించారు. డిప్యూటీ కమాండెంట్ కృష్ణన్ పాల్గొన్నారు.

అటకెక్కిన నిబంధనలు.. అడ్డగోలుగా అనుమతులు

● పట్టణ ప్రణాళిక విభాగంలో అధికారుల ఇష్టారాజ్యం

● అసైన్డ్ భూముల్లోనూ కొనసాగుతున్న నిర్మాణాలు

న్యూస్‌టుడే, మాదాపూర్

భవన నిర్మాణ అనుమతులు జారీ చేయాలంటే జీహెచ్ఎంసీ అధికారులు స్థలానికి సంబంధించి అన్ని పత్రాలతోపాటుగా.. క్షేత్ర స్థాయిలో వెళ్లి స్థలాన్ని పరిశీలించాలి. అన్నీ సక్రమంగా ఉంటేనే అనుమతులు ఇవ్వాలి. శేరిలింగంపల్లి జోనల్, చందానగర్ సర్కిల్ పట్టణ ప్రణాళిక విభాగాల్లో కొందరు అధికారులు మాత్రం నిబంధనలు ఉల్లంఘిస్తూ ప్రభుత్వ స్థలాలు, అసైన్డ్ భూముల్లోనూ అనుమతులు ఇవ్వడం విమర్శలకు తావిస్తోంది. సామాన్యులు ఇంటిని నిర్మించుకునేందుకు దరఖాస్తు చేసుకుంటే సవాలక్ష నిబంధనలు చెబుతారు... లింక్ డాక్యుమెంట్లు సరిగా లేవని ఒకసారి, ప్లాన్‌లో లోపాలు ఉన్నాయని మరోసారి ఇలా వివిధ కారణాలతో ఆన్‌లైన్‌లో షార్ట్‌ఫాల్ చూపి దరఖాస్తును తిరస్కరిస్తారు. సామాన్యుల విషయంలో ఇంత కఠినంగా వ్యవహరించే అధికారులు 'పెద్దల' విషయంలో మాత్రం ఇవేవీ పట్టించుకోరు. అసైన్డ్ భూమి, చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, నాలా మీద అయినా సరే కాదేదీ నిర్మాణానికి అనర్హం అన్నట్లుగా.. నామమాత్రంగా పరిశీలించి వెంటనే అనుమతులు ఇచ్చేస్తున్నారు. వారిచ్చే కాసులకు కక్కుర్తిపడుతున్న అధికారులు నిబంధనలను పక్కనపెట్టి జేబులు నింపుకొంటున్నారు. తొలుత అనుమతులు ఇచ్చి ఈ బాగోతం బయపడిన తర్వాత వాటిని రద్దు చేసి చేతులు దులుపుకొంటున్న అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.

నిరభ్యంతర పత్రం లేకున్నా...

ఖానామెట్‌లోని వేర్వేరు సర్వే నెంబర్లలో చాలా వరకు అసైన్డ్ భూమి ఉంది. ఇక్కడ నిర్మాణాలు చేపట్టడం చెల్లదు. అయినా సరే పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు తమకు నచ్చిన వారికి భవనం నిర్మించుకునేందుకు అనుమతిస్తున్నారు. ఇటీవల ఇక్కడి అసైన్డ్ భూముల్లో ఆరు నిర్మాణ అనుమతులు ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. రెవెన్యూ విభాగం నుంచి నిరభ్యంతర ధ్రువీకరణ పత్రం(ఎన్‌ఓసీ) ఉంటేనే అనుమతివ్వాల్సి ఉన్నా.. ఇవేవీ పట్టించుకోకపోవడం గమనార్హం.

చెరువులు, నాలాలో కూడా...

గచ్చిబౌలి ఏపీ హౌసింగ్ బోర్డు కాలనీలో ప్రధాన నాలాను ఆనుకొని ఉన్న స్థలంలో నీటిపారుదల శాఖ నుంచి ఎన్‌ఓసీ లేకపోయినా సరే నిర్మాణానికి పచ్చ జెండా ఊపారు. సదరు నిర్మాణదారు ఎటువంటి సెట్‌బ్యాక్ లేకుండా అదనంగా అంతస్తులు నిర్మించగా కేవలం నోటీసులు ఇచ్చి సరిపెట్టారు.

● రహస్య సరస్సుగా పేరొందిన దుర్గంచెరువు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లో ఎలాంటి నిర్మాణాలు ఇవ్వకూడదని న్యాయస్థానాలు చెప్పినా అధికారులు పట్టింపు లేదు. చెరువు ఎస్‌టీపీ ప్లాంట్ వద్ద ఎఫ్‌టీఎల్‌లో ఓ భవన నిర్మాణానికి స్టిల్ట్ ప్లస్ ఫోర్ అనుమతి జారీ చేశారు. దీంతో బిల్డర్ చకచకా పనులు పూర్తి చేశారు. ఇటీవల ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సర్వే చేసి సదరు భవనం ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉందని మార్క్ చేశారు.



ఖానామెట్‌లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న భవనాలు

● మాదాపూర్ తమ్మిడిచెరువు నాలా వద్ద ఎటువంటి సెట్‌బ్యాక్ లేకుండా దర్జాగా భవన నిర్మాణం చేపట్టారు. ఇరిగేషన్ శాఖ నుంచి ఎన్‌ఓసీ లేకుండానే పనులు పూర్తి చేస్తున్నారు.

ఎన్‌ఓసీ ఇవ్వలేదు

– శ్రీను, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, మాదాపూర్

ఖానామెట్ అసైన్డ్ భూముల్లో నిర్మాణాలకు జీహెచ్ఎంసీ అనుమతులు ఇవ్వడం చెల్లదు. అనుమతివ్వాలంటే రెవెన్యూ శాఖ నుంచి ఎన్‌ఓసీ తప్పనిసరి. ఇప్పటి వరకు మా శాఖ నుంచి ఎటువంటి ఎన్‌ఓసీలు ఇవ్వలేదు. సదరు నిర్మాణాలను అడ్డుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటాం.

రద్దు చేస్తున్నాం

– నాగిరెడ్డి, ఏసీపీ పట్టణ ప్రణాళిక విభాగం, చందానగర్ సర్కిల్

ఖానామెట్ ప్రాంతంలో ఇచ్చిన అనుమతులను పరిశీలించడం జరిగింది. రెండు భవనాలకు సంబంధించి అనుమతులు రద్దు చేసేందుకు నోటీసులు జారీ చేస్తున్నాం. మిగతా వాటిని పరిశీలించి చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం. నిబంధనలను ఉల్లంఘించి నిర్మిస్తున్న భవనాలను కూల్చివేస్తాం.

మేమున్నాం.. మీకు తోడుగా

శేరిలింగంపల్లి: 8008573411 మాదాపూర్: 8008573414
మియాపూర్- 7569067467 ఆల్విన్‌కాలనీ -9154945201
రాయదుర్గం - 9848990352,
పటాన్‌చెరు(రూ) - 8008573228
చందానగర్ - 8008555322

రామచంద్రాపురం రూరల్, ఆల్విన్‌కాలనీ, చందానగర్, పటాన్‌చెరు అర్బన్, శేరిలింగంపల్లి, న్యూస్‌టుడే

? రామచంద్రాపురం డివిజన్‌లోని అశోక్‌నగర్ వంతెన సమీపంలో దుకాణదారులు వ్యర్థాలను పారబోస్తున్నారు. అపరిశుభ్రతతోపాటుగా రోడ్డుకు అడ్డంగా ఉంటున్నాయి. – శ్రీనివాస్ గౌడ్, అశోక్‌నగర్

✓ ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తున్నాం. రాత్రి సమయంలో పారబోస్తున్నారు. చర్యలు తీసుకుంటాం.
– పవన్, పారిశుద్ధ్య విభాగం పర్యవేక్షకుడు

? ఆల్విన్ కాలనీ డివిజన్ ఈస్ట్ సాయినగర్ రోడ్డు నెంబరు 2ను రెండేళ్ల క్రితం తవ్వి డ్రైనేజీ పనులు పూర్తి చేశారు. రోడ్డు నిర్మాణం మాత్రం చేయలేదు. గుంతలుగా ఉన్న మార్గంలో రాకపోకలు ఇబ్బంది పడుతున్నాం. – అరవింద్, సాయినగర్.

✓ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాం. అనుమతి వచ్చిన వెంటనే పనులు చేపడతాం.
–రవి, ఇంజినీరింగ్ విభాగం పర్యవేక్షకుడు, కూకట్‌పల్లి సర్కిల్

? డ్రైవింగ్ నేర్చుకుంటున్న వారు పటాన్‌చెరు వీధుల్లో వాహనాలు నడుపుతున్నారు. ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉంది.
– విజయలక్ష్మి, పటాన్‌చెరు

✓ డ్రైవింగ్ శిక్షణ వాహనాల్ని పట్టణ వీధుల్లో నడిపే వారిపై చర్యలు తీసుకుంటాం. –లాలూనాయక్, సీఐ, ట్రాఫిక్

? పీజేఆర్ స్టేడియం నుంచి తారానగర్ పోచమ్మగుడికి వెళ్లే మార్గంలో చాలా రోజులుగా తాగునీరు రహదారిపై వృథాగా పోతోంది
– అనిత, వేంకటాద్రికాలనీ

✓ పరిశీలించి వెంటనే మరమ్మతులు చేపడతాం
– సుబ్రహ్మణ్యరాజు, సెక్షన్ మేనేజర్, జలమండలి

? పాపిరెడ్డి కాలనీలోని పలు ప్రాంతాల్లో చెత్తకుప్పలు పేరుకుపోయాయి. –సుబ్బారెడ్డి, పాపిరెడ్డి కాలనీ.

✓ తొలగించేందుకు వెంటనే చర్యలు తీసుకుంటాం.
–ముకుందరెడ్డి, ఉప కమిషనర్, శేరిలింగంపల్లి సర్కిల్.

భూవరాహస్వామి ఆలయ వార్షికోత్సవం



చందానగర్, న్యూస్‌టుడే: చందానగర్ వేంకటేశ్వర దేవాలయ సముదాయంలోని భూవరాహస్వామి ఆలయ వార్షికోత్సవం సోమవారం వైభవంగా జరిగింది. అర్చకులు స్వామి వారికి పంచామృతాభిషేకం, ప్రత్యేక అర్చనలు చేశారు. అనంతరం శాంతిహోమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

స్వచ్ఛతకు సుస్తీ



చందానగర్ మంజీరా రోడ్డులో అపరిశుభ్రత నెలకొంది. నాగార్జున హైస్కూల్ ప్రాంతంలో చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. పారిశుద్ధ్య విభాగం నిర్లక్ష్యంతో ఎప్పటికప్పుడు తొలగించకపోవడంతో అటుగా వెళ్లే వాహనదారులు దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నారు.
–న్యూస్‌టుడే, చందానగర్

పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం: సీపీ

రాయదుర్గం, న్యూస్‌టుడే: చివరిశ్వాస వరకు ప్రజల భద్రత కోసం పోరాడి ప్రాణాలు అర్పించిన పోలీస్ అమర వీరుల త్యాగాలు చిరస్మరణీయమని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాశ్ మహంతి అన్నారు. కమిషనరేట్ పరేడ్ మైదానంలో సోమవారం పోలీస్ అమర వీరుల సంస్మరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్మారక స్థూపం వద్ద సీపీ గౌరవ వందనం సమర్పించి పుష్పగుచ్ఛం ఉంచి నివాళులు అర్పించారు. దేశ వ్యాప్తంగా ప్రజల రక్షణలో ప్రాణాలు కోల్పోయిన 214 మంది పోలీసుల పేర్లను సీఎస్‌డబ్ల్యూ అదనపు డీసీపీ శ్రీనివాస్‌రావు చదివి వినిపించారు. విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు



విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలతో అవినాశ్ మహంతి, జాయింట్ సీపీ డి.జోయల్ డేవిస్

బహుమతులు ప్రదానం చేశారు. గతంలో కమిషనరేట్ పరిధిలో ప్రాణాలు కోల్పోయిన ఆమనగల్లు ఎస్ఐ హనుమంత్ రెడ్డి, తలకొండపల్లి కానిస్టేబుల్ ఫహీముద్దీన్, సాయుధ పోలీస్ కానిస్టేబుల్ ఈశ్వర్‌రావుల కుటుంబాలను సన్మానించారు. కమిషనర్ మాట్లాడుతూ.. అమరవీరులే స్ఫూర్తిగా విధినిర్వహణలో పునరంకితం కావాలన్నారు. జాయింట్ సీపీ డి.జోయెల్ డేవిస్, డీసీపీలు డా.జి.వినీత్, కోటిరెడ్డి, బి.రాజేశ్, కె.సురేష్ కుమార్, సీహెచ్ శ్రీనివాస్, కె.నరసింహ, కె.ప్రసాద్, సృజన కర్ణం, శ్రీబాలాదేవి, బి.సాయి శ్రీ, అదనపు డీసీపీలు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, కమిషనరేట్ పాలనా విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ కేసైందని బెదిరించి.. రూ. 95 వేలకు టోకరా

పటాన్‌చెరు: ముంబయి క్రైమ్ బ్రాంచ్ పోలీసులమని వీడియో కాల్‌లో బెదిరించి రూ. 95 వేలు కాజేసిన సంఘటన అమీన్‌పూర్ ఠాణా పరిధిలో జరిగింది. సీఐ నాగరాజు కథనం ప్రకారం... అమీన్‌పూర్‌కు చెందిన ఓ ప్రైవేట్ ఉద్యోగి ఫోన్‌కు ఈనెల 3న ముంబయి క్రైమ్ బ్రాంచ్‌లో కేసు నమోదైనట్లు సందేశం వచ్చింది. తర్వాత వీడియో కాల్ చేసి డి.ఎస్.పి.నని చెప్పిన వ్యక్తి. . నీ బ్యాంక్ ఖాతాలో అక్రమంగా నగదు జమైనట్లు కేసు నమోదైందని, చెక్ చేయాలంటూ వివరాలు తీసుకున్నాడు. ముందుగా అందులో ఉన్న డబ్బు తమ ఖాతాకు బదిలీ చేయాలని.. చెక్ చేసిన తర్వాత తిరిగి వేస్తామని నమ్మబలికారు. రూ. 95వేలు బదిలీ చేయగా.. తర్వాత స్పందన లేకపోవడంతో సోమవారం బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు.

ఊహించని సవాళ్లను ధైర్యంగా స్వీకరించాలి

పటాన్‌చెరు, న్యూస్‌టుడే: జీవన ప్రయాణంలో ఊహించని పరిణామాలు సంభవిస్తే.. ధైర్యంగా వాటిని స్వీకరించినప్పుడే పరిస్థితులను అధిగమించగలరని ప్రముఖ సినీ దర్శకుడు నీలకంఠ అన్నారు. సోమవారం రుద్రారం గ్రామం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ విభాగం ఆధ్వర్యంలో 'షూటింగ్ నీలకంఠ' పేరుతో కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతున్న సమయంలో నిత్యం ప్రయోగాలు చేస్తూ ఉన్నప్పుడే మనస్సు ఉల్లాసంగా చురుకుగా పనిచేస్తుందన్నారు. 14 ఏళ్ల వయస్సులో బుద్ధిమంతుడు సినిమా తనకు మార్గదర్శకంగా మారిందన్నారు. ఫిలిం స్కూల్స్ సినిమా తీసే మెలకువలను మాత్రమే నేర్పుతాయని సృజనాత్మకతను కాదని వివరించారు.



మాట్లాడుతున్న సినీ దర్శకుడు నీలకంఠ

ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా రాఘవేందర్

పటాన్‌చెరు, న్యూస్‌టుడే: పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్ గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా రాఘవేందర్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా గోపాల్, రాజు, వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా కంజర్ల శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శులుగా మహేందర్, సోములు, వీరేశం, పోచయ్యలతోపాటుగా పలువురు సలహాదారులను ఎన్నుకున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

టీచ్ ఫర్ ఛేంజ్ ట్రస్ట్ .. ముందస్తు దీపావళి వేడుకలు

మాదాపూర్, న్యూస్‌టుడే: సినీనటి, టీచ్ ఫర్ ఛేంజ్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ మంచు లక్ష్మి విద్యార్థులతో కలిసి ముందస్తుగా దీపావళి వేడుకలు జరుపుకున్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం మాదాపూర్‌లోని నోవాటెల్ హోటల్‌లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం ఈ వేడుకలను నిర్వహించారు. వేడుకల్లో భాగంగా చిన్నారులు చూడముచ్చటైన కళారూపాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. శాస్త్రీయ నృత్యాలతోపాటు ఉర్రూతలూగించే సినీ,జానపద గీతాలకు నృత్యం చేసి అలరించారు. మంచు లక్ష్మి సైతం వారితో కలిసి స్టెప్పులేసి ఉత్సాహపరిచారు. అనంతరం బాణాసంచా కాల్చి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఫ్యాషన్ డిజైనర్ శిల్పారెడ్డి, నోవాటెల్ హోటల్ జనరల్ మేనేజర్ రూబిన్ తోపాటు హైటెక్‌సిటీ ప్రాంతంలోని వేర్వేరు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, టీచ్ ఫర్ ఛేంజ్ వాలంటీర్లు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న సినీ నటి మంచు లక్ష్మి

మద్యం తాగుతూ పడిపోయి కార్మికుడి మృతి

రామచంద్రాపురం రూరల్: మద్యం తాగుతూ కార్మికుడు మృతి చెందిన సంఘటన కొల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ రవీందర్ కథనం ప్రకారం.. పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఉత్తమ్ సాహు (49) తెల్లాపూర్ మైహోమ్ విపినలో పనిచేస్తున్నాడు. సోమవారం మద్యం దుకాణం వద్ద తాగుతుండగానే కింద పడిపోయి మృతి చెందాడు. దుకాణ యజమాని కృష్ణాగౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

చికిత్స పొందుతూ మహిళ ..

పటాన్‌చెరు అర్బన్: రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళ చికిత్స పొందుతూ మృతిచెందిన ఘటన పటాన్‌చెరు ఠాణా పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చిట్కుల్ గ్రామానికి చెందిన జయ(47) ఈనెల 17న ఇస్నాపూర్ కూడలి నుంచి నడిచి వెళుతూ జాతీయరహదారి దాటుతున్న సమయంలో సంగారెడ్డి వైపు వెళుతున్న కారు ఢీకొట్టింది. ఆమె తలకు తీవ్రంగా గాయాలు కావడంతో సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రికి, అనంతరం మెరుగైన చికిత్స కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది.

చందానగర్‌లో మహిళ అదృశ్యం

శేరిలింగంపల్లి, న్యూస్‌టుడే: ఇంట్లో ఒంటరిగా ఉన్న వృద్ధురాలు అదృశ్యమైన ఘటన చందానగర్ ఠాణా పరిధిలో చోటుచేసుకుంది.. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. చందానగర్ ప్రాంతానికి చెందిన చెరుకుల శ్రీను.. తల్లి లక్ష్మమ్మ (59), భార్య పిల్లలతో ఉంటున్నారు. ఈనెల 12న శ్రీను, భార్య పనికి, పిల్లలు ఆడుకోవడానికి వెళ్లారు. శ్రీను ఇంటికి వచ్చేసరికి తల్లి కనిపించలేదు. వెతికినా ఆచూకీ లేకపోవడంతో సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమె నిత్యం కల్లు తాగడం వల్ల మానసిక, ఆరోగ్య స్థితి సరిగ్గా లేదని, నాలుగు నెలలుగా ఇబ్బంది పడుతోందని కుటుంబ సభ్యులు తెలిపారు. తెలుగు, తమిళం మాట్లాడుతుందని వివరించారు.

Acharya Nagarjuna University
(Supporting Center)
Degree: BCom, BBA, BA & BSc
(All Subjects)
PG: MBA, MCA, MHRM, BLIC, MA & MSc. All Subjects
Pass Certificate Guarantee.
Brilliant College
BHEL x Roads, Chandanagar. 9491677226





పోటీలో నిలిచారు.. బహుమతులు గెలిచారు

లింగంపల్లి త్రివేణి హైస్కూల్లో 'ఈనాడు' ప్రతిభ పాటవ పోటీలకు విశేష స్పందన లభించింది. 'ఇంటర్నెట్ వినియోగం వల్ల లాభనష్టాలు - విద్యార్థులపై సోషల్ మీడియా ప్రభావం' అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పి. నిత్య స్నేహితా రెడ్డి, సయాంతిక పాఠక్, జైనాబ్ ఫాతిమా వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. ప్రిన్సిపల్ సి.అనితారావు వారికి ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేసి అభినందించారు.
– న్యూస్‌టుడే, శేరిలింగంపల్లి

జూబ్లీహిల్స్‌లో మావూరీస్ స్టోర్ ప్రారంభం

జూబ్లీహిల్స్: జూబ్లీహిల్స్ రోడ్ నం.55లో 'మావూరీస్'-ఆర్టిసన్స్ వీవ్స్ పేరుతో ఏర్పాటు చేసిన ఫ్లాగ్‌షిప్ స్టోర్‌ను సోమవారం ప్రారంభించారు. కాంచీపురం, బనారసీ, మైసూర్, బెంగాల్, జామ్దానీ, పటాన్ పటోలా, కలంకారి, బగల్‌పూర్, పైథానీ, ఇకత్, ఖాదీ తదితర రకాల వస్త్రశ్రేణిని ఇక్కడ అందుబాటులో ఉంచారు. రూ.5వేల నుంచి మొదలుకొని రూ.5లక్షల వరకు చీరలు స్టోర్‌లో ఉంటాయని నిర్వాహకురాలు మావూరి హారిక పేర్కొన్నారు. కొత్తదనాన్ని, సంప్రదాయ దుస్తులను కోరుకొనే వారికోసం ప్రత్యేక వస్త్రశ్రేణిని తీసుకొచ్చినట్లు తెలిపారు. నగరవాసుల అభిరుచికి అనుగుణంగా, వివాహ ఇతర వేడుకలకు సంబంధించి వధువుతోపాటు వారి కుటుంబ సభ్యులకు అవసరమైన అన్ని దుస్తులను ఇక్కడే కొనుగోలు చేసేలా అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రాడక్ట్(ఓడీఓపీ) సర్టిఫికేషన్ కింద ఇక్కడ చీరలను ఏర్పాటు చేశామన్నారు. ప్రారంభోత్సవంలో సినీనటుడు ప్రకాశ్‌రాజ్ సతీమణి పాల్గొన్నారు.



GENERAL PUBLIC NOTICE

This is to inform the general public that the General Power of Attorney (GPA) executed by Mr.Alladi Ravi Kumar, resident of H.No.1-5-169, Kandoji Bazar, bearing Document No.9311/2016 in respect of all that unremianed sale of land covered under Survey Nos.44,47,48,49 and 50 admeasuring 1500 Sq.Yards to in favor of Mr.A.Ramesh Goud dated 30-07-2016 has been automatically revoked due to the unfortunate demise of the principal, Late Mr.Alladi Ravi Kumar, on 25-07-2023.

As per Section 201 of the Indian Contract Act, 1872, the authority granted under the GPA ceases immediately upon the death of the principal. Consequently, any acts or transactions carried out by Mr.A.Ramesh Goud on behalf of Mr.Alladi Ravi Kumar after 25-07-2023 are legally invalid and without effect.

The public is hereby advised not to enter into any sale transactions or agreements with Mr.A.Ramesh Goud based on the said GPA. Any such dealings will be considered null and void. The legal heirs of Mr.Alladi Ravi Kumar will not be responsible for any obligations or liabilities arising from unauthorized transactions conducted after the principal's death.

For further inquiries or clarifications, please contact the undersigned at [contact information]

Thanking You,

Yours Faithfully,
Sd/- V.ANOOP KUMAR Advocate.
Office at: 7-1-67/1, Legend Solitaire Apartment, Flat No.601, D.K.Road, Ameerpet, Hyderabad.
Dt:22-10-2024 Ph No. 9948096279

ఆగిన పనులు .. పెరిగిన అవస్థలు

● టీఎన్‌జీవోస్ కాలనీల్లో మురుగు వ్యవస్థ అస్తవ్యస్తం

● రహదారులపై తిష్టతో అపరిశుభ్రత

న్యూస్‌టుడే, రాయదుర్గం

గోపన్‌పల్లి టీఎన్‌జీఓస్ కాలనీలో మురుగునీటి వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. రూ.8.75 కోట్లతో చేపట్టిన పైపులైన్ పనులు అర్ధంతరంగా నిలిపేయడంతో సమస్య తీవ్రత మరింత పెరిగింది. ప్రధాన రహదారులు, అంతర్గత వీధుల్లో మురుగు ప్రవాహాలతో అపరిశుభ్రత నెలకొంది.

రూ.8.75 కోట్లతో ...

గోపన్‌పల్లిలో రంగారెడ్డిజిల్లా టీఎన్‌జీవోస్ కాలనీతోపాటు హైదరాబాద్ జిల్లా ఫేజ్-1, ఫేజ్-2, సచివాలయ ఉద్యోగులకు చెందిన టీఎన్‌జీవోస్ కాలనీలున్నాయి. దశాబ్ద కాలంగా నివాసాల సంఖ్య గణనీయంగా పెరిగింది. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో తాము పడుతున్న అగచాట్లను స్థానికులు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, జలమండలి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే స్పందించి రూ.8.75 కోట్లు మంజూరు చేయించడంతో గతేడాది పనులు ప్రారంభించారు. వర్షాకాలం రావడంతో పనులకు పూర్తిగా బ్రేకు పడటంతో అసంపూర్తిగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో పైపులైన్లలోంచి మురుగు పొంగి ప్రధాన రహదారులు, అంతర్గత వీధుల్లో ప్రవహిస్తోంది. లైన్ల ఔట్‌లెట్లలో ఒకటి సమీపంలోని నానక్‌రాంగూడ భగీరథ చెరువుకు వెళ్లిన ప్రధానలైన్‌కు అనుసంధానించారు. మరో లైన్‌ను క్యాసిటీ సమీపంలో ప్రధాన రహదారిలో ఉన్న మెయిన్ లైన్‌కు అనుసంధానించాల్సి ఉండగా, వర్షాకాలం నేపథ్యంలో జీహెచ్ఎంసీ అధికారులు రోడ్డు తవ్వకాలకు అనుమతించలేదు. దీంతో పలు ప్రాంతాల్లో మ్యాన్‌హోల్స్ నుంచి పొంగి రోడ్లను ముంచెత్తుతోంది.

ఎస్‌టీపీ ప్రతిపాదనలు..

రంగారెడ్డి జిల్లా టీఎన్‌జీఓస్ కాలనీ చెంత తటాకం ఉంది. అక్కడ మురుగు శుద్ధి కేంద్రం (ఎస్‌టీపీ) నిర్మించి కాలనీల ప్రధాన లైన్లను దానికి అనుసంధానించి శుద్ధి చేయాలనే ప్రతిపాదనలు ఉన్నాయి. ఎస్‌టీపీకి నిర్మాణం కోసం ఎకరా స్థలం కూడా కేటాయించారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో పైపులైన్ పనులను పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.



గోపన్‌పల్లి టీఎన్‌జీఓస్ కాలనీలో పారుతున్న మురుగు

మరమ్మతుల్లో జాప్యం

పలు ప్రాంతాల్లో పైపులైన్ల ఏర్పాటు పూర్తయినా ఇందుకోసం తవ్విన రోడ్లకు మరమ్మతులు చేయకుండా వదిలేశారు. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పనులు ముగిసిన చోట్ల వెంటనే మరమ్మతులు చేపట్టాల్సిన అవసరం ఉంది.



కుత్బుల్లాపూర్


నిత్యానందరావును సన్మానిస్తున్న ప్రతినిధులు

ఉపకులపతికి సత్కారం

నిజాంపేట, న్యూస్‌టుడే: పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతిగా నియమితులైన ఆచార్య నిత్యానందరావును బాచుపల్లిలోని విశ్వవిద్యాలయం ప్రతినిధులు సోమవారం అభినందించారు. ఆయనకు పుష్పగుచ్ఛాలు ఇచ్చి శాలువాతో సత్కరించారు. బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

కబ్జాపై ఫిర్యాదు.. ఆర్ఐ చర్యలు

షాపూర్‌నగర్, న్యూస్‌టుడే: గాజులరామారం డివిజన్ పరిధి 79 సర్వే నంబరులోని ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతూ సోమవారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి సోమవారం కుత్బుల్లాపూర్ మండల ఆర్ఐ అలీంఖాన్‌కు వినతిపత్రం సమర్పించారు. హెచ్ఏఎల్‌కాలనీని ఆనుకుని ఉన్న ప్రభుత్వ స్థలంలో కొందరు కబ్జాకు యత్నిస్తున్నారని, ఇప్పటికే కొంత కబ్జాకు గురైందని ఫిర్యాదుచేశారు. స్పందించిన ఆర్ఐ అలీంఖాన్ ఆ స్థలాన్ని ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ సూచికను ఏర్పాటుచేశారు.


ఆర్ఐకి ఫిర్యాదు చేస్తున్న కార్పొరేటర్ శేషగిరి

భారతీయ విద్యార్థులకు యూఎస్‌లో 'సమ్మర్ క్యాంప్'

తొలుత మల్లారెడ్డి వర్సిటీకి అవకాశం


బ్రోచర్లతో మల్లారెడ్డి యూనివర్సిటీ, ఎన్ఏయూ, రిసాయా అకాడమి ప్రతినిధులు

బంజారాహిల్స్, న్యూస్‌టుడే: భారతీయ విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచి, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు అమెరికాలోని నార్తర్న్‌అరిజోనా యూనివర్సిటీ(ఎన్ఏయూ) ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంప్ శిక్షణ ప్రారంభిస్తున్నట్లు ఎన్ఏయూ అసోసియేట్ వైస్ ప్రావోస్ట్(అంతర్జాతీయ వ్యవహారాలు) సీజర్ ఫ్లోర్స్ వెల్లడించారు. ఇందుకు ఎన్ఏయూ.. బెంగళూరుకు చెందిన రిసాయా అకాడమీతో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు తెలిపారు. సోమవారం బంజారాహిల్స్‌లో.. సీజర్ ఫ్లోర్స్, మల్లారెడ్డి యూనివర్సిటీ వీసీ డా. వీఎస్‌కేరెడ్డి, రిసాయా అకాడమీ సీఈవో రవీష్ బాబు మీడియాకు వివరాలను వెల్లడించారు. భారత్‌లో తొలిసారిగా చేపడుతున్న ఈ కార్యక్రమంలో ముందుగా మల్లారెడ్డి యూనివర్సిటీ విద్యార్థులకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. మల్లారెడ్డి యూనివర్సిటీ డైరెక్టర్ డా.ప్రవీణ్‌రెడ్డి, డైరెక్టర్(అడ్మిషన్స్) ఎస్.శాంతికుమార్, ఎన్ఏయూ ఉన్నతాధికారులు ప్రణవ్ సాహ్ని, డా.అశోక్ మణియన్, డా.సల్వా తదితరులు పాల్గొన్నారు.

రూ.120.50 కోట్ల ప్రగతి

ఎన్‌వోసీల జారీలో జాప్యంతోనే..

దస్త్రాలకే పరిమితం!

కుత్బుల్లాపూర్, న్యూస్‌టుడే

గోరుచుట్టుపై రోకటి పోటు అంటే ఇదే.. జంట సర్కిళ్లలో గత ఏడాది వర్షాలకు దెబ్బతిన్న రహదారుల పునర్నిర్మాణానికి ప్రతిపాదించిన పనుల్లో 20 శాతం పనులు ఇంకా పూర్తవ్వలేదు. దీనికి తోడు ఈ ఏడాది ప్రతిపాదించిన రూ.120.93 కోట్ల విలువైన 126 పనులకు జలమండలి నుంచి ఎన్‌వోసీలు(నిరభ్యంతర పత్రాలు) రాకపోవడంతో మూడు నెలలుగా వాటిని దస్త్రాలకే పరిమితం చేయాల్సిన దుస్థితి నెలకొంది.

కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్లలో సుమారు 822.5 కి.మీ. మేర రహదారులు విస్తరించి ఉన్నాయి. ఇందులో 359.43 కి.మీ. సిమెంటు రోడ్లు, 438.07 కి.మీ. తారురోడ్లు, 25 కి.మీ. కంకర, మట్టి రోడ్లు ఉన్నాయి. గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు చెరువులు, వరద నీటి కాలువలు పొంగి వీధుల గుండా ప్రవహించడంతో క్షేత్రస్థాయి పరిశీలన చేసి 71 రహదారులు ఛిద్రమైనట్లు గుర్తించారు. వాటి పునరుద్ధరణకు రూ.32.54 కోట్లతో టెండర్లు నిర్వహించి పనులను గుత్తేదార్లకు అప్పగించగా, ఇప్పటివరకు 80 శాతం పూర్తిచేశారు.

ముందు చూపు లేకుండా..

వాస్తవానికి రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించే ముందు ఆయా ప్రాంతాల్లో జలమండలి వారు చేపట్టే పనులేమైనా ఉన్నాయా.. లేదో తెలుసుకుని, వారినుంచి ఎన్‌వోసీ తీసుకోవాల్సిన బాధ్యత సర్కిల్ ఇంజినీర్లపై ఉంటుంది. వారిని సంప్రదించకుండానే మూడు నెలల కిందట కుత్బుల్లాపూర్ సర్కిల్‌లో రూ.106.50 కోట్లతో 99 రహదారులు, గాజులరామారంలో రూ.14.43 కోట్లతో 27 రహదారుల పనుల ప్రతిపాదనలు చేయగా ఉన్నతాధికారుల ఆమోదం లభించలేదు. జలమండలి నుంచి ఎన్‌వోసీ తీసుకునేంతవరకు టెండర్లు నిర్వహించకూడదని వారు సూచించడంతో సర్కిల్ అధికారులు వాటిని పక్కన పెట్టారు.

ఆగిన ప్రతిపాదనలు ఇలా..

డివిజన్	రహదారులు	అంచనా (రూ. కోట్లలో)
గాజులరామారం	45	52.50
జగద్గిరిగుట్ట	13	8.00
చింతల్	11	7.00
సూరారం	30	39.00
రంగారెడ్డినగర్	5	2.70
సుభాష్‌నగర్	7	4.15
కుత్బుల్లాపూర్	2	1.98
జీడిమెట్ల	13	5.60


చంద్రగిరినగర్‌లో డ్రైనేజీ నిర్మాణానికి తవ్వకాలతో ధ్వంసమైన రహదారి

నిధులు రాగానే టెండర్లు..

– లక్ష్మిగణేష్, కిష్టప్ప, ఈఈలు కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్లు.

గత ఏడాది ప్రతిపాదించిన రహదారుల పునర్నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయి. ఈ ఏడాది ప్రతిపాదించిన 126 రహదారుల నిర్మాణ పనుల్లో 80 శాతం పనులకు జలమండలి నుంచి ఎన్‌వోసీలు తీసుకున్నాం. మిగిలిన పనులకు కూడా త్వరలోనే ఎన్‌వోసీలు తీసుకుంటాం. నిధులు విడుదలవ్వగానే అన్ని పనుల నిర్వహణకు టెండర్లు నిర్వహిస్తాము.

మేమున్నాం.. మీకు తోడుగా..

కుత్బుల్లాపూర్ -80085 73403,	పేట్‌బషీరాబాద్: 8008573405
దుండిగల్ - 80085 73410	నిజాంపేట: 8008573423,
షాపూర్‌నగర్: 8008573404,	జీడిమెట్ల: 8008574405

దుండిగల్, న్యూస్‌టుడే: ? బహదూర్‌పల్లి చౌరస్తా నుంచి బౌరంపేటకు వెళ్లే శ్రీసాయినాథ సొసైటీ మార్గంలో రోడ్డు పక్కనే చెత్త పారబోస్తున్నారు. **- అనిల్, బౌరంపేట నివాసి.**

✓ బహిరంగ ప్రదేశాలలో చెత్తవేస్తే జరిమానా విధిస్తాం. రోడ్డుపక్కన వేయకుండా చర్యలు తీసుకుంటాం. **-సత్యనారాయణ, కమిషనర్, దుండిగల్.**

నా జీవితం ప్రజా సేవకే అంకితం : ఎమ్మెల్యే

పేట్‌బషీరాబాద్, న్యూస్‌టుడే: నా జీవితం ప్రజా సేవకే అంకితమని ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. పేట్‌బషీరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆయన పుట్టిన రోజు వేడుకలను పలువురు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అభిమానుల మధ్య ఘనంగా జరుపుకొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానన్నారు. మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, కొంపల్లి మున్సిపల్ ఛైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్, పలువురు కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, భారాస నేతలు పాల్గొన్నారు. కార్యకర్తలు ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే వివేకానంద్.. ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి భారాస అధినేత కేసీఆర్‌ను ఎర్రవెల్లిలో కలిసి ఆశీస్సులు తీసుకున్నారు.


భారాస అధినేత కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే వివేకానంద్, ఎమ్మెల్సీ రాజు, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

జూబ్లీహిల్స్‌లో మావూరీస్ స్టోర్ ప్రారంభం



జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: జూబ్లీహిల్స్ రోడ్ నం.55లో 'మావూరీస్-ఆర్టిసన్స్ వీవ్స్' పేరుతో ఏర్పాటుచేసిన ఫ్లాగ్‌షిప్ స్టోర్‌ను సోమవారం ప్రారంభించారు. కాంచీపురం, బనారస్, మైసూర్, బెంగాల్, జామ్దానీ, పటాన్ పటోలా, కలంకారి, భాగల్‌పూర్, పైథాని, ఇకత్, ఖాదీ తదితర రకాల వస్త్రశ్రేణి ఇక్కడ అందుబాటులో ఉంటాయి. మావూరీస్ ఆర్టిసన్స్ వీవ్స్ నిర్వాహకురాలు మావూరి హారిక మాట్లాడుతూ.. కొత్తతరానికి, సంప్రదాయ దుస్తులను కోరుకునేవారికోసం ప్రత్యేక వస్త్రశ్రేణిని తీసుకొచ్చినట్లు తెలిపారు. ప్రారంభోత్సవంలో సినీనటుడు ప్రకాశ్‌రాజ్ సతీమణి తదితరులు పాల్గొన్నారు.

కమ్మ సేవాసమితి నూతన కార్యవర్గం ఎన్నిక


ఎన్నికైన కమిటీ సభ్యులు వీరే..

నిజాంపేట, న్యూస్‌టుడే: ప్రగతినగర్ కమ్మసేవ సమితి నూతన కార్యవర్గాన్ని సోమవారం ప్రకటించారు. ఎన్నికల అధికారిగా న్యాయవాది అట్లూరి రమేష్ వ్యవహరించారు. సంఘం నేతలు కల్యాణచక్రవర్తి, శివాజీ, రవీంద్రనాథ్ ఠాగూర్, ప్రసన్నకుమార్ హాజరయ్యారు. నూతన అధ్యక్షుడిగా వేదగిరి పవన్‌కుమార్, ప్రధానకార్యదర్శిగా బండ్లమూడి సత్యనారాయణ, కార్యనిర్వాహక అధ్యక్షులుగా విజయభాస్కర్, వరగాని వాసు, మేడ శ్రీనివాసరావు, పద్మమూడి సులోచన, ప్రధాన కార్యదర్శి పరిమి శ్రీనాథ్, సహాయ కార్యదర్శులుగా గూడురు మురళీకృష్ణ, కోశాధికారి కోటేశ్వరరావు, కార్యనిర్వాహక కార్యదర్శిగా సూర్యదేవర నాగేశ్వరరావు ఎన్నికయ్యారు.

విచ్ఛిన్నకర శక్తుల భరతం పట్టాలి


ప్రదర్శన నిర్వహిస్తున్న హిందూ సంఘాల నేతలు

నిజాంపేట, న్యూస్‌టుడే: విచ్ఛిన్నర శక్తుల భరతం పట్టాలని డిమాండ్ చేస్తూ హిందూ సంఘాల ఆధ్వర్యంలో ప్రగతినగర్‌లో సోమవారం ప్రదర్శన నిర్వహించారు. అల్లూరి విగ్రహం నుంచి బతుకమ్మ ఘాట్ వరకు ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ఎం.ఆర్.ఎస్.రాజు మాట్లాడుతూ హిందూ ముస్లింల మధ్య గొడవలు పెట్టించేందుకు జరుగుతున్న కుయుక్తులను ప్రజలు సంఘటితంగా తిప్పికొట్టాలన్నారు. ప్రతినిధులు శేషారావు, రచ్చ చక్రధర్, రామచంద్రనాయక్, సత్యనారాయణ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

జంట సర్కిళ్లలో ప్రజావాణికి 12 అర్జీలు

కుత్బుల్లాపూర్, న్యూస్‌టుడే: సర్కిల్ కార్యాలయాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి నామమాత్రపు స్పందన లభించింది. కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్ల ఉప కమిషనర్లు నర్సింహ, మల్లారెడ్డిల ఆధ్వర్యంలో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజా వాణి నిర్వహించారు. కుత్బుల్లాపూర్ సర్కిల్‌లో 8 అర్జీలు వచ్చాయి. పట్టణ ఇంజినీరింగ్ విభాగానికి 5, పట్టణ ప్రణాళిక 2, ఎలక్ట్రికల్ విభాగానికి ఒక అర్జీ వచ్చాయి. గాజులరామారం సర్కిల్‌లో పట్టణ ప్రణాళికకు 3, ఆస్తిపన్నుల విభాగానికి ఒకటి వచ్చాయి.

కార్మికులకు స్థలం కేటాయించాలని వినతి

షాపూర్‌నగర్ సీఆర్ఎంపీ రహదారిలోని రంగా, భుజంగా థియేటర్ కూడలి విస్తరణకు ఇటీవల జీహెచ్ఎంసీ అధికారులు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా రహదారి పక్కనఉన్న భవన నిర్మాణ కార్మికులు ఏర్పాటుచేసుకున్న రేకుల షెడ్డును తొలగించారు. నిరాశ్రయులైన కార్మికులకు మరో స్థలం కేటాయించాలని కోరుతూ సీపీఎం మండల అధ్యక్ష, కార్యదర్శులు కీలుకాని లక్ష్మణ్, అంజయ్యలు ప్రజావాణిలో ఉప కమిషనర్ నర్సింహకు వినతిపత్రం అందజేశారు.


డీసీకి వినతిపత్రమిస్తున్న సీపీఎం నేతలు

మహదేవపురంలో ఇళ్ల నిర్మాణ అనుమతులివ్వాలి


మల్లారెడ్డికి వినతిపత్రమిస్తున్న కాలనీ సంక్షేమసంఘం నేతలు

షాపూర్‌నగర్, న్యూస్‌టుడే: గాజులరామారం డివిజన్ పరిధి మహదేవపురం కాలనీలో 2017 కు ముందు ఇచ్చిన రీతిలో ఇళ్ల నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని కోరుతూ సంక్షేమసంఘం ప్రతినిధులు సోమవారం గాజులరామారం ఉప కమిషనర్ మల్లారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. సర్వే నంబర్లు 329/4 నుంచి 329/10లో ఉన్న ప్లాట్లకు సంబంధించిన యజమానుల్లో 95 శాతం మంది ఎల్ఆర్ఎస్ అనుమతులు పొందారని, అప్పట్లో కొందరు ఇంటి నిర్మాణానికి అనుమతులు పొంది నిర్మించుకున్నారని తెలిపారు. 2017 తర్వాత ప్రభుత్వం అనుమతులను నిలిపివేయడంతో కొన్నేళ్లుగా కోర్టుకు వెళ్లి సర్కిల్ కార్యాలయ అనుమతులు పొంది ఇళ్ల నిర్మాణం చేసుకుంటున్నారని తెలిపారు. ఇకనైనా నిర్మాణ అనుమతులను నేరుగా సర్కిల్ కార్యాలయం నుంచి ఇవ్వాలని కోరారు. సంక్షేమసంఘం ప్రతినిధులు ప్రసాద్, రామేశ్వర్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేరు ఆధునికం.. తీరు అధ్వానం



కుత్బుల్లాపూర్, న్యూస్‌టుడే: ఆధునిక శౌచాలయాల నిర్వహణను గాలికి వదిలేశారు. క్రమం తప్పకుండా వాటిని శుభ్రంచేసి సరిపడా నీటిని సమకూర్చాల్సిన బాధ్యత గుత్తేదారు సంస్థపై ఉంది. నిర్వహణను పర్యవేక్షించాల్సిన అధికారులూ పట్టించుకోవడం లేదు. గాజులరామారం సర్కిల్ కార్యాలయం ఆవరణలో మూడు నెలలుగా నిరుపయోగంగా ఉన్న శౌచాలయం ఇందుకు నిదర్శనం. దీంతో సర్కిల్ కార్యాలయానికి వచ్చే ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. అధికారులు స్పందించి శౌచాలయం నిర్వహణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

కాదిది హరిత క్షేత్రం.. కాలుష్య కాసారం



బౌరంపేట ఎస్సీబస్తీకి ఆనుకొని ఉన్న చెరువు మురికి కూపంగా మారింది. ఈ చెరువులోకి డ్రైనేజీ నేరుగా కలుస్తోంది. ఫలితంగా చెరువులోని నీళ్ల రంగు మారి పచ్చగా కనిపిస్తున్నాయి. పచ్చగా ఉన్న ఖాళీ మైదానం అనుకునే పరిస్థితి నెలకొంది. సంబంధిత అధికారులు స్పందించి డ్రైనేజీ నీరు కలవకుండా తగిన చర్యలు తీసుకొని చెరువును పరిరక్షించాలని స్థానికులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, దుండిగల్

బాధితుడికి ఎల్‌వోసీ అందజేత

షాపూర్‌నగర్, న్యూస్‌టుడే: జగద్గిరిగుట్ట పరిధి అంజయ్యనగర్ నివాసి ఎం.శ్రీనివాస్ కుడిచేతికి గాయం కావడంతో ఆపరేషన్ అవసరమైంది. దీంతో బాధితుడు కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి కొలను హనుమంత్‌రెడ్డిని ఆశ్రయించగా ఆయన జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి శ్రీధర్‌బాబుతో మాట్లాడారు. తద్వారా బాధితుడి శస్త్ర చికిత్సకు అవసరమైన రూ.50 వేలను ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్వోసీ మంజూరు చేయించి సంబంధిత పత్రాలను సోమవారం బాచుపల్లిలోని పార్టీ కార్యాలయంలో అందజేశారు. సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, గొల్లజాన్ పాల్గొన్నారు.

సీపీఐ ధర్నా.. షెడ్డు తొలగించిన అధికారులు


ధర్నాలో సీపీఐ నాయకులు

కుత్బుల్లాపూర్ (రంగారెడ్డినగర్), న్యూస్‌టుడే: రంగారెడ్డి నగర్ డివిజన్‌లోని గిరి నగర్ ప్రధాన కూడలిలో కొంత స్థలం ఖాళీగా ఉండగా ప్రజా ప్రయోజనాలకు వినియోగిస్తుండేవారు. ఇటీవల ఓ వ్యక్తి ఆ స్థలాన్ని ఆక్రమిస్తూ షెడ్డు నిర్మించుకోవడంతో సీపీఐ నాయకులు ఈనెల 14న ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదుచేశారు. స్పందించకపోవడంతో సీపీఐ మండల కార్యదర్శి ఇ.మహేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యకర్తలు సోమవారం సర్కిల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. స్పందించిన పట్టణ ప్రణాళిక అధికారులు ఆ షెడ్డును తొలగించారు. ఈ పరిణామంపై సీపీఐ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ధర్నాలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు స్వామి, ఏఐటీయూసీ నేతలు హరినాథ్, సదానంద్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌జెండర్లకు ఉపాధి శిక్షణ కేంద్రం ప్రారంభం


కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సీడీపీవో, సంస్థ ప్రతినిధులు

జీడిమెట్ల, న్యూస్‌టుడే: సుభాష్‌నగర్ డివిజన్ సూరారం కాలనీ ఓం జెండా వద్ద ఎన్టీఆర్ కమ్యూనిటీ హాల్‌లో ట్రాన్స్‌జెండర్ల కోసం కంప్యూటర్, పేపర్ ప్లేట్ల తయారీ శిక్షణ కేంద్రాన్ని సీడీపీవో రేణుక సోమవారం ప్రారంభించారు. సూరారం పరిసర ప్రాంతాల్లో ఉంటున్న ట్రాన్స్‌జెండర్లు సొంతంగా ఉపాధి పొందేలా జిల్లా సంక్షేమ శాఖ సహకారంతో హైదరాబాద్ ఆర్చ్ డయోసెస్ సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. సొసైటీ డైరెక్టర్ థాను ఆంథోని, ఈక్వాలిటీ సొసైటీ డైరెక్టర్ జాస్మిన్, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

పబ్ నిర్వాహకుల అరెస్టు

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: పబ్‌ను డ్యాన్స్‌బార్‌లా మార్చిన టాస్ పబ్ నిర్వాహకులను పోలీసులు అరెస్టుచేశారు. బంజారాహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. టాస్ పబ్‌పై నిర్వహించిన దాడుల్లో భాగంగా పోలీసులు మొత్తం 149 మందిని అదుపులోకి తీసుకొని అందులో 17 మందిపై కేసులు నమోదుచేసిన విషయం విదితమే. ఈ కేసులో నిందితులుగా ఉన్న పబ్ యజమానులు.. ఉప్పల్‌కు చెందిన బింగి బలరాంగౌడ్, జగద్గిరిగుట్టకు చెందిన బింగి శ్రీనివాస్‌గౌడ్‌లు పరారీలో ఉండగా వారిని అదుపులోకి తీసుకొనేందుకు రెండు బృందాలను ఏర్పాటుచేశారు. నిందితులిద్దరిని ఆదివారం రాత్రి పోలీసులు ఉప్పల్ ప్రాంతంలో అరెస్టు చేశారు. అనంతరం న్యాయమూర్తి ఎదుట హాజరుపర్చగా ఇద్దరికి బెయిలు మంజూరైంది. అంతకముందు అరెస్టయిన 15మందికి సైతం బెయిల్ లభించింది.

మడ అడవులను సందర్శించిన శిక్షణ బృందం


పర్యటనకు వెళ్లిన అటవీశాఖ బీట్ అధికారులు

తాళ్లరేవు, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ జిల్లా కోరంగి అభయారణ్యంలోని చొల్లంగి పర్యాటక కేంద్రం, మడ అడవులను తెలంగాణ రాష్ట్ర అటవీశాఖ అకాడమీ, దూలపల్లి హైదరాబాద్ నుంచి 34మంది ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు(ఎఫ్‌బీవో) శిక్షణలో భాగంగా సోమవారం సందర్శించారు. చొల్లంగి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మహేష్ మాట్లాడుతూ మడ అడవుల ప్రాముఖ్యతను వివరించారు. పక్షుల శాస్త్రవేత్త దిమ్మల మహేష్‌బాబు మాట్లాడుతూ విదేశాల నుంచి వచ్చే వలస పక్షుల సంరక్షణ అంశాలపై శిక్షణ బృందానికి అవగాహన కల్పించారు. వారంతా మడ అడవుల్లో సంచరించి, సముద్ర మొగ వరకు బోటు షికారు చేశారు. అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్ కుంచే సిద్ధార్థ, బీట్ ఆఫీసర్లు సంధ్యారాణి, ధనలక్ష్మి, మధుబాబు పాల్గొన్నారు.

పాఠశాలలో ఇద్దరు విద్యార్థుల ఘర్షణ

పేట్‌బషీరాబాద్, న్యూస్‌టుడే: ఓ విద్యార్థిని విషయంలో ఏర్పడిన మనస్పర్థలతో ఇద్దరు విద్యార్థుల మధ్య ఘర్షణ జరిగింది. పేట్‌బషీరాబాద్ ఠాణా పరిధిలోని, ఓ కార్పొరేట్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు మధ్య ఓ విద్యార్థిని విషయంలో సోమవారం మధ్యాహ్నం గొడవ జరిగింది. కోపోద్రిక్తుడైన ఒక విద్యార్థి జామెట్రీ బాక్స్‌లోని నీడిల్‌తో మరో విద్యార్థిని మెడపై గాయపర్చాడు. సదరు విద్యార్థికి తీవ్ర రక్త స్రావం జరిగింది. పాఠశాల యాజమాన్యం వెంటనే అతడిని సమీపంలోని ఆసుపత్రికి తరలించింది. ఈ విషయమై పేట్‌బషీరాబాద్ సీఐ కె.విజయవర్ధన్‌ను సంప్రదించగా.. ఘటనపై పాఠశాల యాజమాన్యం, విద్యార్థుల తల్లిదండ్రులు ఎవరూ ఫిర్యాదు చేయలేదన్నారు.

పోలీసు అమర వీరులకు నివాళి


జయభేరికాలనీలో..

పేట్‌బషీరాబాద్, న్యూస్‌టుడే: కొంపల్లి మున్సిపాలిటీ పరిధి జయభేరికాలనీలో మహదేవ సేవా ఫార్మస్ యూత్ ఆధ్వర్యంలో సోమవారం పోలీసు అమర వీరుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అమరులైన పోలీసు అమరవీరులకు నివాళులు అర్పించారు. పేట్‌బషీరాబాద్ ఎస్ఐ ధర్మేశ్, పోలీసు సిబ్బంది, యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

వ్యాస రచన పోటీలు

జీడిమెట్ల: పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జీడిమెట్ల ఠాణాలో సోమవారం పోలీసు సిబ్బందికి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. 'పోలీసుగా నా జీవితం' అనే అంశంపై పోటీలు నిర్వహించినట్లు ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్ తెలిపారు. ఠాణాలోని కానిస్టేబుళ్లు, హోం గార్డులు పాల్గొన్నారు. నాలుగురోజుల పాటు వీటి నిర్వహణ ఉంటుందన్నారు. ఈనెల 26న ఉత్తమ రచనలను గుర్తించి బహుమతుల్ని అందిస్తామని చెప్పారు.

కొంపల్లి మున్సిపల్ కౌన్సిలర్ రాజీనామా


పార్టీ కార్యకర్తలతో కలిసి కమిషన్ శ్రీహరికి రాజీనామా పత్రం అందజేస్తున్న జ్యోత్స్న

కొంపల్లి(పేట్‌బషీరాబాద్), న్యూస్‌టుడే: కొంపల్లి మున్సిపాలిటీ 11వ వార్డు కౌన్సిలర్ కందాడి జ్యోత్స్న శివారెడ్డి సోమవారం కౌన్సిలర్ పదవికి రాజీనామా చేశారు. తెలంగాణ విద్యా కమిషన్ సభ్యురాలిగా ఆమె నియమితులైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో.. రాజీనామా పత్రాన్ని మున్సిపల్ కార్యాలయంలో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి కమిషనర్ కె.శ్రీహరికి సోమవారం అందజేశారు. అనంతరం మర్యాదపూర్వకంగా మున్సిపల్ ఛైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్‌ను కలిశారు. ఛైర్మన్ ఆమెను సన్మానించారు. కొంపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భైరి ప్రశాంత్‌గౌడ్, జెమ్మి దేవేందర్, పార్టీ లేబర్ సెల్ జిల్లా అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, భైరి శివకుమార్, గోపాల్‌రెడ్డి పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

నిజాంపేట, పేట్‌బషీరాబాద్, న్యూస్‌టుడే:

- ఉదయం 10 నుంచి 11.30 గంటల వరకు: ప్రగతినగర్ శిల్పా లేఅవుట్, కెనరా బ్యాంకు పరిసరాలు, డాలర్ హోమ్స్. ● ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు: ఆర్.కె.లేఅవుట్, మిథిలానగర్ సర్కిల్ పరిసరాలు, బ్లూమ్స్ స్కూల్ ఏరియా, వేంకటేశ్వరస్వామి ఆలయ పరిసరాలు.
- మధ్యాహ్నం 3 నుంచి 4.30 గంటల వరకు: సాయి కీర్తి లేఅవుట్, గోదావరి కట్స్ ఏరియా, శ్రీకృష్ణా గార్డెన్స్, డాలర్స్ హిల్స్ పరిసరాలు.
- ఉదయం 10 నుంచి 11.30 గంటల వరకు: సినీ ప్లానెట్, ఎన్సీఎల్ నార్త్ కాలనీ. ● మధ్యాహ్నం 1.30 నుంచి 3 గంటల వరకు: జయభేరి కాలనీ, పుడెన్షియల్ బ్యాంక్‌కాలనీ, శ్రీనివాసనగర్ కాలనీ, పరిసర ప్రాంతాల్లో సరఫరా ఉండదని అధికారులు తెలిపారు.

WANTED
Wanted Urgently
COMPUTER SCIENCE TEACHERS
for GEETA HIGH SCHOOL
at ALWAL. (Attractive Salary+PF+ESI)
9948873748, 9397085958





సికింద్రాబాద్

• సికింద్రాబాద్ • కంటోన్మెంట్ • సనత్‌నగర్

ఖాదీ ఉత్పత్తులపై వక్తృత్వ, వ్యాస రచన పోటీలు

వేగంపేట, న్యూస్‌టుడే: సురభి ఎడ్యుకేషనల్ సొసైటీ, ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్(కేవీఐసీ) ఆధ్వర్యంలో బ్రాహ్మణవాడిలోని రామానందతీర్థ స్మారక కేంద్రం ఆవరణలో సోమవారం విద్యార్థులకు ఖాదీ ఉత్పత్తులపై వక్తృత్వ, వ్యాస రచన పోటీలను నిర్వహించారు. శ్రీ వేంకటేశ్వర కళాశాల విద్యార్థులు ఉత్సాహంగా హాజరయ్యారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన ఆయుదుగురు విద్యార్థులకు ఎమ్మెల్సీ వాణీదేవి, కేవీఐసీ డైరెక్టర్ డా.మనోజ్ లంక, శ్రీ రామానందతీర్థ స్మారక కేంద్రం డైరెక్టర్ శేఖర్ మారంరాజు బహుమతులు అందజేశారు. కళాశాల ప్రిన్సిపల్ అజిత, కేవీఐసీ అసిస్టెంట్ డైరెక్టర్ నారాయణరావు పాల్గొన్నారు.


ప్రశంసాపత్రం అందజేస్తున్న ఎమ్మెల్సీ సురభి వాణీదేవి. చిత్రంలో డా.మనోజ్ లంక, శేఖర్ మారంరాజు, అజిత

ఆలయం వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన డీసీపీ

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: సికింద్రాబాద్ కుమ్మరిగూడ ముత్యాలమ్మ ఆలయం వద్ద కట్టుదిట్టమైన పోలీసుల భద్రత కొనసాగుతుంది. సోమవారం డీసీపీ సాధన రశ్మి పెరుమాళ్ ఆలయం వద్ద వచ్చి అక్కడున్న భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. ఆలయ నిర్వాహకులతో మాట్లాడినట్లు తెలిసింది. అయితే అందోళన జరిగినప్పటి నుంచి ఆ ప్రాంతంలోని దుకాణాలు బంద్ చేయించగా సోమవారం ఉదయం నుంచి వాటిని తెరవడంతో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయి. ఆలయానికి వెళ్లే దారులను మాత్రమే మూసి వేసి పికెట్లను ఉంచారు. ఇతరులను ఆలయ ప్రాంగణానికి వెళ్లేందుకు అనుమతి ఇవ్వడం లేదు. అయితే సికింద్రాబాద్‌లోని మెట్రో పోలీస్ హోటల్ వద్ద కూడా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. సికింద్రాబాద్ బంద్ ప్రకటించిన రోజు ఆందోళనకారులు హోటల్‌ను ధ్వంసం చేసేందుకు ప్రయత్నించారు. అప్పటికే అక్కడ పోలీసులు భద్రతను చేపట్టడంతో ఎలాంటి ఘటన జరగలేదు.

రాజీవ్ రహదారి వెడల్పును వంద అడుగులు మాత్రమే విస్తరించాలి


కార్యాలయం వద్ద ప్రసంగిస్తున్న జేఏసీ కన్వీనర్ సతీశ్‌గుప్తా

కంటోన్మెంట్/కార్ఖానా, న్యూస్‌టుడే: ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంలో భాగంగా రాజీవ్ రహదారిని 200 అడుగుల మేర విస్తరించే విష యాన్ని రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి, కేవలం 100అడుగుల మేర విస్తరించి తమకు న్యాయం చేయాలని రాజీవ్ రహదారి ప్రాపర్టీ ఓనర్స్ జేఏసీ కన్వీనర్ సతీశ్‌గుప్తా డిమాండ్ చేశారు. 200అడుగుల మేర విస్తరిస్తే తమ జీవితాలు రోడ్డున పడతాయని జేఏసీ ఆధ్వర్యంలో విక్రంపురి నుంచి లీవ మలగిరి చౌరస్తా వరకు సోమవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. సతీశ్‌గుప్తా మాట్లాడుతూ.. ఉప్పల్ ప్రధాన రహదారి విస్తరణను 150 అడుగులకే కుదించినట్లే, రాజీవ్ రహదారి విస్తరణను సైతం వంద అడుగులకు పరిమితం చేయాలని కోరారు. రాజీవ్ రహదారి విస్తరణపై ప్రభుత్వం పునరాలోచించి, రోడ్డుకు ఇరువైపులా ఇళ్లు, వాణిజ్య సముదాయాలు ఉన్నవారికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరశురాం, మల్లికార్జున్ లు పాల్గొని జేఏసీ తమ సంపూర్ణ మద్దతును తెలియజేశారు. కార్యక్రమంలో ఉప్పలంచ అమర్‌నాథ్, వెంకన్న, ప్రవీణ్, రాము, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గుత్తాధిపత్యం.. లెక్కలేనితనం

● ధరంకరం రోడ్డులోని వివేకానంద కమ్యూనిటీ హాల్ నిర్వహణ తీరు

అమీర్‌పేట, న్యూస్‌టుడే: ఐక్యతతో కూడుకున్న శుభకార్యాల నిర్వహణ భారం నుంచి తప్పించేందుకు పేదల బస్తీల్లో ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మిస్తున్న కమ్యూనిటీహాళ్ల నిర్వహణ కొందరి గుత్తాధిపత్యంలో కొనసాగుతోంది. నిర్మించే సమయంలో ప్రభుత్వ నిధులను వెచ్చిస్తున్నప్పటికీ ఆ తరువాత స్థానిక సంఘాలు, కొందరు నాయకులకు హాళ్ల నిర్వహణ బాధ్యతలను అప్పచెప్పడం అవినీతి మయంగా మారింది. అమీర్‌పేట ధరంకరం రోడ్డులోని శ్రీ వివేకానంద సామాజిక భవనం పరిస్థితి ఇందుకు ఉదాహరణ. ఈ హాల్ నిర్వహణను కొన్ని బృందాలు రెండేళ్లకోసారి నిర్వహించేందుకు పోటీ పడుతుంటాయి. నిర్వహణ దక్కిన వారిదే ఇక్కడ గుత్తాధిపత్యంగా కొనసాగుతోంది. జీహెచ్ఎంసీ నిర్మించిన ఈ హాల్‌లో నెలకు సాధారణ రోజుల్లో కనీసం 10 వరకు శుభకార్యాలు జరుగుతుంటాయి. ప్రతి శుభకార్యానికి రూ.6 నుంచి 8 వేల వరకు వసూలు చేస్తుంటారు. పెళ్లిళ్ల సీజన్‌లో డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. ఒక్కోసారి రోజుకు రెండు శుభకార్యాలు కూడా జరుగుతుంటాయి. ఫీజు రూపంలో వసూలు చేసిన డబ్బులను ఎవరికీ లెక్క చెప్పాల్సిన అవసరం లేకుండా ఇక్కడి నిర్వహణ కొనసాగుతోందని పలువురు ఈ కమ్యూనిటీహాల్ నిర్వాహకుల సంబంధించిన లెక్కలు ఎవరి వద్దా లేవని తెలుస్తోంది.


డీకే రోడ్డులోని వివేకానంద సామాజిక భవనం

చుట్టుపక్కల ప్రాంతంలోనే పెద్ద కమ్యూనిటీహాల్‌గా ప్రసిద్ధి చెందిన వివేకానంద కమ్యూనిటీహాల్ నిర్వహణ అధ్వానంగా మారింది. నీటి వసతి లేకపోగా ట్యాంకర్లు తెప్పిస్తుంటారు. హాల్‌లో సరైన మరుగుదొడ్ల వసతి లేదు. సీసీ కెమెరాలు పాడైపోయాయి. రాత్రివేళ మందుబాబులు తిష్ట వేస్తున్నారు. నిర్వహణ ఖర్చులు పోను మిగిలిన సొమ్ము ఎవరి వద్ద ఎంత ఉంటుందో ఎవరికీ తెలియదు. కమ్యూనిటీ హాల్ నిర్వహణ పేరిట కొందరు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలున్నాయి. ప్రస్తుతం నూతన కమిటీకి ఈ హాల్ నిర్వహణ బాధ్యతలను అప్పగించారు. ఇప్పటికైనా ఈ హాల్‌ను అభివృద్ధి చేసి, సౌకర్యాలు మెరుగుపరిచే దిశగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

అధ్వాన నిర్వహణ..

మేమున్నాం..మీకు తోడుగా..

ఉ. 10 నుంచి మ. 1 గంట మధ్య

సికింద్రాబాద్	:	8008573368
కంటోన్మెంట్	:	8008573361
సనత్‌నగర్	:	8008573356

కంటోన్మెంట్: ? సిఖ్‌రోడ్డులోని కిరణ్ ఎన్‌క్లేవ్‌లో కొద్దిరోజులుగా రాత్రి వేళల్లో వీధిదీపాలు వెలగడం లేదు. - కుసుమ, కిరణ్ ఎన్‌క్లేవ్.

✓ కిరణ్ ఎన్‌క్లేవ్‌లోని దీపాల మరమ్మతు పనులను వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకుంటాం. -సావన్, వీధి దీపాల నిర్వహణాధికారి.

సనత్‌నగర్, న్యూస్‌టుడే: ? ఎర్రగడ్డ ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద జింకలవాడకు వెళ్లే మార్గంలో మందుబాబులు తిష్ట వేస్తున్నారు. ప్రతీ రోజు ఇక్కడి నుంచి బస్తీకి నడిచి వెళ్లాలంటే ఇబ్బందిగా ఉంది. చాలాకాలంగా గుంపులు గుంపులుగా ఇక్కడ కూర్చుని మద్యం తాగుతున్నారు. - బాధితులు, జింకలవాడ

✓ ఈ సమస్యను తక్షణం పరిష్కరించేలా గస్తీ బృందాలను పంపుతాం. తరచూ పెట్రోలింగ్ వాహనాల ద్వారా తనిఖీ చేయిస్తాం. -శ్రీనివాసులు, ఇన్‌స్పెక్టర్, సనత్‌నగర్

అయోడిన్ కలిగిన ఉప్పునే వాడుదాం

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ అయోడిన్ కలిగిన ఉప్పునే వాడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి సూచించారు. సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో నిర్వహించిన ప్రపంచ అయోడిన్ లోప నివారణ దినోత్సవ సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. అయోడిన్ అతి ముఖ్యమైన సూక్ష్మ పోషకమని, దీని లోపంతో గర్భస్రావం, తక్కువ బరువుతో పుట్టే శిశువులు, మరుగుజ్జుతనం, బుద్ధి మాంద్యం వంటివి సంక్రమిస్తాయని అన్నారు. జిల్లాలోని పీహెచ్‌సీలు, బస్తీ దవాఖానాల ద్వారా అయోడిన్ ఉప్పుని వాడే విధంగా అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఉప్పు విక్రయ దుకాణాలలో తనిఖీలు నిర్వహించి నమూనాలు సేకరించి కేంద్ర ప్రయోగశాలకు పంపుతున్నట్లు చెప్పారు. ఈసందర్భంగా కరపత్రాలను ఆవిష్కరించారు. అధికారులు డాక్టర్ అశ్రితరెడ్డి, రాములు, సునీల్‌కుమార్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటి

పీసీసీ లీగల్, హ్యూమన్ రైట్స్, ఆర్టీఐ రాష్ట్ర కన్వీనర్‌గా శారద కటకం


శారదకు నియామకపత్రం అందజేస్తున్న పొన్నం అశోక్‌గౌడ్, టీపీసీసీ ప్రతినిధులు

అమీర్‌పేట, న్యూస్‌టుడే: టీపీసీసీ లీగల్, హ్యూమన్ రైట్స్, ఆర్టీఐ రాష్ట్ర కన్వీనర్‌గా హైకోర్టు సీనియర్ న్యాయవాది, ఎస్సార్‌నగర్‌కు చెందిన శారద కటకం నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం జరిగిన కార్యక్రమంలో టీపీసీసీ లీగల్, హ్యూమన్‌రైట్స్, ఆర్టీఐ ఛైర్మన్ పొన్నం అశోక్‌గౌడ్ నియామక పత్రాన్ని శారదకు అందజేశారు.

దశదిశలా తెలంగాణ సత్తా చాటాలి


మహేష్ వైష్ణవిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

అడ్డగుట్ట: క్రీడల్లో తెలంగాణ ప్రతిష్టను దశదిశలా చాటాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పేర్కొన్నారు. సౌత్‌ఆఫ్రికాలో జరిగిన కామన్వెల్త్ క్రీడల్లో పవర్ లిఫ్టింగ్ విభాగంలో భారతదేశం తరఫున పాల్గొని గోల్డ్ మెడల్ సాధించిన మహేష్ వైష్ణవి సోమవారం ఎమ్మెల్యేను తుకారం గేట్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు మహేష్ వైష్ణవిని ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి అభినందించారు. ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లో విద్యార్థులు రాణించాలని కోరారు.

చట్టాలను సవరించాల్సిన అవసరం ఉంది

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: దేశంలో చట్టాలను సవరించాల్సిన అవసరం ఉందని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ కోరారు. సోమవారం గణపతి ఆలయంలో అయ్యప్పస్వాములు పాదయాత్రగా శబరిమలకు బయలుదేరి వెళ్తున్న సందర్భంగా ఆలయంలో చేపట్టిన పూజల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. అంతకుముందు గణపతిని దర్శించుకున్నారు. కుమ్మరిగూడలోని ముత్యాలమ్మ ఆలయం ఘటన చాలా బాధాకరమన్నారు. అత్యాచారాలు, ఆలయాలపై దాడులకు పాల్పడిన వారిని తక్షణమే కఠినంగా శిక్షించేలా చట్టాల్లో మార్పులు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ముత్యాలమ్మ ఆలయంలో దాడి చేసిన నిందితుడిపై మహారాష్ట్రలో రెండు కేసులున్నాయని, అప్పుడే కఠినంగా శిక్షించి ఉంటే ఇలాంటి ఘటన చోటు చేసుకునేది కాదన్నారు. బద్రినాథ్‌యాదవ్, నగేష్ యాదవ్, బల్వంత్‌రెడ్డి, సంతోష్‌యాదవ్, సదానంద్ పాల్గొన్నారు. ● సికింద్రాబాద్ గణపతి ఆలయం నుంచి శబరిమల వరకు సాగే అయ్యప్ప స్వాముల మహాపాదయాత్రను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ జెండా ఊపి ప్రారంభించారు. ముందుగా గణేష్ దేవాలయంలో వినాయకుడిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఎలాంటి ఆటంకాలు లేకుండా యాత్ర సాగాలని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే చెప్పారు.


శబరిమలకు పాదయాత్రగా వెళ్తున్న అయ్యప్ప భక్తులతో శ్రీగణేష్


మహాపాదయాత్రను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

జ్ఞాపకశక్తి, మేధస్సుకు యువత పదును పెట్టాలి: జేపీ

బేగంపేట, న్యూస్‌టుడే: జ్ఞాపకశక్తి, మేధస్సుకు పదును పెట్టే దిశగా యువత ముందుకుసాగాలని మాజీ ఐఏఎస్ అధికారి డా.జయప్రకాష్ నారాయణ అన్నారు. ఇండియన్ మెమరీ కౌన్సిల్ ఆధ్వర్యంలో బేగంపేటలోని ది మనోహర్ హోటల్‌లో 15వ ఇండియన్ నేషనల్ మెమరీ ఛాంపియన్‌షిప్-2024 పోటీలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా విద్యా విధానంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్న ప్రస్తుత తరుణంలో యువత దోహదం చేస్తాయన్నారు. పోటీల్లో దేశంలోని 14 రాష్ట్రాలకు చెందిన 180 మంది పాల్గొనగా, విజేతగా ప్రతీక్ యాదవ్, మొదటి రన్నరప్‌గా విశ్వరాజ్‌కుమార్, రెండో రన్నరప్‌గా బి.ఎ.అచింత్ విజయం సాధించారు. విజేతలకు జయప్రకాష్ నారాయణ ట్రోఫీలతో పాటు ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు. కార్యక్రమంలో మెమరీ కౌన్సిల్ అధ్యక్షులు జయసింహా, స్పీడ్ రీడింగ్, మైండ్ మ్యాపింగ్ నిపుణులు రజనీష్, డా.పి.శ్రీనివాస్‌కుమార్, పి.ఆర్.శ్రీనివాస్, విశ్రాంత డీజీ షేక్ సిరాజుద్దీన్ పాల్గొన్నారు. అన్ని అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఇండియన్ నేషనల్ మెమరీ ఛాంపియన్‌షిప్ వంటి పోటీలు ఇందుకు


ట్రోఫీ ప్రదానం చేస్తున్న జయప్రకాష్ నారాయణ, రజనీష్, శ్రీనివాస్, జయసింహా

టైం స్కేల్ ఉద్యోగుల ర్యాలీ వాయిదా

లాలాపేట, న్యూస్‌టుడే: టైం స్కేల్ ఉద్యోగుల ఈ నెల 22న నిర్వహించ తలపెట్టిన ర్యాలీ, మహాధర్నా కార్యక్రమాన్ని 15 రోజుల పాటు వాయిదా వేస్తున్నట్లు ఆ కమిటీ ప్రధాన కార్యదర్శి విరల్ తెలిపారు. నూతన వీసీతో జరిగిన చర్చల్లో స్పష్టమైన హామీ రావడం వల్ల తమ కార్యాచరణను 15 రోజుల పాటు తరం ప్రకటిస్తామని పేర్కొన్నారు.

శ్మశానవాటికల్లో సదుపాయాలు

రసూల్‌పుర: దీపావళిని పురస్కరించుకొని కంటోన్మెంట్‌లోని శ్మశాన వాటికల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. పండగ రోజున తమ పూర్వీకుల సమాధుల వద్ద పూజలు చేయడం హిందువుల ఆనవాయితీ. ఈ సందర్భంగా చిన్నతోకట్ట, సీసంగుట్ట, గన్‌రాక్ శ్మశాన వాటికల్లో విద్యుద్దీపాల ఏర్పాటు చేసి, పిచ్చిమొక్కలు తొలగిస్తున్నారు. ఆయా శ్మశానవాటికల్లో మెరుగైన వసతులు కల్పించాలని బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ సీఈవోకు వినతిపత్రం అందించారు.

భాజపా జిల్లా నేత గణేష్ ముదిరాజ్‌కు సతీవియోగం

లాలాపేట: మహంకాళి సికింద్రాబాద్ జిల్లా ఓబీసీ మోర్చ ప్రధాన కార్యదర్శి సుక్క గణేష్ ముదిరాజ్ సతీమణి అర్చన(47) సోమవారం అనారోగ్యంతో కన్నుమూశారు. ఆమె మృతి పట్ల భాజపా నేతలు బండ చంద్రారెడ్డి, బండ కార్తీకరెడ్డి, మేకల సారంగపాణి, కార్పొరేటర్లు సామల హేమ, లక్ష్మీప్రసన్న సంతాపం తెలిపారు.

ఉమేష్‌చంద్ర ఆశయాలు పోలీసులకు ఆదర్శం

అమీర్‌పేట: ఐపీఎస్ అధికారి చదలవాడ ఉమేష్‌చంద్ర ఆశయాలు పోలీసులకు ఆదర్శనీయమని ఎస్సార్‌నగర్ డివిజన్ ఏసీపీ వెంకటరమణ అన్నారు. పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సోమవారం ఎస్సార్‌నగర్ కూడలిలోని ఉమేష్‌చంద్ర విగ్రహానికి పోలీసు అధికారులు, సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏసీపీ మాట్లాడుతూ.. ప్రజల రక్షణ కోసం అహర్నిశలు శ్రమిస్తూ, తోటి సిబ్బంది కష్టసుఖాల్లో భాగం పంచుకుంటూ ఉమేష్‌చంద్ర పోలీసు వృత్తికి వన్నెతెచ్చారన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం పనిచేసిన ఘనత ఉమేష్‌చంద్రకే దక్కిందన్నారు. విధి నిర్వహణలో ఆయన అసువులు బాసినప్పటికీ పోలీసులు, ప్రజల గుండెల్లో ఆయన సజీవంగానే ఉంటారన్నారు. ఎందరో పోలీసులు తమ ప్రాణాలను ప్రజల రక్షణ కోసం తృణప్రాయంగా అర్పించారని, అటువంటి అమరవీరులను స్మరించుకోవడం పోలీసు సిబ్బంది కర్తవ్యంగా భావించాలన్నారు. ఎస్సార్‌నగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి, ఉమేష్‌చంద్ర తండ్రి వేణుగోపాలరావు, కొత్తపల్లి మధుసూదనరావు, సర్కార్ టిల్లూభాయ్, సబ్ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE JUDGE, II ADDL, FAMILY COURT: INTIGRATED FAMILY COURT, AT: HYDERABAD

F.C.O.P.NO.96 of 2024

Between:
Sri Devineni Venkataramana .. Petitioner
And
Smt. Bobba Vijaya Lakshmi .. Respondent
To
Smt. Bobba Vijaya Lakshmi @ Kodali Vijaya Lakshmi @ Jasthi Vijayalakshmi @ Nandini, W/o D.Venkataramana, D/o Bobba Subrahmanyam, Aged 37 Years, Occ: Catering Business, R/o. Plot No. 2313 Block No.2, Wing # 2, Janapriya Metropolies apartments, Ashok Marg, Erragadda, Hyderabad-500018, .. Respondent

Whereas the above named petitioner has filed F.C.O.P. No.96 of 2024 against you seeking to dissolve the marriage dated 22.05.2022 between you and the petitioner under section 13 (1) (ia) of hindu Marriage Act, 1955. R/w Section 7 of Family Court Act and the said case is posted to 21.11.2024 for your appearance. you are hereby informed to attend the Hon'ble Court either in person or through an Advocate on 21.11.2024 at 10-30 AM without fail. If you fail to attend the Hon'ble Court the matter will be heard in your absence.

// By order of the court //

Sd/- P.V.KRISHNAMACHARY, SANA BEGUM, Advocates
Office at # D.No. 3-2-870/3, 2nd Floor, VNR Commercial Complex, Station Road, Kachiguda, Hyderabad-500029. Cell: 9848302663.
Hyderabad, Dt. 21.10.2024

రైలు ఢీకొని ఒకరు మృతి

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని తీవ్రంగా గాయపడిన ఓ గుర్తుతెలియని వ్యక్తిని ఆసుపత్రికి తరలించగా మృతిచెందాడు. సికింద్రాబాద్ జీఆర్పీ పోలీసుల కథనం ప్రకారం.. మేడ్చల్ రైల్వేస్టేషన్ అవుటర్‌లో సోమవారం ఉదయం రైలు పట్టాలు దాటుతున్న ఓ గుర్తుతెలియని వ్యక్తి(35)ని అదే సమయంలో వచ్చిన రైలు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆ వ్యక్తిని రైల్వే సిబ్బంది 108లో గాంధీ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితిని వైద్యులు అప్పటికే మృతిచెందినట్లుగా గుర్తించారు. మృతుడి వద్ద ఎలాంటి చిరునామా గుర్తింపు వివరాలు లభ్యం కాకపోవడంతో మృతదేహాన్ని మార్చురీకి తరలించారు.

ఒకేరోజు రెండు ఏటీఎం కేంద్రాల్లో చోరీకి విఫలయత్నం

కంటోన్మెంట్: బోయిన్‌పల్లి పోలీసుస్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లోని రెండు ఏటీఎం కేంద్రాల్లో గుర్తుతెలియని దుండగులు చోరీకి యత్నించారు. ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణరెడ్డి, డీఐ సర్వనాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 19వ తేదీన రాత్రి గుర్తుతెలియని దుండగులు ఓల్డ్ బోయిన్‌పల్లిలోని ఐసీఐసీఐ, సెంటర్‌పాయింట్ చౌరస్తాలోని ఎస్‌బీఐ ఏటీఎం కేంద్రాల్లోకి చొరబడి డబ్బు చోరీ చేసేందుకు యత్నించి విఫలమయ్యారు. ఆయా కేంద్రాల్లోని సీసీ కెమెరాలలో నమోదైన దృశ్యాల ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తల్లీ, కుమారుడు అదృశ్యం

సికింద్రాబాద్: తల్లీ, కుమారుడు కనిపించకుండా పోయిన సంఘటన చిలకలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. వారాసిగూడ ఇంద్రనగర్‌లో ఓ మహిళ (36), కుమారుడి(9)తో కలిసి అద్దె ఇంట్లో ఉంటోంది. అనారోగ్య కారణంగా ఆమె భర్త వరంగల్‌లో ఉంటున్నారు. కూకట్‌పల్లిలో ఉంటున్న ఆమె బంధువు ఈ నెల 20న ఇంద్రనగర్‌కు వచ్చింది. మహిళ ఇంటికి తాళం వేసి ఉండడంతో ఇంటి యజమానిని ఆరా తీయగా.. 3 రోజుల నుంచి ఇంటికి రాలేదని, అద్దె కూడా చెల్లించలేదని వివరించారు. దాంతో సదరు బంధువు చిలకలగూడ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు.

చెన్నై రైల్లో బంగారు నగలున్న బ్యాగులు చోరీ

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: రైల్లో బంగారు నగలు ఉన్న విలువైన బ్యాగు చోరీకి గురైంది. సికింద్రాబాద్ జీఆర్పీ పోలీసుల కథనం ప్రకారం.. నగరానికి చెందిన సంతోష్ తన భార్యతో కలిసి ఈనెల 20న చెన్నై ఎక్స్‌ప్రెస్ రైల్లో గుంటూరు నుంచి సికింద్రాబాద్‌కు బయలుదేరారు. ఉదయం 7గంటలకు సికింద్రాబాద్ చేరుకున్న సమయంలో సీటు కింద పెట్టిన హ్యాండ్‌బ్యాగు, ట్రాలీబ్యాగు కనిపించలేదు. అందులో 247 గ్రాముల బంగారు నగలు, సెల్‌ఫోన్, బ్యాంకు కార్డులు ఉన్నట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేశారు.

వారాసిగూడలో స్వల్ప అగ్నిప్రమాదం

సికింద్రాబాద్: చిలకలగూడ ఠాణా పరిధిలోని వారాసిగూడ ప్రధాన రహదారిలోని పరుపులు, దిండ్లు కుట్టే దుకాణంలో సోమవారం సాయంత్రం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. షార్ట్‌సర్క్యూట్ కారణంగా మంటలంటుకున్నాయి. అక్కడే జలమండలికి చెందిన ఎయిర్ టెక్ వాహనం ఉండడంతో అందులోని నీటితో మంటలను ఆర్పేశారు.

డిజిటల్ మీడియా జర్నలిస్టుల హక్కుల సాధనకు కృషి

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: డిజిటల్ మీడియా జర్నలిస్ట్స్ యూనియన్(డీఎంజేయూ)రాష్ట్ర కమిటీ సమావేశం సోమవారం సికింద్రాబాద్‌లో జరిగింది. యూనియన్ వ్యవస్థాపకులు ఎంపెల్లి మురళీ, రాష్ట్ర అధ్యక్షుడు కె.రాజేంద్రప్రసాద్, జాతీయ నాయకులు చందా శ్రీనివాసులు మాట్లాడుతూ... డిజిటల్ మీడియా జర్నలిస్టుల హక్కుల సాధన కోసం గత నెల సెప్టెంబర్ 20న డిజిటల్ మీడియా జర్నలిస్ట్స్ యూనియన్ ఆవిర్భవించిందని, నవంబర్ 1న మహబూబాబాద్‌లో ఆవిర్భావ సభ, జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. డిజిటల్ మీడియా జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. యుగేందర్, కర్ణకుమార్, చెన్నయ్య, కోరే శ్రీనివాస్, ప్రవీణ్ పాల్గొన్నారు.


డిజిటల్ మీడియా జర్నలిస్టుల రాష్ట్ర కమిటీ సభ్యులు

సమస్యలు పరిష్కరించాలని ఓయూ వీసీకి వినతి

లాలాపేట, న్యూస్‌టుడే: ఉస్మానియా యూనివర్సిటీ నూతన వీసీగా నియమితులైన ప్రొఫెసర్ కుమార్‌ను సోమవారం భారాస విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు తుంగ బాలు ఆధ్వర్యంలో పలువురు విద్యార్థి నాయకులు కలిసి యూనివర్సిటీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. బీసీ కమిషన్ మాజీ మెంబర్ కిషోర్‌గౌడ్, భారాసవి నేతలు చంద్రు, రమేష్, దశరథ, నరేందర్, అవినాష్, మంతెన మధు, కొంపల్లి నరేష్ పాల్గొన్నారు.


వీసీకి వినతిపత్రమిస్తున్న భారాసవి నేతలు

'గాంధీ'లో మొరాయించిన నీటి మోటార్లు

రోగుల ఇబ్బందులు.. కొత్త వాటిని బిగించిన యంత్రాంగం

గాంధీ ఆసుపత్రి: గాంధీ ఆసుపత్రిలో నీటి సరఫరా ఆగిపోవడంతో రోగులు, వారి సహాయకులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఆసుపత్రిలోని ఓపీ, ఐపీ బ్లాక్లో ఐదో అంతస్తు వరకు గాల్లో సమస్య లేనప్పటికీ, ప్రధాన భవనం సముదాయంలో నీటి ఇబ్బంది ఏర్పడింది. ఆసుపత్రిలోని మోటారు పాడైపోవడంతో ఇక్కట్లు తలెత్తాయి. నిజానికి ఆసుపత్రి ప్రధాన భవనం పైకి నీటిని ఎక్కించేందుకు రెండు మోటార్లు ఉన్నాయి. వాటి ద్వారా పైన ట్యాంకుల్లోకి ప్రతి రోజు రెండు మూడు సార్లు పంపింగ్ చేసి ఆ భవనంలోని వార్డులు, ఆపరేషన్ థియేటర్లు, శౌచాలయాలకు నీరు సరఫరా అవుతుంది. అయితే రెండు మోటార్లలో ఒకటి వారం కిందటే మరమ్మతుకు గురవ్వగా మరొకటి ఆదివారం రాత్రి మొరాయించడంతో నీటిని ఎక్కించే అవకాశం లేకుండా పోయింది. దీంతో సహాయకులు బయట నుంచి నీటిని కొని తెచ్చుకున్నారు. వెంటనే అప్రమత్తమైన యంత్రాంగం రెండు కొత్త మోటార్లను తెప్పించి బిగించారు. వీటి ద్వారా సమస్య తొలగిపోయింది, మరో పదేళ్ల వరకు నీటి ఇబ్బందులు రావని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి.


కొత్తగా బిగించిన మోటార్లు

GENERAL PUBLIC NOTICE

This is to inform the general public that the General Power of Attorney (GPA) executed by Mr.Alladi Ravi Kumar, resident of H.No.1-5-169, Kandoji Bazar, bearing Document No.9311/2016 in respect of all that unremianed sale of land covered under Survey Nos.44,47,48,49 and 50 admeasuring 1500 Sq.Yards to in favor of Mr.A.Ramesh Goud dated 30-07-2016 has been automatically revoked due to the unfortunate demise of the principal, Late Mr.Alladi Ravi Kumar, on 25-07-2023.

As per Section 201 of the Indian Contract Act, 1872, the authority granted under the GPA ceases immediately upon the death of the principal. Consequently, any acts or transactions carried out by Mr.A.Ramesh Goud on behalf of Mr.Alladi Ravi Kumar after 25-07-2023 are legally invalid and without effect.

The public is hereby advised not to enter into any sale transactions or agreements with Mr.A.Ramesh Goud based on the said GPA. Any such dealings will be considered null and void. The legal heirs of Mr.Alladi Ravi Kumar will not be responsible for any obligations or liabilities arising from unauthorized transactions conducted after the principal's death.

For further inquiries or clarifications, please contact the undersigned at [contact information]

Thanking You,

Yours Faithfully,
Sd/- V.ANOOP KUMAR Advocate.
Office at: 7-1-67/1, Legend Solitaire Apartment, Flat No.601, D.K.Road, Ameerpet, Hyderabad.
Dt:22-10-2024 Ph No. 9948096279

ఉరుకులు పరుగులతో ఉత్కంఠ

● గ్రూప్-1 పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థుల హడావుడి


మహిళా డిగ్రీ కళాశాల వద్ద అభ్యర్థులు

బేగంపేట, న్యూస్‌టుడే: సమయానికి పరీక్షా కేంద్రానికి చేరుకోవాలనే ఒత్తిడి నడుమ బేగంపేటలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన గ్రూప్-1 పరీక్షా కేంద్రం వద్ద ఉత్కంఠ చోటు చేసుకుంది. నగరంలోనే అన్ని కేంద్రాల కంటే ఎక్కువగా మహిళా డిగ్రీ కళాశాలలో 933 మంది పరీక్ష రాయాల్సి ఉండగా కేవలం 702 మంది మాత్రమే హాజరైనట్లు పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ డా.పద్మావతి తెలిపారు. మధ్యాహ్నం 1.30 గంటల వరకే పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తామని చెప్పడంతో కొందరు అభ్యర్థులు ముందే చేరుకోగా దూర ప్రాంతం వారు ఉరుకులు, పరుగులు పెట్టారు. ఎక్కువ మంది సమయానికి చేరుకోలేక గ్రైవాడప్రాంతల్లో చిక్కుకున్నట్లు తెలిసింది. నార్త్‌జోన్ డీసీపీ రశ్మీ పెరుమాళ్ పర్యవేక్షణలో బేగంపేట పోలీసులు పరీక్షా కేంద్రం వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు. తనిఖీలు నిర్వహించి, హాల్ టికెట్టు పరిశీలించి లోనికి అనుమతించారు. లోనికి వెళ్లే సమయం దగ్గర పడుతుండటంతో పరీక్షా కేంద్రం ముందు పెద్ద సంఖ్యలో అభ్యర్థులు తీవ్ర ఒత్తిడితో గుమిగూడి కనిపించారు. దివ్యాంగుల కోసం వీల్ చైర్లను కూడా అందుబాటులో ఉంచారు.

పీజీ కళాశాలలో ప్రశాంతంగా..

రసూల్‌పుర: సికింద్రాబాద్ పీజీ కళాశాలలో సోమవారం గ్రూప్-1 పరీక్ష ప్రశాంతంగా జరిగింది. అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి లోనికి అనుమతించారు. 2 గంటల నుంచి 5వ రకు పరీక్ష నిర్వహించారు. మొత్తం 576 మంది అభ్యర్థులకు గాను 499 మంది పరీక్ష రాయగా, 77 మంది గైర్హాజరయ్యారు. నార్త్‌జోన్ పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ పుష్పగుచ్ఛాలు ప్రదానం చేశారు.

ఘరానా దొంగ అరెస్టు

● భారీగా బంగారం పట్టుకున్న కర్ణాటక పోలీసులు

సింధనూరు, న్యూస్‌టుడే: కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా సింధనూరు పోలీసులు సోమవారం ఓ దొంగను పట్టుకుని అతని నుంచి భారీ మొత్తంలో బంగారం ఆభరణాలు, నగదు స్వాధీనం చేసుకున్నారు. రాయచూరు జిల్లా ఎస్పీ పుట్ట మాదయ్య సోమవారం వెల్లడించిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ లోని బంగారం వ్యాపారి భరత్‌కుమార్ కమిషన్‌పై నగలు అమ్మడానికి రావాలని తన ఇద్దరు నమ్మకస్తులను 2 కిలోల ఐదు తులాల బంగారు ఆభరణాలను (విలువ రూ.1.44 కోట్లు) ఇచ్చి పంపారు. జతగా రూ.40,150 నగదు ఇచ్చారు. ఆ ఇద్దరు నమ్మకస్తులు శ్రేయ కుమార్ జైన్, నిర్మల్ కుమార్ జైన్ మూడు రోజుల కిందట సింధనూరు చేరుకుని స్థానిక జైన్‌మందిర్ సమీపంలోని ఓ అద్దె గది తీసుకుని ఉన్నారు. అక్కడ శ్రేయకుమార్ గుడికి వెళ్లొచ్చాని ఉదయాన్నే బయటకు వెళ్లాడు. ఇదే అదనుగా నిర్మల్‌కుమార్ మొత్తం నగలు, నగదుతో ఉడాయించాడు. విషయం యజమాని భరత్‌కుమార్‌కు తెలియడంతో సింధనూరు పోలీసులను ఆశ్రయించాడు. రంగంలోకి దిగిన పోలీసులు రెండు రోజుల గాలింపు చివరికి దొంగ ఆచూకీ కనుగొన్నారు. మాన్వీలోని ఓ లాడ్జిలో ఉన్నట్లు తెలుసుకుని సోమవారం పట్టుకున్నారు. మొత్తం సొత్తు స్వాధీనం చేసుకున్నారు.

Summons for settlement of Issues
IN THE COURT OF SENIOR CIVIL JUDGE; RANGA REDDY DISTRICT: AT: KUKATPALLY
O.S.No. 1219 of 2022

Between:
Sathvik Rachha ...Plaintiff
AND
Sri Lakshmi Builders & 12 Others. ...Defendants
To
1. Sri.Kandi Shyam Rao @ K.S.Prakash Rao, [Defendant No.4], S/o Late Shivaiah, Aged: 68 years, Occ: Retd Govt. Employee, R/o Flat No.111, Sapthagiri Apartments, Phase-IV, Padmarao Nagar, Secunderabad.
2. Sri.K.Venkateshwar Rao, S/o Sri.Kandi Shyam Rao [Defendant No.5] @ K.S.Prakash Rao, Aged 48 years, Occ: Service, R/o Flat No.111, Sapthagiri Apartments, Phase-IV, Padmarao Nagar, Secunderabad.
3. Sri.K.Sridhar, S/o Sri.Kandi Shyam Rao [Defendant No.6] @ K.S.Prakash Rao, Aged: 48 years, Occ: Retd. Govt. Employee R/o Flat No.111, Sapthagiri Apartments, Phase-IV, Padmarao Nagar, Secunderabad.

Whereas the Plaintiff has instituted a suit against you for Specific Performance and you are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit on the 22nd day of November 2024 at 10-30 'O' clock in the forenoon to answer the claim, and further you are hereby directed to file within 30 days of service of this Summons by way of this publication, a written statement of your defense and produce on the said day all documents in your possession or power upon which you base your defense.

Take notice that in default of your appearance on above said date and thereafter to file your written statement within 30 days the suit will be heard and determined in your absence.

By Order of the Court

SRIDHAR LENDALAY, P. LAKSHMAN, T.V.ARAVIND, ASHOK KUMAR SHETTY ADVOCATES
H.No.6-3-74, Balanagar, Hyderabad – 500 042.
Mobile: 9848082044

మల్కాజిగిరి

అల్వాల్ రైతుబజార్‌లో కూరగాయల ధరలు

అల్వాల్, న్యూస్‌టుడే: (సోమవారం నాటివి.. కిలో రూ.లో) టమాటా 39, వంగ 35, బెండ 50, పచ్చిమిర్చి 45, కాలీఫ్లవర్ 18, క్యాబేజీ 35, క్యారెట్ 40, దొండ 37, ఆలు 37, ఉల్లి 39, సొర 17, పొట్ల 18, బీన్స్ 125, గోరుచిక్కుడు 45, చిక్కుడు 65, దోస 35, బీర 50, కాకర 38, చామగడ్డ 45, కీర 45, క్యాప్సికం 75, బీట్‌రూట్ 31, కందగడ్డ 60, చిలకడదుంప 28, మామిడి 65, మునగ 75, ముల్లంగి 6(ఒకటి).

రామకృష్ణాపురంలో..

డిఫెన్స్‌కాలనీ, న్యూస్‌టుడే: టమాటా కిలో రూ.39, వంగ 35, బెండ 50, పచ్చిమిర్చి 45, కాకర 38, బీర 50, క్యాబేజీ 25, బీన్స్ 125, క్యారెట్ 40, దొండ 37, చిక్కుడు 65, క్యాప్సికం 75, ఆలు 37, కీర 21, దోస 35, చామగడ్డ 45, అరటి 9, బీట్‌రూట్ 31, సొర 17, గోకర 45, చిలకడదుంప 30, మామిడి 68, మునగ 75.

చిన్నరాయుని చెరువులో డెక్క తొలగింపు



గట్టుపై కుప్పగా వేసిన గుర్రపు డెక్క

అల్వాల్, న్యూస్‌టుడే: ఓల్డ్‌అల్వాల్‌లోని చిన్నరాయుని చెరువులో విస్తరించిన గుర్రపు డెక్క తొలగింపు 90 శాతం పూర్తయింది. నెల రోజుల నుంచి తీస్తున్న పనులను ముమ్మరం చేశారు. గతంలో సగం వరకు ఆకును తొలగించి వదిలేయడంతో తిరిగి ఆకు చెరువంతా వ్యాపించింది. ప్రస్తుతం పూర్తిగా తొలగించిన తర్వాతే బిల్లులు అందజేస్తామని అధికారులు తెలపడంతో గుత్తేదారు తొలగించిన ఆకును చెరువు పక్కనే గుట్టలుగా పేర్చుతున్నాడు. ఆకు ఆరిన తర్వాత డంపింగ్‌యార్డుకు తరలించేలా ఏర్పాట్లు చేసుకున్నారు.

మహాదేవుడికి ప్రత్యేక అభిషేకాలు



డిఫెన్స్‌కాలనీ: సైనిక్‌పురి శృంగేరి శంకర మఠం విజయ గణపతి ఆలయంలో కొలువైన ఉమామహేశ్వరుడికి సోమవారం విశేష పూజలు నిర్వహించారు. మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేశారు. పరిసర కాలనీల నుంచి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు.

గృహిణి అదృశ్యం

నేరేడ్‌మెట్: ఇంట్లో నుంచి బయటికి వెళ్లిన గృహిణి అదృశ్యమైంది. నేరేడ్‌మెట్ ఎస్‌ఐ శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం.. సంతోషిమా నగర్ కాలనీలో ఉంటున్న మహిళ(39) ఈనెల 20న మధ్యాహ్నం సమీపంలోని తన తల్లి ఇంటికి వెళ్లింది. అక్కడి నుంచి లాండ్రీ షాపునకు వెళ్లి వస్తానని చెప్పి వెళ్లి తిరిగి రాలేదు. సాయంత్రం భర్త ఆమెకు ఫోన్ చేయగా స్పందించలేదు. ఇంటికి వచ్చి చూస్తే తాళం వేసి ఉంది. వెతికినా ఫలితం లేకపోవడంతో ఫిర్యాదు చేశాడు.

దుర్గంధ భరితం.. దోమల స్వైర విహారం

సిబ్బంది కొరతతో వీడని సమస్యలు

గౌతంనగర్, న్యూస్‌టుడే: అడపాదడపా ఇంకా వర్షాలు కురుస్తుండటంతో ఇళ్ల మధ్య మురుగు వ్యాధుల వ్యాప్తికి కారణమవుతోంది. నీరు కలుషితం కావడం, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండటం, పారిశుద్ధ్యం లోపించడం, దోమల వృద్ధి చెందడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వెంకటాద్రినగర్, రాజాశ్రీనివాసనగర్, మిర్జాలగూడ ప్రాంతాల్లో ఈ పరిస్థితి నెలకొంది.



మిర్జాలగూడలో పేరుకుపోయిన వ్యర్థాలు



రాజాశ్రీనివాసనగర్ ఖాళీ స్థలంలో..

ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నా..

ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు నీటి నిల్వపై కొందరికి సరైన అవగాహన లేకపోవడంతో సమస్య జఠిలంగా మారుతోంది. జనాభాకు తగిన స్థాయిలో సిబ్బంది, యాంటీ లార్వా బృందాలు లేక పోవడంతో దోమల నివారణకు ప్రత్యేకంగా శిబిరాలు నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. శిబిరాలను కాలనీల్లో ప్రతి ఆదివారం ఉదయం నిర్వహిస్తున్నారు. ఇందుకు గాను ఆరు డివిజన్లకు సంబంధించి 130 మంది విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రతి డివిజన్‌కు 18 మంది సిబ్బందితో పాటు ఒక సూపర్‌వైజర్‌ను కేటాయించారు. నీటి నిల్వ ప్రాంతాలను గుర్తించి మైకుల ద్వారా ప్రచారం చేయడంతో పాటు రసాయనాల పిచికారి చేస్తున్నారు. బ్లీచింగ్ చల్లుతున్నారు.

నియోజకవర్గ పరిధిలో..	
జనాభా:	7లక్షలు
డివిజన్లు:	6
కాలనీలు:	300
మురికివాడలు:	50
యాంటీ లార్వా బృందాల సభ్యులు:	130

సమస్యాత్మక ప్రాంతాల్లో చర్యలు..

–వనజ, ఏఈ, ఎంటమాలజీ విభాగం

సర్కిల్ పరిధిలో బండ చెరువు, ముక్కిడి చెరువు, సఫిల్‌గూడ చెరువులతో పాటు పలు కాలనీల్లో దోమల వృద్ధి కేంద్రాలుగా గుర్తించి నివారణకు రసాయనాలను పిచికారి చేయిస్తున్నాం. వెంకటాద్రినగర్, రాజాశ్రీనివాసనగర్ తదితర ప్రాంతాల్లో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. ప్రజాప్రతినిధులు, కాలనీ సంఘాల సహకారంతో అవగాహన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నాం.

మేమున్నాం.. మీకు తోడుగా..

మల్కాజిగిరి:80085 73378, అల్వాల్: 93911 06395
వినాయక్‌నగర్: 98498 60095, మౌలాలి: 80089 02818
గౌతంనగర్: 93475 56399 డిఫెన్స్‌కాలనీ: 84990 06641

మల్కాజిజిగిరి, గౌతంనగర్, డిఫెన్స్‌కాలనీ, అల్వాల్, న్యూస్‌టుడే:

? మల్కాజిగిరి డివిజన్ బాలసరస్వతీనగర్‌లో దోమల సమస్య తీవ్రంగా ఉంది. – **రామనర్సయ్య, స్థానికుడు**

✓ సమస్యను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటాం. పొగ మందు చల్లిస్తాం.
– **నజీరుద్దీన్, పర్యవేక్షకుడు, సర్కిల్ దోమల నివారణ విభాగం**

? గౌతంనగర్ డివిజన్ దయానంద్‌నగర్‌లో వారం రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదు. – **విశ్వగ్నచారి, దయానంద్‌నగర్**

✓ క్షేత్ర స్థాయిలో పరిశీలించి దీపాలకు మరమ్మతులు నిర్వహిస్తాం.
– **వెంకటేష్, ఏఈ, వీధి దీపాల నిర్వహణ**

? నేరేడ్‌మెట్ డివిజన్ పరిధి సాయికృప, యాప్రాల్ శైలిగార్డెన్ కాలనీలో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. రాత్రి సమయాల్లో బయటికి వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నాం. – **రమేష్, యాప్రాల్**

✓ పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం. –**మారుతి, వెటర్నరీ అధికారి**

? హనుమాన్‌టేక్డీలోని ఒకప్పటి మరుగుదొడ్ల స్థలంలో చెత్త వేస్తున్నారు. ఈ దారిలో ప్రయాణించే వారికి దుర్వాసనతో సతమతం అవుతున్నారు. – **స్వర్ణలత, స్థానికురాలు**

✓ వెంటనే చెత్తను ఎత్తివేయించి తిరిగి వేయకుండా చర్యలు తీసుకుంటాం. – **ప్రభాకర్, పారిశుద్ధ్య అధికారి**

పేదల నుంచి కనీస రుసుము తీసుకోండి



నిర్వాహకులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ విజయశాంతి

అల్వాల్, న్యూస్‌టుడే: స్వర్గధాం శ్మశాన వాటికలో నిర్వహించే దహనసంస్కారాల్లో పేదలను దృష్టిలో ఉంచుకొని కనీస రుసుము వసూలు చేయాలని కార్పొరేటర్ విజయశాంతి కోరారు. సోమవారం శ్మశానవాటికను సందర్శించి నిర్వాహకులతో మాట్లాడారు. ఇటీవలి కాలంలో నిర్వాహకులు వసూలు చేస్తున్న రుసుము పేద వర్గాలకు భారంగా ఉందన్నారు. ఆ మొత్తాన్ని తగ్గించాలని కోరారు. భారాస నేతలు మల్లేశ్‌గౌడ్, జార్జి, ప్రేంకుమార్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

‘ఉత్తర హైదరాబాద్ ప్రజలకు అన్యాయం చేయొద్దు’



మైనంపల్లి హనుమంతరావుకు వినతి పత్రం అందజేస్తున్న మేడ్చల్ మెట్రోసాధన సమితి సభ్యులు

అల్వాల్, న్యూస్‌టుడే: హైదరాబాద్ ఉత్తరం వైపు నివసిస్తున్న ప్రజలను ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని మేడ్చల్ మెట్రో సాధన సమితి సభ్యులు పేర్కొన్నారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావును సోమవారం కొంపల్లిలోని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. మెట్రో ఫేస్-2 విస్తరణలో ఉత్తర హైదరాబాద్ పరిధిలో విస్తరించి ఉన్న అల్వాల్, కొంపల్లి, మేడ్చల్, సుచిత్ర, శామీర్‌పేట తదితర ప్రాంతాలకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించారు. దీనిపై ఇప్పటికే ప్రభుత్వానికి పలుమార్లు వినతులు దాఖలు చేసినట్లు చెప్పారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆయా ప్రాంతాల ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. మహేందర్‌రెడ్డి, సంపత్‌రెడ్డి, చిరంజీవి, నరసింగ్‌రావు తదితరులు ఉన్నారు.

గ్రూప్‌–1 పరీక్షకు 69శాతం హాజరు



ప్రోబెల్స్ పాఠశాల కేంద్రం వద్ద ఉద్యోగార్థులు



పరీక్ష కేంద్రం వద్ద అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, సీఐ సత్యనారాయణ



లయోలా అకాడమీ వద్ద పోలీసు బందోబస్తు

గౌతంనగర్, అల్వాల్, న్యూస్‌టుడే: గ్రూప్‌-1 పోటీ పరీక్ష సోమవారం మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలో మూడు ప్రాంతాల్లో నిర్వహించారు. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో రెండు కేంద్రాల్లో, అల్వాల్ పరిధిలో ఒక కేంద్రంలో జరిగాయి. మొత్తం మూడు కేంద్రాల్లో 2,354 మంది పరీక్ష రాయాల్సి ఉండగా 1,606 మంది హాజరయ్యారు. దాదాపు 69శాతం మంది పరీక్ష రాశారు. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో బందోబస్తు చర్యలు చేపట్టారు. ప్రోబెల్స్ ప్రాథమిక పాఠశాల కేంద్రంలో 507 మంది పరీక్ష రాయాల్సి ఉండగా.. 112 మంది.. ప్రోబెల్స్ ఉన్నత పాఠశాలలో 887 మందికి గానూ.. 292 మంది గైర్హాజరయ్యారు. అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి పరీక్ష కేంద్రాలను పరిశీలించారు.

★ అల్వాల్‌లోని లయోలా అకాడమీ జూనియర్ కళాశాలలో 960 మంది అభ్యర్థులకు గానూ 616 మంది పరీక్ష రాశారు.

పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలి



పరిశుభ్ర హైదరాబాద్ కార్యక్రమంలో కార్పొరేటర్ గున్నాల సునీత యాదవ్

మౌలాలి, న్యూస్‌టుడే: డివిజన్‌లోని ద్వారకామయి కాలనీలో సోమవారం పరిశుభ్ర హైదరాబాద్ కార్యక్రమాన్ని కార్పొరేటర్ గున్నాల సునీత ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులు విధుల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రధాన, అంతర్గత రహదారులను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఏఎంహెచ్‌వో మంజుల, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌తో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

ప్యాచ్‌వర్క్ పనులు ప్రారంభం

రూ.24 లక్షల వ్యయంతో డివిజన్‌లోని రహదారులకు ప్యాచ్‌వర్క్ పనులను కార్పొరేటర్ గున్నాల సునీత యాదవ్ ప్రారంభించారు. ఏఈ మధురిమ, పలువురు భాజపా నాయకులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 55 ఫిర్యాదులు

మేడ్చల్ కలెక్టరేట్: మేడ్చల్ కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజావాణికి 55 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, లాఆఫీసర్ చంద్రావతి, డిప్యూటీ కలెక్టర్ సైదులుతో కలిసి ఈ అర్జీలను స్వీకరించారు. వచ్చిన ఫిర్యాదుల్లో ప్రధానంగా రెండు పడక గదులు, ధరణి భూసమస్యలు, పింఛన్లు ఇవ్వాలని కోరుతూ వినతులు ఇచ్చారు. డీఆర్వో హరిప్రియ మాట్లాడుతూ.. సమస్యలపై ప్రజలు వచ్చిన ప్రతి అర్జీకి సంబంధిత అధికారులు పరిష్కారం చూపేలా శ్రద్ధ చూపాలని ఆదేశించారు. అధికారులు చేపట్టిన వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేసి చర్యలు తీసుకోవాలని సూచించారు.

అల్వాల్, న్యూస్‌టుడే: అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ఉపకమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సదస్సులో పలువురు స్థానిక సమస్యలపై ఫిర్యాదు చేశారు. మచ్చబొల్లారంలో అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయాలని భాజపా మహిళా మోర్చా నేత కరుణశ్రీ నాయకత్వంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్, మల్లికార్జున్‌గౌడ్, కృష్ణారెడ్డి, అనురాధ, ఉదయ్, లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

★ తుర్కపల్లిలోని బృందావన్ కాలనీ శ్మశానవాటికలో మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేయాలని కమిటీ నేతలు రాందాసు, శోభన్‌బాబు, రమేశ్, ఉదయ్, శ్రావణ్‌లు వినతి చేశారు. ★ వెంకటాపురం డివిజన్ పరిధిలో వీధిదీపాలు, పారిశుద్ధ్య పనులను మెరుగుపరచాలని కోరుతూ కాంగ్రెస్ నేత సంతోష్‌సాగర్ అర్జీ దాఖలు చేశారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి



డీసీకి వినతిపత్రం అందజేస్తున్న భాజపా నేతలు

దశదిశలా తెలంగాణ సత్తా చాటాలి

అడ్డగుట్ట, న్యూస్‌టుడే: విద్యార్థులు క్రీడల్లో జాతీయ స్థాయిలో రాణించి తెలంగాణ ప్రతిష్ఠను దశదిశలా చాటాలని కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీగణేష్ పేర్కొన్నారు. సౌత్‌ఆఫ్రికాలో జరిగిన కామన్వెల్త్ క్రీడల్లో పవర్ లిఫ్టింగ్ విభాగంలో భారత దేశం తరపున పాల్గొని గోల్డ్ మెడల్ సాధించిన మహేష్ వైష్ణవి సోమవారం ఎమ్మెల్యేను తుకారం గేట్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. వైష్ణవిని ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి అభినందించారు. ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో విద్యార్థులు రాణించాలని కోరారు.

బీసీల కులగణనపై గవర్నర్‌కు వినతి

బాగ్‌లింగంపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో బీసీల కులగణన సత్వరమే పూర్తి చేయాలని, నిరుద్యోగులకు న్యాయం చేసేందుకు జీవో29ను రద్దు చేయాలని కోరుతూ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను పలు బీసీ సంఘాల ముఖ్య నేతలు సోమవారం రాజ్‌భవన్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం బీసీ సంఘం రాష్ట్ర ప్రతినిధి, కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ ఛైర్మన్ బాలగౌని బాలరాజుగౌడ్ చిక్కడపల్లిలో మాట్లాడుతూ.. తమ సమస్యలను గవర్నర్‌కు విన్నవించామన్నారు. సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. తాడి కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ రవికుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

WANTED
Wanted Urgently
COMPUTER SCIENCE TEACHERS
for GEETA HIGH SCHOOL
at ALWAL. (Attractive Salary+PF+ESI)
9948873748, 9397085958

ఇంకుడుగుంత ఇలా.. నీరింకేదెట్టా?



వర్షం, వృథా జలాలు భూమిలోకి ఇంకేందుకు మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని బహిరంగ ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతలు నిర్వహణ లోపంతో శిథిలావస్థకు చేరుతున్నాయి. గౌతంనగర్ చాచానెహ్రూ ఉద్యానం వద్ద ఉన్న ఇంకుడు గుంతకు సంబంధించిన గోడలు ధ్వంసం కావడంతో ప్రస్తుతం అది చెత్తాచెదారానికి నిలయంగా మారింది. అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.
–న్యూస్‌టుడే, గౌతంనగర్

జ్ఞాపకశక్తి, మేధస్సుకు యువత పదునుపెట్టాలి: జేపీ



ట్రోఫీ ప్రదానం చేస్తున్న జయప్రకాష్ నారాయణ, రజనీష్, శ్రీనివాస్, జయసింహ

బేగంపేట, న్యూస్‌టుడే: జ్ఞాపకశక్తి, మేధస్సుకు పదును పెట్టే దిశగా యువత ముందుకుసాగాలని మాజీ ఐఏఎస్ అధికారి డా.జయప్రకాష్ నారాయణ అన్నారు. ఇండియన్ మెమరీ కౌన్సిల్ ఆధ్వర్యంలో బేగంపేటలోని ది మనోహర్ హోటల్‌లో 15వ ఇండియన్ నేషనల్ మెమరీ ఛాంపియన్‌షిప్-2024 పోటీలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా విద్యా విధానంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్న ప్రస్తుత తరుణంలో యువత అన్ని అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. పోటీల్లో దేశంలోని 14 రాష్ట్రాలకు చెందిన 180 మంది పాల్గొనగా, విజేతగా ప్రతీక్ యాదవ్, మొదటి రన్నరప్‌గా విశ్వరాజ్‌కుమార్, రెండో రన్నరప్‌గా బి.ఎ.అచింత్ విజయం సాధించారు. విజేతలకు జయప్రకాష్ నారాయణ ట్రోఫీలతో పాటు ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు.

నిర్లక్ష్యం.. పొంచి ఉన్న ప్రమాదం



నేరెడ్‌మెట్ డివిజన్ పరిధి బాపూజీనగర్ కూడలి సమీపంలో విద్యుత్ స్తంభం తీగలపై తీగజాతి మొక్క ఎండిపోయి ప్రమాదకరంగా మారింది. చిన్నపాటి వర్షం వచ్చినా.. ఈదురుగాలులు వీచినా.. సరఫరాకు అంతరాయం కలుగుతుందని స్థానికులు వాపోతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.
–న్యూస్‌టుడే, డిఫెన్స్‌కాలనీ

పోలీస్ కేసైందని బెదిరించి.. రూ.95 వేలకు టోకరా

పటాన్‌చెరు, న్యూస్‌టుడే: ముంబయి క్రైమ్ బ్రాంచ్ పోలీసులమని వీడియో కాల్‌లో బెదిరించి రూ. 95 వేలు కాజేసిన సంఘటన అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ నాగరాజు కథనం ప్రకారం... అమీన్‌పూర్‌కు చెందిన ఓ ప్రైవేట్ ఉద్యోగి ఫోన్‌కు ఈనెల 3న ముంబయి క్రైమ్ బ్రాంచ్‌లో కేసు నమోదైనట్లు సందేశం వచ్చింది. తర్వాత వీడియో కాల్ చేసి డీఎస్పీనని చెప్పిన వ్యక్తి.. నీ బ్యాంక్ ఖాతాలో అక్రమంగా నగదు జమైనట్లు కేసు నమోదైందని, చెక్ చేయాలంటూ వివరాలు తీసుకున్నాడు. ముందుగా అందులో ఉన్న డబ్బు తమ ఖాతాకు బదిలీ చేయాలని.. చెక్ చేసిన తర్వాత తిరిగి వేస్తామని నమ్మబలికారు. దీంతో రూ.95వేలు బదిలీ చేయగా.. మళ్లీ ఫోన్ చేస్తామని కట్ చేశారు. తర్వాత స్పందన లేకపోవడంతో సోమవారం బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు.

నిబంధనలు పట్టవు.. అధికారులు పట్టించుకోరు

నిర్మాణాల వద్ద సమాచార బోర్డులు పెట్టని బిల్డర్లు

మౌలాలి, న్యూస్‌టుడే: మౌలాలి డివిజన్ పరిధిలో నిర్మాణదారులు జీహెచ్‌ఎంసీ నిబంధనలను గాలికి వదిలేస్తున్నారు. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు కార్యాలయాలకే పరిమితం అవుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కింది స్థాయి సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో నిర్మాణదారులు సర్కిల్ పరిధిలోని మౌలాలి, నేరెడ్‌మెట్, మల్కాజిగిరి, గౌతంనగర్, ఈస్ట్ ఆనంద్‌బాగ్, వినాయకనగర్ డివిజన్లలో పలు నిర్మాణ సంస్థలు నిర్మాణ వివరాలు తెలిపే ప్రదర్శన బోర్డులు ఏర్పాటు చేయటం లేదు.

నిబంధనలు ఇలా.. బహుళ అంతస్తుల భవనాలు నిర్మించేటప్పుడు జీహెచ్‌ఎంసీ నుంచి వారు తీసుకున్న అనుమతి వివరాలను నిర్మాణాల వద్ద ప్రదర్శనగా ఉంచాలి. బోర్డు ఏర్పాటు చేయకున్నా ఫ్లెక్సీనైనా కట్టాలి. దీన్ని ఏర్పాటు చేయటం వల్ల ఆ అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్లు కొనుగోలు చేసేవారికి వివరాలు తెలుస్తాయి. లేకుంటే కొనుగోలుదారులు మోసపోయే అవకాశం ఉంటుంది.



వివరాల బోర్డు లేకుండా నిర్మాణంలో ఉన్న భవనం

మచ్చుకు.. డివిజన్‌లోని ఎస్పీనగర్, లక్ష్మీనగర్, సాయినాథపురం, గాయత్రినగర్ ప్రాంతాల్లో అపార్ట్‌మెంట్ నిర్మాణాలు జరుగుతున్నాయి. వాటి వద్ద వివరాలు తెలిపే బోర్డులు లేవు. కొంత కాలంగా చాలా చోట్ల వాటిని ఏర్పాటు చేయకుండానే అనుమతికి మించి అదనపు అంతస్తులు వేసి భవనాలు నిర్మించి అమ్ముకుంటున్నారు. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో ఓ పేరున్న నిర్మాణ సంస్థ ఎక్కడ భవనం కట్టినా.. తీసుకున్న అనుమతులకు మించి ఒకటి, రెండు అదనపు అంతస్తులు వేయటం అలవాటుగా మారిందన్న ఆరోపణలు ఉన్నాయి.

జరిమానా విధిస్తాం..

– బాలశ్రీనివాస్, డీసీపీ, పట్టణ ప్రణాళిక విభాగం

బహుళ అంతస్తుల నిర్మాణాలు చేసేటప్పుడు వారు తీసుకున్న అనుమతుల వివరాలు తెలుపుతూ బోర్డులు ఏర్పాటు చేయాల్సిందే. అలా ఏర్పాటు చేయకుంటే చర్యలు తీసుకుంటాం. అపార్ట్‌మెంట్‌ను నిర్మించే బిల్డరు బోర్డు లేదా ఫ్లెక్సీ ఏర్పాటు చేయకుంటే పట్టణ ప్రణాళిక విభాగంలో ఫిర్యాదు చేయాలి.

HOLY MARY INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
ESTD.1994
UGC-AUTONOMOUS, Accredited by NAAC - A Grade
(Approved by AICTE, Recognized by UGC Under section 2(F) & 12(B), Affiliated to JNTUH)
Bogaram(V), Keesara(M), Medchal-Malkajgiri (Dist.), Hyderabad - 501301
website : www.hits.ac.in Contact : 9848 8899 61/62/63/64/65

SPOT ADMISSION NOTIFICATION FIRST YEAR
M TECH - TGPGECET - 2024

Interest and eligible candidates who have not taken admission any where as of now can apply to the principal for spot admission with original certificates on or before 30/10/2024. The Spot Admission will be conducted on 30/10/2024 at 11.00 AM. at our campus. Few seats are vacant in M. TECH. The Spot admission will be made as per the guidelines given by the convener, TGPGECET. Qualified Not Qualified \ Other State Students can apply for the Vacancy Position details are available in college website.
Sd/- Principal

HOLY MARY INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
ESTD.1994
(COLLEGE OF PHARMACY)
(Approved by AICTE, PCI, Affiliated to JNTUH)
Bogaram(V), Keesara(M), Medchal-Malkajgiri (Dist.), Hyderabad - 501301
website : www.hits.ac.in Contact : 9848 8899 61/62/63/64/65

SPOT ADMISSION NOTIFICATION FIRST YEAR
M.PHARMACY / PB TGPGECET - 2024

Interest and eligible candidates who have not taken admission any where as of now can apply to the principal for spot admission with original certificates on or before 30/10/2024. The Spot Admission will be conducted on 30/10/2024 at 11.00 AM. at our campus. Few seats are vacant in M. Pharmacy/PB. The Spot admission will be made as per the guidelines given by the convener, TGPGECET. Qualified Not Qualified \ Other State Students can apply for the Vacancy Position details are available in college website.
Sd/- Principal

HOLY TRINITY COLLEGE OF EDUCATION
(Approved by NCTE and Affiliated to Osmania University)
Bogaram (V), Keesara (M), Medchal Dist. 501301
EdCET CODE : HOLY www.hits.ac.in/9848889961/62/63/64/65

SPOT ADMISSION NOTIFICATION FOR B.Ed
The following candidates have not yet reported. If they failed to report to the college for admission on or before 25/10/2024 Their admission will be cancelled.

S.NO.	H.T.NO.	RANK	NAME	CATEGORY	METHODOLOGY
1	2425103042	11982	Dagar Rajnandini	SC	Biological Science
2	2426603130	20708	Jatoth Renuka	ST	Biological Science
3	2416008051	21851	Neerati Rithisha	BC-D	Biological Science
4	2415701012	22213	Poojala Bhavani	BC-D	Biological Science
5	2415112137	2062	Wankhade Rajkumar	BC-B	Mathematics
6	2415104059	23385	Bhukya Saritha	ST	Mathematics
7	2415102026	11298	Jogu Vasavi	BC-D	Physical Sciences
8	2415102617	935	Dharamoni Ramesh	BC-D	Social Studies
9	2415902128	26979	Kanchepogu Kavya	SC	Social Studies

The above vacancies 9 + Unfilled seats 23 = 32 seats will be filled through SPOT admissions as per the guidelines issued by the Convenor, TGEdCET-2024 on 29.10.2024 at college.
Sd/-Principal

(c) eenadu

ముషీరాబాద్

• ముషీరాబాద్ • అంబర్‌పేట

'రైతుల సమస్యలు పరిష్కరించండి'



మాట్లాడుతున్న సాగర్

గాంధీనగర్, న్యూస్‌టుడే: కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్ కోరారు. సోమవారం ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లోని ఆ సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వానాకాలం పంటల సీజన్ ముగిసినా రుణమాఫీ, రైతుభరోసా ఆచరణలో అమలు కాలేదన్నారు. రైతులు పంటల పెట్టుబడికి అప్పులు చేసి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. నేతలు అరిబండి ప్రసాదరావు, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరా మెరుగుపరచాలి

గాంధీనగర్, న్యూస్‌టుడే: చిక్కడపల్లి బాపూనగర్ పరిసర ప్రాంతాల్లో తాగునీటి సరఫరాను మెరుగుపరచాలని కార్పొరేటర్ పావని నారాయణగూడలో జలమండలి జీఎం రామకృష్ణను సోమవారం కోరారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. నీటి సమస్యను సాధ్యమైనంత తొందరగా పరిష్కరించాలని పేర్కొన్నారు. ఇప్పటికే పలుమార్లు అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లిన స్పందించకపోవడం విచారకరమన్నారు. కార్యక్రమంలో భాజపా సికింద్రాబాద్ పార్లమెంట్ సంయుక్త కన్వీనర్ వినయ్‌కుమార్, డీజీఎం కార్తీక్‌రెడ్డి, మేనేజర్ కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.


జలమండలి జీఎం రామకృష్ణకు సమస్య వివరిస్తున్న కార్పొరేటర్ పావని

గోల్నాకలో కూరగాయల ధరలు

తిలక్‌నగర్, న్యూస్‌టుడే: (సోమవారం నాటివి... కిలోకు రూపాయల్లో) టమాట 50, ఆలుగడ్డ 40, వంకాయ 40, బెండ 60, దొండ 45, దోసకాయ 40, కాకర 70, బీర 60, సొర 25, క్యాబేజి 35, క్యాప్సికం 60, బీన్స్ 90, చిక్కుడు 70, క్యారెట్ 45, బీట్‌రూట్ 45, ఉల్లిగడ్డ 40, పచ్చిమిర్చి 40, వెల్లుల్లి 350, అల్లం 80.

హత్యకు గురైన వృద్ధ దంపతుల అంత్యక్రియలు పూర్తి

విద్యానగర్: దారుణ హత్యకు గురైన వృద్ధ దంపతులు లింగారెడ్డి, ఊర్మిళాదేవి అంత్యక్రియలు సోమవారం అంబర్‌పేట హిందూ శ్మశాన వాటికలో పూర్తి అయ్యాయి. దంపతుల కుమార్తెలు అమెరికా నుంచి తెల్లవారు జామున సాయిబాబానగర్ కాలనీలోని నివాసానికి విచ్చేసిన అనంతరం అంత్యక్రియలు నిర్వహించారు. కుటుంబ సభ్యులతో పాటు బంధువులు, స్థానికులు పెద్ద ఎత్తున తరలి వచ్చి కడసారి వీడ్కోలు పలికారు. మృతదేహాలకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. భారాస డివిజన్ అధ్యక్షుడు చెంగలి చంద్రమోహన్ నివాళులర్పించారు.

వాణిజ్య భవనాలకూ నివాస పన్ను

● జీహెచ్ఎంసీకి రూ.కోట్లలో నష్టం ● గుర్తింపునకు కొనసాగుతున్న సర్వే

అంబర్‌పేట, న్యూస్‌టుడే: జీహెచ్ఎంసీ అంబర్‌పేట సర్కిల్ పరిధిలో వాణిజ్య భవనాలకు నివాస పన్ను చెల్లిస్తూ బల్దియా ఆదాయానికి గండి కొడుతున్న వారిని గుర్తించడానికి అధికారులు సర్వే చేపట్టారు. నివాసాలతో పోలిస్తే వాణిజ్య సముదాయాలకు ఎక్కువ పన్ను చెల్లించాల్సి ఉంటుంది. దీంతో కొందరు యజమానులు వాణిజ్య భవనాలకు కూడా నివాస పన్నును చెల్లిస్తూ జీహెచ్ఎంసీ ఆదాయానికి గండి కొడుతున్నారు.

సర్కిల్‌లో మొత్తం పన్ను చెల్లింపుదారులు	67 వేలు
వాణిజ్య భవనాల యజమానులు	10,800
నివాసాలు	56,200
గత ఏడాది ఆస్తి పన్ను వసూళ్లు	రూ.56 కోట్లు
ప్రస్తుత సంవత్సరం (ఇప్పటి వరకు)	రూ.35 కోట్లు


టాక్స్ ఇన్‌స్పెక్టర్, బిల్ కలెక్టర్లతో ఉప కమిషనర్ మారుతీదివాకర్

ఆయా డివిజన్లలో.. జీహెచ్ఎంసీ సర్కిల్, అంబర్‌పేట అసెంబ్లీ నియోజకవర్గంలోని కాచిగూడ, నల్లకుంట, గోల్నాక, అంబర్‌పేట, బాగ్అంబర్‌పేట డివిజన్లు, ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలోని హిమాయత్‌నగర్ డివిజన్లోని కాలనీలు, బస్తీలలో నివాసం ఉండే ఇళ్లు, భవనాలు, వాణిజ్య సముదాయాల జీహెచ్ఎంసీకి పన్నును చెల్లిస్తున్నారు.

ప్రాంతాలవారీగా... వాణిజ్య భవనాలకు నివాస పన్నును చెల్లిస్తూ జీహెచ్ఎంసీ ఆదాయానికి గండి కొడుతున్న వారిని గుర్తించడానికి ఆగస్టులో ప్రాంతాల వారిగా సర్వే మొదలైంది. అక్టోబరు చివరి నాటికి పూర్తి కానుంది. 10 మంది బిల్ కలెక్టర్లు, ఏడుగురు టాక్స్ ఇన్‌స్పెక్టర్లు సర్వేలో పాల్గొంటున్నారు. ప్రతి భవనం వద్దకు వెళ్లి దాన్ని వాణిజ్య అవసరాలు లేక నివాసానికి వినియోగిస్తున్నారా? ఏ పన్నును చెల్లిస్తున్నారు? అనే వివరాలను సేకరిస్తున్నారు. ఈ సర్వే పూర్తి అయితే జీహెచ్ఎంసీకి ఆదాయం మరింత పెరిగే అవకాశం ఉంది.

స్వచ్ఛందంగా ముందుకు రావాలి..

–మారుతీదివాకర్, ఉప కమిషనర్, జీహెచ్ఎంసీ అంబర్‌పేట సర్కిల్

వాణిజ్య సముదాయాలకు నివాస పన్నును చెల్లిస్తున్న యజమానులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వాణిజ్య పన్నును చెల్లించాలి. తద్వారా నగరాభివృద్ధికి సహకరించాలి.

పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

అంబర్‌పేట, న్యూస్‌టుడే: పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు అన్నారు. సోమవారం అంబర్‌పేట సీపీఎల్‌లోని సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో పోలీస్ అమరువీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా స్మారక స్తూపానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు తమ జీవితాలనే త్యాగం చేశారని గుర్తు చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లా, యాదాద్రి జోన్, ఇబ్రహీంపట్నం డివిజన్‌లోని అమరవీరుల కుటుంబాలతో మాట్లాడి ప్రగాఢ సానుభూతి తెలిపారు. డీసీపీలు రాజేశ్‌చంద్ర(యాదాద్రి), పద్మజ(మల్కాజ్‌గిరి), ప్రవీణ్‌కుమార్(ఎల్‌బీనగర్), ఇందిర(అడ్మిన్), కరుణాకర్(ఎస్‌బీ), అరవింద్‌బాబు(క్రైం), ఉషా విశ్వనాథ్(షీటీమ్స్), మనోహర్, శ్రీనివాసులు(ట్రాఫిక్), మురళీధర్(ఎస్ఓటీ), పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు భద్రారెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


అమరవీరుల స్తూపానికి సెల్యూట్ చేస్తున్న సీపీ సుధీర్‌బాబు

తెలుగు పద్యాన్ని పరిరక్షించుకోవాలి

గాంధీనగర్: తెలుగు పద్యాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని రాష్ట్ర రవాణాశాఖ పూర్వ కమిషనర్ సీఎల్ఎన్ గాంధీ అన్నారు. ఆరాధన కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పద్యనాటకోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి త్యాగరాయగానసభలో దుర్యోధనుని మయసభ, శయనదృశ్య నాటక ప్రదర్శన ప్రేక్షకరంజకంగా సాగింది. పురుషోత్తమాచార్యులు శ్రీకృష్ణుడిగా, ఎన్.రామారావు దుర్యోధనుడిగా, భాగిశాస్త్రి అర్జునుడిగా నటించారు. హనుమంతారావు, దైవజ్ఞశర్మ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

రాంనగర్, న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి సంజీవినిలా ఉపయోగపడుతుందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. సోమవారం రాంనగర్ డివిజన్‌కు చెందిన 11 మంది లబ్ధిదారులకు సుమారు రూ.4లక్షల విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు శంకర్ ముదిరాజ్, నాయకులు ప్రభాకర్, మురళి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.


చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

మురుగు రహిత నగరమే లక్ష్యం

బాగ్‌లింగంపల్లి, న్యూస్‌టుడే: మురుగు ప్రవాహ రహితంగా నగరాన్ని తీర్చిదిద్దాలని జలమండలి ఈడీ మయాంక్ మిట్టల్ అధికారులను ఆదేశించారు. సోమవారం బాగ్‌లింగంపల్లి లోని హనుమాన్ ఆలయ సమీపంలో ఆయన మ్యాన్‌హోళ్ల పూడిక తీతను ఎండీ అశోక్‌రెడ్డితో కలిసి పరిశీలించి సిబ్బంది పనితీరును అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మురుగు నివారణ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు చేపట్టామన్నారు. ప్రక్రియను 90 రోజుల్లో పూర్తి చేసేందుకు దృష్టిసారించామన్నారు. తాగునీటి వినియోగదారులు తప్పనిసరిగా ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతను నిర్మించుకోవాలని సూచించారు. ఈ నెలాఖరు వరకు నీటి బకాయిలు ఉన్న వారికి వన్‌టైం సెటిల్‌మెంట్ పథకం కింద రాయితీ ఇస్తామన్నారు. పన్నులను సకాలంలో చెల్లించాలన్నారు. జలమండలి జీఎం రామకృష్ణ, డీజీఎం మోహన్, మేనేజరు జీవనజ్యోతి పాల్గొన్నారు.


జలమండలి మ్యాప్ పరిశీలిస్తున్న మయాంక్ మిట్టల్, మేనేజరు జీవనజ్యోతి

సదర్ వేడుకలు జయప్రదం చేయండి

రాంనగర్, న్యూస్‌టుడే: ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద ఈనెల 27న ఉదయం 11 గంటలకు 'సదర్ సమ్మేళనం' నిర్వహించనున్నట్లు రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్ తెలిపారు. సోమవారం ఇందిరాపార్కు కూడలి, ఎన్టీఆర్ స్టేడియంను ఆయన అధికారులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. ఆదివారం నిర్వహించనున్న సమ్మేళనానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ప్రజాప్రతినిధులతో పాటు అఖిలేష్ యాదవ్, తేజస్వీ యాదవ్ తదితరులు పాల్గొంటున్నారని తెలిపారు. దీపావళి సదర్ వేడుకలకు పార్టీలకతీతంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


ఏర్పాట్లు పరిశీలిస్తున్న రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, అరవింద్‌కుమార్

శ్మశానవాటిక అభివృద్ధికి చర్యలు

ముషీరాబాద్: ముషీరాబాద్ డివిజన్ బాపూజీనగర్ శ్మశానవాటిక అభివృద్ధి, రోడ్డుపై నిలుపుతున్న స్వచ్ఛ ఆటోల పార్కింగ్ సమస్యలను తక్షణం పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కార్పొరేటర్ సుప్రియగౌడ్ కోరారు. ఈ మేరకు సోమవారం జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ రవికిరణ్, జీహెచ్ఎంసీ ఉన్నతాధికారి పద్మప్రియలను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ముషీరాబాద్‌లో కార్పొరేటర్ మాట్లాడారు. బాపూజీనగర్‌లోని శ్మశానవాటికలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని పలుమార్లు అధికారులకు విజ్ఞప్తి చేశామన్నారు. భాజపా నేత నవీన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మహా మనిషి లఘుచిత్రానికి జాతీయ పురస్కారం

బాగ్‌లింగంపల్లి, న్యూస్‌టుడే: చిన్న సినిమా గొప్ప సందేశం ఇచ్చిందని వక్తలు పేర్కొన్నారు. సోమవారం సుందరయ్య కళానిలయంలో దాశరథి ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించిన ఏఎస్‌రావు బయోపిక్ మహా మనిషి45 లఘుచిత్రానికి జాతీయ పురస్కారం లభించిన నేపథ్యంలో దాశరథి ఆర్ట్స్ థియేటర్ నిర్వాహకులు సమావేశం నిర్వహించారు. యాదగిరిరావు, జయప్రకాశ్, శ్రీమన్ననారాయణ, బీడీఎల్ సత్యనారాయణ, భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. మహామనిషి లఘు చిత్రం ఇండియన్ ఫిల్మ్ మేకర్స్ అసోసియేషన్ ఒడిశా ఫిలింఫేర్ అవార్డును జాతీయ స్థాయిలో అందుకుందన్నారు. దాశరథి ఆర్ట్స్ ఆధ్వర్యంలో 200 లఘుచిత్రాలు తీసినట్లు తెలిపారు.


పురస్కారం చూపుతున్న యాదగిరిరావు తదితరులు

నిధులు మంజూరు చేయాలని వినతి

అంబర్‌పేట, న్యూస్‌టుడే: అభివృద్ధి పనులకు నిధులను మంజూరు చేయాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కోరారు. జీహెచ్ఎంసీ నూతన కమిషనర్ కె.ఇలంబర్తిని సోమవారం ఆయన కార్యాలయంలో కలిసి అభినందనలు తెలియజేసి అభివృద్ధి పనుల జాబితాను అందజేశారు. డివిజన్ల వారిగా నూతన రహదారుల నిర్మాణం, మరమ్మత్తులు తదితర పెండింగ్ పనులు త్వరిత గతిన పూర్తయ్యేలా చూడాలని పేర్కొన్నారు.


జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తికి పనుల జాబితా అందజేస్తున్న ఎమ్మెల్యే వెంకటేష్

చెక్కుల అందజేత...

గోల్నాక, న్యూస్‌టుడే: ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పిలుపునిచ్చారు. సోమవారం తులసీనగర్ కాలనీలోని క్యాంపు కార్యాలయం ఆవరణలో అన్నపూర్ణనగర్‌కు చెందిన శాంతిప్రియ, కమలానగర్‌కు చెందిన రామారావు, వెంకటేశ్వరనగర్‌కు చెందిన యాదగిరి, తిలక్‌నగర్‌కు చెందిన నవీన్, నల్లకుంటకు చెందిన సంధ్యారాణి, ప్రేమ్‌నగర్‌కు చెందిన సత్తిరెడ్డి, కాచిగూడకు చెందిన అర్జున్‌రావు, సాయికిరణ్, ఇంద్రమణి, న్యూపటేల్‌నగర్‌కు చెందిన నఫీసున్నిసాబేగంలకు సీఆర్ఎంఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.

సుప్రీం కోర్టు తీర్పు అమలుకు డిమాండ్

రాంనగర్, న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును యథాతథంగా అమలు చేయాలని ఎస్సీ 52 మోస్ట్ బ్యాక్‌వార్డ్ షెడ్యూల్డ్ క్యాస్ట్(ఎంబీఎస్‌సీ) కులాల హక్కుల పోరాట సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు బైరి వెంకటేశం డిమాండ్ చేశారు. ఎస్సీ 57 ఎంబీఎస్సీ కులాల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో సోమవారం నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వెంకటేశం మాట్లాడుతూ.. 2011 జనాభా లెక్కల ప్రకారం కాకుండా ఎస్సీ కులాల జన గణన తర్వాత ప్రస్తుత జనాభా లెక్కల ఆధారంగా ఎస్సీ వర్గీకరణ చేయాలన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చి హామీ మేరకు ఎస్సీ ఉప కులాల కార్పొరేషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. దళితులందరికీ కుల ధ్రువీకరణ పత్రాలను ఒకే అధికారి ద్వారా ఇవ్వాలన్నారు. ఎస్సీ ఉపకులాల నిరుద్యోగులకు 70 శాతం సబ్సిడీతో బ్యాంక్ రుణాలు ఇవ్వాలన్నారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో తగిన ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. నవంబర్ ఒకటో తేదీలోపు ప్రభుత్వం స్పందించి కార్పొరేషన్ ఏర్పాటుపై సంప్రదింపులు చేయకపోతే నవంబర్ 9న అన్ని తహసీల్దార్ కార్యాలయాలను, నవంబర్ 24న ఎమ్మెల్యే ఇళ్లను, డిసెంబర్ 14 అసెంబ్లీ ముట్టడి చేస్తామని పిలుపునిచ్చారు. సమితి రాష్ట్ర నాయకుడు నీరకొండ బుచ్చన్న, టీఎన్ స్వామి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బైరి వెంకటేశం

ఐఏఎస్, ఐపీఎస్‌లు ప్రజలతో మమేకమవ్వాలి

నల్లకుంట: రాష్ట్రంలోని ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు గ్రామీణ ప్రాంతాల్లో తిరుగుతూ ప్రజలతో మమేకం అయినప్పుడే సమస్యలు పరిష్కారమవుతాయని బహుజన్ లెఫ్ట్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు దండి వెంకట్ అన్నారు. సోమవారం నల్లకుంటలోని ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మాట్లాడుతూ.. ఐఏఎస్ అధికారులు ప్రతి గ్రామ పంచాయితీకి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న నిధులు, జరుగుతున్న అభివృద్ధిపై సమగ్రాభివృద్ధి రిపోర్టును ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీస్‌స్టేషన్లలో నమోదవుతున్న కేసుల వివరాలు ఎప్పటికప్పుడు పరిశీలించి బాధితులు కోర్టు చుట్టూ తిరిగే పరిస్థితి రాకుండా లోక్ అదాలత్‌లో కేసు పరిష్కారంపై విస్తృత ప్రచారం చేయాలని పేర్కొన్నారు. పోలీస్‌స్టేషన్లంటే భయపెట్టేవి కాకుండా భరోసా కల్పించేలా ఐపీఎస్ అధికారులు ప్రజల్లో అవగాహన చేపట్టాలని కోరారు. నల్ల సూర్యప్రకాష్, సాదు మాల్యాద్రి, మారోజు సునీల్‌కుమార్ పాల్గొన్నారు.



సమావేశంలో సూర్యప్రకాష్ తదితరులు

సైబర్ నేరాల నియంత్రణకు కృషి

అంబర్‌పేట: సైబర్ నేరాల నియంత్రణకు కృషి చేస్తున్నట్లు సైబర్ డిటెక్టివ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ (సీడీటీఐ) డైరెక్టర్, కేంద్ర హోంశాఖ బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్, డెవలప్‌మెంట్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(డీజీపీ) రాజశేఖర ఎన్ తెలిపారు. సైబర్ నేరాల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సోమవారం అంబర్‌పేట సైటెక్ సైబర్ సెక్యూరిటీ డిజిటల్ ఫోరెన్సిక్ ల్యాబ్ ప్రారంభానికి ఆయన హాజరై మాట్లాడారు. ఆయా నేర ఘటనల్లో ఆధారాల సేకరణ, నిందితుల గుర్తింపులో ఫోరెన్సిక్ ల్యాబ్ పాత్ర కీలకమైందని పేర్కొన్నారు. సైబర్ సెక్యూరిటీలో శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ధ్రువపత్రాలు ప్రదానం చేశారు. విశ్రాంత డీఎస్పీ వేణుగోపాల్, సైటెక్ వ్యవస్థాపక సీఈవో సందీప్ మొదల్కర్, మేనేజర్ ప్రశాంత్, సుబ్బారావు పాల్గొన్నారు.


ధ్రువపత్రాలు అందజేస్తున్న డీజీపీ రాజశేఖర ఎన్

బీసీల కులగణనపై గవర్నర్‌కు విజ్ఞప్తి

బాగ్‌లింగంపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో బీసీల కులగణన సత్వరమే పూర్తి చేయాలని, నిరుద్యోగులకు న్యాయం చేసేందుకు జీవో29ను రద్దు చేయాలని కోరుతూ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను పలు బీసీ సంఘాల ముఖ్య నేతలు సోమవారం రాజ్‌భవన్‌లో కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం బీసీ సంఘం రాష్ట్ర ప్రతినిధి, కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ ఛైర్మన్ బాలగౌని బాలరాజుగౌడ్ చిక్కడపల్లిలో మాట్లాడుతూ.. తమ సమస్యలను గవర్నర్‌కు విన్నవించామన్నారు. సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. తాడి కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ రవికుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


జిష్ణుదేవ్‌వర్మకు వినతిపత్రం అందజేస్తున్న రవికుమార్‌గౌడ్, చిత్రంలో బాలరాజుగౌడ్

డీడీ రెనోవాలో అరుదైన శస్త్ర చికిత్స

నల్లకుంట, న్యూస్‌టుడే: లక్షల్లో ఒకరికి వచ్చే 'సూడోమైక్సోమా పెరిటో' అనే అరుదైన వ్యాధికి విద్యానగర్‌లోని దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ రెనోవా క్యాన్సర్ ఆసుపత్రిలో విజయవంతంగా శస్త్ర చికిత్స చేశారు. దానికి సంబంధించిన వివరాలను విద్యానగర్‌లోని ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్, ప్రముఖ సీనియర్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డా.యు.ఆజాద్ చంద్రశేఖర్ సోమవారం వెల్లడించారు. ఖమ్మం జిల్లా ముదిగొండ గ్రామానికి చెందిన నాయిని లలిత(52) నాలుగు నెలలుగా కడుపు ఉబ్బరం, ఆయాసం, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం తదితర సమస్యలతో బాధపడుతున్నారు. చికిత్స కోసం కుటుంబ సభ్యులు వివిధ ఆసుపత్రుల్లో వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించగా ఆమెకు 'సూడోమైక్సోమా పెరిటో' అనే అరుదైన వ్యాధితో బాధపడుతున్నట్లు తేలింది. శస్త్ర చికిత్స తప్పనిసరి కావడంతో విద్యానగర్‌లోని డీడీ రెనోవా క్యాన్సర్ ఆసుపత్రిని సంప్రదించారు. అనంతరం ఆమెకు వివిధ పరీక్షలు నిర్వహించారు. వారం రోజుల క్రితం సుమారు 12 గంటల పాటు శ్రమించి శస్త్ర చికిత్స విజయవంతం చేసినట్లు డాక్టరు వివరించారు. ఈ వ్యాధికి శస్త్ర చికిత్స చేయడానికి మరో పదికి పైగా సర్జరీలు చేయాల్సి వచ్చిందని వివరించారు. కేవలం వారం రోజుల్లోనే ఆమె కోలుకోగా.. ఇంటికి పంపించినట్లు తెలిపారు. రెనోవా గ్రూప్ అధినేత రవీంద్రనాథ్ గరగ, వైద్యులు సమంత్, రవికుమార్‌రెడ్డి, ఉల్లాస్, రాకేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


విద్యానగర్‌లోని ఆసుపత్రిలో రోగితో వైద్య బృందం

'ఏడాది కావొస్తున్నా ఆర్టీసీ విలీనమేది'

బాగ్‌లింగంపల్లి: హామీ ఇచ్చి ఏడాది కావస్తున్నా ఇప్పటికీ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయలేదని సత్వరమే ఆ ప్రక్రియను పూర్తి చేయాలని టీజీ ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సోమవారం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యాలయంలో ఆర్టీసీ ఐకాస సమావేశం జరిగింది. ఐకాస రాష్ట్ర ఛైర్మన్ ఈదురు వెంకన్న మాట్లాడుతూ.. ఎన్నికల ముందు సీఎం రేవంత్‌రెడ్డి అధికారం చేపట్టిన వెంటనే కార్మిక గుర్తింపు సంఘాలను పునరుద్ధరిస్తామని అమలు చేయలేదని పేర్కొన్నారు. 2021 నుంచి చెల్లించాల్సిన పీఆర్‌సీని విడుదల చేయలేదన్నారు. ఐకాస వైస్ ఛైర్మన్ ఎం.థామస్ రెడ్డి మాట్లాడుతూ.. ఆర్టీసీ కార్మికుల డిమాండ్ల సాధనకు నవంబరు 5న అన్ని జిల్లా కలెక్టర్లకు వినతిపత్రాలను అందజేస్తామన్నారు. డిసెంబరు 5న చలో సచివాలయం చేపడతామని తెలిపారు. సమావేశంలో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు బాబు, ఐకాస కన్వీనర్లు కమలాకర్‌గౌడ్, మౌలానా, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

ముషీరాబాద్	8008573400
రాంనగర్	8008573395
అంబర్‌పేట	8008573390
నల్లకుంట	8008573389

రాంనగర్, నల్లకుంట, న్యూస్‌టుడే:

? సాగర్ లాల్ ఆసుపత్రి వద్ద మ్యాన్‌హోల్ పొంగిపొర్లుతోంది.
–రవికుమార్, ముషీరాబాద్

✓ సిబ్బందిని పంపించి సమస్య పరిష్కరిస్తాం.
– శివసాయి, జలమండలి మేనేజర్ చిలకలగూడ

? పాత నల్లకుంటలోని రామాలయం సమీపం రోడ్డు మధ్యలో కంకరతేలి గుంతగా మారింది. – మధు, పాతనల్లకుంట

✓ రోడ్డును పరిశీలించి మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటాం. –నరేందర్, వర్క్ ఇన్‌స్పెక్టర్, జీహెచ్ఎంసీ

చిక్కడపల్లి ఇన్‌స్పెక్టర్‌గా బానోతు రాజు నాయక్

రాంనగర్, న్యూస్‌టుడే: చిక్కడపల్లి ఇన్‌స్పెక్టర్‌గా బానోతు రాజు నాయక్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. 2009 బ్యాచ్‌కి చెందిన ఆయన సీఐగా నగరంలోని సైఫాబాద్, నాంపల్లి ఠాణాల్లో పనిచేశారు. మధ్య మండలం టాస్క్‌ఫోర్స్‌లో పనిచేస్తూ చిక్కడపల్లి ఠాణాకు బదిలీపై వచ్చారు. ప్రజల సహకారంతో నేరాలను పూర్తి స్థాయిలో అదుపు చేయగలుగుతామని ఆయన తెలిపారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎ.సీతయ్యను ఎస్బీకి బదిలీ చేస్తూ మూడు రోజుల క్రితం నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే.

ద్విచక్ర వాహనాలు చోరీ.. యువకుడి అరెస్ట్

కాచిగూడ: ద్విచక్ర వాహనాల చోరీ చేస్తున్న యువకుడిని కాచిగూడ పోలీసులు అరెస్ట్ చేశారు. ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్, క్రైం ఎస్సై సురేష్ కథనం ప్రకారం.. వేణు(26) పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలను చోరీ చేస్తున్నాడు. సోమవారం అతన్ని అదుపులోకి తీసుకున్నారు. అతని నుంచి నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని యువకుడిని రిమాండ్‌కు తరలించారు.

మురుగు నివారణకు పటిష్ఠ చర్యలు

ముషీరాబాద్, న్యూస్‌టుడే: భోలక్‌పూర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో సోమవారం జలమండలి ఉన్నతాధికారులు పర్యటించారు. డివిజన్‌లోని ఇందిరానగర్‌లో డ్రైనేజీ లీకేజీ నివారణకు ముందస్తుగా చేపడుతున్న పూడికతీత పనులను పరిశీలించారు. మురుగు నివారణ, ఇంకుడు గుంతల నిర్మాణం, మెరుగైన తాగునీటి సరఫరాకు పటిష్ఠ చర్యలు చేపట్టాలని జలమండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మయాంక్ మిట్టల్ అధికారులకు సూచించారు. మ్యాన్‌హోళ్ల మూతలు తెరిచి వాటిలో చెత్తచెదారం, వ్యర్థాలను పారబోస్తున్న వారిని గుర్తించి హెచ్చరిక నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. నగర వ్యాప్తంగా మురుగు నివారణ, ఇంకుడు గుంతల నిర్మాణానికి జలమండలి 90 రోజుల ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు వివరించారు. ఇందులో భాగంగా రోజూ దాదాపు 150మీటర్ల డ్రైనేజీ పైపులైన్లు, మ్యాన్‌హోళ్లల్లో పూడిక తొలగింపు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. డైరెక్టర్ ఆపరేషన్స్ విజయ్‌కుమార్, సీజీఎం ప్రభు, జలమండలి బోట్స్ క్లబ్ సెక్షన్ డీజీఎం కార్తిక్‌రెడ్డి, మేనేజర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.


పూడికతీత పనుల్ని పరిశీలిస్తున్న జలమండలి ఉన్నతాధికారులు

'కార్పొరేట్ కళాశాలలపై చర్యలు తీసుకోండి'

నల్లకుంట: విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమవుతున్న కార్పొరేట్ కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లపల్లి అంజి డిమాండ్ చేశారు. సోమవారం విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో ఆయన మాట్లాడుతూ.. బాచుపల్లిలోని ఓ కార్పొరేట్ జూనియర్ కళాశాలలో విద్యార్థిని ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకోవడం దారుణమన్నారు. అందుకు కారణమైన యాజమాన్యం, అధ్యాపకులపై చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులను, తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేసే విద్యా సంస్థలను నియంత్రించేందుకు హైడ్రా వంటి శాఖ రావాలని తెలిపారు. కొన్ని కార్పొరేట్ విద్యా సంస్థలు ఫీజుల రూపంలో పేద, మధ్య తరగతి ప్రజల రక్తాన్ని తాగుతున్నాయని మండిపడ్డారు. అలాంటి విద్యా సంస్థలను గుర్తించి వాటి గుర్తింపును వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాయకులు మణికంఠ, ఆంజనేయులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జిల్లపల్లి అంజి

రోడ్డుపై మురుగు... శుభ్రత కనుమరుగు


నల్లకుంట డివిజన్ పాతనల్లకుంటలోని మూన్ కేఫ్ సమీపంలో కొన్ని నెలలుగా రోడ్డుపై మురుగు తిష్ఠ వేసింది. దీంతో పరిసరాల్లో దుర్గంధం వ్యాపిస్తోంది. రోడ్డు మధ్యలో మురుగు ఉండటంతో రాకపోకలకు వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. దోమలతో రోగాలబారిన పడాల్సి వస్తోందని స్థానికులు వాపోయారు. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని తెలిపారు.
–న్యూస్‌టుడే, నల్లకుంట

రైలు ఢీకొని వ్యక్తి మృతి

కాచిగూడ, న్యూస్‌టుడే: రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప, హెడ్‌కానిస్టేబుల్ చిన్నా నాయక్ కథనం ప్రకారం. 32-35 ఏళ్లుండే గుర్తుతెలియని వ్యక్తి సోమవారం ఉందానగర్-జుక్కల్ స్టేషన్ల మధ్య పట్టాలను దాటుతుండగా రైలు ఢీకొట్టడంతో మృతి చెందాడు.

నాలాలో మృతదేహం లభ్యం

కాచిగూడ: హుస్సేన్‌సాగర్ నాలాలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని కాచిగూడ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్, ఎస్సై సురేష్ కథనం ప్రకారం... గుర్తుతెలియని వ్యక్తి (45) మృతదేహాన్ని బర్కత్‌పుర రత్నానగర్ వద్ద హుస్సేన్‌సాగర్ నాలాలో సోమవారం స్వాధీనం చేసుకుని ఉస్మానియా మార్చురీకి తరలించామని తెలిపారు.

(c) eenadu

ఉప్పల్

• ఉప్పల్ • మేడ్చల్

ఆర్టీసీ బస్టాండ్

మేడ్చల్, న్యూస్‌టుడే
- ఆదాయంలో మిన్న.. వసతుల కల్పనలో సున్నా
- మేడ్చల్ ప్రయాణ ప్రాంగణం దుస్థితి.

మేడ్చల్, న్యూస్‌టుడే: మేడ్చల్ ఆర్టీసి బస్టాండ్ సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతోంది. రోజుకు 24 లక్షల ఆదాయం ఉన్నా.. యాజమాన్యం నిర్లక్ష్యంతో వసతులు లేక ప్రయాణికులకు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. మూత్రశాలలు సరిగా లేవు. మంచినీటి సౌకర్యం కల్పించలేదు. రాత్రివేళ పోకిరీల బెడద ఉన్నా పట్టించుకోవడం లేదు. మహిళా ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతున్నారు. పరిసరాలు ఎక్కడా శుభ్రంగా లేవు.


పరిసరాలు అపరిశుభ్రంగా...

త్వరలోనే పరిశుభ్రంగా మారుస్తాం. సుధాకర్ డిపో మేనేజర్ మేడ్చల్


కుర్చీలు లేక పునాది దిమ్మలపై కూర్చున్న విద్యార్థులు



నిరుపయోగంగా మంచినీటి యంత్రం

డిపో పైభాగం నుంచి వచ్చే మురుగుతో సమస్య ఉంది ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. రోజూ క్యాన్‌ల ద్వారా మంచినీరు ఏర్పాటు చేస్తున్నాం, మూత్రశాలలు సరిపోవడం లేదు మరికొన్ని కడుతున్నాం. ప్రాంగణం వెనక ముళ్లపొదలు తీసేందుకు టెండర్లు ఆహ్వానించాం. పరిష్కారం అవుతుంది.

ఘనంగా కల్పవృక్ష వాహనోత్సవం


భక్తుల కోలాటం మధ్య ఊరేగుతున్న శ్రీవారు

నాచారం, న్యూస్‌టుడే: హెచ్‌ఎంటీనగర్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయం షోడశ వార్షిక బ్రహ్మోత్సవాలు నేత్రపర్వంగా కొనసాగుతున్నాయి. సోమవారం ఆలయ మాడవీధులు, కాలనీ పురవీధుల్లో మంగళవాయిద్యాలు, గోవింద నామస్మరణతో శ్రీవారి కల్పవృక్ష వాహనోత్సవం, సింహవాహనోత్సవం, అమ్మవార్ల హంస వాహనోత్సవ ఊరేగింపు భక్తి పారవశ్యంగా సాగింది. ఇంటి వాకిళ్లకు వచ్చిన తిరుమలేశునికి... ముత్యాల ముగ్గులు, గంగా జలంతో స్వాగత పలికి..తులసీ మాలలు వేసి భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు.

గ్రూప్‌-1 అభ్యర్థులకు సాయం..!


పెట్రోలింగ్ వాహనంలో గీతాంజలి కళాశాలలోని కేంద్రానికి అభ్యర్థిని తీసుకొస్తున్న పోలీసులు

కీసర, న్యూస్‌టుడే: గ్రూప్‌-1 పరీక్షలకు చివరి సమయంలో హాజరయ్యే అభ్యర్థులకు కీసర పోలీసులు ప్రత్యేకంగా వాహనం ఏర్పాటు చేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. దీర్ఘాలలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో గ్రూప్‌-1 పరీక్ష కేంద్రం ఏర్పాటు చేశారు. ప్రధాన చౌరస్తా నుంచి కిలో మీటరు దూరంలో కళాశాలకు నేరుగా వెళ్లాలంటే సరైన బస్సు సౌకర్యం లేదు. కీసర సీఐ వెంకటయ్య చౌరస్తాలో పోలీసు పెట్రోలింగ్ వాహనం ఏర్పాటు చేశారు. పోలీసులు ఏర్పాటు చేసిన వాహనాన్ని కొంత మంది అభ్యర్థులు వినియోగించుకున్నారు.

వలసల రాజ్యం..!

- మారిన కుటుంబాల సంఖ్య
- కుటుంబ డిజిటల్ కార్డు సర్వేలో వెల్లడి

ఉప్పల్, కాప్రా, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కుటుంబ డిజిటల్ కార్డు సర్వేలో అనేక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఒక రాష్ట్రం..ఒక కార్డు విధానాన్ని రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేసే దిశగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగానే ఈనెల మొదటి వారంలో సర్వే చేపట్టారు. రానున్న కాలంలో అన్ని రకాల సంక్షేమ పథకాలకు డిజిటల్ కార్డును ప్రామాణికంగా తీసుకోనున్నారు. ఉప్పల్ నియోజకవర్గంలోని కాప్రా సర్కిల్, మల్లాపూర్ డివిజన్‌లోని భవానీనగర్‌ను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి పూర్తి చేసిన సర్వేలో అనేక అంశాలు వెలుగులోకి వచ్చాయి. గ్రామాల నుంచి పట్టణాలకే కాదు.. పట్టణాల నుంచి వలసలు జరుగుతున్నాయనే విషయం తేటతెల్లమైంది.

వేగంగా సాగిన సర్వే..: పైలట్ ప్రాజెక్టు కింద ఎంపికైన భవానీనగర్‌లో 1031 కుటుంబాలను సర్వే చేసేందుకు 4 బృందాలను ఏర్పాటు చేశారు. ప్రతి బృందంలో ముగ్గురు చొప్పున 12 మంది ఈ సర్వేను చేశారు.



పదేళ్లలో ఎంత మార్పు..: అధికారుల వద్ద ఉన్న వివరాల ప్రకారం భవానీనగర్‌లో 1031 కుటుంబాలున్నాయి. ఈ డేటా సుమారు పదేళ్ల నాటిది. ఈ డేటా ప్రకారమే అధికారులు చేసిన సర్వేలో ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. జాబితా ప్రకారం 1031 కుటుంబాలు ఉండగా ఈ సర్వేలో కేవలం 40 కుటుంబాలు మాత్రమే స్థానికంగా ఉన్నాయి. ఇవి కాకుండా కొత్తగా మరో 582 కుటుంబాలను గుర్తించారు. కొత్త, పాత మొత్తం కుటుంబాలు కేవలం 622 మందే ఉన్నారు. మిగతా వాళ్లు డేటాలో ఉన్న చిరునామాలో కాదు, చివరకు ఆ కాలనీలో కూడా లేరనే విషయం సర్వేలో స్పష్టమైంది.

కుటుంబ పెద్దగా మహిళనే..: కుటుంబ డిజిటల్ కార్డులో మహిళనే కుటుంబ పెద్దగా గుర్తించడం జరిగింది. కుటుంబ పెద్దగా మహిళలను గుర్తిస్తూ సర్వేను ముగించారు. హెల్త్ ప్రొఫైల్ కూడా నమోదు చేశారు. కుటుంబ డిజిటల్ కార్డులో ప్రభుత్వానికి సంబంధించిన 30 శాఖల సమాచారం ఉంటుంది. ఒక్క క్లిక్‌తో 30 అంశాల సమాచారం అంతా వచ్చే విధంగా రూపొందించనున్నారు. ప్రతి కుటుంబానికి ఈ కార్డు రక్షణ కవచంలా ఉండేలా తీర్చిదిద్దనున్నారు. ఆహార భద్రత కార్డు(రేషన్ కార్డు), ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇతర సంక్షేమ పథకాలన్నింటికీ ఈ కార్డునే ప్రామాణికంగా తీసుకోనున్నారు.

నియోజకవర్గం:	సర్కిల్:	డివిజన్:	కాలనీ:	డేటా ప్రకారం	మిగిలిన వారు..	కొత్తగా ..
ఉప్పల్	కాప్రా	మల్లాపూర్	భవానీనగర్	కుటుంబాల సంఖ్య: 1031	గుర్తించిన సంఖ్య:40	గుర్తించిన సంఖ్య:582

ప్రశాంతంగా గ్రూప్‌-1 మెయిన్ పరీక్షలు ప్రారంభం

న్యూస్‌టుడే, బృందం: ఉత్కంఠత నడుమ గ్రూప్‌-1 మెయిన్ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు.. ఈనెల 27 వరకు జరగనున్నాయి. సోమవారం జిల్లా పరిధిలోని 27 కేంద్రాల్లో పరీక్షలు మొదలయ్యాయి. ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు, పోలీసులు జాగ్రత్తలు తీసుకున్నారు.


రామంతాపూర్‌లో పరీక్ష కేంద్రానికి వస్తున్న అభ్యర్థులు


పోచారం రాణా పరిధి చౌదరిగూడలో...


అభ్యర్థులతో ఏనుగు సుదర్శన్‌రెడ్డి


సూచనలు చేస్తున్న సీపీ సుధీర్‌బాబు


పరీక్ష కేంద్రంలోకి వెళ్తున్న తల్లిని చూసి ఏడుస్తున్న చిన్నారి


రామంతాపూర్ వాగ్దేవి కళాశాల వద్ద బారులు తీరిన అభ్యర్థులు


హాల్‌టికెట్ నంబర్లను చూస్తూ...


హితం కళాశాలలో...


పరీక్ష బాగా రాయాలని కుమార్తెను ముద్దాడుతున్న తండ్రి


పరీక్ష కేంద్రం వద్ద బంగారు ఆభరణాలను తీస్తున్న యువతి

రామంతాపూర్ పరీక్ష కేంద్రం వద్ద చంటిపాపతో కుంటున్న అభ్యర్థిని

ఏనుగు సంగీతారెడ్డి ట్రస్ట్ చేయూత

గ్రూప్‌-1 ప్రధాన పరీక్షలకు వివిధ ప్రాంతాల నుంచి ఘట్‌కేసర్ పోలీసు స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలకు వచ్చారు. వారికి ఏనుగు సంగీతారెడ్డి ట్రస్ట్ చేయూత అందిస్తోంది. ట్రస్ట్ వ్యవస్థాపకుడు ఏనుగు సుదర్శన్‌రెడ్డి అవుషాపూర్‌లో అభ్యర్థులకు ఉచితంగా వసతి, భోజనం ఏర్పాటు చేయించారు.

హకీంపేట చేరిన సీఎం కప్ టార్చ్ ర్యాలీ



హకీంపేట క్రీడా పాఠశాలలో సీఎం కప్ కాగడాను చూపుతున్న స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఛైర్మన్ శివసేనారెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో సీఎం కప్ టార్చ్ ర్యాలీ జిల్లాలోని తూంకుంట పుర పాలికలోకి సోమవారం ప్రవేశించింది. ఈర్యాలీకి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఛైర్మన్ శివసేనారెడ్డి ముఖ్యఅతిథిగా వచ్చి స్వాగతం పలికారు. 450 మంది విద్యార్థులు, సిబ్బంది పాల్గొని హకీంపేట క్రీడా పాఠశాల వరకు ర్యాలీ నిర్వహించారు.

వినతులు తీసుకొని.. పరిష్కారానికి సూచించి

ప్రజావాణికి 55 ఫిర్యాదులు

మేడ్చల్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: మేడ్చల్ కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజావాణికి 55 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, లాఅఫీసర్ చంద్రావతి, డిప్యూటీ కలెక్టర్ సైదులుతో కలిసి ఈ అర్జీలను స్వీకరించారు. వచ్చిన ఫిర్యాదుల్లో ప్రధానంగా రెండు పడక గదులు, ధరణి భూసమస్యలు, పింఛన్లు ఇవ్వాలని కోరుతూ వినతులు ఇచ్చారు. డీఆర్వో హరిప్రియ మాట్లాడుతూ.. సమస్యలపై ప్రజలు వచ్చిన ప్రతి అర్జీకి సంబంధిత అధికారులు పరిష్కారం చూపేలా శ్రద్ధ చూపాలని ఆదేశించారు. ఫిర్యాదులపై అధికారులు చేపట్టిన వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేసి పెండింగ్‌లో పెట్టకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

రెండు సార్లు ఫిర్యాదు చేసినా మార్పులేదు.:
దాసరి కిషన్, లాల్‌గడిమలక్‌పేట, శామీర్‌పేట



ప్రభుత్వ కార్యాలయం కనిపించకుండా శామీర్‌పేట మండల పరిషత్ ప్రభుత్వ స్థలంలో కొంతమంది ప్రకటన బోర్డులను పెడుతున్నారు. ప్రజావాణిలో రెండు సార్లు ఫిర్యాదు చేసినా మార్పులేదు.

20 దరఖాస్తులు

పీర్జాదిగూడ(బోడుప్పల్): పీర్జాదిగూడ నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో 15 దరఖాస్తులు అందాయి. మేయర్ అమర్‌సింగ్, డిప్యూటీ మేయర్ కుర్రశివకుమార్‌గౌడ్, అధికారులు పాల్గొన్నారు. పీఎంసీ మాజీ మేయర్‌పై విచారణ చేపట్టాలని స్థానికులు మేయర్‌కు ఫిర్యాదు చేశారు. బోడుప్పల్‌లో 5 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.


ఫిర్యాదులు స్వీకరిస్తున్న డీఆర్వో హరిప్రియ, చంద్రావతి

రెండు పడక గదుల ఇల్లు ఇవ్వటం లేదు:
లావణ్య, వెంకటాపురం, ఘట్‌కేసర్



భర్త చనిపోయి 14ఏళ్లుగా అద్దె ఇంటిలోనే ఉంటున్నాం. రెండు పడక గదుల ఇంటిన ఇస్తామని ప్రకటించినా ఇవ్వడం లేదు. మా గ్రామంలో 800 ఇళ్లు నిర్మించి, 720 ఇళ్లను పంపిణీ చేశారు.

మేమున్నాం.. ఉ.10 నుంచి మ.1 గంట మధ్య
మీకు తోడుగా..
(8008573370 ఉప్పల్) (80085 73372 కాప్రా), (80085 73288 బోడుప్పల్), (98485 99881 ఘట్‌కేసర్), (80960 04937 నాగారం),

న్యూస్‌టుడే: మేడ్చల్, మేడ్చల్ రూరల్, నాగారం

?పట్టణంలోని బస్తీ దవాఖానా వెనక కాలనీలో వీధులు శుభ్రం చేయడం లేదు.
–సత్యనారాయణ, మేడ్చల్

✓ సిబ్బందిని పంపి శుభ్రం చేయిస్తాం.
–శంకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్,మేడ్చల్

? మేడ్చల్ పట్టణం రైల్వేస్టేషన్ వెళ్లేదారి మండల పరిషత్ కార్యాలయం సమీపంలో మలువువద్ద మురుగు గుంత ప్రమాదకరంగా మారింది –శ్రీనివాస్, మేడ్చల్

✓ పరిష్కారానికి కృషి చేస్తాం.
–నాగిరెడ్డి, కమిషనర్ మేడ్చల్ మున్సిపాలిటీ

?దమ్మాయిగూడ పుర పరిధి ఈడెన్‌గార్డెన్ వద్ద శివసాయినగర్ కాలనీలో ఇళ్ల మధ్య నిలిచిన మురుగుతో ఇబ్బంది పడుతున్నాం.
–వెంకటేష్ , శివసాయినగర్ , దమ్మాయిగూడ

✓ మురుగు లీకేజీ కాకుండా నివారణ చర్యలు తీసుకుంటాం.
– ప్రభు, శానిటరీ ఇన్‌స్పెక్టర్, దమ్మాయిగూడ

?దమ్మాయిగూడపుర పరిధి పీఎస్‌రావ్‌నగర్ ఫేస్ -2లో చెత్త సేకరణ వ్యక్తి తమకు రూ200 ఇస్తేనే తీసుకు వెళ్తానని గొడవ పడుతున్నాడు. ఇప్పటికే రూ. 150 ఇస్తున్నాం.–హర్షద్ , పీఎస్ రావ్‌నగర్ ఫేస్–2, దమ్మాయిగూడ

✓ అధికంగా వసూళ్లకు పాల్పడితే తన దృష్టికి తీసుకవస్తే వారిపై చర్యలు తీసుకుంటాం.
–ప్రభు, శానిటరీ ఇన్‌స్పెక్టర్, దమ్మాయిగూడ

రహదారి నిర్మాణ పనులు షురూ

ఈనాడు కథనానికి స్పందన


పరిశీలిస్తున్న మేయర్, కార్పొరేటర్లు

బోడుప్పల్, న్యూస్‌టుడే: ఈనెల 19న ఈనాడులో ప్రచురించిన 'రహదారుల సొగసు చూడతరమా..!'శీర్షిక కథనంపై బోడుప్పల్ అధికారులు, పాలకవర్గం స్పందించింది. రోడ్ల నిర్మాణాలకు సోమవారం శ్రీకారం చుట్టారు. రూ. 1.30 కోట్ల వ్యయంతో చేపట్టిన చెంగిచర్ల- బొల్లిగూడెం బీటీ రోడ్డు పనులను నగర మేయర్ తోటకూర అజయ్‌యాదవ్, కమిషనర్ రామలింగం, కార్పొరేటర్లు జంగయ్యయాదవ్, చందర్‌గౌడ్, కిరణ్‌కుమార్‌రెడ్డి, వెంకటేష్‌లతో కలిసి పరిశీలించారు. నగరంలోని అన్ని రోడ్లను అభివృద్ధి చేస్తామన్నారు. ఈనెల 28న బోడుప్పల్‌లో నిర్వహించే ప్రగతి పనుల ప్రారంభోత్సవానికి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డి. శ్రీధర్‌బాబు రానున్నారని మేయర్ తెలిపారు.

ఇంత నిర్లక్ష్యమా...!



నాచారం, న్యూస్‌టుడే: నాచారం పాతగ్రామంలోని వార్డు కార్యాలయం వద్ద కంచెలేని విద్యుత్తు నియంత్రిక వద్ద ఎండిపోయిన చెటుకొమ్మలు, వ్యర్థాలు వేస్తున్నారు. కరెంటు తీగలకు అడ్డుగా ఉన్న చెట్టుకొమ్మలను అధికారులు తొలగించి అలానే వదిలివేయడంతో విద్యుత్తు నియంత్రికకు దగ్గరగా ఉండిపోయాయి. గాలి కాస్త గట్టిగా వీస్తే మంటలు వచ్చే అవకాశం ఉంటుంది. ఆకతాయిలు నిప్పురవ్వ చేసినా విద్యుత్తు నియంత్రిక ప్రమాదంలో పడే వీలుంది.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మేడ్చల్ రూరల్: **సమయం:** మధ్యాహ్నం 1:30 నుంచి 3 గంటల వరకు **ప్రాంతాలు:** రావల్ కోల్.

సమస్యలను పరిష్కరించాలి..

హబ్సిగూడ: రామంతాపూర్ డివిజన్ కామాక్షిపురంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్ శ్రీవాణి అధికారులను కోరారు. సోమవారం జలమండలి, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

మార్కెటింగ్ రంగంలో ఎన్నో అవకాశాలు


జ్యోతి వెలిగిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడ్చల్, న్యూస్‌టుడే: ప్రపంచవ్యాప్తంగా మార్కెటింగ్ రంగంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి తెలిపారు. మైసమ్మగూడ మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ఎంబీఏ విభాగంలో సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. పలువురు ఆచార్యులు పాల్గొన్నారు.

భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభం


కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఇతరులు

ఏఎస్‌రావునగర్, న్యూస్‌టుడే: ఏఎస్‌రావునగర్ డివిజన్‌లోని త్యాగరాయనగర్‌లో సోమవారం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పర్యటించారు. స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్పొరేటర్ శిరీషతో కలిసి కాలనీలో జలమండలి రూ. 30 లక్షలతో నిర్మిస్తున్న భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు.

విద్యార్థుల ప్రతిభకు పదును

బోడుప్పల్, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో సోమవారం బోడుప్పల్‌లోని శ్రీ బ్రిలియంట్ ఈ టెక్నో స్కూల్‌లో విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు పోటీ పరీక్షలో ఉత్సాహంగా పాల్గొన్నారు. 'ఇంటర్నెట్ వినియోగంతో లాభ,నష్టాలు-విద్యార్థులపై సోషల్ మీడియా ప్రభావం' అనే అంశంపై తెలుగు, ఆంగ్ల మాధ్యమంలో పరీక్ష జరిగింది. ప్రథమ ఫణిశ్రీ గెలుచుకుంది. అనుసు ద్వితీయ, కె.వైష్ణవి తృతీయ బహుమతులు గెల్చుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ పొనుగోటి రవీందర్‌రావు, రమ, పద్మశ్రీ, డి.పల్లవి, జయలక్ష్మి పాల్గొన్నారు.


పరీక్ష రాస్తున్న విద్యార్థులు


బహుమతులు అందజేస్తున్న కరస్పాండెంట్ పి.రవీందర్‌రావు, రమ

అమర వీరులను మరవొద్దు



కుషాయిగూడలో ఏసీపీ మహేష్‌కు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు


ఘట్‌కేసర్‌లో సీఐ తదితరులు

ఘట్‌కేసర్,న్యూస్‌టుడే: పోలీసు అమరవీరులను ప్రజలు మరవొద్దని ఘట్‌కేసర్ సీఐ పి. పరశురాము, డీఐ శ్రీనివాస్ అన్నారు. అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఠాణా ఆవరణలో నివాళులర్పించారు.

సంక్షిప్త సమాచారం

ఉప్పల్ సీపీఎం కార్యదర్శిగా జె.వెంకన్న



ఉప్పల్, న్యూస్‌టుడే: ఉప్పల్ సీపీఎం కార్యాలయంలో సోమవారం మహాసభ నిర్వహించారు. ఇందులో ఉప్పల్ సర్కిల్ సీపీఎం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. పార్టీ కార్యదర్శిగా జె.వెంకన్న ఎన్నికయ్యారు.

స్థలం కబ్జా కాకుండా చూడాలి

నాగారం: దమ్మాయిగూడ పుర బండ్లగూడలో శ్మశాన వాటిక స్థలం కబ్జా కాకుండా చూడాలని సోమవారం కమిషనర్ నాగమణికి కౌన్సిలర్ నానునాయక్ వినతి పత్రాన్నిచ్చారు. కీసర పోలీసులకు ఫిర్యాధు చేశారు.

పేద వైద్య విద్యార్థికి సాయం

కాప్రా, న్యూస్‌టుడే: వైద్య విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థికి బీఎల్‌ఆర్ ట్రస్ట్ అండగా నిలిచింది. కాప్రా డివిజన్ సాయిబాబానగర్‌కు చెందిన కుంచం నర్సయ్య కుమారుడు కుంచం గీతాకృష్ణ నిర్మల్‌లోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించాడు. బీఎల్‌ఆర్ ట్రస్ట్ ఛైర్మన్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోమవారం ఆ విద్యార్థి ఇంటికి వెళ్లి వైద్య విద్యకు అయ్యే ఫీజును రూ. 29,000 చెక్కును విద్యార్థికి అందజేశారు.

నిధులు విడుదల చేయాలి

నాచారం: కాలనీల్లో హైమాస్ట్ వీధి దీపాలకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జడ్పీని కోరారు. సోమవారం కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డితో కలిసి వినతి పత్రం ఇచ్చారు.

కోడి పందెం..కేసు నమోదు ఘట్‌కేసర్:కోడిపందెం నిర్వహిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఆదివారం రాత్రి కొండాపూర్‌లోని కోళ్ల పందెం నిర్వహిస్తున్నట్లు సమాచారం రావడంతో ఎస్సై ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో క్రైమ్ సిబ్బంది దాడి చేశారు. నిర్వాహకుడు కొండాపూర్‌కు చెందిన కావటి రాజును అదుపులోకి తీసుకున్నారు. మిగతా 8మంది పారిపోయారు.

PUBLIC NOTICE

General Public is hereby informed that my client **Pailla Vijaya,** W/o. P.Yadi Reddy Age: 55 years, Occ: House wife, R/o. 7-1-98B1, TPS Krishnanagar, Godumakunta, Keesara, Medchal-Malkajgiri has Lost 1) Original registered Sale Deed Doc.No. 1632/1970, Dt: 03/12/1970, registered in the office of SRO Hayathnagar, R.R Dist. 2) Original registered Sale Deed Doc.No. 4262/1983 Dt: 18/11/1983 registered in the office of SRO Uppal, R.R Dist. 3) Original G.P.A Deed Doc. No.17/1984 Dt: 20/02/1984 registered in the office of SRO Uppal, R.R.Dist. which is misplaced at ECIL cross Road. It is further inform to General Public who ever found the above mentioned Documents shall hand over to our client or the undersigned, suitable reward will be awarded.

Sd/- **CH. NAVEEN REDDY**
ADVOCATE
H.No. 1-1-52/55, Road No:3
Sri Nagar Colony, Kapra,
Secunderabad - 500062.
Mobile: 9640081342.

టాస్ పబ్ నిర్వాహకులు అరెస్ట్

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే : పబ్‌ను డ్యాన్స్‌బార్‌లా మార్చిన టాస్(టేల్స్ ఓవర్ స్పిరిట్స్) పబ్ నిర్వాహకులను పోలీసులు అరెస్ట్ చేశారు. బంజారాహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. టాస్ పబ్‌పై నిర్వహించిన దాడుల్లో భాగంగా పోలీసులు మొత్తం 149 మందిని అదుపులోకి తీసుకొని అందులో 17 మందిపై కేసులు నమోదు చేసిన విషయం విదితమే. ఈ కేసులో నిందితులుగా ఉన్న పబ్ యజమానులైన ఉప్పల్‌కు చెందిన బింగి బలరాం గౌడ్, జగద్గిరిగుట్టకు చెందిన బింగి శ్రీనివాస్‌గౌడ్‌లు పరారీలో ఉండగా వారిని అదుపులోకి తీసుకొనేందుకు రెండు బృందాలను ఏర్పాటు చేశారు. నిందితులిద్దరిని ఆదివారం రాత్రి పోలీసులు ఉప్పల్ ప్రాంతంలో అరెస్ట్ చేశారు. అనంతరం న్యాయమూర్తి ఎదుట హాజరుపర్చగా న్యాయమూర్తి ఇద్దరికి బెయిలు మంజూరు చేసింది. అంతకముందు అరెస్టు అయిన 15 మందికి సైతం బెయిలు లభించింది.

విద్యుత్తు ఉండని ప్రాంతాలు

శామీర్‌పేట: లక్ష్మాపూర్ గ్రామంతోపాటు వ్యవసాయ బోరు బావులు, పరిశ్రమలకు కరెంట్ సరఫరా మంగళవారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు ఉండదు.

వృద్ధుడి అదృశ్యం

మేడ్చల్: గిర్మాపూర్ గ్రామానికి చెందిన చింతల ధశరథ్(68) మతిస్థిమితం సరిగా లేక ఇంటివద్దనే ఉంటున్నాడు. ఈనెల 19న ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు.

తల్లి మందలింపు
ఇంటి నుంచి వెళ్లిపోయిన కుమారుడు



జవహర్‌నగర్, న్యూస్‌టుడే: పని చేయకుండా ఖాళీగా ఉంటున్నావని కుమారుడిని తల్లి మందలించడంతో ఇంటి నుంచి వెళ్లిపోయాడు. కౌకూరు బర్షపేటకు చెందిన బొడ్డు జానీ అలియాస్ దినేష్ (20) గత కొన్నిరోజులుగా ఇంట్లో ఖాళీగా ఉంటున్నాడు. తల్లి సులోచన మందలించడంతో మనస్తాపం చెందిన జానీ ఈనెల 20న తన చరవాణిని ఇంట్లో వదిలి ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు.

అనుమానాస్పదస్థితిలో యువకుడి మృతి

జవహర్‌నగర్, న్యూస్‌టుడే: ఖమ్మం నగరంలోని పాకబండబజార్‌కు చెందిన పవన్ కళ్యాణ్(25) మద్యానికి బానిసగా మారాడు. రెండేళ్ల క్రితం దమ్మాయిగూడ పరిధిలోని గుడ్ వే పునరావాస కేంద్రంలో చేర్పించారు. చికిత్స అనంతరం కొద్దిగా కోలుకోవడంతో పవన్‌ను కుటుంబ సభ్యులు తిరిగి ఇంటికి తీసుకెళ్లారు. 20 రోజుల క్రితం తిరిగి మద్యానికి బానిసగా మారడంతో మరోసారి కేంద్రానికి తీసుకొచ్చి వదిలి వెళ్లారు. నాలుగు రోజులకే పవన్ తల్లిదండ్రుల వద్దకు వెళ్లిపోయాడు. ఈ నెల 17న తల్లిదండ్రులు పవన్‌ను తిరిగి కేంద్రానికి తీసుకొచ్చి అప్పగించారు. అప్పటి నుంచి సరిగా భోజనం చేయడం లేదని ఆ కేంద్రం సభ్యులు అతడిని కొట్టారు. ఈ క్రమంలో సోమవారం అపస్మారక స్థితిలోకి వెళ్లిన పవన్‌ను నిర్వాహకులు గాంధీ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే అతడు మృతి చెందాడు. యువకుడి కుటుంబ సభ్యులు చికిత్సా కేంద్రం నిర్వాహకుల దాడిలో తమ కుమారుడు మృతి చెందాడని ఆందోళన చేశారు. బాధితుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

HOLY MARY INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
ESTD.1994
UGC-AUTONOMOUS, Accredited by NAAC - A Grade
(Approved by AICTE, Recognized by UGC Under section 2(F) & 12(B), Affiliated to JNTUH)
Bogaram(V), Keesara(M), Medchal-Malkajgiri (Dist.), Hyderabad - 501301
website : www.hits.ac.in Contact : 9848 8899 61/62/63/64/65

SPOT ADMISSION NOTIFICATION FIRST YEAR M TECH - TGPGECET - 2024

Interest and eligible candidates who have not taken admission any where as of now can apply to the principal for spot admission with original certificates on or before **30/10/2024.** The Spot Admission will be conducted on **30/10/2024 at 11.00 AM.** at our campus. **Few seats are vacant in M. TECH.** The Spot admission will be made as per the guidelines given by the convener, **TGPGECET.** Qualified Not Qualified \ Other State Students can apply for the Vacancy Position details are available in college website. *Sd/- Principal*

HOLY MARY INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
ESTD.1994
(COLLEGE OF PHARMACY)
(Approved by AICTE, PCI, Affiliated to JNTUH)
Bogaram(V), Keesara(M), Medchal-Malkajgiri (Dist.), Hyderabad - 501301
website : www.hits.ac.in Contact : 9848 8899 61/62/63/64/65

SPOT ADMISSION NOTIFICATION FIRST YEAR M.PHARMACY / PB TGPGECET - 2024

Interest and eligible candidates who have not taken admission any where as of now can apply to the principal for spot admission with original certificates on or before **30/10/2024.** The Spot Admission will be conducted on **30/10/2024 at 11.00 AM.** at our campus. **Few seats are vacant in M. Pharmacy/PB.** The Spot admission will be made as per the guidelines given by the convener, **TGPGECET.** Qualified Not Qualified \ Other State Students can apply for the Vacancy Position details are available in college website. *Sd/- Principal*

HOLY TRINITY COLLEGE OF EDUCATION
(Approved by NCTE and Affiliated to Osmania University)
Bogaram (V), Keesara (M), Medchal Dist. 501301
EdCET CODE : HOLY www.hits.ac.in/9848889961/62/63/64/65

SPOT ADMISSION NOTIFICATION FOR B.Ed

The following candidates have not yet reported. If they failed to report to the college for admission on or before **25/10/2024** Their admission will be cancelled.

S.NO.	H.T.NO.	RANK	NAME	CATEGORY	METHODOLOGY
1	2425103042	11982	Dagar Rajnandini	SC	Biological Science
2	2426603130	20708	Jatoth Renuka	ST	Biological Science
3	2416008051	21851	Neerati Rithisha	BC-D	Biological Science
4	2415701012	22213	Poojala Bhavani	BC-D	Biological Science
5	2415112137	2062	Wankhade Rajkumar	BC-B	Mathematics
6	2415104059	23385	Bhukya Saritha	ST	Mathematics
7	2415102026	11298	Jogu Vasavi	BC-D	Physical Sciences
8	2415102617	935	Dharamoni Ramesh	BC-D	Social Studies
9	2415902128	26979	Kanchepogu Kavya	SC	Social Studies

The above **vacancies 9 + Unfilled seats 23 = 32 seats** will be filled through SPOT admissions as per the guidelines issued by the Convenor, **TGEdCET-2024** on **29.10.2024** at college. Sd/-Principal

(c) eenadu